# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 27, 2015

**FRIDAY, THE 27th MARCH, 2015**

14వ శాసన సభ 4 వ సమావేశం, వాల్యూం-8 నంబరు-4

**14TH L.A. IV SESSION, VOL-8 NO.-4**

శక సంవత్సరం-1936, చైత్ర -7

**7- Chaitra, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : పదిహేనవ రోజు )**

**శుక్రవారం, మార్చి 27, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు-సమాధానములు | ..... | 5-56 |
| 3. | సభా సమక్షములో ఉంచిన పత్రములు | ..... | 56&57 |
| 4. | ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ | ..... | 58 |
| 5. | జీరో అవర్ | ..... | 58-70 |
| 6. | ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ మరియు ఆమోదం | ..... | 70-134 |
| 7. | సభాపతిచే ప్రకటన(గణాంకాలు) | ..... | 134-136 |
| 8. | సభ నిరవధిక వాయిదా(సాయంత్రం గం.3.24ని.లకు) | ..... | 136 |

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# FRIDAY, THE 27TH MARCH, 2015

## (THE HOUSE ASSEMBLED AT 9-00AM IN THE CLOCK OF THE HOUSE WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

**MR.SPEAKER: We will go to Question Hour. Question No.909.**

ప్రశ్న నెం.909 (121)

శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే,

అ) బనగానపల్లి నియోజకవర్గంలో హనుమంతగుండం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో సన్న, చిన్నకారు రైతులకు సంబంధించిన వ్యవసాయ రుణాలు, డిపాజిట్లలో దుర్వినియోగం గురించి ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా;

ఆ) అయితే, రైతులను కాపాడడానికి, దుర్వినియోగానికి బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) దుర్వినియోగమైన మొత్తాన్ని ఎప్పటిలోగా వారి నుంచి వసూలు చేయడమవుతుంది?

**ఇఎఫ్ఎస్టి మరియు సహకార శాఖా మంత్రి తరఫున వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):**

అ) అవునండి.

ఆ) హనుమంతగుండంలోని హనుమంతగుండం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ వ్యవహారాల విషయంలో 1964, ఏపిసిఎస్ చట్టంలోని 51వ విభాగం క్రింద కర్నూలు జిల్లా సహకార శాఖ అధికారి 18-03-2015 తేదీన విచారణకు ఆదేశించారు. హనుమంతగుండంలోని హనుమంతగుండం పిఏసిఎస్ వ్యవహారాల విషయలో 1964, ఏపిసిఎస్ చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణ నిర్వహించడం కోసం నంద్యాల డిప్యూటీ రిజిస్ట్రారుకు అధికారం ఇవ్వడమయింది. కొలిమిగుండ్ల మండలం, కొలిమిగుండ్ల పోలీసు స్టేషనులోని స్టేషన్ హౌస్ అధికారికి సొసైటీలోని చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అయిన శ్రీ కె.కిషోర్ కుమార్‌పై క్రిమినల్ కేసును కూడా దాఖలు చేయడమయింది.

ఇ) విచారణలో కనుగొన్న అంశాలు అందిన మీదట, నంద్యాలలోని సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు ద్వారా సర్‌చార్జి ఉత్తరువులను జారీ చేయడమవుతుంది. అటుపిమ్మట ఏపిసిఎస్ చట్టంలో నిర్దిష్టపరచిన కార్యవిధానాన్ని తగురీతిగా అనుసరిస్తూ, దుర్వినియోగానికి గురైన మొత్తాన్ని వసూలు చేయడం కోసం ఎగ్జిక్యూషన్ పిటీషన్లను దాఖలు చేయడమవుతుంది.

శ్రీ బి.సి.జనార్ధనరెడ్డి(బనగానపల్లి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఇప్పటికే ఆ విషయంలో కేసు నమోదై నాలుగు నెలలు అయినప్పటికీ ఇంతవరకు రికవరీ చేయాల్సిన మొత్తం ఎంతో మంత్రిగారు చెప్పలేదు. ఎంతమంది అధికారులకు అందులో ప్రమేయం ఉంది? ఆ అధికారులమీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? అధికారులమీద క్రిమినల్ కేసులు నమోదైతే వారిపై ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. డిపాజిట్‌దార్లు ఈ విషయంలో చాలా ఆందోళన చెందుతున్నారు. వారు డిపాజిట్ చేసిన సొమ్ము చేతికి అందకపోతే వారికి ఆత్మహత్య తప్ప వేరే పరిష్కారమార్గం లేదు. ఆ సొమ్ము వస్తుందా, లేదా అని డిపాజిట్‌దార్లు ఈ విషయంలో చాలా ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా బినామీ పేర్లతో ఎవరు అప్పులు తీసుకున్నారో, వారిని పట్టుబట్టకుండా ఎవరి పేరుతో రుణాలు తీసుకున్నారో ఆయా రైతులపైన వత్తిడి తెస్తున్నారు. మీరు అప్పు చెల్లిస్తారా, లేదా అని వారిని ఇబ్బంది పెడుతున్నారు. మీద్వారా మంత్రివర్యులకు నా విన్నపం ఏమంటే ఇప్పటికైనా బినామీ పేర్లతో ఎవరైతే అప్పు తీసుకున్నారో ఆయా రైతులను వేధించవద్దని కోరుతున్నాను. ఆ బ్యాంకు సీఈవోకు సంబంధించిన ఆస్తులను, వారి కుటుంబ ఆస్తులను ఏమైనా జప్తు చేస్తారా? చేస్తే ఈ అధికారులపై ఎన్ని రోజులలోపు విచారణ జరిపి డిపాజిట్‌దార్లకు ఎన్ని రోజులలోపు డిపాజిట్‌లు తిరిగి చెల్లిస్తారో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, 18.3.2015న 51వ సెక్షన్ కింద ఈ అంశంలో విచారణకు ఆదేశించి నాలుగు నెలల్లో విచారణ పూర్తిచేయమని ఆదేశించడం జరిగింది. విచారణ పూర్తయిన తరవాత ఎంతమొత్తం మిస్‌అప్రొప్రియేషన్ అయిందో బాధ్యులనుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయడం జరుగుతుంది. నాలుగు నెలల్లో విచారణ పూర్తిచేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు శ్రీ జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు రైతుల పేరుతో బినామీలు రుణం పొందినందున, ఆయా రైతులపై ఎటువంటి వత్తిడి లేకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం కూడా జరుగుతుంది. నాలుగు నెలల్లో తప్పకుండా విచారణ పూర్తిచేసి రికవరీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి)ః అధ్యక్షా, వ్యవసాయ సహకార పరపతి సంఘాలను పార్టీల ఆధారంగా విడదీస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఒక అర్జీ తీసుకొని దానిపైన ఎంక్వైరీ చేసి ఆ సొసైటీలో రుణాలు తీసుకొన్న రైతులపైన ఆ సొసైటీకి అధ్యక్షత వహిస్తున్న పాలకవర్గంపైన

అక్రమ కేసులు బనాయించి చాలా చోట్ల వారిని హింసిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. ఉదాహరణకు రాయచోటి నియోజకవర్గంలో సంబేపల్లి మండలంలో రైతుల నుంచి ఏ తప్పూ లేకపోయినా వారిపైన క్రిమినల్ కేసులు పెట్టించి చాలా దారుణంగా హింసిస్తున్నారు. అదే విధంగా ఎంక్వైరీ ఉందని చెప్పి వారికి బ్యాంకు నుంచి రావలసిన డబ్బును కూడా ఇవ్వకుండా ఆపుతున్నారు, చివరికి ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ఈ వంకతో ఆపుతున్నారు. రైతులను ఆ రకంగా వేధించకుండా ఎవరు తప్పుచేశారో వారిపైన చర్యలు తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలి. అలా కాకుండా రాజకీయ కోణంలో ఆలోచించి రైతులకు రావలసిన డబ్బులను రాకుండా వేధించడం సమంజసం కాదు. రైతుల పైన పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకొని ఆ రైతులకు న్యాయం జరిగేట్లు చూడాల్సిన బాధ్యత మంత్రులు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై.విశ్వేశ్వర్‌రెడ్డి(ఉరవకొండ): అధ్యక్షా, గౌరవసభ్యులు జనార్ధనరెడ్డిగారు లేవనెత్తిన ప్రశ్నపైన మంత్రిగారు సమాధానం చెబుతూ విచారణ జరుపుతున్నాం, కఠిన చర్యలు తీసుకొంటామని చెప్పారు. మా పార్టీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డిగారు చెప్పినట్లుగా విచారణ సెలెక్టివ్‌గా జరుగుతున్నట్లుగా కనిపిస్తున్నది. ఎందుకంటే మా నియోజకవర్గంలోని కూడేరులోని ప్రాథమిక సహకార పరపతి సంఘంలో అవకతవకలకు సంబంధించి ఈ మధ్యనే రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎపిసిఎస్ చట్టంలోని సెక్షన్ 51 కింద విచారణకు ఆదేశించారు. ఆ సొసైటీకి అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి తనకు భూమి లేకపోయినా ప్రభుత్వ భూమిని తన భూమిగా చూపించి రుణం పొందారు. సదరు భూమి ప్రభుత్వానిదని రెవిన్యూ డివిజనల్ అధికారి కూడా స్పష్టంగా నివేదిక ఇచ్చారు. ఆ సొసైటీలో 2012-13సంవత్సరానికి జరిగిన ఆడిట్‌లో దాదాపు రూ.34లక్షలు రికవరీ చేయాలని తేల్చారు. కానీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రైతుల రుణమాఫీ పథకం కింద ఆయన రూ.2,57,592/- లబ్ధి పొందారు. ఆ విధంగా ఇతరుల పేరుపైన పొందినట్లుగా తీవ్రమైన ఆరోపణలుంటే దానిపైన ఎపిసిఎస్ చట్టంలోని సెక్షన్ 51 కింద విచారణకు ఆదేశిస్తే దానిని మంత్రివర్యులు ఎలా స్టే విధిస్తారు? ఏదైనా ప్రత్యేక కేసుల్లో అధ్యక్షునిపై ఆరోపణలు వస్తే రక్షించడానికి స్టే విధించవచ్చు. వారి శాఖాధికారులే చాలా స్పష్టంగా అవకతవకలు జరిగాయని, చాలా సంవత్సరాల నుంచి ఆడిట్ జరగలేదని, తీవ్రమైన ఆరోపణలు రావడంతో విచారించి, రికవరీకి ఆదేశిస్తే దానిపై మంత్రిగారు సెక్షన్ 51 కింద ఏ విధంగా స్టే విధిస్తారని అడుగుతున్నాను. అవకతవకలకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించి రైతులకు న్యాయం చేయండి. నిర్ణయాలు తీసుకుంటే రైతులకు అనుకూలంగా ఉండాలి కానీ వారి పార్టీ నాయకులకు, వారికి అనుకూలురనుకున్న వారికి లబ్ది చేకూరే విధంగా ఇలాంటి నిర్ణయాలు చేయడం సరైనది కాదు.

...

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీకాంత్ రెడ్డిగారు, సంబెపల్లి సొసైటీ గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఈ రోజు దాదాపు 9జిల్లాలలో 107సొసైటీలలో misappropriation క్రింద ప్రభుత్వానికి representations

రావడం జరిగింది. సుమారు 107 సొసైటీలలో, రూ.135కోట్లు దుర్వినియోగం చేసినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందులో భాగంగా కడప, ప్రకాశం, అనంతపురం, విజయనగరం, ఈస్ట్ గోదావరి, కర్నూలు, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో నిధులు దుర్వినియోగం అయినట్లు అభియోగాలు రావడంతో, వీటి మీద CID preliminary enquiry కూడా జరుగుతుంది. సంబెపల్లి సొసైటీలో రైతుల మీద అక్రమంగా కేసులు పెట్టారని గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డిగారు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. fake pass book ల మీద ఎక్కడైనా లోన్స్ తీసుకుంటేనో, ఎక్కడైనా fake డాక్యుమెంట్స్ పెట్టి లోన్స్ తీసుకుంటేనో కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది తప్ప, ఎటువంటి ఆరోపణలు లేకుండా ఏ రైతు మీద కూడ అక్రమంగా కేసులు బనాయించలేదు. గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డిగారు సభ దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి ఎక్కడైనా అటువంటిది జరిగుంటే తప్పకుండా re-enquiry పెట్టించి కూడా ఆ కేసులను తీసివేయడం జరుగుతుంది. ఎక్కడా అటువంటిది జరిగే అవకాశం లేదు.

రెండవది, విశ్వేశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ 'కూడేరు' ప్రాథమిక సహకార పరపతి సంఘం విషయంలో స్టే ఇచ్చారని సభ దృష్టికి తీసుకువచ్చారు. స్టే టెంపరరీగా ఇచ్చినా, అక్కడ ఎలిగేషన్స్ తప్పకుండా ఉన్నాయంటే మళ్లీ విచారణ చేయడం కూడా జరుగుతుంది. విచారణలో నిధులు దుర్వినియోగం అయినట్లు prove అయితే తప్పకుండా వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏదైనా false ఎలిగేషన్స్ వచ్చినటువంటిది మంత్రిగారి దృ ష్టికి వచ్చి ఉంటే.., స్టే ఇచ్చి ఉంటారు తాత్కలికంగా..., నిధులు దుర్వినియోగం చేసినటువంటి అంశంలో ఎక్కడ కూడా ఎంత పెద్దవారైనా, రాజకీయాలకు అతీతంగా చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.790.

(గౌరవ సభ్యులు శ్రీ విశ్వేశ్వరరెడ్డి తమ స్థానం నుండి లేచి నిలబడి (మైకు లేకుండా), గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి స్పందిస్తూ, మరికొంత సమాచారం తెలుపసాగారు)
(గౌరవ సభ్యులు శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారికి మైకు కనెక్ట్ చేయబడింది.)

శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి(ఉరవకొండ) : సెక్షన్ 51కింద విచారణను ఆదేశించినందుకు, ఆయన్ని 15 రోజులకే ట్రాన్స్‌ఫర్ చేశారు. అందుకనే స్టే vacate చేయండి సార్. దానివల్ల మీకు మంచి పేరు రాదు, రైతుకి నష్టం జరుగుతుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, తప్పకుండా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(గౌరవ సభ్యులు శ్రీ జనార్ధన రెడ్డి కొంత అదనపు సమాచారం తెలిపేందుకు తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్.. జనార్ధన రెడ్డి గారూ...

శ్రీ బి.సి. జనార్ధనరెడ్డి(బనగానపల్లి)ః అధ్యక్షా, ఇక్కడ హనుమంతగుండం సొసైటీకి సంబంధించి కర్నూలులో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ఏవరైతే ఇప్పుడు ఇక్కడ acting చైర్మన్‌గా ఉన్నారో గుండపు సూర్యప్రకాశరెడ్డి అనే అతను అక్కడ సొసైటీ ప్రెసిడెంట్‌కి బంధువు. అతని influence వల్ల అధికారుల మీద ఒత్తిడి తెస్తున్నారు. అక్కడ అధికారులు చేయడానికి తాపత్రయ పడుతున్నారు గానీ, అక్కడ అధికారంలో గుండపు సూర్యప్రకాశరెడ్డి అనే అతను ఉండడం వలన, ఇక్కడి అధికారులు చేయ డానికి ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ఆయన involvement లేకుండా చేయాలని చెప్పి మంత్రివర్యులను మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, తప్పకుండా involvement లేకుండా చూడడమే గాకుండా, నిధులు దుర్వినియోగం విషయంలో ఎంతటి వారినైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. చైర్మన్ కావచ్చు, ఇంకొకరు కావచ్చు. ఏ స్థాయిలో ఉన్నా తప్పకుండా involvement లేకుండా చేస్తాము. అందుకని, CID enquiry వేయడం కూడా జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.790.**
**ప్రశ్న నెం.790 (122)**

**శ్రీ అమ్జాత్ బాషా షేక్ బెపారి, ఎమ్మెల్యే,**

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో బోధనా, బోధనేతర పదవులు ఖాళీగా ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) అయితే, పదవులన్నింటినీ భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఇ) ఈ విషయంలో కేటాయించిన బడ్జెట్ పరిమాణమెంత;

ఈ)ఖాళీగా ఉన్న పదవులన్నింటినీ ప్రభుత్వం ఎప్పటిలోగా భర్తీ చేస్తుంది?

**గౌరవనీయులు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) ః**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ అమ్జాత్ బాషా షేక్ బెపారి(కడప)ః అధ్యక్షా, ఒక రాష్ట్రం యొక్క భవిష్యత్తు, ఆ రాష్ట్రంలో విద్య మరియు వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే అభివృద్ధి జరుగుతుంది. అందులో ప్రధానంగా విద్యారంగానికి సరైన ప్రోత్సాహం ఉంటేనే ఆ రాష్ట్రం యొక్క అభివృద్ధి జరుగుతుంది. దాంట్లో భాగంగానే మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో మరీ ముఖ్యంగా మన వైఎస్సార్ కడప జిల్లాలలో విద్యను డెవలప్ చేయాలనే ఉద్దేశంతో అక్కడ మన ప్రియతమ ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒక విశ్వ విద్యాలయాన్ని "యోగి వేమన" అని పేరు పెట్టి 2006 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. అది 1978 సంవత్సరం నుంచి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం యొక్క PG సెంటర్‌గా కొనసాగింది. దానిని విశ్వవిద్యాలయ స్థాయికి పెంచి దానికి విరివిగా నిధులు కేటాయించి, డెవలప్ చేయడం జరిగింది. కాని ఆయన అకాల మరణం తరువాత ఆ అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆగిపోవడం జరిగింది. దానికి కారణం నిధుల కొరత. ఆ విశ్వవిద్యాలయం ఇప్పుడు ఏ స్థాయికి జరిగిందంటే.., టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత వల్ల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ 'మన దృష్టిలో లేదు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు' అని చాలా ఈజీగా సమాధానం చెప్పారు. నిజంగా ఒకసారి మనం చూడగలిగితే, ఈ యూనివర్సిటి క్రింద affiliated college లు 137 ఉన్నాయి. దానిలో UG college లు 76 ఉన్నాయి. PG college లు 15 ఉన్నాయి. B.Ed. college లు 35 ఉన్నాయి., M.Ed. college లు 2 ఉన్నాయి., Law college లు 7ఉన్నాయి. Physical Education collegeలు 7 ఉన్నాయి. మొత్తం విద్యార్థుల సంఖ్య, university collegeలో అయితే 2000 మంది విద్యార్థులు ఉన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్‌లో 1000 మంది విద్యార్థులు ఉన్నారు. 137 Affiliated college లకు సంబంధించి విద్యార్థులందరు కూడా 50,000మంది వరకు ఉన్నారు. మొత్తం 53,000మంది విద్యార్థులు Affiliated గా university కి సంబంధించిన స్టూడెంట్స్ ఉన్నారు. వీళ్లకందరికి ఒక

మంచి విద్యను అందించవలసిన బాధ్యత universityపై ఉంది. ఈ university కి సంబంధించిన శాంక్షన్ పోస్టుల గురించి చూస్తే, Assistant Professor శాంక్షన్ పోస్టులు వచ్చేసరికి 119 పోస్టులు ఉన్నాయి. దాంట్లో 88 పోస్టులు భర్తీ చేశారు. ఇంకా భర్తీ కానివి 31పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా Associate professors అయితే శాంక్షన్ పోస్టులు 60 అయితే, కేవలం 14 మాత్రమే భర్తీ చేశారు. 46 Associate professors పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా ఒకసారి మనం నాన్ టీచింగ్ స్టాఫ్ శాంక్షన్ చేసిన పోస్టులు 79 ఉంటే కానీ, మనం fill up చేసినవి కేవలం 22మాత్రమే ఉన్నాయి. నాన్ టీచింగ్ పోస్టులు 57 ఖాళీగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాం. వెంటనే దీని మీద చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఎంతో ఆశతో వస్తున్నారు. వాళ్లందరికి మంచి విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎందుకంటే రాజశేఖర్ రెడ్డిగారు, ఆ మహానేత చనిపోయిన తరువాత ఆ 'యోగివేమన' యూనివర్సిటికి నిధుల కొరతల వల్ల బిల్డింగ్స్ అన్ని కూడా ఆగిపోవడం జరిగిందని గతంలో కూడా నేను ప్రశ్న వేశాను. ఎందుకంటే ఒకసారి మనం చూస్తే "Y.V.U. కు కాసుల కష్టాలు", "కష్టాలే వేమా" (వార్తాపత్రికలో ప్రచురింపబడిన వార్త యొక్క క్లిపింగ్స్ యొక్క నకలు ప్రతిని సభకూ, గౌరవ సభాపతికి చూపిస్తూ) అన్ని పేపర్లల్లో రావడం జరిగింది. ఆయన మరణం తరువాత వచ్చిన పాలకులు గానీ, ప్రభుత్వాలు గానీ, ఈ యూనివర్సిటిపైనా ఎలాంటి దృష్టి సారించలేక ఎలాంటి నిధులు కేటాయించక పోవడం వల్ల, చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. ఖచ్చితంగా ప్రభుత్వం వెంటనే స్పందించి ఏవైతే ఖాళీ పోస్టులు ఉన్నాయో వెంటనే భర్తీ చేసి తగు నిధులు కూడా కేటాయించాలని కోరుతున్నాను. ఎందుకంటే మొన్న అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్తూ, రూ.42.25కోట్లు శాంక్షన్ చేశామని చెప్పారు. కానీ ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయింపు చేశారని నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత బడ్జెట్‌లో గానీ, ఈ బడ్జెట్‌లో గానీ, కేటాయింపులు ఎంతమేరకు చేశారనేది స్పష్టంగా, ఈ సభాముఖంగా తెలియచేయాలని నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ PG సెంటర్‌ని, 2006లో యూనివర్సిటీగా మార్చడం జరిగింది. అయితే మామూలుగా యూనివర్సిటికి సంబంధించి Professors గానీ, Associate professors గానీ, Assistant professors గానీ, Teaching గానీ, Non Teaching faculty నియామకం విషయంలో, first post sanction వరకు ప్రభుత్వం దృష్టి ఉంటుంది. ఒక్కసారి శాంక్షన్ అయిన తరువాత, వారి appointment విషయంలో మాత్రం, concerned university తాలుకు Executive Councils ఏవైతే ఉన్నాయో, వాళ్లు appoint చేస్తారు. సభ్యులు చెప్పినట్లుగా కొన్ని పోస్టులు

ఖాళీగా ఉండటం వాస్తవమే. దానిని EC రిక్రూట్ చేసుకోవచ్చు. Already వాళ్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కొన్ని యూనివర్సిటీలకు సంబంధించిన Vice Chancellors retirement కు దగ్గరలో ఉన్నారు, కాబట్టి retirement అయ్యేందుకు నెల రోజుల ముందుగానీ, 15రోజుల ముందుగానీ, రిక్రూట్‌మెంట్ చేపట్టినట్లైతే, transparent గా, ఫెయిర్‌గా రిక్రూట్‌మెంట్ జరగదు కాబట్టి అటువంటి వాటిని పెండింగ్‌లో పెట్టాము.

...

మిగతా అన్ని యూనివర్శిటీల్లో కూడా వారి వారి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదంతో రిక్రూట్ చేసుకోవచ్చు. అలాగే ఈ యూనివర్శిటీకి సంబంధించిన బడ్జెట్‌ని కూడా 2014-15 సంవత్సరానికి రూ.19.39 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. అలాగే 2015-16 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రూ.14.22 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. తప్పకుండా ఈ ప్రభుత్వం విద్యకు హైయస్ట్ ప్రయారిటీని ఇస్తుంది. అంతేకాకుండా ఇందులో ముఖ్యంగా రిక్రూట్‌మెంటుకు సంబంధించి కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మధ్య కొన్ని యూనివర్శిటీల్లో రిక్రూట్‌మెంట్ జరిగేటప్పుడు కొన్ని అలిగేషన్స్ వస్తే దీని మీద ఏపీపీఎస్సీలాగా టీచింగ్‌కి సంబంధించిన రిక్రూట్‌మెంట్ బోర్డు ఒక దానిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దాని మీద ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఒకటి వేసి, ఎలా దానిని రిక్రూట్‌మెంట్ చేస్తే ట్రాన్స్‌పరెంట్‌గా బాగుంటుందో ఒక మంచి క్వాలిటీ ఫ్యాకల్టీని తీసుకోవాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.834.

**ప్రశ్న నెం.834 (123)**

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

అ) ప్రభుత్వ వైద్య కళాశాలలలో సదుపాయాలను సమకూర్చడం కోసం ప్రభుత్వం రూ.46 కోట్లను కేటాయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేయబోయే మొత్తం ఎంత?

ఇ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులలో నుండి ఎంబిబిఎస్, వైద్య పి.జి.కోర్సులను నిర్వహించడానికి, అవసరమైన సదుపాయాలను ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల వారీ నిధుల పరిమాణమెంత?

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్)**

అ) అవునండీ. రూ.122.409 కోట్ల మొత్తం కేటాయించడమైనది.

ఆ) రూ.122.409 కోట్ల నిధులను సాధికార కమిటీ ఆమోదించింది. ఆ మొత్తంలో, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.91.8285 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.30.5805 కోట్లు. కేంద్ర ప్రభుత్వం తమ వాటాలో రూ.45.75 కోట్లను విడుదల చేయవలసి ఉంది.

ఇ) కళాశాల వారీ కేటాయింపు వివరాలను పట్టిక రూపంలో సభా సమక్షంలో ఉంచడమైనది.

## ప్రశ్న నెం. 834 లోని (సి) అంశానికి సంబంధించిన వివరణ

(రూ. కోట్లలో)

| రుస ంఖ్య | వైద్య కళాశాల పేరు | సాధికార కమిటీ ఆమోదించిన మొత్తం | కేంద్ర ప్రభుత్వ వాటా | రాష్ట్ర వాటా | కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా విడుదల చేసిన మొత్తం | పెంచవలసిన పి.జి. సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| . | ఆంధ్ర వైద్య కళాశాల | 14.42 | 10.82 | 3.60 | 5.41 | 59 |
| . | గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు | 20.691 | 15.52 | 5.171 | 7.55 | 83 |
| . | సిద్ధార్థ వైద్య కళాశాల, విజయవాడ | 31.478 | 23.6085 | 7.8695 | 11.84 | 46 |
| | రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ | 8.89 | 6.67 | 2.22 | 3.335 | 98 |
| | కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు | 25.89 | 19.42 | 6.47 | 10.09 | 46 |
| | ఎస్.వి. వైద్య కళాశాల, తిరుపతి | 18.38 | 13.79 | 4.59 | 6.85 | 60 |
| | ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురము | 2.66 | 2.00 | 0.66 | 1.00 | 18 |
| | మొత్తం | 122.409 | 91.8285 | 30.8505 | 46.075 | 410 |

డా. కామినేని శ్రీనివాస్,
ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి.

గౌరవ సభాపతి : నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారూ.. ఎస్.. శ్రీనివాసులరెడ్డి గారూ..

డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి(నర్సరావుపేట) : అధ్యక్షా, ముఖ్యంగా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ముఖ్యంగా సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్‌లు చాలా కళాశాలల్లో ఉన్నా కూడా అవి పని చేసే పరిస్థితిలో లేవు. ముఖ్యంగా గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంఆర్ఐ స్కాన్ అత్యవసరంగా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఈరోజు చాలా మంది పేషెంట్లకు సిటీ స్కాన్ కన్నా ఎంఆర్ఐ స్కానింగ్ చాలా పరీక్షల్లో అవసరం అవుతుంది. కాబట్టి గుంటూరు మెడికల్ కాలేజీ జిజిహెచ్‌లో ఎంఆర్ఐ స్కాన్‌ను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

డా.కామినేని శ్రీనివాస్(కైకలూరు) : అధ్యక్షా, ఇచ్చిన యుటిలైజేషన్ ఫండ్స్‌కి మనం సర్టిఫికెట్ ఇస్తున్నాం, ఏజీ ఆడిట్ కావాలన్నారు. ఏజీ ఆడిట్‌తో అది డిలే అవుతుంది. కాబట్టి సెకండ్ ఇన్‌స్టాల్‌మెంటును రిలీజ్ చేయమని మొన్ననే నేను హెల్త్ సెక్రటరీ గారిని కలిసి కోరాను. గుంటూరు మెడికల్ కాలేజీ ఎంఆర్ఐ స్కాన్ గురించి టెండర్లు పిలుస్తాము. త్వరలో చర్యలు తీసుకుంటాము.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
4వ సమావేశం

124

ప్రశ్న నెం. 931

సర్వశ్రీ
ఆదిమూలపు సురేష్,
పోతుల రామారావు,
గొట్టిపాటి రవికుమార్,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) చంద్రన్న రైతు క్షేత్రాలను ప్రారంభించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా ; అయితే, ఆ వివరాలేమిటి ;

బి) ఈ కార్యక్రమం పొలంబడికి భిన్నమైనదా ; అయితే, ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

సమాధానం

ఎ) అవునండీ. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడమవుతున్నది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) అవునండీ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(పై సమాధానం గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

వ్యవసాయ, సహకార శాఖ,
యు.ఓ.నోటు నెం.1608/వ్యవసాయ.II(2)/2015, తేదీ: 26-03-2015.

శాసనసభ ప్రశ్న నెం.931లోని (ఎ)కు సమాధానం

## చంద్రన్న రైతు క్షేత్రం

- ఉత్పాదకతలో ప్రతిపాదించిన పెరుగుదలను సాధించడానికి ఉత్తమ వ్యవసాయ శాస్త్ర సంబంధ అంశాలను మరియు వ్యవసాయ నిర్వహణ విధానాలను ప్రోత్సహించడం కోసం 10 హెక్టార్లుగల ఒక్కొక్క క్లస్టర్‌లో రైతుల క్షేత్రాలలోనే చంద్రన్న రైతు క్షేత్రం అనే కొత్త ప్రదర్శనా కార్యక్రమాన్ని అమలుచేయడమవుతున్నది. రాష్ట్రంలో ఇప్పటివరకు 16080 హెక్టార్ల విస్తీర్ణాన్ని వర్తింపజేస్తూ 2014-15 రబీలో 1608 చంద్రన్న రైతు క్షేత్రాలను నిర్వహించడమయింది.

## వివరాలు

- ఎఇఓ, ఎంఎఓ మరియు ఎడిఎ ఒక్కొక్కరు పది హెక్టర్ల క్లస్టర్‌లో ప్రదర్శనా మడిని నిర్వహించవలసివుంది.
- వారి అధికార పరిధిలో పండిస్తున్న ప్రధాన పంటలు మరియు ఉత్పాదకతలో అంతరాలు వంటి వాటి ఆధారంగా గ్రామాలను ఎంపిక చేయడమవుతుంది. ఒక్క రైతుకు 2 హెక్టారులకు మించి కేటాయించరాదు.

రూ. 5,000/-ల ఆర్థిక కేటాయింపును విత్తనాలు మొదలగువాటి కొరకు ఉత్పాదక సబ్సిడీగా సమకూర్చడమయింది.

ఉత్పాదకతను పెంచడానికి అంతరాలను గుర్తించడం, రైతులలో అవగాహన కల్పించడం, అవసరమైన చర్యలను తీసుకోవడం వంటివాటిపై దృష్టి సారించడమయింది.

అవసరమైన చర్యలను విజయవంతంగా అమలుచేయడం మరియు సాధించిన ఉత్పాదకతలో పెరుగుదల వంటి వాటి ఆధారంగా అధికారుల పని తీరును అంచనా వేయడమవుతుంది.

ప్రత్తిపాటి పుల్లారావు

వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు,

పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి

శాసనసభ ప్రశ్న నెం. 931లోని (బి) ఖండానికి సమాధానం

చంద్రన్న రైతు క్షేత్రం (సిఆర్‌కెలు), పొలంబడి మధ్య వ్యత్యాసం.

- చంద్రన్న రైతు క్షేత్రంలో మొత్తం పది హెక్టార్ల పరిధిలో ప్రదర్శనా క్షేత్రం (Demonstration plot) ఏర్పాటు చేయబడి, రైతులకు నేరుగా పొలంబడి కంటే అధిక మొత్తంలో సహాయం అందుతుంది.

  పొలంబడిలో పది హెక్టార్ల పరిధిలో ఉన్న రైతులకు సాంకేతిక పద్ధతులు తెలియజేసినప్పటికీ, శిక్షణ కొరకు ఎంపిక చేసిన రైతు యొక్క రెండు ఎకరాల పొలంలో ప్రదర్శనా క్షేత్రం (former traing field) ఏర్పాటు అవుతుంది. మిగతా రైతులు ఈ ప్రదర్శనా క్షేత్రంలో నేర్చుకున్న పద్ధతులను వారి వారి పొలంలో ఆచరిస్తారు.

- చంద్రన్న రైతు క్షేత్రం క్రింద ఆయా గ్రామాలు / పంటలలో సాధారణ దిగుబడిపై కనీసం 10 శాతం పెరుగుదలతో ఉత్పత్తి లక్ష్య ఆధారిత ప్రదర్శనలను నిర్ణయించడమయింది. కాగా పొలంబడిలో దిగుబడి లక్ష్యాలను నిర్ణయించలేదు.

- చంద్రన్న రైతు క్షేత్రంలో ప్రతి పది హెక్టార్ల ప్రదర్శనా క్షేత్రానికి రూ. 50,000/- కేటాయించడం జరుగుతుంది. ప్రదర్శనా క్షేత్రంలో ఎంపిక కాబడిన ప్రతి రైతుకు రూ. 4,500/- సమానమైన సహాయం విత్తన రూపంలో ( 50 శాతం సబ్సిడీతో) కలుపు మందులు, పురుగు మందులు మరియు ఇతర బయో ఏజెంట్స్ రూపంలో అందజేస్తారు.

  అదే పొలంబడిలో ఐతే సదుపాయకర్తగా ఎంపిక కాబడిన రైతుకి రూ. 2,000/- సమానమైన సహాయం అందుతుంది. అది కూడా విత్తన శుద్ధి, భూసార రక్షణ, లింగాకర్షక బుట్టలు, వేప నూనె వంటి వాటికి రూ. 1,000/- చొప్పున, మరియొక 1,000/- రూపాయలు వేప చెట్లు నాటేందుకు ఇవ్వడం జరుగుతుంది. ఇతర 29 మంది రైతులకు అందరికి కలిపి రూ. 7,500/-కి సమానమైన బయో ఏజెంట్స్ మరియు సదుపాయ కర్తతో కలిపి మొత్తం 30 మందికి రూ. 4,500/-తో సమగ్ర సస్య రక్షణ కిట్లు ఇవ్వడం జరుగుతుంది.

- చంద్రన్న రైతు క్షేత్రం క్రింద ఇతర రైతులు, మీడియా, ప్రెస్ సమక్షంలో పంట కోత ప్రయోగ చర్యలలో క్షేత్ర దినాలను నిర్వహించడమవుతుంది. రూ. 5,000/-ల మొత్తంతో (ప్రతి హెక్టారుకు రూ. 500/- చొప్పున) క్రాప్ కటింగ్ కార్యక్రమాలను వీడియో తీయడమవుతుంది. కాగా, పొలంబడిలో ఒక్కో పొలం బడికి రూ. 1,500/-లతో క్షేత్ర దినాల (ఫీల్డ్ డే) ను నిర్వహించడమయింది.

ప్రత్తిపాటి పుల్లారావు
వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు,
పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి

శ్రీ ఎ.సురేష్(సంతనూతలపాడు) : ధన్యవాదాలు అధ్యక్ష. చంద్రన్న రైతు క్షేత్రాలు, పొలం పిలుస్తుంది అనే ఈ రెండు మొన్న వ్యవసాయ శాఖా మంత్రి గారు బడ్జెట్‌ను ప్రవేశపెడతున్నప్పుడు వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు సాగు వ్యయాన్ని తగ్గించేందుకు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనే మెయిన్ డిక్టమ్‌ను తీసుకొని 11 అంశాలను పొందుపరచడం జరిగింది. ఈ 11 అంశాల్లో ఈ రెండు చాలా ప్రధానమైన అంశాలు. పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో, వ్యవసాయము మరియు దాని అనుబంధ రంగాల శాఖాధికారులు మరియు విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా ఈ కార్యక్రమం జరగాలి. దీని ప్రకారం ఆల్‌మోస్ట్ ఒక 10 శాఖల అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో హాజరు కావాల్సిన అవసరం ఉంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హార్టీ కల్చర్ నుంచి సెరీకల్చర్, Animal Husbandry, డెయిరీ డెవలప్‌మెంటు, ఫిషరీస్, ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ, హార్టీకల్చర్ యూనివర్శిటీ, వెంకటేశ్వర యూనివర్శిటీ, వీళ్లందరూ హాజరు కావాల్సిన అవసరం ఉంది. కానీ వాస్తవంగా ఏమి జరుగుతుందో మంత్రి గారికి తెలుసు. ఎంత మంది హాజరవుతున్నారో అందరికీ తెలుసు. దీనికి సుమారు బడ్జెట్‌లో రూ.3 కోట్ల 25 లక్షలను కేటాయించడం జరిగింది. మూడు నెలల వరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. మూడు నెలల్లో మంగళ, బుధవారాల్లో, వారానికి రెండ్రోజుల చొప్పున నెలకు ఎనిమిది రోజులు, మూడు నెలలకు రూ.3 కోట్ల 25 లక్షలను కేటాయించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కానీ వాస్తవంగా ఈ కార్యక్రమ అమల్లో చాలా లోపాలు ఉన్నాయి.

వీటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. ఇవి దయచేసి మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. These are our practical experiences on the filed and we would like to bring it to the notice of the Hon'ble Minister through you. చంద్రన్న రైతు క్షేత్రాలు అనేది చాలా బ్యూటిఫుల్ కాన్సెప్ట్. ఇంతకు ముందు పొలంబడి అనే కార్యక్రమం ద్వారా జరుగుతున్న అంశాలు. కానీ దీనిని ఇంకో విధంగా 10 హెక్టార్లు ఒకే ఒక్క అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ క్షేత్ర స్థాయి అధికారులతో భిన్నమైన పంటల్లో ఉత్తమ యాజమాన్య పద్ధతులను ప్రవేశపెట్టడం. This is the main concept. We know very well that productivity in major crops is below the possible potential and there are various reasons for it. There is every need to motivate and sensitize the farmers regarding the best management practices. కానీ ఏమి చేస్తున్నారు? 10 హెక్టార్లంటే, 10 హెక్టార్లలో మేజర్ క్రాప్స్‌ని తీసుకునేటప్పుడు, మండలానికి ఎంత మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఉన్నారు? ఎంత మంది అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఉన్నారు? ఒకటి లేక రెండు కన్నా ఎక్కువ క్షేత్రాలను ఏర్పాటు చేసే అవకాశం లేదు. Best Management practices మనం చేయాలనుకుంటే, వీళ్లకు ఒక హెక్టారుకు రూ.5 వేలు చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీని ఇస్తున్నారు. అది ఎక్కడ సరిపోతుంది. Irrespective of the crop, irrespective of the soil conditions and irrespective of the location, they are giving only upto 5,000 hectares. దాని బ్రేకప్ ఏమంటే, Seed test performing high yielding variety లో 50 శాతం ఇస్తామంటారు. For weedicides

Rs.1,000 per hectare, chemicals అంటే పురుగు మందులకు Rs.1000 per hectare, bio agents Rs.800/- per hectare, for micro nutrients around Rs.500/- per hectare and for gypsum Rs.700/- per hectare, for conducting field experiments and crop cutting experiments Rs.200/- per hectare, వీటన్నింటికీ రూ.200 per hectare వెరసి రూ.5 వేలు per hectare. ఏ పంటను ఎకరానికి రూ.5 వేలతో వ్యవసాయం చేయగలుగుతాం. In such a case, how can we teach best practices? దయచేసి ఈ అమౌంటును ఇంక్రీజ్ చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో what actually we are suggesting is చంద్రన్న రైతు క్షేత్రాలు క్రాప్ వైజ్, విలేజ్ వైజ్ చేస్తే చాలా ఉపయోగం ఉంటుంది. We can really teach best cropping patterns to the farmers. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ఎన్‌హెచ్‌పి కాలువలు చివరి భూముల్లో ఇట్లాగే నీళ్లు అందక ప్రత్యామ్నాయ పంటల కోసం ఎన్ని ఎక్స్‌పరిమెంట్స్ చేశారు. మొన్నటికి మొన్న మేము చెప్పాము. సుబాబులు, జామాయిలు వేశారు. దాని వల్ల రైతులు నష్టపోయారు తప్ప లాభం ఏమి లేదు. మంత్రి గారు మొన్న బడ్జెట్లో కూడా అనంతపురంలో మేము వేరుశనగకు ప్రత్యామ్నాయంగా గోరు చిక్కుడు పంటను ప్రోత్సహిస్తామని చెప్పడం జరిగింది. దానిని మేము స్వాగతిస్తున్నాం. అట్లాగే ఈ చంద్రన్న రైతు క్షేత్రాలు అయితేనేమి పొలంబడి ద్వారా కూడా ఇలాంటి చోట్లు ఎక్కడైతే ఉన్నాయో ప్రత్యామ్నాయ పంటలకు ఖచ్చితంగా ఒక నిర్థిష్టమైన ఎక్స్‌పరిమెంట్స్‌తో రిజల్ట్స్‌తో వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఫీల్డ్ స్టాఫ్‌కు, ఈరోజు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వెహికల్స్‌కి కోటిన్నర లక్ష మీరు ఖర్చు పెడుతున్నారు. Please kindly provide them vehicles on permanent basis. ఎందుకంటే వ్యవసాయాన్ని క్షేత్ర స్థాయిగా ఆ వ్యవస్థను మనం బలోపేతం చేయకపోతే వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి అవకాశం ఉండదు. ఎందుకంటే రైతుల పక్షపాతిమి అని చెబుతున్నారు, ఇంతకు ముందు రాజశేఖరరెడ్డి గారి టైమ్‌లో కూడా పొలం బడి కార్యక్రమం ఎంత పర్‌ఫెక్ట్‌గా జరిగిందో ఒక్కసారి మనం గుర్తు చేసుకోవాలి. I am not drawing any comparisons Speaker Sir. I am only suggesting the Government to kindly improvise on that. (మైక్ కట్ అయ్యింది)

శ్రీ పోతుల రామారావు(కందుకూరు): అధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఇస్తూ 2014-15 రబీలో 1608 చంద్రన్న రైతు క్షేత్రాలను నిర్వహించడమైనదని చెప్పారు. మా జిల్లాలో ఎక్కడా నిర్వహించినట్లుగా దాఖలాలు లేవు. ప్రధానంగా మా జిల్లాలో టొబాకో, కాటన్, శనగ ఇటువంటి పంటలు ఉన్నాయి. ఈ సమాధానంలో మంత్రి గారు చెబుతూ, ' ప్రధాన పంటలు మరియు ఉత్పాదకతలో అంతరాలు వంటి వాటి ఆధారంగా గ్రామాలను ఎంపిక చేయడమవుతుంది' అని చెప్పారు. ఎక్కడా కూడా ఏ అధికారి కూడా ఆయన పరిధిలో ఈ 10 హెక్టార్ల ప్రదర్శన నిర్వహించడం జరగలేదు.

...

ప్రత్యేకించి గౌరవ మంత్రి గారు దీనిపైన శ్రద్ధ తీసుకుని చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. చివరిలో గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, అధికారుల పనితీరును అంచనావేస్తున్నట్టుగా కూడా సమాధానం చెప్పారు. కానీ, మా జిల్లాలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ గారి మీద మిగతా వ్యవసాయశాఖాధికారుల మీద ఎటువంటి విధులు నిర్వర్తిస్తున్నారనే విషయమై గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాల్సి ఉంది. అలాగే, మా జిల్లాలో పొగాకు పంటకు సంబంధించిన విషయాన్ని ప్రత్యేకంగా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడే పొగాకు వేలాలు మొదలయ్యాయి. మార్కెట్ క్రాష్ అయింది. రైతులు ఏమి చేయాలో తెలియక నానాయాతన పడుతున్నారు. ఒక్కో వేలం పాట ద్వారా లక్ష గానీ, లక్ష యాభై వేల కేజీల పొగాకు అమ్మాల్సి ఉండగా, కనీసం పదిహేను కేజీల పొగాకుకు సంబంధించిన మార్కెట్ కూడా జరగడం లేదు. మల్టీనేషన్ కంపెనీలను రాష్ట్రానికి పిలిచి పొగాకు వేలాలను జరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గతంలో కూడా 2004వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మల్టినేషన్ కంపెనీ ప్రతినిధులను రాష్ట్రానికి పిలిపించి మాట్లాడటం జరిగింది. పొగాకు మార్కెట్ పైన ప్రత్యేక దృష్టి సారించాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎ.సురేష్ గారు రెండు, మూడు విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. అందులో మొదటిది క్రాప్ వైజ్, విలేజ్ వారీగా కూడా చంద్రన్న రైతు క్షేత్రాలను అమలుచేస్తే బాగుంటుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకవచ్చారు. ఇంకా ఎక్కువ అవకాశముంటే ఖరీఫ్ సీజన్‌లో భూ విస్తీర్ణాన్ని గ్రామాల వారీగా కూడా పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎందుకంటే, మరీ విపరీతంగా ఎక్స్‌టెన్షన్ తీసుకున్న కూడా మళ్లీ విఫలమయ్యే అవకాశం ఉంది. స్థాయిని బట్టి ఎ.డి.ఎ. గానీ, ఎ.ఓ. గానీ, ఎ.ఇ.ఓ. గానీ వాళ్ల లెవల్‌లో ఎంత మేరకైతే వాళ్లకు కంఫర్ట్‌నెస్ ఉంటుందో ఆ ప్రకారంగా ఒక్కో అధికారికి పది హెక్టార్లు, 25 ఎకరాలను కేటాయించడం జరిగింది. అవకాశం ఉన్నంతవరకు coming one year లో విలేజ్ వారీగా కూడా టేకప్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నది. క్రాప్ వైజ్‌గా కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోంది. రెండవ అంశం, రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్‌లో ఎన్ని రకాల పంటలనైతే రైతులు వేస్తున్నారో అన్ని రకాల పంటలను కూడా చంద్రన్న రైతు క్షేత్రంలో తీసుకోవడం జరిగింది. మూడవ అంశం క్రింద ఐదు వేల రూపాయలు చాలడం లేదనే విషయాన్ని సభ దృష్టికి గౌరవ సభ్యులు తీసుకురావడం జరిగింది. ఎందుకంటే, ఒక హెక్టారుకు ఐదు వేల రూపాయల చొప్పున రైతులను ప్రోత్సహించడం కోసం కేటాయించడం జరిగింది. ఆ మొత్తాన్ని ఇంకా పెంచాలంటే, దాని ఎస్టిమేషన్ చూసుకుని, బడ్జెట్ ప్రొవిజన్‌ను చూసుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అంచనా వేసిన తరువాతే ఒక హెక్టరుకు ఐదు వేల రూపాయల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులను ప్రోత్సహించడం కొరకు అవకాశం ఉన్నట్లైతే ఆ మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు, శ్రీ పోతుల రామారావు గారు పొగాకు పంట గురించి గానీ, అధికారుల పనితీరు గానీ, అదే విధంగా ప్రకాశం జిల్లాలో పొగాకు పంటకు సంబంధించిన వేలం పాట సరైన రీతిలో జరగడంలేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రకాశం జిల్లా విషయానికొస్తే ఎ.డి.ఎ. లు పన్నెండు మంది పనిచేస్తున్నారు. ఎం.ఇ.ఓ.లు **56** మంది ఉన్నారు. ఎ.ఇ.ఓ.లు **79** మంది ఉన్నారు. మొత్తం **147** మంది వ్యవసాయ శాఖాధికారులు ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో ఎక్కడ ఎప్పుడు ఈ చంద్రన్న రైతు క్షేత్రాలను ప్రభుత్వం టేకప్ చేసిందనే సమాచారం అందుబాటులో ఉంది. కావాలంటే గ్రామాల వారీగా పూర్తి సమాచారాన్ని కూడా గౌరవ సభ్యులకు ప్రభుత్వం తరఫున పంపించడం జరుగుతుంది. రెండవ అంశం క్రింద పొగాకు పంట విషయాన్ని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. పొగాకు ధర విషయంలో గానీ, పొగాకు పంట వేలం పాటకు సంబంధించిన సెంటర్స్ విషయంలో గానీ, రైతులు పడుతున్న ఇబ్బందుల విషయమై తప్పకుండా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. పొగాకు పంట రైతులతో మరియు పొగాకు కొనుగోలు దారులతో పాటుగా ప్రజాప్రతినిధులతో తప్పకుండా త్వరలోనే ఒక సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. త్వరలోనే ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందనే విషయాన్ని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ప్రశ్న నెం. 902 (125)** **శ్రీ గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారా ;**

అ) తూర్పు గోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్, మధ్య ప్రాచ్య, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్తూ, దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) ఆ విదేశాలలో ఉపాధిని పొందుతున్న మన రాష్ట్ర ప్రజల పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఆ హామీని అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**సమాచార మరియు పౌర సంబంధాలు మరియు ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథరెడ్డి) :**

అ) అవునండి.

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): స్పీకర్ సార్, గౌరవ మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానంగా "అవునండి" అని సమాధానం చెప్పారు. అంటే, ఇతర దేశాలకు మన రాష్ట్ర ప్రజలు ఉపాధి కోసం వెళ్లడం వల్ల మన దేశానికి విదేశీ మారక ద్రవ్యం ఏమైనా వస్తుందా అనే నా ప్రశ్నకు గౌరవ మంత్రి గారి నుంచి "అవునండి" అని సమాధానం వచ్చింది.

తదుపరి రెండవ ప్రశ్నకు సంబంధించి, "ఆ విదేశాలలో ఉపాధిని పొందుతున్న మన రాష్ట్ర ప్రజల పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా" అని అడిగిన ప్రశ్నకు గౌరవ మంత్రి గారి నుంచి "లేదండి" అని సమాధానం వెలువడింది.

అధ్యక్షా, వేలాది కోట్ల రూపాయల ఆదాయం మన దేశానికి, రాష్ట్రానికి గల్ఫ్ దేశాల్లో ఉపాధికోసం ఉన్నటువంటి తెలుగు వాళ్ల దగ్గర్నుంచి వస్తున్న విషయం మనకందరికి తెలుసు. ఆయా దేశాల్లో ఎంతో శ్రమపడుతూ, అనేక కష్టనష్టాలకు గురై చాలా ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. మన రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లుతున్న తెలుగు వాళ్లలో సరైన అవగాహన లేనందున, వెళ్లే ముందు కరెక్టుగా వీసాలు లేనందున, నకిలీ ఇమిగ్రేషన్‌తో అనేక మంది మధ్యదళారీల వల్ల మోసపోతూ ఆయా దేశాలకు ఉపాధి కోసం వెళ్లిన తదుపరి వాళ్లు పడుతున్న ఇబ్బందులు ఇంతా అంతా కాదు. నేను ఎన్నికల సమయంలో రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా చాలా విషయాలు తెలిసాయి. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలు నియోజకవర్గ పరిధిలో సుమారు 65 వేల మంది యువకులు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారున్నారు. ఇరాన్, ఇరాక్, కువైట్, దుబాయ్, సౌది, దోహా, ఖతార్ వంటి దేశాల్లో సుమారు 65 వేల నుంచి లక్ష మంది మధ్య మన తెలుగు వాళ్లు ఉపాధి కోసం వలస వెళ్లడం జరిగింది. అంత జనాభా ఆయా దేశాల్లో ఉపాధికోసం వెళ్లినవాళ్లల్లో కేవలం తూర్పు గోదావరి జిల్లాలోని రాజోలు నియోజకవర్గం నుంచి వెళ్లినవారే ఉన్నారు. ఆ తరువాత వై.ఎస్.ఆర్. కడప జిల్లా నుంచి కూడా ఉపాధి కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్లిన వాళ్లు కూడా చాలా మంది ఉన్నారు. ఎన్నికల సమయంలో నేను రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో చాలా మంది నన్ను అడిగారు. ఆ సందర్భంగా నేను వాళ్లకు ఒక మాటిచ్చాను. తప్పకుండా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే

ఇవాళ గల్ఫ్ దేశాల్లో మీ పిల్లలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా మిమ్మల్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవడమే గాకుండా ఎవరైనా ఆయా దేశాలకు ఉపాధి కోసం వెళ్లే సమయంలో ప్రత్యేకమైన అవగాహనతో కూడుకున్న నాలెడ్జ్‌ని అందించి మిమ్మల్ని ఇక్కడి నుంచి విదేశాలకు పంపించే ఏర్పాటును ప్రభుత్వ పరంగా చేస్తామనే విషయాన్ని నేను వాళ్లతో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, అదే సమయంలోనే ప్రజలకిచ్చిన మాటను తెలుగు దేశం పార్టీ దృష్టికి కూడా నేను తీసుకురావడం జరిగింది. అందు నిమిత్తం ప్రత్యేక సెల్‌ను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయవల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎవరు, ఏ గ్రామం నుంచి ఎంత మంది గల్ఫ్‌దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నారనే వివరాలు గానీ, ఏయే దేశాలకు వెళ్తున్నారని గానీ, వాళ్ల వీసాలకు సంబంధించిన సమాచారం గానీ, పాస్‌పోర్ట్‌కు సంబంధించిన సమాచారం గానీ, ఇమిగ్రేషన్‌కు సంబంధించిన సమాచారం గానీ కరెక్టుగా ఉందా, లేదా అని నిర్ధారించే నిమిత్తం ప్రత్యేక సెల్‌ను ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసినట్లైతే బాగుంటుందనేది ప్రభుత్వానికి నా సూచన. ఆ ప్రత్యేక సెల్‌కు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను గానీ, ఇతరత్రా డిపార్ట్‌మెంట్స్‌ను అనుసంధానం చేసి గ్రామాల వారీగా విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నట్టి వారి తాలూకు పూర్తి సమాచారాన్ని, వివరాలను ప్రభుత్వ విధిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నమోదుకాబడి ఉండాలనేదే నేను కోరుకుంటున్నాను.

రెండవ అంశం, ఇరాక్ దేశంలో ఈమధ్య కాలంలో అంతర్యుద్ధం జరిగిన సమయంలో చాలా మంది మన తెలుగువాళ్లు ఆ దేశంలో ఇబ్బందులుపడుతూ స్వదేశానికి రాలేక అక్కడే ఇరుక్కుపోయారు. ఇప్పటికి కూడా ఇంకా మన దేశానికి రాలేక అక్కడే చాలా దుర్భరమైన జీవితాన్ని మన తెలుగువాళ్లు గడుపుతున్నారు. నేను ఈమధ్య కువైట్ దేశానికి వెళ్లాను. తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంనుంచి ఉపాధి కోసం వెళ్లిన తెలుగు ప్రజలందరూ కలిసి "మేం చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఏదైనా ప్రమాదవశాత్తు గానీ, విధి నిర్వహణలో గానీ ప్రమాదం జరిగిన కారణంగా ఆయా దేశాల్లో ఎవరైనా చనిపోతే, ఆ శవాలను కూడా స్వదేశానికి తీసుకువచ్చే పరిస్థితి లేక ఎంతో దుర్భరమైన పరిస్థితులను మేం ఎదుర్కొంటున్నాం, ప్రభుత్వ ప్రతినిధిగా మీరు ఒకసారి కువైట్ దేశానికి రావాలని" వాళ్లు కోరారు. ప్రభుత్వ ప్రతినిధిగా రావడానికి వీలులేదని, నేను వ్యక్తిగతంగానే కువైట్ దేశానికి వస్తానని వాళ్లతో చెప్పి కువైట్‌కు వెళ్లి అక్కడ ఉన్నటువంటి ఇండియన్ హై కమీషన్‌తో నేను మాట్లాడటం కూడా జరిగింది. ఆ తరువాత కొంత మార్పు వచ్చింది. ఎంతో ధైర్యంతో, ఎంతో ఆత్మవిశ్వాసంతో కువైట్ మరియు దుబాయ్ వంటి దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు ఉన్నారు. ఆ విషయమై తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇతర దేశాల్లో ఉన్నటువంటి తెలుగు ప్రజల సంక్షేమం కొరకు సామాజికంగా గానీ, ఇతరత్రా గానీ సహాయపడటం జరుగుతుందనే మాటనివ్వడం జరిగింది. అందువల్ల నేనేమంటున్నానంటే, అంతర్యుద్ధం జరుగుతున్న ఇరాక్ దేశంలో మన తెలుగు ప్రజలు ఇంకా ఎవరైనా ఉన్నారా? ఒకవేళ ఉన్నట్లైతే వారిని రప్పించడం కోసంగానీ, రక్షించడం

కోసం గానీ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయవల్సిందిగా తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఉన్నటువంటి గల్ఫ్‌దేశాల్లో సౌది దేశంలో చాలా కఠినమైనటువంటి ఆంక్షలున్నాయి. అక్కడ చట్టాలే ప్రత్యేకంగా ఉన్నాయి. సరైన అవగాహన, విద్య, ఆలోచన శక్తి లేని, భాషా పరిజ్ఞానం లేని కారణంగా ఆయా దేశాలకు వెళ్లిన వెంటనే ఏవో చిన్న, చిన్న పొరపాట్ల వల్ల అక్కడి పోలీసులకు మన తెలుగు ప్రజలు దొరికిపోతున్నారు. వెంటనే ఆ కారణం చేత జైళ్లపాలౌతున్నారు. అలాగా సౌది లోని జైళ్లలో వివిధ తప్పుల వల్ల ఉన్నవారి సంఖ్యకు సంబంధించిన సమాచారం ఏమైనా ప్రభుత్వం వద్ద ఉందా? వాళ్ల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఆ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని గౌరవ మంత్రి గారి ద్వారా తెలియజేయవల్సిందిగా తమరిని అర్థిస్తున్నాను.

శ్రీ కె.శ్రీనివాసులు(కోడూరు): అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రం నుంచి దాదాపు కొన్ని లక్షల మంది బతుకుదెరువు కోసం చదువుకున్న నిరుద్యోగులైతేనేమి, చాలా మంది ముస్లిమ్ యువతనైతేనేమి, ఇతర వీకర్ సెక్షన్స్ చాలా మంది గల్ఫ్‌దేశాలకు గానీ అదే విధంగా ఈస్ట్ మిడి ల్ కంట్రీస్‌కు ఉపాధి నిమిత్తం పోతున్నారు. తద్వారా ఇక్కడి నుంచి ఆయా దేశాలకు వెళ్లిన తరువాత అక్కడ సరైన వసతి కల్పించుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మధ్యదళారులు ఇస్తున్న దొంగ వీసాల ద్వారా, దొంగ పాస్‌పోర్ట్స్ ద్వారా అక్కడకు వెళ్లిన తెలుగు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సరైన ఉపాధి అక్కడ లభించకపోవడం వల్ల, తిరిగి దేశానికి వచ్చే పరిస్థితి లేనందున చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఆవేదనతో సరైన ఉపాధి అవకాశాలు లేనందువల్ల అక్కడే డ్రైవర్స్‌గా గానీ, సర్వెంట్స్‌గా గానీ పనులు చేసుకుంటుండడం వల్ల సరైన భద్రత కరువైంది. సరైన ఉపాధి అవకాశాలు లేనందున ఇక్కడ నుండి వెళ్లిన తెలుగు ప్రజలు ముఖ్యంగా యువత రోడ్డున పడిన సందర్భాలున్నాయి. చిన్న, చిన్న కారణాల వల్ల చాలా మంది తెలుగు ప్రజలను అక్కడి ప్రభుత్వాలు జైళ్లల్లో ఉంచడం జరిగింది.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్. కడప జిల్లా నుంచి చాలా మంది నిరుద్యోగ యువకులు గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లడం జరిగింది. ముఖ్యంగా రైల్వేకోడూరు, బద్వేలు, రాజంపేట, రాయచోటి, మైదుకూరు నుంచే గాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాలైన గుంటూరు, ప్రకాశం, ఈస్ట్ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నుంచి కూడా చాలా మంది తెలుగు ప్రజలు గల్ఫ్‌దేశాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని లక్షల మంది ఈరోజున గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారు. ఆ విధంగా వలస వెళ్లిన తెలుగు వారి భద్రతకు సంబంధించిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అందు నిమిత్తం ప్రత్యేకంగా ఒక సెల్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లైతే ప్రయోజనముంటుందని నేను భావిస్తున్నాను. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్టుగా గల్ఫ్‌దేశాలకు వెళ్లిన తెలుగు ప్రజలు అనివార్య కారణాల వల్ల అక్కడే మరణిస్తే, ఆ శవాన్ని తీసుకురావడానికి కూడా అన్ని ప్రభుత్వ

ఆంక్షలు పూర్తయ్యి స్వదేశానికి తీసుకురావడానికి కొన్ని నెలలు పడుతోంది. అలాంటి సంఘటనలు మా రైల్వే కోడూరు, రాజంపేట ప్రాంతాల్లో చాలా చూశాం.

...

కొన్ని లక్షలమంది వలసలు పోతున్నారు. వారందరికీ భద్రతా చర్యలు తీసుకోవల్సిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారికి ప్రత్యేకంగా ప్రొటక్షన్ సెల్ ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. సోదర శాసనసభ్యులు చెప్పినట్లు అక్కడెవరైనా యాక్సిడెంట్ జరిగి చనిపోయినట్లైతే, డెడ్‌బాడీని అక్కడనుండి తీసుకువచ్చేందుకు కొన్ని నెలలు పడుతుంది. స్వయానా మాకోడూరులోగానీ, రాజంపేట, రాయచోటిలలో చాలా సందర్భాల్లో మేము గమనించాం. Indian Embassy తో, ఒక లోక్‌సభ సభ్యుని సహాయంతో మేము అక్కడ మాట్లాడించి డెడ్‌బాడీని తీసుకు వచ్చిన పరిస్థితి ఉంది. అక్కడకు వెళ్లిన మనవారికి ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ పి.రఘునాథరెడ్డి(పుట్టపర్తి): గౌరవ సభ్యులు సూర్యారావు గారు, శ్రీనివాసులు గారు విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న మనవారిగురించి ప్రస్తావించడం జరిగింది. ఒక తూర్పుగోదావరి జిల్లా నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాలనుండి కూడా మరీముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, కడప జిల్లాల నుండి వేలాదిమంది స్కిల్డ్ లేబర్స్, సెమీస్కిల్డ్ లేబర్స్, అన్ స్కిల్డ్ లేబర్స్ వీరంతా ముఖ్యంగా నర్సులు, డ్రైవర్స్ , భవననిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలు, కార్పెంటర్స్, పెయింటర్స్, ఎలక్ట్రీషియన్స్, వంటవారు, పనిమనుషులు, వాచ్‌మెన్ వేలాదిమంది ముఖ్యంగా గల్ఫ్ కంట్రీస్‌కు వలసపోతున్నారు.

గల్ఫ్ కంట్రీస్ నుండి డెవ్రాయిన్, ఒమెన్, సౌదీ అరేబియా, ఖతార్, ఇరాన్, యునైటెడ్ కువైట్ అరబ్‌లకు తరలివెళుతున్నారు. వీరిలో కొంతమంది స్కిల్డ్ వర్కర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, డాక్టర్స్ మరియు ఇతర ప్రొఫిషియనిస్ట్ వంటి వారు డెవలప్డ్ కంట్రీస్‌కు పోతున్నారు. వీరిలో ఎవరికీ అక్కడ ఇబ్బందులు రావడం లేదు. ఎవరైతే మరీ ముఖ్యంగా గల్ఫ్ కంట్రీస్ మధ్య పాత్యదేశాలకు పోతున్నారో వారికి అనేకరకమైన సమస్యలు, కష్టాలు, నష్టాలకు గురౌతున్నారు. కారణమేమంటే, నకిలీ ఏజెంట్స్, బ్రోకర్స్, వీరికి లేనిపోయిన భ్రమలు ఆశలు కల్పించి మీకు మంచి జీతాలు వస్తాయంటూ, మీకు మంచి జీవితం ఉంటుదని వారిని మభ్యపెట్టి వారికి ఫేక్ వీసాలు, ఫేక్ పాస్‌పోర్ట్స్ , విజిటర్స్ వీసాలు ఇచ్చి విదేశాలకు తరలిస్తున్నారు.

అక్కడకు పోయిన తరువాత వారి దగ్గరుండే వీసాలుకానీ, సర్టిఫికేట్స్‌ను తీసుకొని కంపెనీలకు అప్పగించి అక్కడ వాళ్లను కంటైనర్‌లలో పెడుతున్నారు. చీకటి గృహాల్లో బంధించి

12 గంటలు నుండి 16 గంటలు వరకు వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు, వారి ఆరోగ్యాలను కూడా సరిగా చూడడంలేదు, వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఈవిధమైన కష్టాలు, నష్టాలు, వారి బాధలను తొలగించేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో ఈరాష్ట్ర ప్రభుత్వం NRI empowerment cell అనే ఒక శాఖను ఏర్పాటు చేసి ఆశాఖను నాకు అప్పగించడం జరిగింది. ప్రత్యేకమైన సెల్ లేదు కానీ, ప్రత్యేకమైన డిపార్ట్‌మెంట్‌ను దానికోసం ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.

గౌరవ సభ్యులు సూర్యారావుగారు అడిగారు.. ఇరాక్‌లో అంతర్‌యుద్ధం వచ్చింది. అంతర్‌యుద్ధం సున్నీ షియాస్  అనే రెండు మతాల మధ్య వచ్చిన ఈయుద్ధం జరిగిన సందర్భంలో ఇక్కడనుండి అక్కడకు వలసపోయిన వారు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రాణాలు అరచేతిలో ఉంచుకొని ప్రాణాపాయంతో భయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు Ministry of External Affairs శ్రీమతి సుష్మాస్వరాజ్ గారితో స్వయంగా మాట్లాడారు. నేను కూడా మేడంను స్వయంగా కలసి మనవారి కష్టాలు, నష్టాలు, బాధలు చెప్పడం వలన ఈ భారత ప్రభుత్వం Free Air Pass ఇచ్చింది, Temporary exit వీసాలు ఇచ్చింది, long passport లు ఇచ్చింది. ఒక్కపైసా కూడా ఖర్చు లేకుండా 161మంది ఎవరైతే ఇరాక్‌లో ఇబ్బంది పడుతున్నారో వారందరినీ ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు తరలించింది అక్కడ ఏపీ భవన్‌లో వారికి భోజన ఏర్పాట్లు చేసి, అక్కడ నుండి వారిని హైదరాబాదుకు తరలించి, అక్కడనుండి ప్రత్యేకమైన వాహనంతో వారి ఊర్లకు చేర్చడం జరిగింది. **(బెల్ )** శ్రీకాకుళం నుండి ఒకరూ, విశాఖపట్నం నుండి 6 మంది, ఈస్ట్‌గోదావరి నుండి 26 మంది, వెస్ట్‌గోదావరి నుండి 123మంది కృష్ణాజిల్లానుండి 1 గుంటూరు జిల్లా నుండి 3 అనంతపురం నుండి 1 మొత్తం 161మంది విదేశాల్లో ఇబ్బంది పడేవారిని ఈప్రభుత్వం తీసుకువచ్చి వారి ఇండ్లకు సురక్షితంగా చేర్చడం జరిగింది.

(బెల్ )

ఎక్కడన్నా ఎవరైనా ఇబ్బంది పడుతుంటే, లిబియాలో అంతర్‌యుద్ధం ఉన్న సమయంలో 500మంది టెక్నికల్ వర్కర్స్ కర్నూల్ నుండి వెళ్లి అక్కడ సింగ్ నగర్‌లో ఉన్నారు. అక్కడున్న వారిలో 75మంది వారి విల్లింగ్‌తో ఒక్కపైసా ఖర్చు కూడా లేకుండా భారత ప్రభుత్వం సహకారంతో ఈరాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా వారి ఊర్లకు తరలించింది. అదేవిధంగా ఉజ్‌బెకిస్తాన్‌లో ఫిలిపైన్ లేబర్ వలన దాదాపు నూటయాభై (రెండునూర్లు, యాభై) మంది అంతర్‌యుద్ధం వలన ఇబ్బంది పడుతుంటే, ఆ Embassy కి లేఖలు రాయడం జరిగింది, హైకమీషన్‌ను సంప్రదించడం జరిగింది వారిని కూడా కష్టాలనుండి తొలగించడం జరిగింది. అదేవిధంగా గుంటూరు నివాసి టంగుటూరి శ్రీనివాసరావు చింతలపూడి గ్రామం, దుగ్గిరాల మండలం అనే వారు అక్కడ కిడ్నాప్ కాబడి ఉంటే, దానిపై కూడా హైకమీషన్‌తో మాట్లాడి వారిని కూడా ఇక్కడకు తీసుకురావడం జరిగింది.

యుఎస్ఏలో వేణుగోపాల్ అని అభ్యర్థిని అక్కడ చంపివేయబడి ఉంటే హైకమీషన్‌తో సంప్రదించి ఆ డెడ్‌బాడీని కూడా అక్కడనుండి తీసుకురావడం జరిగింది. ఇక్కడనుండి ఆన్‌లైన్ అప్లికేషన్ పెట్టాం. హెల్ప్‌లైన్ పెట్టాం, లైజనింగ్ ఆఫీసర్‌ని పెట్టాం ఎవరైనా ఇబ్బందులు పడేవారుంటే చెప్పమని చెప్పడం జరిగింది. హైకమీషన్‌ను సంప్రదిస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ ః ఓకే..

శ్రీ పి.రఘునాథరెడ్డి(పుట్టపర్తి) ః అంతేకాకుండా ఎవరైతే విదేశాలకు పోతున్నారో వారి వివరాలు సేకరించి ఎన్‌ఆర్ఐ డిపార్ట్‌మెంట్‌కు పంపించమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతీ జిల్లాలో ఆ ప్రాసెస్ ఉంది. ఎన్‌ఆర్ఐ వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్ పెట్టాం. వెబ్‌సైట్ నెంబర్స్‌కూడా ఆన్‌లైన్‌లో ఉంచాం. అక్కడ మనవారికి ఏకష్టం వచ్చినా నష్టం వచ్చినా ఇబ్బందులు వచ్చినా ఎన్‌ఆర్ఐ డిపార్ట్‌మెంట్ ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది.

(ఈ దశలో వైఎస్‌ఆర్‌సీపి సభ్యులు శ్రీ కె.శ్రీనివాసులు, అధికారపక్ష సభ్యులు శ్రీ జి.సూర్యారావు గారు మాట్లాడేందుకు మైకు కోరుతూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు. )

MISTER SPEAKER: You got sufficient answer.

Now, Question No.644 Minister for health.. మీరడిగిన దానికంటే, ఎక్కువగా చెప్పారు మంత్రిగారు. సూర్యారావు గారు మీరు టైం చూడాలండీ, ప్లీజ్.. టైం లేదు.. ఓకే...

శ్రీ జి.సూర్యారావు(రాజోలు): స్పీకర్ గారు మీరెంత Handsome గా ఉంటారో అంత అందంగా సభ జరుగుతుంది. మంత్రులనుండి ఈరోజు మాకు సంతృప్తిగా సమాధానాలు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః అవన్నీ అవసరం లేదు..

శ్రీ జి.సూర్యారావు(రాజోలు): చాలాకాలం నుండి మాకోనసీమ ప్రాంతాలనుండి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన, అక్కడున్న వారికోరిక ఒకటి అధ్యక్షా, మాతరఫున ఒక సెల్ పెట్టండి, ప్రభుత్వాలు మాకోసం ఉన్నాయనేటటువంటి ఒక ఆలోచన మాకు కలిగించండి వారి కోరిక ఏదైతే ఉందో ఆకోరిక మేరకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈరోజు ప్రభుత్వం ఎన్‌ఆర్ఐ డిపార్ట్‌మెంట్ ఏర్పాటుచేసింది. ఆడిపార్ట్‌మెంట్ యొక్క తీరుతెన్నులు, విధివిధానాలు విస్తృతస్థాయిలో, మండల, గ్రామ స్థాయిలో కూడా జిల్లా కలెక్టర్స్ ప్రచారం చేస్తే, తప్పకుండా గల్ఫ్ కంట్రీస్ వెళ్లే వారు దగాపడరని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఆరకమైన నిర్ణయం

తీసుకుంటున్నామని తెలియజేసినందుకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆనందరావు గారూ..

శ్రీ ఎ.ఆనందరావు(అమలాపురం): నమస్కారం అధ్యక్షా, మా అమలాపురం నియోజకవర్గంలో గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు చాలా ఎక్కువమంది ఉన్నారు. వారు అక్కడకు వెళ్లిన తరువాత అక్కడ వారు ఒక సంవత్సరం ఉండొచ్చు లేదా రెండు సంవత్సరాలు ఉండొచ్చు లేదా ఎక్కువ కాలం ఉండొచ్చు. కానీ ఈ సంవత్సరం, రెండు సంవత్సరాల లోపలనే వారి పేర్లు రేషన్‌కార్డుదారుల లిస్ట్ నుండి తొలగిస్తున్నారు. అలా తొలగించకుండా ఉంటే మంచిది. ఎందుకంటే తిరిగివచ్చినవారు ఇక్కడ ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి తొలగించవద్దని గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి) : విదేశాలకు వెళ్లేవారందరినీ వెబ్‌సైట్‌లో పొందుపర్చాం. వెబ్‌సైట్‌లో పొందుపరచిన వారి ఎవరి పేరునూ తొలగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**MR. SPEAKER: Question No.644, Minister for Health and Medical Education.**

ప్రశ్న నెం.**644(126)**

**సభ్యులు :**

**డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి.**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్యవిద్యా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

ఎ) రాష్ట్ర విభజన తర్వాత అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా మారినట్టి మదనపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటున్నదా?

బి) మదనపల్లెను స్మార్ట్ సిటీగా అభివృద్ధిపరచడమే కాకుండా రాష్ట్రంలో ఏర్పాటు చేయవలసిందిగా విభజన చట్టంలో ప్రతిపాదించిన వైద్యా విద్య సంస్థలు వంటి ఏవేని ఉన్నత సంస్థలను మదనపల్లెలో ఏర్పాటు చేసే అవకాశం ఉందా, అయితే ఆ వివరాలేమిటి?

సి) మదనపల్లెలో ప్రభుత్వరంగంలో లేదా ప్రైవేటు రంగంలో లేదా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

<u>వైద్య విద్య శాఖా మంత్రి ( శ్రీ కామినేని శ్రీనివాస్ ) ః</u>

ఎ) రాష్ట్ర విభజన తర్వాత, ఆరోగ్య రంగం తీవ్రంగా ప్రభావితమైంది. రాష్ట్రంలో వైద్య సంస్థలన్నింటిని పటిష్టపరచడానికి ప్రభుత్వం ప్రతిచర్యను చేపడుతున్నది. ఈతేదీ నాటికి మదనపల్లె నియోజకవర్గంలో వైద్య సంస్థలకు సంబంధించి ఎటువంటి నిర్ధిష్ట ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగు లేవు.

బి) లేదండి.

సి ) లేదండి.

మిస్టర్ స్పీకర్ ః తిప్పారెడ్డి గారూ..

శ్రీ దేశాయ్ తిప్పారెడ్డి(మదనపల్లి)ః అధ్యక్షా నేను కూర్చునే ఈసీటు చాలా కన్‌జెస్టెడ్‌గా ఉంది, నేను నిలుచొనేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. దీనిని సరిచేయాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: We will look into it.

శ్రీ దేశాయ్‌తిప్పారెడ్డి(మదనపల్లి)ః అధ్యక్షా మదనపల్లి మెడికల్ సెంటర్, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ఉంది. చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ వైద్య కళాశాలకు సంబంధించి నిర్థిష్ట ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవన్నారు. 2005వ సంవత్సరం మెడికల్ సెంటర్‌ను మెడికల్ కాలేజిగా శాంక్షన్ చేశారు. కొన్ని కారణాల వలన అది materialize కాలేదు. అది పెండింగ్‌లో ఉన్నట్లు కాదు. ఆ కాలేజినే convert చేసి ఇంకొక మెడికల్ కాలేజి ఇస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అది మెడికల్ సెంటర్‌గా ఫేమస్ కావడంవల్ల More than ten constituencies కి మదనపల్లి సెంటర్‌గా ఉంది. మొదటి నుండి మెడికల్ సెంటర్‌గా ఫేమస్ కావడం వల్ల

అందరూ అక్కడకు వస్తారు. మదనపల్లి నుండి ఎటుపోవాలన్నా బెంగళూరు 130కిలోమీటర్స్, తిరుపతి 130కిలోమీటర్స్, వేలూరు కూడా 150కిలోమీటర్స్ దూరం ఉంది. అక్కడి ప్రజలు కూడా చాలా పేదవారున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కచ్చితంగా మెడికల్ సెంటర్‌ను కన్వర్ట్ చేయడమో లేదా మరో మెడికల్ సెంటర్‌పై ప్రభుత్వంతో చర్చించి ఏదొక మెరుగైన పని కచ్చితంగా చేయాలి. దానితోపాటు మరేదైనా ప్రతిపాదనలు కచ్చితంగా తీసుకొని మాప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేయండి. మంత్రిగారు ఇటీవల తిరుపతి పర్యటనలో తిరుపతి-చిత్తూరు మధ్య ఆరు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు పెడుతున్నాము అన్నారు. అన్నీ మెడికల్ కాలేజీలు ఒకేదగ్గర పెడితే, ప్రతి 10కిలోమీటర్స్‌కు ఒక మెడికల్ కాలేజీ పెడితే, రోగులు ఎక్కడనుండి వస్తారు అధ్యక్షా. ఇప్పటికే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బెడ్ ఆక్యుపేషన్స్ లేవు, సరైన సదుపాయాలు లేవంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. మదనపల్లికి మెడికల్ కాలేజీ వచ్చిందంటే, we will have adequate patients. Definitely most successful center అవుతుంది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని అక్కడెక్కడో ఏర్పాటు చేసే మెడికల్ సెంటర్స్‌ను మదనపల్లికి మార్చడమో, లేదా ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ స్థాయినిపెంచడమో, లేదా ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమో మరేదైనా చేయాల్సిందిగా కోరుతున్నాను. వెనుకబడిన మా మదనపల్లి ప్రాంతంపై సానుకూల దృక్పథంతో నిర్ణయం తీసుకోవాల్సిందిగా నేను తమను అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః సత్యన్నారాయణ గారు..

(ఈ సందర్భంలో వైద్య, విద్యాశాఖ మంత్రి శ్రీ కె.శ్రీనివాస్‌గారు, మరియు సభ్యులు సత్యన్నారాయణ గారు తమతమ స్థానం నుండి లేచారు. )

MR.SPEAKER ః Minister గారు.. wait... డా. సత్యన్నారాయణ గారు..

శ్రీ ఆకుల సత్యన్నారాయణ(రాజమండ్రి-సిటీ)ః అధ్యక్షా ధన్యవాదాలు, ఈరోజు ఇంతకు మునుపు ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రిగారు రూ.122 కోట్లుతో Medical Infrastructure, MRI గానీ, ఇతరత్రా ఎక్యూప్‌మెంట్స్ గురించి చెప్పారు, సంతోషం. ఈనాడు మన రాష్ట్రంలో ఏ హాస్పటల్‌లో చూసినా డాక్టర్ల కొరత నర్సుల కొరత ఎంత తీవ్రంగా ఉందో మంత్రిగారి దృష్టికి ఈవిషయం చాలా సార్లు తీసుకురావడం జరిగింది. మిష్నరీ ఉన్నంత మాత్రాన ప్రజలకు వైద్యం దొరకదనీ తమద్వారా సభకు తెలియజేస్తున్నాను. దీనితోపాటు డాక్టర్స్ రిసోర్సెస్ కానీ, ప్యారామెడికల్ రిసోర్సెస్ కానీ, పెంచుకోడానికి ముఖ్యంగా గతంలో రాష్ట్రం కలసి ఉన్నప్పుడు National pool All India pre medical test అని అప్పట్లో మనకున్న Presidential రూల్ వల్ల మనకు ఆరోజున మీ ఇష్టం అయితే జాయిన్ అవ్వండి లేకపోతే, లేదు అనడం జరిగింది. కాబట్టి ఈరోజైనా మన Human resources, Doctors resources,

specialists ను పెంచుకోవడం కన్నా ఆ స్కూల్‌లో మనం జాయిన్ కావడానికి అవకాశాలు గౌరవ ఆరోగ్యశాఖా మంత్రిని Human resources మంత్రి వర్యులను నేను కోరుతున్నాను. ఎందుకంటే, ఈరోజున సభ్యులు ఎంఆర్ఐ అంటున్నారు ఎంఆర్ఐ పెట్టినంత మాత్రాన ఎంఆర్ఐ టెక్నీషియన్ లేకుండా ఏవిధమైన పనిజరుగదు, radiologist, interpretation లేకుండా రోగికి ఏవిధమైన సదుపాయం కలుగదని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ప్రతీ కాలేజీ, ప్రతిహాస్పటల్‌లో కూడా కేజీహెచ్ నుండి కింద వరకు నర్సింగ్ స్టాఫ్ పదిమంది ఉండాల్సిన చోట ముగ్గురూ, అలాగే డాక్టర్స్ కొరత ఉంది. దీనిపై తగుచర్య తీసుకోవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రామచంద్రారెడ్డి గారూ..

శ్రీ సీహెచ్.రామచంద్రారెడ్డి(పీలేరు)ః అధ్యక్షా మదనపల్లి భారతదేశంలోనే అతిపెద్ద డివిజన్ హెడ్‌క్వార్టర్ తమద్వారా మనవి చేసేదేమంటే, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ బ్రిటీష్ కాలం నుండి కూడా tuberculosis అంటే,  క్షయవాధికి ప్రపంచవ్యాప్తంగా రోగులు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునేవారు.  డాక్టర్ తిప్పారెడ్డి గారు చెప్పినట్లు మదనపల్లి మెడికల్ సెంటర్‌లో మెడికల్‌కాలేజీ పెడితే, పేద ప్రజలందరికీ చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. తమద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే, తిరుపతి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక కేంద్రం అక్కడ ఎయిమ్స్ తరహాలో సిమ్స్ హాస్పటల్ కూడా All India Institute of Medical Sciences తరహాలో అభివృద్ధి చేసే అవకాశం ఉందా అందుకేమయినా నిధులు కేటాయించిందా లేదా ప్రతిపాదనలు ఏమన్నా ఉన్నాయా అని కూడా నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః వెంకటరెడ్డి గారూ..

శ్రీ జంకె వెంకటరెడ్డి(మార్కాపురం) ః  అధ్యక్షా ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవు, డాక్టర్స్ లేరు. స్థానిక శాసనసభ్యులు జనార్థన్ గారు కూడా విజిట్ చేశారు. పేపర్లలో కూడా వచ్చింది. ఆ కళాశాలకు డాక్టర్లను, కావల్సిన పరికరాలు ఇవ్వాల్సిందిగా త్వరలో ఆ లోటుపాట్లను పూర్తి చేయాల్సిందిగా కోరుకుంటున్నాను. అలాగే మార్కాపురంలో 100పడకల ఆసుపత్రిలో కూడా డాక్టర్లు లేక ఈనాడు చాలామంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి బాధలు పడుతున్నారు. ఆ ఆసుపత్రి దాదాపు 20సంవత్సరాల కిందట కట్టారు. దానికి మరమ్మతులు చేసేందుకు రూ.80.00లక్షలతో ప్రతిపాదనలు పంపించగా ఇప్పటివరకు మంజూరు కాలేదు. కాబట్టి గౌరవ మంత్రిగారు నిధులు మంజూరు చేసి ఆసుపత్రి మరమ్మత్తులు చేపట్టాలనీ, అలాగే ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారు..

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః అధ్యక్షా, ముందుగా గౌరవసభ్యులు తిప్పారెడ్డి గారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, మొన్న మదనపల్లి ఏరియా ఆసుపత్రిలో సర్జరీ చేశారు. చిత్తూరు జిల్లాలో రెండు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఇప్పటికే ఉన్నాయి. కుప్పంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలా, పద్మావతి మెడికల్ కాలేజీ, అలాగే వెంకటేశ్వరా మెడికల్‌కాలేజి. చిత్తూరులో అపోలో వారు ఒక మెడికల్ కాలేజీ పెడదామన్నారు చంద్రగిరిలో ప్రపోజల్ వచ్చింది. ఈరోజు మీ అందరికీ తెలుసు ఆరోగ్యవరం అక్కడ హెల్త్ బాగుంటుందని క్షయవ్యాధికి చాలాకాలం నుండి శానిటోరియం ఉండేది. ఒకప్పుడు ప్రపోజల్ వచ్చింది కానీ, ఇప్పుడు వారే విరమించుకున్నారు, మా దగ్గర ఏమీ ప్రపోజల్స్ లేవు. తప్పకుండా ఆ ప్రాంతంలో ఎవరైనా ప్రైవేట్ వారు వైద్య కళాశాలను పెడతామని వస్తే తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది, అన్ని ప్రయత్నాలు చేద్దాం. ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రభుత్వం రూ.350కోట్లుతో కాలేజి పెట్టి ప్రతి సంవత్సరం రూ.30కోట్లు ఖర్చుపెట్టే పరిస్థితి లేదు. ఎవరన్నా ప్రైవేట్ కాలేజిలు పెడితే.. మీరనచ్చు ప్రైవేట్ వారిని ఎందుకు ప్రోత్సహిస్తున్నారని అనొచ్చు అందులో 50శాతం సీట్లు ప్రభుత్వమే ఇస్తుంది ప్రజలకు మంచి వైద్యం అందుతుంది. ఆ కారణంచేత ఎవరు పెట్టినా సరే మనం ప్రోత్సహిస్తాం. ఇప్పుడైతే, ఆ ప్రతిపాదన లేదు. ఆకుల సత్యన్నారాయణ గారు చెప్పినట్లు డాక్టర్ల కొరత ఉంది. గత వారం రోజుల క్రితమే 120మంది డాక్టర్లును కాంట్రాక్ట్ బేసిస్‌పై తీసుకునేందుకు ఆర్థికశాఖ నుండి అనుమతులు వచ్చాయి. రిక్రూట్‌మెంట్ చేస్తాం మరో 541 మంది డాక్టర్స్‌ను ప్రతిపాదనలు పంపాము పరిశీలనలో ఉంది. రామచంద్రా రెడ్డి గారు శానిటోరియం గురించి అడిగారు, అలాగే తిరుపతి ఏరియాలో ఈరెండూ మెడికల్‌కాలేజీలు, రూయా, స్విమ్స్ హాస్పటల్ మరియు బర్డ్స్ హాస్పటిల్ అన్నీ ఉన్నాయి. ముఖ్యమంత్రిగారి ఆలోచన వాటిని ఏవిధంగా చేస్తే అక్కడొక Institute of Excellence Medical Hub గా తయారు చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. అంతపెద్ద కాంప్లెక్స్ మన రాష్ట్రంలో ఎక్కడా లేదు. ఇప్పటికే ఉన్న హాస్పటల్స్‌లో స్విమ్స్ చాలా ఎక్కువ సర్వీస్ చేస్తుంది. తప్పకుండా చెబుతాను. వెంకటరెడ్డి గారు గౌరవ సభ్యులు అడిగారు రిమ్స్ హాస్పటల్స్ మూడుచోట్ల ఆరోజు పెట్టారు ఆమూడుచోట్ల సిబ్బందిని వేరే విధానంలో రిక్రూట్ చేశారు. కడప, ఒంగోలు, శ్రీకాకుళంలలో ఆనాడు ఏర్పాటు చేసిన రిమ్స్ హాస్పటల్స్‌ను ఏవిధంగా మైన్ స్ట్రీమ్‌లోకి తీసుకు రావల్సి ఉందో పరిశీలిస్తాం. వేరే హాస్పటల్స్‌లోని డాక్టర్స్‌ను నియమించేందుకు సమస్య ఉంది. పైగా అక్కడున్న కాంట్రాక్టర్ కూడా పాతగవర్నమెంట్‌లో విఫలం అయ్యారు వీటన్నింటిపై పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

(ఈసందర్భంలో రవాణాశాఖా మంత్రిగారు మరియు నందిగామ శాసనసభ్యులు మాట్లాడేందుకు మైకు కోరుతూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు. )

మిస్టర్ స్పీకర్ ః వెయిట్... ఒన్ మినిట్ మినిస్టర్ గారు.. Let the Member speak.

శ్రీమతి తంగిరాలసౌమ్య(నందిగామ) : నమస్కారం అధ్యక్షా మాది నందిగామ నియోజకవర్గం. నందిగామ పట్టణంలో గవర్నమెంట్ హాస్పటల్ చాలా ఘోరంగా ఉంది. ఇది 50పడకల ఆసుపత్రి డాక్టర్స్ కొరత కారణంగా రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ ఆసుపత్రి జాతీయ రహదారికి సమీపంగా ఉండడం వలన యాక్సిడెంట్ కేసెస్ ఎక్కువుగా ఉన్నాయి. ఎమర్జెన్సీ కేసెస్‌లు అధికంగా ఉంటున్నాయి. అటువంటి వారిని విజయవాడకు తరలిస్తున్నారు. దయచేసి మా సమస్యను దృష్టిలో ఉంచుకొని డాక్టర్లను నియమించగలరని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు) : తప్పకుండా త్వరలో చర్యలు తీసుకుంటాం.

MR. SPEAKER: Question No.831 Minister for Roads and Buildings.

**ప్రశ్న నంబరు : 831 (127)**
**సభ్యులు**

**శ్రీ గద్దెరామమోహన్ :**

**గౌరవనీయులైన రవాణా,రోడు, మరియు భవనాల శాఖా మంత్రి గారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?**

ఎ) విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిని వెడల్పు చేయడం కోసం ఏమైనా నిధులు మంజూరు చేయటమయిందా?

బి) అయితే, విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత?

సి) టెండరు ప్రక్రియ పూర్తి అయిందా ? అయితే ఆపనులు ఎప్పుడు ప్రారంభించడమవుతుంది?

డి) ఎప్పటిలోగా పనిని పూర్తి చేయడమవుతుంది?

**రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి (శ్రీ సిద్దా రాఘవరావు)ః**

ఎ ) లేదండి, ఎన్‌హెచ్‌డిపి 3వ దశ క్రింద కేంద్ర ప్రభుత్వం డిబిఎఫ్‌ఓటి విధానంలో బిఓటి (టోల్) ] క్రింద రోడ్డు పనిని చేపట్టినందున నిధుల మంజూరు ప్రశ్న ఉత్పన్నం కాదు.

బి) ఈ ప్రశ్న వర్తించదు.

సి అండ్ డి ) ఇపిసి విధానం క్రింద డాక్యుమెంట్లు తయారు చేయడం కోసం ప్రస్తుతం మెస్సర్స్ కన్సల్టెంట్ ఫీడ్‌బ్యాక్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించడమయింది. 2015, మార్చి నాటికి డాక్కుమెంట్లు సిద్ధం అవుతాయని ఆశించడమయింది. కేంద్ర ప్రభుతంచే ఇపిసి డాక్యుమెంట్లను ఆమోదించిన వెంటనే టెండర్లు పిలవడమవుతుంది.

...

మిస్టర్ స్పీకర్ః గద్దె రామ్మోహన్ గారు

శ్రీ గద్దె రామ్మోహన్(విజయవాడ–ఈస్ట్)ః స్పీకర్ సర్, విజయవాడ నగరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక ముఖ్యమైన నగరం. ఆ నగరానికి జిల్లా హెడ్‌క్వార్టర్స్ మచిలీపట్టణంలో ఉంది. నిరతంరం విజయవాడ, మచిలీపట్టణం మధ్యలో ట్రాఫిక్, సరైన రోడ్డు లేకపోవడం వల్ల ప్రతీ రోజూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. గత ప్రభుత్వం సరిగా సమన్వయం చేసుకోలేకపోవడంవల్ల, ఒక ప్రొసెస్ శాంక్షన్ అయినా రోడ్డు నిర్మాణం జరగలేదు. ఫోర్‌లేన్ రోడ్డు ఏర్పాటు చేయడానికి 93 శాతం ల్యాండ్ అక్విజిషన్ చేసి ప్రభుత్వానికి ఇవ్వడం కూడా జరిగింది. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పుడైనా మీరు కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, బి.ఒ.టి. పద్దతిలో కాకపోయినా, నేరుగా నిధులను శాంక్షన్ చేయించే అవకాశం ఏమైనా ఉందా అని అడగటమే కాకుండా, విజయవాడ – మచిలీపట్టణం రోడ్డుకి, విజయవాడ ప్రధాన కూడలి అయిన బెంజ్ సర్కిల్‌లో ఉన్న ఫ్లైఓవర్‌కి, రెండింటికీ కనెక్షన్ పెట్టటం వలన, ఆ బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ పనులు కూడా ఆగిపోవడం జరిగింది. ఆ ఫ్లై ఓవర్‌ని, ఈ రోడ్డునీ విడగొట్టి, రెండింటికీ వేర్వేరు నిధులు తీసుకొచ్చినట్లయితే, వీలైనంత తొందరగా ఆ రోడ్డు నిర్మాణం చేపట్టే అవకాశాలున్నాయి. కాబట్టి, దానికోసం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి, నేషనల్ హైవే ద్వారా నిధులను తీసుకొచ్చి, విజయవాడ – మచిలీపట్టణం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఆ రోడ్డు చాలా అత్యవసరమైనది అని మీద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

(సభ్యులు శ్రీ బోడె ప్రసాద్ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః బోడె ప్రసాద్‌గారు.

శ్రీ బోడె ప్రసాద్(పెనమలూరు)ః అధ్యక్షా నమస్కారం. విజయవాడ నగరం బందరురోడ్డు, పోరంకి, పెనమలూరు ప్రాంతాలలో విస్తరించి ఉంది. ముఖ్యంగా ఆ ప్రాంతాలన్నీ దాదాపు 28 కిలోమీటర్ల వరకు నగరంలో కలిసిపోయే పరిస్థితి ఉంది. అలాగే హైవే సుమారు 70 కిలోమీటర్లు మచిలీపట్టణం వరకూ ఉంటుంది. అలాగే 12 కల్యాణ మండపాలు రోడ్డు ఫేసింగ్‌తో నేషనల్ హైవేను ఆనుకొని ఉన్నాయి. అలాగే 20 రెసిడెన్షియల్ కాలేజీలు నారాయణ, చైతన్య కాలేజీలు గాని, ఇంజనీరింగ్ కాలేజీలు గాని బందరు రోడ్డుకు ఫేసింగ్‌తో ఉన్నాయి. అలాగే 20 స్కూల్స్, 4 కార్పోరేట్ హాస్పిటల్స్ కూడా ఉన్నాయి. దాదాపుగా 16 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే, దాదాపు గంట సమయం పడుతుంది. ప్రాణాలు పోయినా, సమయం పోయినా మనం తెచ్చుకోలేము. కాబట్టి, ఈ బందరు రోడ్డుని తక్షణం విస్తరణ చేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా వేడుకొంటున్నాను. అలాగే, సగటున రోజుకు ఒక యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇవన్నీ ప్రభుత్వం వెంటనే గమనించాలని కోరుతున్నాను. ఈరోజు 100 అడుగులు ఉన్న బందరు రోడ్డు దాదాపు 32 అడుగులు మాత్రమే అభివృద్ధి చేయడం జరిగింది. అటూ ఇటూ కూడా ఎటువంటి ల్యాండ్ అక్విజిషన్ చేయకుండా, ఉన్న ప్రాంతాన్నే అభివృద్ధి చేస్తే, దాదాపుగా 100 అడుగులు వచ్చే అవకాశాలున్నాయి. కాబట్టి, తక్షణం ఆ రోడ్డును అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తూ మీద్వారా అభ్యర్థిస్తున్నాను.

(సభ్యులు శ్రీ పీల గోవింద సత్యనారాయణ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః గోవింద సత్యనారాయణగారు

శ్రీ పీల గోవింద సత్యనారాయణ(అనకాపల్లి)ః అధ్యక్షా, మాది విశాఖపట్టణం జిల్లా, అనకాపల్లి నియోజకవర్గంలో ప్రధానమైన సమస్య ఏమంటే శారదానది పాత బ్రిడ్జి ఉంది.

మిస్టర్ స్పీకర్ః మీకు సంబంధించిన క్వశ్చన్ కాదు, మీ ఏరియాకు సంబంధించినది కాదు ఇది.

శ్రీ పీల గోవింద సత్యనారాయణ(అనకాపల్లి)ః అధ్యక్షా, మేజర్ ఇష్యూ. హుద్‌హుద్ తుపాన్ సమయంలో మా గౌరవ మంత్రిగారు శ్రీ సిద్దా రాఘవరావుగారు కూడా వచ్చారు. శారదా నది పాత బ్రిడ్జి వర్క్ ఆగిపోయి ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతోంది. ఆ బ్రిడ్జి పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. మా మంత్రిగారు శ్రీ గంటా శ్రీనివాసరావుగారి హయాంలో శాంక్షన్ చేయడం జరిగింది. ఆ బ్రిడ్జి పనులకోసం ఈరోజు వరకు మూడుసార్లు రివ్యూ పెట్టాం. **R&B Minister** గారు కూడా మూడుసార్లు వచ్చి చూశారు. ఆ బ్రిడ్జి ఈరోజుకి కూడా కార్యరూపం దాల్చటంలేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే

నగరమంతా విస్తరించి ఉంది. ఆ బ్రిడ్జి కండిషన్ బాగోలేదని వాహనాలను కూడా అనుమతించటం లేదు. ఆ బ్రిడ్జి ఇన్‌కంప్లీట్‌గా, కాంట్రాక్టరు వర్క్‌ను మధ్యలో నిలిపివేయడం వలన మూడు సంవత్సరాల నుంచి ఈరోజు వరకు కూడా పనులను చేపట్టలేదు.

ఇంకో ప్రధానమైన సమస్య ఏమంటే ఆర్.టి.సి. డిపోను కూడా హుదూద్ తుపాన్‌లో గౌరవ మంత్రిగారు చూడటం జరిగింది. ఈరోజు వరకు అది కూడా కార్యరూపం దాల్చలేదు. తమరిద్వారా మరొక్కసారి గౌరవ మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. అనకాపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా రెండు సమస్యలు, ఒకటి ఆర్.టి.సి. డిపో, రెండవది శారదా నదిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి కాలేదు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని వీలైనంత త్వరగా ఆ పనులను పూర్తి చేస్తారని కోరుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఉప్పులేటి కల్పన గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్‌ః కల్పన గారు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ సమాధానం డైవర్టు అవుతోంది సర్ అని మైకు లేకుండా అన్నారు)

మిస్టర్ స్పీకర్‌ః డైవర్టు కాదు లెండి.

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు)ః అధ్యక్షా నమస్కారం.విజయవాడ– మచిలీపట్టణం నేషనల్ హైవే అనేది కృష్ణా జిల్లా ప్రజలకు నిజంగా ఒక తీరని కలగా మిగిలిపోయింది. ఎన్నో సంవత్సరాల నుంచి ఇదిగో వస్తుందీ, అదిగో వస్తుందీ, వైడెనింగ్ జరుగుతుందీ అని ఎదురు చూస్తూ ఉన్నాం. ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లా, విజయవాడకు ఎప్పుడు వచ్చినా బెంజ్ సర్కిల్ దగ్గర ఫ్లైఓవర్, కనకదుర్గ గుడి దగ్గర ఫ్లైఓవర్, రోడ్డు వైడెనింగ్, అదేవిధంగా, విజయవాడ– మచిలీపట్టణం రోడ్డు వైడెనింగ్‌ను తప్పకుండా మేం గెలిచిన వెంటనే చేస్తాం, స్టార్ట్ చేస్తాం, త్వరితగతిన దానిని పూర్తి చేస్తాం అని హామీ ఇవ్వటం జరిగింది. మరి ఇప్పటికే 9 నెలలు గడిచింది. ఇప్పటివరకూ ఆ దిశగా ఏమీ పనులు ప్రారంభం కాలేదు. ఈ జాతీయ రహదారి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది మచిలీపట్టణం – విజయవాడ, అదేరకంగా హైదరాబాదు నుంచి నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్‌కు, అక్కడ నుంచి మచిలీపట్టణం పోర్టుకి కనెక్ట్ చేసే రోడ్డు కాబట్టి దీనికి చాలా ప్రాధాన్యత ఉంది.

మా పామర్రు నియోజకవర్గం విజయవాడకి, మచిలీపట్టణానికి మధ్యలో ఉంది. మరి హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్లటానికి ఎంతో సమయం పడుతుంది. ఈ ట్రాఫిక్,

రోడ్డు వైడెనింగ్ జరగకపోవటం వలన విజయవాడ నుంచి మచిలీపట్టణం వెళ్లటానికి ఎంతో సమయం పడుతుంది. అంతేగాక అంబులెన్స్‌లో ఎవరైనా పేషెంట్స్ హాస్పిటల్స్‌కి మచిలీపట్టణం నుంచి విజయవాడకు వెళ్లేటప్పుడు మధ్యలోనే ప్రాణాలు పోతున్నాయి. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకుని వెంటనే కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చైనా సరే, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఏమీ నిధులు పెట్టలేదని చెబుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని వెంటనే రోడ్డు వైడెనింగ్ పనులు చేపట్టి  ప్రజల ప్రాణాలను కాపాడాలి. అదేవిధంగా, మేము పడుతున్న అవస్థలను కూడా తీర్చాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ....

శ్రీ సిద్దా రాఘవరావు(దర్శి)ః అధ్యక్షా, ఈ ప్రాజెక్టు National Highways Authority of India వాళ్ల పొసెషన్‌లో ఉంది. దీనిగురించి ఆల్‌రెడీ.. ఇది విజయవాడ-మచిలీపట్టణం NH-9 సెక్షన్‌లో 00 నుంచి 64 1/2 కిలోమీటర్ల వరకూ ఉంది. దీనిని బిఒటి పద్ధతిలో National Highway Development Project, Phase-III లో తీసుకోవడం జరిగింది. దీనికొరకు ఆల్‌రెడీ 92 శాతం Land Acquisition కూడా పూర్తి అయింది. కానీ, దీంట్లో కొన్ని సమస్యలు రావడం వలన, కాంట్రాక్టరు చేయకపోవడం వలన ఆల్‌రెడీ రద్దు చేయడం జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించి EPC పద్దతిలో డాక్యుమెంట్లను Government of India వాళ్లు రెడీ కాగానే పంపిస్తామని చెప్పారు. మార్చి నెలాఖరులోపు వస్తాయని ఆశిస్తున్నాం. M/s Feedback Infra Private Limited వాళ్లకి ఈ డాక్యుమెంటేషన్‌ను తయారు చేయమని కేంద్రప్రభుత్వం ఆదేశించటం జరిగింది. ఆ డాక్యుమెంటేషన్ పూర్తికాగానే, మార్చి నెలాఖరులోపల పంపమని నిన్ననే National Highways అధికారులతో కూడా మాట్లాడటం జరిగింది. మార్చి నెలాఖరులోపల వస్తాయని చెప్పటం కూడా జరిగింది. EPC పద్దతిలో  డాక్యుమెంట్లను Government of India వాళ్లు అనుమతించిన పిమ్మట, టెండర్లును ఆహ్వానించి, వెంటనే పనులు పూర్తి చేయటం జరుగుతుంది. ఎందుకంటే సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్‌గారు దీని గురించి అడగటం జరిగింది. వాస్తవానికి మచిలీపట్టణంలో పోర్టు కూడా రాబోతుంది. చాలా ముఖ్యమైన పోర్టు అది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు గాని, గూడ్స్ ట్రాన్స్‌పోర్టు గాని, ఇవన్నీ చాలా అవసరం. ఈ పోర్టు అవసరాన్ని ఆలోచించి ప్రభుత్వం తరపున మేము కూడా ఒక లెటరును రాయడం జరిగింది.

అదేవిధంగా బెంజ్ సర్కిల్ వద్ద కూడా చాలా అవసరం. అదీకూడా ఫాలో అప్ చేయడం జరుగుతుంది. అలాగే సభ్యులు శ్రీ బోడె ప్రసాదరావుగారు కూడా ప్రతీరోజూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. ఆ ఏరియాలో కల్యాణ మండపాలు, స్కూల్స్ ఉన్నాయి, యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, ఇబ్బందులు పడుతున్నారు అని చెప్పారు. కాబట్టి, మేము వెంటనే వాటిపైన స్పందించడం జరుగుతుంది. అలాగే సభ్యురాలు శ్రీమతి ఉప్పులేటి కల్పన

గారు కూడా అడగటం జరిగింది. కనకదుర్గ గుడి దగ్గర ఫ్లైఓవర్ గురించి అడగటం జరిగింది. ఈ ఫ్లైఓవర్ ఆల్‌రెడీ టెండర్ల స్టేజికి వచ్చింది. వెంటనే టెండర్లు పిలిచి, ఆ వర్క్‌ను కూడా స్టార్ట్ చేస్తాం. ముఖ్యమంత్రిగారు కూడా దీనిమీద ఆల్‌రెడీ రెండు, మూడు రివ్యూలు పెట్టడం జరిగింది. National Highways Department తో టెండర్లు పిలవటానికి ఆల్‌రెడీ సిద్ధం చేశాం. వెంటనే అది పూర్తి చేస్తాం. అలాగే బెంజ్ సర్కిల్‌ది కూడా వీటితో కలిసి ఉంది. తప్పకుండా దీనితోపాటు వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది.

...

అదేవిధంగా అనకాపల్లికి సంబంధించిన అంశాలను గౌరవ సభ్యులు సభ దృష్టికి తేవడం జరిగింది. వారు అడిగిన బ్రిడ్జ్ పనులు, ఆర్టీసీ బస్ డిపో అంశాలను నేను పర్సనల్‌గా పరిశీలించి, వారికి లెటర్ పంపించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీమతి కల్పన గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రిగారు విజయవాడ వచ్చినప్పుడు చెప్పారని కొన్ని అంశాలను ప్రస్తావించడం జరిగింది. తప్పకుండా వీటిమీద దృష్టిపెట్టి, దీనికి సంబంధించిన వర్క్స్ అన్నీ కూడా పూర్తి చేస్తాము. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆగేదే లేదు.

మిస్టర్ స్పీకర్ః రామమోహన్ గారూ, ఇది మీ ప్రాంతానికి సంబంధించినది కాదు కదండీ?

శ్రీ గద్దె రామమోహన్(విజయవాడ-ఈస్ట్)ః సార్, దీన్లో బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ కూడా ఇంటర్ కనెక్ట్ అయ్యి ఉన్నది. నేను మొన్న మీ ఆఫీసుకు కూడా రావడం జరిగింది. దురదృష్టవశాత్తూ ఆ ప్రశ్న వాయిదా పడింది. కాబట్టి, ఈ బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్‌ని, దీనిలోనుండి డిస్కనెక్ట్ చేసి, రెండు, రెండు ప్రాజెక్టులుగా తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ సిద్దా రాఘవరావు(దర్శి)ః అధ్యక్షా, ఈవిషయమై ఒకసారి అధికారులతో మాట్లాడి, దీనినుండి బ్రిడ్జ్ వర్క్‌ను కట్‌చేసి సపరేట్‌గా తీసుకునేందుకై ఏమైనా పాజిబులిటీస్ ఉంటే, తప్పకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.842, మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్.

**ప్రశ్న నెం.842 (128)**

**సర్వశ్రీ**
**గొట్టిపాటి రవికుమార్,**
**ఆదిమూలపు సురేష్,**
**పోతుల రామారావు, - ఎం.ఎల్.ఏ.లు**

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) అద్దంకి–నార్కట్‌పల్లి–మేదరమెట్ల నాలుగు లైన్ల రోడ్డును వేయడం కోసం దానిని పూర్తి చేయకముందే ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ ఎన్.ఏ.ఎం. ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్‌కు ముగింపు ధృవపత్రాన్ని జారీ చేసిన విషయం వాస్తవమేనా ; లేనట్లైతే, ఆ పనుల వివరాలను తెలియజేస్తారా;

బి) ప్రాజెక్టు మొత్తం వ్యయమెంత మరియు ప్రాజెక్టును పిపిపి విధానం క్రింద చేపట్టడమయిందా; అయితే, ఆ వివరాలేమిటి ;

సి) కాంట్రాక్టు రాయితీ గడవుకాలమెంత మరియు భూ సేకరణకు పూర్తిగా పరిహారాన్ని చెల్లించడమయిందా; ఆ వివరాలేమిటి?

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి శ్రీ సిద్దా రాఘవరావు:**

ఎ) ఆంధ్రప్రదేశ్, పిపిపి ఛీఫ్ ఇంజనీరు (ఆర్ & బి) 06.03.2014 (రాష్ట్ర విభజనకు ముందు) తేదీన రాయితీ ఒప్పందంలోని నిబంధనలను అనుసరించి తాత్కాలిక ముగింపు ధృవపత్రాన్ని జారీ చేసారు.

బి) ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.1196.840 కోట్లుగా వుంది. ప్రాజెక్టును పిపిపి విధానం క్రింద చేపట్టి, 190.380 కి.మీ. పొడవుగల పనిని పూర్తి చేయడమయింది. మిగిలిన 21.480 కి.మీ. పొడవు గల పనిని భూసేకరణ అంశం పెండింగులో ఉన్నందున చేపట్టలేదు.

సి) రాయితీ గడువు కాలం 18.01.2011 తేదీ నుండి 24 సంవత్సరాలుగా ఉంది. ఈ పిపిపి ప్రాజెక్టు రోడ్డు రికార్డు తెలంగాణ రాష్ట్రం వద్ద ఉన్నందున, పిపిపి ప్రాజెక్టుల విభజన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రాసెస్‌లో ఉన్నందున, భూ సేకరణ మొదలైన వాటిపై చెల్లించిన పరిహారం వివరాలు లభ్యంగా లేవు.

మిస్టర్ స్పీకర్ః రవికుమార్ గారూ.

శ్రీ గొట్టిపాటి రవికుమార్(అద్దంకి)ః అధ్యక్షా, మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, రోడ్లు కంప్లీట్ కాకమునుపే, టోల్ వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడి గితే, రాయితీ నిబంధనల ప్రకారం తాత్కాలిక టోల్ అని చెప్తున్నారు. రోడ్లు కంప్లీట్ అయిన తరువాత టోల్ వసూలుకు పర్మిషన్ ఇస్తే బాగుంటుంది. రోడ్లు కంప్లీట్ కాకముందే, టోల్ వసూ లుకు పర్మిషన్ ఇవ్వడం వల్ల, ముఖ్యంగా, పి.పి.పి. విధానంలో చేపట్టిన ఈ పనులు పూర్తికాక మునుపే టోల్ వసూలుకు పర్మిషన్ ఇచ్చిన తరువాత ఇంకా చేయాల్సి వున్న పనులు పూర్తి చేయడంలో దృష్టి పెట్టడం లేదు. అధ్యక్షా, ఈ రోడ్డుకు సంబంధించి ఇంకా 24 కి.మీ. మేర పనులు పెండింగులో ఉన్నాయి. ఆ రోడ్డుకు రెండు సంవత్సరాల క్రితం టోల్‌గేట్ పెట్టుకోవడా నికి పర్మిషన్ ఇచ్చారు. అప్పటినుండి, ఇప్పటి దాకా పెండింగ్‌లో ఉన్న ఒక్క పనిని కూడా ఆ కాంట్రాక్టరు చేయలేదు. దీనివల్ల యాక్సిడెంట్‌లు ఎక్కువగా జరుగుతున్నాయి. అదేవిధంగా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో జరిపిన భూసేకరణలో, ఇంకా వంద ఎకరాలకుపైగా భూములకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. ఉదాహరణకు, నా నియోజకవర్గమైన అద్దంకి ప్రాంతంలో 49 ఎకరాలకు పైగా భూసేకరణ చేస్తే, కేవలం 70 సెంట్లకు మాత్రమే చెల్లించడం జరిగింది. ఇంకా 49 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. అదేవిధంగా, గ్రామ హద్దుల్లో చాలా స్ట్రెచెస్ తీసు కున్నారు. ఒక్క స్ట్రెచ్‌కు కూడా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. ఇప్పటికి రోడ్డు వేసుకొని రెండు సంవత్సరాలకుపైగా అయ్యింది. టోల్‌గేట్‌లు కూడా పెట్టుకుని వసూలు మాత్రం చేసుకుంటూ ఉన్నారు. అదేవిధంగా ఏల్చూరు లాంటి గ్రామాల్లో, బరియల్ గ్రౌండ్ నుండి రోడ్డు వెళ్ళింది. డబ్బులిచ్చి, కొత్తగా బరియల్ గ్రౌండ్‌ని కొనిపెడతామన్నారు. ఇంతవరకు ఆ గ్రామానికి బరియల్ గ్రౌండ్ కూడా లేకుండా చేశారు. మంత్రి గారు మాట్లాడుతూ, ఈ పత్రాలు ఇంకా మా దగ్గరకు రాలేదు. తెలంగాణ ప్రభుత్వం దగ్గరున్నాయి అని చెప్పడం ఏమాత్రం కూడా సమంజసం కాదు. ఇప్పటికి దాదాపు సంవత్సరం అయ్యింది. ఇవన్నీ కూడా తక్షణమే మంత్రిగారు ప్రత్యేకమైన దృ ష్టిపెట్టి, ఆ పత్రాలను వెంటనే తెప్పించి, ఈ రోడ్డుని త్వరగా పూర్తి చేయాలని మంత్రిగారిని కోరు తున్నాము. అదేవిధంగా బ్రాహ్మణపల్లి, పిడుగురాళ్ళలో కూడా భూసేకరణ పూర్తయ్యింది. ఎప్ప టిలోగా ఈ బైపాస్ రోడ్లు నిర్మిస్తారు? అదేవిధంగా ముఖ్యంగా నా నియోజకవర్గంలో అద్దంకి టౌన్ లిమిట్స్ దాదాపు 6 కి.మీ. మేర ఉంది. ఎన్నో ఒంపులున్నాయి. ఆ రోడ్డుని వైడెనింగ్ చేయ డంవల్ల చాలామంది నష్టపోతున్నారు. దానిమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి అద్దంకి మునిసిపాలిటీకి బైపాస్‌ను శాంక్షన్ చేయమని, గౌరవ మంత్రిగారిని కూడా పలుమార్లు కోరడం జరిగింది. తక్ష ణమే అద్దంకి మునిసిపాలిటీకి బైపాస్‌ను శాంక్షన్ చేయాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః సురేష్ గారూ.

DR.A.SURESH(SANTHANUTHALAPADU): Sir, NAM Expressway Private Limited is an important one which has been created for laying out important road. Before bifurcation it was under united state , ఛీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వాళ్ళు, పి.పి.పి. మోడ్‌లో ఈ రోడ్డును వేశారు. But after bifurcation, it has become an interstate road. We have asked clearly, whether it has been executed under PPP mode or not. This work has been taken up with Rs. 1200 crores. We were told that this is not a viable project and there was also some gap for the execution of work, as far as financial resources are concerned and there was some gap also. The Government has come up with some viability Gap Fund. We were told that some amount of Rs. 400 to 500 crores was given under Viability Gap Fund . We would like to know that, under PPP Agreement, if they put a condition like this, అంటే, సుమారు 190 నుండి 200 కి.మీ.ల రోడ్డులో, 20 నుండి 25 కి.మీ. స్ట్రెచ్‌లు చూపిస్తున్నారు and allow them to collect toll like this, and as it is constituting very important junction. They were even not completing the project, but were collecting the toll. When Government is coming up with Some Viability Gap Fund and when the project is not completed, I would request through you for removing this type of Clauses. Now, the State has been bifurcated and we are independent. We are not worried about the Contractor who so ever he may be, but we are worried about the safety and security of the passengers. కాబట్టి, రాబోయే కాలంలో కూడా ఇలాంటి రోడ్లు ఏమైనా చేస్తే మాత్రం, ఖచ్చితంగా ప్రాజెక్టు కంప్లీట్ కాకుండా, ప్రోరేటా బేసిస్‌లో టోల్ వసూలు చేసే వెసులుబాటు మాత్రం దయచేసి కల్పించవద్దని, మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, నేషనల్ హైవేస్ గానీ, స్టేట్ హైవేస్ గానీ అవసరమే. రోడ్లు వేయడం మంచిదే. కానీ వేసేటప్పుడు, ల్యాండ్ అక్విజిషన్ కోసం షాపులు, హౌసెస్ పడగొట్టి తీసుకుంటున్నారు. వేసేటప్పుడు వాళ్ళందరికీ కాంపెన్సేషన్ ఇస్తాం, రీహాబిలిటేషన్ ఇస్తామని చెప్పి, రోడ్డు వేసిన తరువాత కనబడకుండా పోతున్నారు. సంబంధిత శాఖలను అడిగితే, రోడ్డు వేసిన వాళ్ళను అడగమని చెప్తున్నారు. సభ్యులు రవికుమార్ గారు చెప్పినట్లు, కొన్నిచోట్ల బరియల్ గ్రౌండ్స్ పోతున్నాయి, కొన్నిచోట్ల డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్స్ పగులగొట్టేస్తున్నారు. వాటిని మరలా వేయడం లేదు. Kindly review the matter with your department. వాళ్ళు సైట్స్ తీసుకున్నా, హౌస్ తీసుకున్నా, బరియల్ గ్రౌండ్ తీసుకున్నా, డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్ పగులగొట్టినా వాటిని రెస్టోర్ చేయాల్సిన అవసరముంది. ఎస్, మినిస్టర్ గారూ.

శ్రీ సిద్దా రాఘవరావు(దర్శి)ః అధ్యక్షా, అద్దంకి-నార్కెట్‌పల్లి-మేదరమెట్ల, నాలుగు లైన్ల ప్రాజెక్టు ఇది. దీని పొడవు 212.500 కి.మీ. ఉంటుంది. పి.పి.పి. మోడ్ లోని బి.ఓ.టి. విధానం కింద ఎన్.ఏ.ఎం. ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్‌కు ఈ ప్రాజెక్టును ఇవ్వడం జరిగింది. వీళ్ళకి రెండున్నర సంవత్సరం కాలపరిమితి పెట్టి, 24 సంవత్సరాలు టోల్ కలెక్షన్‌కు అనుమతివ్వడం జరిగింది. ఈ రోడ్డు మొత్తం పొడవు 212.500 కి.మీ.లలో, 87.500 కి.మీ.పొడవు రోడ్డు తెలంగాణ

ప్రాంతంలో ఉంది, 144.500 కి.మీ. ఆంధ్రాలో ఉంది. అయితే, కొన్ని కారణాల వల్ల అక్కడక్కడ డిస్ప్యూట్స్ ఉన్నందువల్ల ఈ రోడ్డు అక్కడక్కడా ఆగిపోవడం జరిగింది. కానీ ఇది ఇప్పుడు జరిగింది కాదు. కేవలం గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఇదంతా జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నేను దీనికి సంబంధించిన రికార్డులన్నింటినీ పరిశీలించడం జరిగింది. కన్స్ట్రక్షన్ ఒప్పందం, క్లాజ్-1035 ప్రకారం, ప్రభుత్వం తరపున జాప్యం ఉన్నచో, గుత్తేదారుకు గుర్తింపు ధృవపత్రం జారీ చేసే అవకాశమున్నదని దానిలో చెప్పడం జరిగింది.

...

అందువల్ల వారికి టోల్ వసూలు చేసుకునే వెసులుబాటు గత ప్రభుత్వంలోనే కల్పించడం జరిగింది. దీనికి సంబంధించిన రికార్డులు తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నాయి. ఇటీవల వారికి లేఖ కూడా రాశాం. రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఫైల్స్ తెప్పించుకొని, రికార్డులను పరిశీలించి విధివిధానాల ప్రకారం చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు గొట్టిపాటి రవి కుమార్ గారు ్ల అక్కడ బరియల్ గ్రౌండ్ గాని, భూసేకరణ గాని, త్రాగునీటి పంపులు పగిలిపోయినపుడు వాటికి డబ్బులు ఇవ్వలేదని మా దృష్టికి తీసుకొరావడం జరిగింది. వాటిని కూడా సమీక్షించి బాధితులకు పరిహారం ఇప్పించడం, అవసరమైతే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కొన్నిచోట్ల ఆర్ఓబీలు, ఆర్యూబీలు ఇంకా పూర్తికాలేదని, భద్రత చర్యలు తీసుకోవాలని గౌరవసభ్యులు డా.సురేష్ గారు చెప్పారు. భవిష్యత్తులో ఇచ్చే పీపీపీ మోడ్ గాని, సేఫ్టీ మెజర్స్ తీసుకొని పద్ధతి ప్రకారం చేయాలని వారు కోరడం జరిగింది. వాటన్నింటిని కూడా పరిశీలిస్తాం. ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఫ్రేం చేసుకొని ముందుకు వెళుతుంది. గతంలో జరిగిన వాటిపై సమీక్ష చేసి బాధితులకు ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది.

అలాగే గౌరవసభ్యులు గొట్టిపాటి రవి కుమార్ గారు అద్దంకి బైపాస్ రోడ్డు గురించి అడిగారు. దానిని కూడా పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం.

రాష్ట్రంలో అన్ని రోడ్లు దశల వారీగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. వాటిపై తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళుతాం.

**MR.SPEAKER: Question No.746 Minister for HRD.**

**Question No.746 (129)**

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది **సమాచారం తెలియజేస్తారా ;**

అ) రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య ఎంత ;

ఆ) సదరు ఉపాధ్యాయులు సెలవుపై వెళ్లినప్పుడు ఆ పాఠశాలలను మూసివేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్య ఏమిటి ?

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ గంటా శ్రీనివాసరావు)

అ)

| | | |
|---|---|---|
| ప్రాథమిక పాఠశాలలు | – | 7997 |
| ప్రాథమికోన్నత పాఠశాల | – | 124 |
| ఉన్నత పాఠశాలలు | – | 14 |
| మొత్తం | – | 8035 |

ఆ) లేదండీ, ఉపాధ్యాయుడు దరఖాస్తు చేసి సెలవుపై వెళ్లినప్పుడు, పాఠశాలలో బోధనాల కోసం, మండల విద్యాధికారి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ : నమస్కారం అధ్యక్షా, 8,035 పాఠశాలల్లో 8,035 మంది ఏకోపాధ్యాయులున్నారని గౌరవమంత్రి గారు చెప్పారు. ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లినపుడు పాఠశాలలో బోధన కోసం మండల విద్యాధికారులు (ఏం.ఈ.ఓలు) చూస్తారన్నారు. రాష్ట్రంలో దాదాపు 900 మంది ఏం.ఈ.ఓల కొరత ఉంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఇన్‌చార్జ్ ఇస్తున్నారు. వారు వారి స్కూల్స్, వారి మండలాన్ని చూసుకోలేకపోతున్నారు. శాశ్వత ప్రాతిపదికపై ఏం.ఈ.ఓలను నియమించాలని కోరుతున్నాను. అంతేకాకుండా దాదాపు 90 మంది ఉప విద్యాధికారుల కొరత ఉంది. వారిని కూడా సాధ్యమయినంత త్వరగా నియమించాలని కోరుతున్నాను.

చాలా ప్రభుత్వ పాఠశాలలో 10 మంది విద్యార్థులుంటే 8 మంది అధ్యాపకులు ఉన్నారు. అటువంటి పాఠశాలలను చూస్తే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15000 మంది అధికంగా ఉపాధ్యాయులు ఉన్నారు. భారత విద్యా చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లినపుడు పాఠశాలలో బోధనాల కోసం మండల విద్యాధికారులు (ఏం.ఈ.ఓలు) చూస్తున్నారని గౌరవ మంత్రి గారు అంటున్నారు. ఏం.ఈ.ఓలు

పాఠశాలను చూసుకొనే పరిస్థితి లేదు. ఎందుకంటే నా నియోజకవర్గంలో ఐదు మంది ఏం.ఈ.ఓలు ఉండాల్సి ఉంటే నలుగురు ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్స్ ఏం.ఈ.ఓలుగా ఉన్నారు. వారు స్కూల్స్ చూసుకుంటారా, మండలాన్ని చూసుకుంటారా అర్థం కావడం లేదు. ఎక్కువగా ఉన్న అధ్యాపకులు ఉన్న చోట కొంత మందిని తగ్గించి తక్కువగా ఉన్న 8,000 స్కూల్స్‌లలో వారిని అలాట్ చేయవచ్చు.

దాదాపు 80 శాతం పాఠశాలలలో మరుగుదొడ్లు, త్రాగునీరు సౌకర్యాలు లేవు. వాటిపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే స్కూళ్లలో నైట్ వాచ్‌మెన్ లేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. వాటిపై కూడా తగిన చర్యలు తీసుకొని సాధ్యమైనంత త్వరగా వాచ్‌మెన్లను నియమించాలని కోరుతున్నాను.

చాలా పాఠశాలలో విద్యార్థులకు గేమ్స్, ఎన్‌సీసీలు నిర్వహించడం లేదు. ప్రతి పాఠశాలలలో గేమ్స్‌ను నిర్వహించాలని, ఎన్‌సీసీలను కూడా ప్రోత్సహించాలని కోరుతున్నాను. అలాగే చాలా పాఠశాలలలో కంప్యూటర్స్ ఉన్నాయి గాని వాటి నిర్వాహణకు కంప్యూటర్ ఆపరేటర్స్ లేరు. ఒక పాఠశాలలో కనీసం ఒకరిని గాని ఇద్దరిని గాని నియమిస్తే విద్యార్థులకు కంప్యూటర్స్ విద్యను నేర్పించడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే కంప్యూటర్స్ పూర్తిగా చెడిపోయే అవకాశం ఉంది.**(బెల్)**దీనిపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Eswari Garu.

శ్రీమతి ఈశ్వరి గిడ్డి(పాడేరు) : అధ్యక్షా, 8,035 ఏకోపాధ్యాయ పాఠశాలు రాష్ట్రంలో ఉన్నాయని గౌరవ మంత్రి గారు చెప్పారు. ముఖ్యంగా విద్యా హక్కు చట్ట ప్రకారంగా 1:30 ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తితో ఖచ్చితంగా ఉండాలని చట్టం చెబుతుంది. కాని చట్టానికి భిన్నంగా ఉపాధ్యాయులు లేని సర్కారీ పాఠశాలలు కూడా దాదాపు 900 పాఠశాలలు ఉన్నాయి.

గతంలో విద్యా వాలంటీర్ల వ్యవస్థ కొనసాగించడం వలన ఇటువంటి పాఠశాలలో విద్యా వాలంటీర్ల ద్వారా విద్యను అందించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం విద్యా బోధకులను నియమించి ఆ పాఠశాలకు కేటాయింపులు చేశాయి. కాని ఆ విద్యా బోధకులను కూడా తీసివేశారు. ఇటువంటి ఇబ్బందులలో ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు 7,897, ప్రాథమికోన్నత పాఠశాల 124, ఉన్నత పాఠశాలలు 14 ఉన్నాయని గౌరవ మంత్రి గారు అన్నారు. ప్రాథమిక పాఠశాలలలో 1 నుంచి 5 తరగతులు, ప్రాథమికోన్నత పాఠశాలలలో 6 నుంచి 8 తరగతులు అలాగే ఉన్నత పాఠశాలలలో 6 నుంచి 10 తరగతులు ఉంటాయి. 'బడి పిలుస్తోంది' అన్న గొప్ప కార్యక్రమం ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలలలో చదవాలని ఉంది. ఈ ఏకోపాధ్యాయ పాఠశాలల వల్ల గ్రామీణ బడుగు బలహీనవర్గాలు, మత్స్యకారులు, గిరిజన

ప్రాంతాలలో ఉన్న పిల్లలకు సరైన, నాణ్యమైన విద్య అందకపోవడం వల్ల మధ్యలోనే చదువు మానివేస్తున్నారు. డ్రాప్అవుట్స్ శాతం పెరుగుతోంది.

MR.SPEAKER: Please put your question.

శ్రీమతి ఈశ్వరి గిడ్డి(పాడేరు) : అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. ఇన్ని ఇబ్బందులున్నా పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరతను, మౌలిక సదుపాయాలను తీర్చవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. సర్క్యులర్ ఆర్.సి.3ను ప్రవేశపెడుతూ క్లస్టర్ విధానాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనివల్ల గతంలో 2008వ సంవత్సరంలో దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు Success Schools ప్రారంభించారు. వాటిలో ప్రాథమిక పాఠశాల చుట్టుప్రక్కల ఉన్న విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు తరలించడం వల్ల అక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, కోటి రూపాయలు మంజూరు చేస్తామని . . .

(బెల్)

ఒక్క నిమిషం అధ్యక్షా.

MR.SPEAKER: Please complete.

శ్రీమతి ఈశ్వరి గిడ్డి(పాడేరు) : అధ్యక్షా, ఇంగ్లీషు మీడియం పాఠశాలను ప్రవేశపెడుతున్నామని చెప్పి ఇంగ్లీషు మీడియంకు సంబంధించిన ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్ల మౌలిక సదుపాయాలను కల్పించలేకపోవడం వల్ల సక్సెస్ పాఠశాలలు విఫలం అయ్యాయి. కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ వచ్చిన తరువాత కూడా 2011వ సంవత్సరంలో మోడల్ స్కూల్స్‌ను ప్రవేశపెట్టారు. మండలానికి ఒక మోడల్ స్కూల్‌ను పెట్టారు. పూర్తి మౌలిక సదుపాయాలు, స్టాఫ్ లేకపోవడం వల్ల ఆ పాఠశాలలు కూడా **(బెల్)** సక్సెస్ కాలేదు. ఇలాంటి క్లస్టర్ విధానం వల్ల గ్రామీణ, గిరిజన, దళిత, మత్స్యకార ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమైనారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పోస్టులను పెంచాలని, పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

...

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్(విశాఖపట్నం-సౌత్): అధ్యక్షా, ధన్యవాదాలు. Aided Primary School and Secondary School Education కు సంబంధించి చిన్న ఇబ్బంది ఉంది. ఇక్కడ సవతి తల్లి ప్రేమ అనేది కనిపిస్తోంది. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే టీచర్లకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లకు ఇచ్చే సదుపాయాలు ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాను. వారికి జీతాలు 5,6 నెలలు అయితేకానీ అందడం లేదు. వారికి 5 నెలలు జీతం అందకపోతే ఆ ఉపాధ్యాయులు ఏరకంగా ఉద్యోగాలు చేస్తారు అని అడుగుతున్నాను.

ట్రెజరీ నుంచే డబ్బు వెడుతుంది. అది ఒకటో తారీఖున వెడితే బాగుంటుంది. వాళ్ళు కూడా మనస్ఫూర్తిగా  పనిచేస్తారు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు Act 37 of 2005 వచ్చింది.  Actually increments 1980వ సంవత్సరం నుంచి ఉండేవి. ఈ యాక్ట్ ఎప్పటినుంచి వచ్చిందో, ఆరోజు నుంచి ఇంప్లిమెంట్ చెయ్యకుండా, 1980వ సంవత్సరం నుంచి ఇంప్లిమెంట్ చేసి, ఆ టీచర్స్‌కి అప్పటికే ఇచ్చిన increments ను, ఆరోజు నుంచి  టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ దగ్గర నుంచి డిడక్ట్ చెయ్యడం మొదలుపెట్టారు. వారి జీతాలనుండి ప్రతినెలా రూ.2,000 నుంచి 9,000 వరకూ కూడా deduction చెయ్యాల్సిందే. రిటైర్‌మెంట్ వయస్సుకి వచ్చిన వారికి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో సుమారు రూ.9 లక్షల వరకూ కటింగ్ పెట్టేశారు. రిటైర్‌మెంట్ అయిన వారు ఇల్లు కొనుక్కుందాము అనుకుంటారు, అటువంటి వారికి పూర్తిగా జీరో చేసి, ఆ అమౌంట్ ఇవ్వడం జరిగింది.  దయచేసి enactment of Act వచ్చిన 2005 సంవత్సరం నుండి మాత్రమే ఇంప్లిమెంట్ చెయ్యవలసిందిగా గౌరవ మంత్రివర్యులని కోరుకుంటున్నా. అలాగే promotional opportunities కూడా గవర్నమెంటు స్కూల్ టీచర్స్‌కి ఎలా చేస్తున్నారో, అదేవిధంగా చెయ్యమని కోరుకుంటున్నాం. అలాగే శాలరీస్ విషయానికొస్తే, రిటైర్‌మెంట్ వయస్సు 58 సంవత్సరాలనుంచి 60 సంవత్సరాలకు పెరిగినందున, అప్పుడే రిటైర్ అయ్యి, ఈ పెంపు వలన మరలా ఉద్యోగంలో కొనసాగుత్ను వారికి, జూన్ నుంచి ఇప్పటివరకూ కూడా జీతాలు అందలేదు. దయచేసి మంత్రిగారిని దాని మీద దృష్టి పెట్టమని కోరుకుంటున్నాం. అలాగే ban of recruitment ని కూడా ఇంప్లిమెంట్ చేశారు. దానిని వెంటనే squash చెయ్యాలి. (బెల్) ఎందుకంటే అక్కడ స్టూడెంట్స్ ఎక్కువమంది ఉన్నారు, టీచర్స్ తక్కువ మంది ఉన్నారు.

MR.SPEAKER: Please cooperate...

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్(విశాఖపట్నం-సౌత్)ః అధ్యక్షా, అలాగే మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయాలు కూడా వారికి ఇవ్వాలి. (బెల్) గవర్నమెంటు స్కూల్స్‌కి ఏవైతే స్కూల్ యూనిఫామ్స్ ఇస్తున్నారో, అదేవిధంగా ఇక్కడ ఉన్న పిల్లలకు ఇస్తే, ఎడ్యుకేషన్ లెవెల్ పెరుగుతుంది. అదేవిధంగా compassionate appointments....,

MR.SPEAKER: Please cooperate...

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్(విశాఖపట్నం-సౌత్)ః అధ్యక్షా, ఒక్క నిముషం, conclude చేస్తాను. ఈ aided schoolsలో, ఎవరైతే చనిపోయిన వారున్నారో, ఆ టీచర్ పోస్ట్‌లను వెంటనే భర్తీ చెయ్యమని కోరుకుంటున్నాను. ఏవిధంగా గవర్నమెంటు స్కూల్లో హెడ్‌మాస్టర్స్‌కు గెజిటెడ్ స్టేటస్ ఇస్తున్నామో, అలాగే aided schoolsలో హెడ్‌మాస్టర్స్‌కి కూడా గెజిటెడ్ స్టేటస్ ఇవ్వాలి.

ఆ status ఇస్తే వారికి కూడా పవర్ వస్తుంది. So, they can get jobs easily and effectively.

(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Minister Garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, క్లస్టర్ స్కూల్స్ గురించి, చాలా ముఖ్యమైన అంశం.

MR.SPEAKER: Last but one question, already we have spent more time on this. Minister garu, please wait a minute.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)ః అధ్యక్షా, కొత్తగా క్లస్టర్ స్కూల్ విధానం అని చెప్పి, కొత్త గా మూడు జిల్లాలను మోడల్‌గా తీసుకోవడం జరుగుతోంది. చాలా మంది దీనికి భయభ్రాంతులకు గురవుతున్నారు. 8 కి.మీల లోపు ఉన్న స్కూల్స్‌ను మూసేసి, ఒకేచోట పెట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నట్టు కనిపిస్తోంది. దానివల్ల మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు గానీ, ఒక ఊరిలోని చిన్నపిల్లలు కానీ, మహిళలు కానీ, స్కూళ్ళకి వెళ్లాలంటే కొన్ని ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. చాలా మంది ఆలోచన ఎలా ఉందంటే, వీటిని ఏదైనా కార్పోరేట్ స్కూల్స్‌కి అప్పజెప్పేసి, ప్రభుత్వం నుంచి ఉద్యోగస్తుల భారాన్ని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. దయ ఉంచి ఏదైనా అటువంటి నిర్ణయం ప్రభుత్వం తీసుకునే ముందు..., అసలు తీసుకోవద్దు అని మేము కోరుతున్నాం. చాలామంది ఉపాధ్యాయులు కూడా తమ ఉద్యోగాలకు ఎఫెక్ట్ వస్తుందేమోనని భయపడుతున్నారు. దయ ఉంచి ప్రభుత్వం దీనిపైన స్పష్టమైన మాట ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Minister Garu.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి)ః అధ్యక్షా, గౌరవసభ్యులు సూర్యనారాయణగారు, ఈశ్వరి గారు, గణేష్‌గారు, శ్రీకాంత్‌రెడ్డిగారు అందరూ కూడా ఈ విద్యాశాఖకు సంబంధించి, కొన్ని ముఖ్యమైన సందేహాలు వ్యక్తం చేయడం జరిగింది. ఏదైతే ఆర్.టి.ఈ.(రైట్ టు ఎడ్యుకే షన్) చట్ట ప్రకారం ప్రైమరీ స్కూల్స్‌కి, అలాగే అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కి స్టూడెంట్, టీచర్ ratio ఒకటి ఫిక్స్ చేశారు. ప్రైమరీకి అయితే 1:30, అప్పర్ ప్రైమరీకి అయితే 1:35. ప్రతీ 35 స్టూడెంట్స్‌కి ఒక టీచరు, ప్రతీ 30 స్టూడెంట్స్‌కి ఒక టీచరు ఉండాలనే norm పెట్టారు. అయితే మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న స్టూడెంట్స్, టీచర్స్ ratio తీసుకుంటే ప్రైమరీకి వచ్చి 1:26 ఉంది. అప్పర్ ప్రైమరీకి వచ్చి 1:21 ఉంది. అయితే దీనిని బట్టి మొత్తం అన్ని స్కూల్స్‌లో టీచర్స్ sufficient గా ఉన్నారంటే అది తప్పు అవుతుంది. కొన్ని కొన్ని చోట్ల స్టూడెంట్స్, టీచర్స్

ratioలో తేడాలు ఉన్నాయి. 100 మంది పిల్లలు ఉంటే, ఇద్దరు అధ్యాపకులు మాత్రమే ఉన్న స్కూల్స్ కొన్ని ఉన్నాయి. At the same time 10 మంది పిల్లలు ఉంటే ఐదుగురు టీచర్స్ ఉన్న స్కూల్స్ కూడా కొన్ని ఉన్నాయి. వచ్చే Academic Yearకి దీనిని rationalize చేసి, ఎక్కడ అయితే surplus staff ఉన్నారో వారిని nearest working placeలోకి అడ్జస్ట్ చేసి, ఈ ratio మొత్తం maintain కావడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. దానితోపాటు ముఖ్యంగా ఈ 10,313 మంది టీచర్ల recruitment కి సంబంధించి DSC నోటిఫికేషన్ ఇచ్చాం. అది రేపు మేలో పరీక్షలు జరుగుతాయి. వచ్చే Academic Yearకి వారికి పోస్టింగ్ ఇచ్చి, వారికి placement ఇవ్వడం జరుగుతుంది. ఈలోపు ఇక్కడ ఏదైతే షార్టేజ్ ఉందో వాళ్ల దగ్గర దాదాపు 7,271మందిని Academic Instructors పెట్టుకోవడానికి జిల్లా D.E.O లకు పర్మిషన్ ఇచ్చాం. మొత్తం అన్ని జిల్లాలు కలిపి D.E.O లు 6,347మంది Academic Instructorsని appoint చేసుకున్నారు. వారందరూ కూడా ఇప్పుడు ఉద్యోగాలు చేస్తున్నారు.

గౌరవ సభ్యులు సూర్యనారాయణగారు మాట్లాడుతూ, M.E.O's గురించి ప్రస్తావించారు. మొత్తం మనకి 661 M.E.O's పోస్టులు ఉండగా, అందులో 124 పోస్టులు రెగ్యులర్‌గా ఉన్నాయి. మిగతావి vacant ఉన్న మాట వాస్తవమే. అయితే, Unified Service Rulesకు సంబంధించి కోర్టు కేసు ఉన్నందువల్ల, దానిని amend చేస్తున్నాం. Amend చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. అప్పటికిదాకా కూడా ఎవరినైతే permanent incharge గా పెడుతున్నామో వారికి అన్ని పవర్స్ ఇస్తున్నాం. ఎక్కడైనా సింగిల్ టీచర్ ఉండి, వారు సెలవు మీద పక్కకు వెడితే, వాళ్లకి alternative గా పక్కన ఉన్న వాళ్లకి appointment ఇచ్చి, పక్కవాళ్ళని adjust చేసుకోవచ్చు. దానికి M.E.Oకి authorization ఇచ్చాం. దానితోపాటు మిగతా టాయిలెట్స్‌గురించి, నైట్‌వాచ్‌మెన్ గురించి, కంప్యూటర్ల గురించి, తరువాత క్లస్టర్ స్కూల్స్ గురించి ఇప్పుడు చెప్పారు. ఈ టాయిలెట్స్‌కి సంబంధించినది అయితే ప్రభుత్వం దీనికి చాలా ప్రాధాన్యత ఇచ్చింది. మనం ప్రభుత్వం నుంచే కాకుండా, CSR కింద Power Finance Corporation వాళ్లు కూడా దాదాపు 10,000 టాయిలెట్స్ స్కూల్స్‌కి ఇచ్చారు. వచ్చే Academic Year కి మనం చాలా ధైర్యంగా చెప్పగలం, ఏ స్కూల్స్‌కి కూడా టాయిలెట్స్‌కి సంబంధించి ప్రాబ్లమ్ ఉండదు. 100 శాతం ప్రతి స్కూల్లో కూడా టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే నైట్ వాచ్‌మెన్‌కి సంబంధించి కూడా స్కూల్ హెడ్‌మాస్టర్ కి రూ.50,000 contingency కింద ఇస్తున్నాం. ఆ రూ.50,000లలో నైట్‌వాచ్‌మెన్ పెట్టుకోడానికి ఏర్పాటు చేస్తున్నాం. ఈ కంప్యూటర్లకి సంబంధించి కూడా గతంలో రెండు స్కీమ్‌లు 13,15 స్కీమ్‌లు పెట్టి ఈ కంప్యూటర్స్ ప్రవేశపెట్టాం. ఆ కంప్యూటర్లు అన్నీ కూడా పాతబడి పోయాయి. instructors లేరు. దానిని ఎలా చెయ్యాలి, ఇప్పుడు ఉన్న టెక్నాలజీని వాడుకుని ఈ కంప్యూటర్స్‌ని ఇంకా ఎలా బెటర్‌గా వాడుకుంటే బాగుంటుందో దాని మీద కూడా డిస్కషన్ చేస్తున్నాం. తప్పకుండా వచ్చే సంవత్సరం కంప్యూటర్లకి కూడా ప్రాధాన్యత ఇస్తాం.

ఇక ముఖ్యంగా, మన గౌరవ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ, క్లస్టర్ స్కూల్స్ గురించి ఆందోళనగా ఉంది అన్నారు. క్లస్టర్ స్కూల్స్ గురించి ఆందోళన ఏమీ అవసరం లేదు. క్లస్టర్ స్కూల్ అంటే ఉన్న స్కూల్స్ అన్నీ మూసేసి ఒకేచోట పెట్టడం కాదు. ఖచ్చితంగా ఒక మోడల్ కింద, ట్రైల్ బేస్ కింద కొన్ని జిల్లాలు తీసుకుని, అన్ని సదుపాయాలతోటి infrastructure కానీ, faculty కానీ, transport కానీ with all facilities ఒక మంచి మోడల్ స్కూల్ పెట్టి, దాని పనితీరును చూద్దామని అనుకుంటున్నాం. దానికి మాత్రం పక్కన స్కూల్స్ మూసివెయ్యాలని మాత్రం చెప్పడం లేదు. వాటిని మూసివెయ్యం. ఖచ్చితంగా ఒక ప్రయోగాత్మకంగా ట్రైల్ కింద చూడాలనుకుంటున్నాం. అది విజయవంతమై బాగుంటేనే, నెక్స్ట్ వాటిని కంటిన్యూ చేస్తాం.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే స్వల్ప అంతరాయం)

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని అడగదలచుకున్నాను. ఇంతకుముందు అంతా కూడా, మనం స్కూళ్ళు ఎక్కువగా ఉంటే..., పిల్లలకు ఎంత దగ్గరగా స్కూల్ ఉంటే, పిల్లలకు చదువుని అంత దగ్గరగా తీసుకువెళ్లగలమనేది మన కాన్సెప్ట్. దాంట్లో భాగంగానే ఇంతకుముందు అంతా కూడా ప్రతి కి.మీకు స్కూల్ ఖచ్చితంగా ఉండాలి, అన్న ఆలోచనతోనే స్కూల్ పెట్టడం జరిగింది. స్కూళ్ళ సంఖ్య పెరుగుతూ ఉంది. ఈరోజు అలా పెరిగిన నెంబరును క్లస్టర్ స్కూల్ అనే కాన్సెప్ట్‌తో 8 కి.మీ వరకూ ఏ స్కూల్ ఉండకూడదు, 8 కి.మీల వరకూ మండలానికి ఒక స్కూల్ పెట్టే పరిస్థితికి తీసుకుని వెడితే automatically no.of schools తగ్గుతాయి కదా? అన్నది మా క్వశ్చన్. ఆ స్కూళ్లు ఈ రకంగా తగ్గిపోవడం వల్ల పిల్లలకు కేవలం మీరు బస్సు సదుపాయం మాత్రమే కల్పిస్తే, పిల్లలు ఇక్కడినుంచి మండలానికి వెళ్లి, అక్కడున్న ఒకే స్కూల్‌లో చదివే కార్యక్రమం చేస్తే, అది డ్రాపవుట్లకు దారి తీస్తుంది కదా? ఒక కి.మీ దూరంలో ఉంటే పిల్లలకు ఏదోరకంగా చెప్పి పంపించవచ్చు, బస్సు ఒకవేళ రాకపోయినా కనీసం ఒక కి.మీ వరకూ అయితే నడవడానికి ఇబ్బంది పడరు. కానీ బస్సులు ఎప్పుడు వస్తాయి? పిల్లలను బస్సులలో ఎప్పుడు ఎక్కించగలుగుతారు? ఎప్పుడు 8 కి.మీలు, 9 కి.మీల దూరం తీసుకువెళ్లి ఎప్పుడు చదివించగలుగుతాం? దానివల్ల పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందేమోనని చాలా ఆందోళనగా ఉంది. మీరు దయ ఉంచి, మీరు చెప్పే improved facilities ఏవైతే ఇస్తున్నారో, ఇవ్వాలని మీరు అనుకుంటున్నారో, బాత్రుమ్ అయితేనేమి, ఇంకోటి అయితే నేమి, అన్ని స్కూళ్ళకు అది విస్తరింపజేసి, ఇప్పుడు ఉన్న ప్రతి స్కూల్‌లోను ఆ సదుపాయాలు కలుగజేస్తే బాగుంటుంది అన్నది మా ఆలోచన. అదేరకంగా ఉద్యోగస్తులలో కూడా అదే రకమైన భయం, ఆందోళనలు

నెలకొని ఉన్నాయి. అది కూడా అర్థం చేసుకుని దానికి సరైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Minister Garu.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి): అధ్యక్షా, ముందుగా గౌరవప్రతిపక్షనాయకులకి, ఈ ప్రభుత్వం విద్యకి ఎటువంటి ప్రాధాన్యత ఇస్తోందో కూడా ఒకసారి చెప్పాల్సిన అవసరముంది.

...

అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయాలన్న లక్ష్యంతో మనకు అనేక ఇబ్బందులున్నప్పటికీ ప్రభుత్వం విద్యకు హయ్యెస్ట్ ప్రయారిటీ యిచ్చి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.19 వేల కోట్లు కేటాయించడం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు మేం కొత్తగా క్లస్టర్ స్కూళ్లను పెడుతున్నామంటే ఎక్కడ కూడా వున్న స్కూళ్లను మూసివేస్తామని మేం మా అధికారులు కాని ఎన్నడూ చెప్పలేదు. (వైఎస్సార్సీపీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా తన స్థానంలో కూర్చునే ఆటోమెటిక్‌గా జరిగేది అదే అని వ్యాఖ్యానించారు.) ఇప్పుడు కూడా నేను ఈ ఫ్లోర్‌లో క్లియర్‌గా చెబుతున్నాను. ఇప్పటికే వున్న స్కూళ్లను మూసివేయడం జరుగుతుందని ఎక్కడా చెప్పలేదు. క్లస్టర్ స్కూళ్లంటే కచ్చితంగా ఈ రోజు ఒక క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం కోసం ప్రయోగాత్మకంగా కొన్ని స్కూళ్లను క్లస్టర్ స్కూళ్లుగా ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. అందులో సక్సెస్ అయితే వాటిని కొనసాగిస్తాం. సక్సెస్ కాకపోతే ఎగ్జిస్టింగ్ సిస్టంను కొనసాగిస్తాం. మీరు కోరినట్లు ప్రతి స్కూల్లోనూ నెక్ట్స్ ఇయర్ నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే కాంపౌండ్ వాల్, వాచ్‌మన్, టాయిలెట్స్, ఫర్నిచర్ అడిషనల్ క్లాస్‌రూమ్స్, వంట గదులు, అలాగే విద్యాహక్కు చట్టంలో నిర్దేశించిన విధంగా టీచర్స్ స్టూడెంట్స్ రేషియో వుండేలా చర్యలు తీసుకోవటం జరుగుతుంది.కచ్చితంగా ఈ స్టేట్‌ను ఒక నాలెడ్జ్ స్టేట్‌గా ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మీరు చెబుతున్న కాన్సెప్ట్‌తోనే ప్రస్తుతం మోడల్ స్కూల్స్ వున్నాయి కదా? మళ్లీ ఇదే కాన్సెప్ట్‌తో మీరు క్లస్టర్ స్కూల్స్ తీసుకొస్తామంటుంటే మా భయం మరింత ఎక్కువవుతుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు(భీమిలి): అధ్యక్షా, చేంజ్ అనేది కంటిన్యువస్ ప్రాసెస్. ఉన్న సిస్టంను కంటిన్యూ చేయడం కంటే ఇంకా బెటర్‌గా ఏం చేయగలమన్నది ఆలోచించి మనం ఎప్పటికప్పుడు మన విధానాలను అప్‌డేట్ చేసుకోవలసిన అవసరముంది. రెసిడెన్సియల్ నుంచి మోడల్స్‌కి మార్చుకున్నాం. మోడల్స్ నుంచి ఇంకొకకటి... దీనిని ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాలలో అమలు చేసిచూస్తున్నాం. గవర్నమెంట్ ఒక మంచి ఉద్దేశంతోఅన్ని

ఫెసిలిటీస్‌తో,కల్చర్, స్పోర్ట్స్ మొదలైన వాటితోటి ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నది. హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్ అవుతామన్న ఒపినియన్‌తో వున్నాం. ఒకవేళ నిజంగా పాజిటివ్ రిజల్ట్ రాకుండా ఉన్న స్కూళ్లను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తినప్పుడు ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

**MR.SPEAKER: Question No.712 (130) Minister for Health & Medical Education.**

**ప్రశ్న నెంబర్ 712(130)**
**శ్రీ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు రావు, ఎమ్ఎల్ఏ.,**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః**

అ. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి పట్టణం వద్ద వున్న 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?

ఆ. అయితే ఎప్పటిలోగా దీనిని చేయడమవుతుంది.

ఇ. బొబ్బిలి పట్టణంలో వున్న సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య మరియు ఆరోగ్య శాఖ డైరెక్టరు గారి నియంత్రణ క్రింద వున్న విషయం వాస్తవమేనా?

ఈ. ఈ కేంద్రాన్ని వైద్య విధాన పరిషత్ నియంత్రణ క్రిందకు తీసుకువచ్చే ప్రతిపాదన ఏదేని ప్రభుత్వం వద్ద ఉందా?

**ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డాక్టర్ కామినేని శ్రీనివాస్) ః**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. అవునండీ.
ఈ లేదండీ.

శ్రీ రావు సుజయ్ కృష్ణ రంగారావు(బొబ్బిలి)ః అధ్యక్షా, బొబ్బిలి పట్టణంలోని ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ఏదైతే వుందో దానిని 1956లో స్థాపించబడింది. దానిని 1975లో 15 పడకలకు, 1994లో 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. 1994 నుంచి ఇప్పటి

వరకు సమారు 20 సంవత్సరాలు దాటింది. ప్రస్తుతం బొబ్బిలి పట్టణ జనాభా సుమారు 60 వేల పైచిలుకు వుంది. పైగా ఈ ఆసుపత్రికి బొబ్బిలి చుట్టుపక్కల వున్న గ్రామాల నుంచి కూడా దాదాపు మూడు లక్షల మంది ప్రజలు వైద్య, ఆరోగ్య అవసరాల నిమిత్తం వస్తుంటారు. కాబట్టి ఈ ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్యను దృష్టిలో పెట్టుకొని దానిని తప్పనిసరిగా వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. దానివల్ల మూడు లక్షల మంది ప్రజల వైద్య అవసరాలకు ఉపయోగపడుతుంది. మొన్న ముఖ్యమంత్రి గారు మా పక్కనున్న పార్వతీపురానికి వచ్చినప్పుడు అక్కడున్న వంద పడకల ఆసుపత్రిని రెండు వందల పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని ప్రకటించారు. కనుక కనీసం మా బొబ్బిలి ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేస్తే బాగుంటుంది. ఈ అంశం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. కనుక దీని మీద ఆలోచించి తప్పనిసరిగా వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను. ఇంకొక విషయమేమంటే బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ వుండడం వల్ల అక్కడ కార్మికుల సంఖ్య ఎక్కువగా వుంది. అయితే అక్కడ ఈఎస్ఐ ఆసుపత్రి పూర్తి సదుపాయాలతో సమగ్రంగా లేకపోవడం వల్ల ఆ కార్మిక కుటుంబాలన్నీ ఈ ఆసుపత్రికే వచ్చే పరిస్థితి వుంది. అదేవిధంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరొకటి నా నియోజకవర్గంలో వుంది. అయితే బొబ్బిలి సిహెచ్‌సి డైరెక్టరేట్ పరిధిలో వుంటే నా నియోజకవర్గంలోనిది వైద్య విధాన పరిషత్తు పరిధిలో వుంది. చాలా వరకు నిధుల కొరత వుంది. అక్కడ మంచాలున్నప్పటికి వాటికి పరుపులు లేని పరిస్థితి వుంది. అయితే వైద్య విధాన పరిషత్తు పరిధిలోని సిహెచ్‌సికి ఫండింగ్ కొంత వరకు బాగానే వుండి అక్కడ మెయింటెనెన్స్ కూడా కాస్తో కూస్తో యిబ్బంది లేకుండా వుంది. అయితే డైరెక్టరేట్ పరిధిలోని సిహెచ్‌సిలో అంబులెన్స్ లేదు. ఆపరేషన్ థియేటర్ అంటే ఏసీ వుండి శుభ్రంగా వుండాల్సిన అవసరమున్నప్పటికీ అలాంటి పరిస్థితి లేదు. తగిన సంఖ్యలో స్టాఫ్ కూడా లేరు. వీటిని దృష్టిలో పెట్టుకొని బొబ్బిలిలో వంద పడకల ఆసుపత్రిని వెంటనే శాంక్షన్ చేయాలని, ఒకవేళ వెంటనే శాంక్షన్ చేయలేకపోతే శాంక్షన్ అయ్యేదాకానైనా డైరెక్టరేట్ పరిధి నుండి దానిని వైద్యవిధాన పరిషత్తు పరిధిలోకైనా కన్వర్ట్ చేయాలని, అలా చేసినట్లయితే కొంతవరకైనా అక్కడ మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవకాశముంటుందని తెలియజేస్తున్నాను.

డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు(గజపతినగరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రోజు మన రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో ఈ సమస్య వుంది. కాని మనకన్నా అభివృద్ధి చెందిన చాలా దేశాలలో ఒకసారి గమనించినట్లయితే వైద్యవిధానాలలో అనేక మార్పులు చేర్పులు చేయడం వల్ల అనేక సమస్యలు అధిగమించవచ్చునని తెలుస్తున్నది. మీరు కూడా మంచి వైద్యులు. అలాగే మన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు కూడా ఫేమస్ డాక్టర్. మీ ఇద్దరి ఆధ్వర్యంలో ఈ వైద్య ఆరోగ్య శాఖలో అనేక మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం వుంది. అప్పటి ప్రజావసరాల నిమిత్తం కొన్ని దశాబ్దాల క్రితం ఎమ్‌సిహెచ్‌సీస్, సిహెచ్‌సీస్, పిహెచ్‌సీస్ అని పెట్టాం. ఈ రోజున రూరల్ హెల్త్ కింద ఎమ్‌సీహెచ్‌సీస్ సిహెచ్‌సీస్,

పీహెచ్‌సీస్ పెడితే సిహెచ్‌సీస్, పీహెచ్‌సీస్ పక్కపక్కనే వుంటాయి కాబట్టి ఎప్పుడైనా డాక్టర్ల కొరత వచ్చినట్లయితే అక్కడ్నుంచి తీసుకొచ్చి వేయడానికి అవకాశముంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అలాగే మీ ఇద్దరి ఆధ్వర్యంలో వైద్యరంగానికి కచ్చితంగా అనేక మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఈ రోజున అత్యాధునికమైన డేకేర్ సర్జికల్స్ వచ్చాయి. దానితో సర్జరీ చేసిన తరువాత 24/48 గంటల తరువాత డిశ్చార్జ్ అయివెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రోజున అనేక అభివృద్ధి చెందిన దేశాలలో వైద్య రంగంలో చోటు చేసుకున్న ఇలాంటి అనేక ఆధునిక మార్పులు చేర్పులను మన వైద్య రంగంలో కూడా వినియోగించుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి.పుష్ప శ్రీవాణి(కురుపాం): ధన్యవాదాలు అధ్యక్షా. మాది విజయనగరం జిల్లా కురుపాం నియోజకవర్గం. మా నియోజకవర్గంలో ఐదు సిహెచ్‌సీలున్నాయి. అందులో గుమ్మలక్ష్మీపురం మండలంలోని భద్రగిరి సిహెచ్‌సి పూర్తిగా గిరిజన ప్రాంతం. వాస్తవంగా అది సిహెచ్‌సి కాకముందు మెడికల్ సెంటర్‌గా వుండేది. దానిని పిహెచ్‌సిగా చేయకుండా డైరెక్ట్‌గా సిహెచ్‌సిగా చేశారు. సంతోషం. కాని దానికి సంబంధించిన సౌకర్యాలేమీ అక్కడ లేవు. సిహెచ్‌సి అంటే మాగ్జిమమ్ నలుగురు, మినిమం ఇద్దరు డాక్టర్లుండాలి కాని మా దగ్గర ఒక్కరే వున్నారు. అది కూడా డెప్యుటేషన్ డాక్టర్ వున్నారు. ఆ డెప్యుటేషన్ డాక్టర్ సక్రమంగా రాకపోవడం వల్ల గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య నాలుగు నెలల క్రితం పోలియో చుక్కల పంపిణి కార్యక్రమంలో 15 మంది పిల్లలకు వికటించి అక్కడి ఆసుపత్రికి తీసుకెళ్తే ఒక్క డాక్టరూ లేరు. కారణమేంటని ఎంక్వయిరీ చేస్తే ఆయన తాను రెగ్యులర్‌గా పనిచేసే చోట నిర్వహించిన మెడికల్ క్యాంపులో వున్నట్లు తెలిసింది. ఆ రోజున ఆ సమస్య అంత సివియర్ కాదు కాబట్టి అక్కడున్న స్టాఫ్ నివారించగలిగారు. కాని సివియర్ అయివుంటే దాదాపు 60/70 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేది. అందువల్ల అలాంటి పరిస్థితులను దృ ష్టిలో పెట్టుకొని అలాంటి పరిస్థితుల నుంచి గిరిజనులు బయటపడేలాగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.సునీల్ కుమార్(పూతలపట్టు): అధ్యక్షా, మా పూతలపట్టు నియోజకవర్గంలో రెండు సిహెచ్‌సీలు, ఆరు పిహెచ్‌సీలున్నాయి. పిహెచ్‌సీలు, సీహెచ్‌సీల మధ్య తేడా గురించి చెప్పాల్సివస్తే సిహెచ్‌సీలలో నైట్ డ్యూటీలుంటే పీహెచ్‌సీలలో వుండవు. కాకపోతే సిహెచ్‌సీలలో డెలివరీ కేసులు, సర్జరీలు కూడా జరుగుతూ వుంటాయి. మా దగ్గరున్న రెండు సీహెచ్‌సీలలో ఇద్దరు/ ముగ్గురు డాక్టర్లున్నా ఎవరైనా డాక్టరు నైట్ డ్యూటీలు చేసినప్పుడు మరుసటి రోజు ఆఫ్ తీసుకోవడం వల్ల ఇద్దరే డ్యూటీలో వుండడం వల్ల ఇబ్బందులెదురవుతున్నాయి. అలాగే గత సంవత్సరం ఎన్ఆర్‌హెచ్‌ఎమ్ కింద సిహెచ్‌సిలకు రెండున్నర లక్షల రూపాయలు, పిహెచ్‌సీలకు

రూ.1.70 లక్షలిచ్చేవారు. కాని మాకున్న రెండు సీహెచ్‌సీలకు కలిపి గత సంవత్సరం కేవలం రూ.40 వేలు మాత్రమే కేటాయించారు.

...

డా.కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః అధ్యక్షా, బొబ్బిలి నియోజకవర్గంలో 2011లో రచ్చబండ కార్యక్రమంలో 100 పడకల హాస్పిటల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ తరవాత ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ రోజూ 250 మంది ఔట్ పేషెంట్లుగా వైద్యసేవలు పొందుతున్నారు. నెలకు 125 డెలివరీలు జరుగుతున్నాయి కాబట్టి అక్కడ సౌకర్యాలను పెంచవలసిన అవసరముంది. ఇవాళ మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రతి మండలానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతి నియోజకవర్గానికి అవసరాన్ని బట్టి 30 లేదా 50 పడకలతో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా ఏరియా హాస్పిటల్ ఉండాలి. కానీ ఇవాళ ఆసుపత్రి భవనాలు బాగాలేవు. ఉన్న భవనాలు కూడా బాగా దెబ్బతిని ఉన్నాయి, కొన్ని కూలిపోయే స్థితిలో ఉన్నాయి. నాబార్డు కింద 71 ఆసుపత్రి భవనాలు కొత్తవి నిర్మించి, మరమ్మతులు అవసరమైన వాటికి మరమ్మతులు చేసి కావలసిన మౌలికవసతులు కల్పించాలి. అందుకోసం బడ్జెట్‌లో పొందుపరచాం. అలాగే డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని కూడా నియమిస్తాం.

మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా, ఎన్నో ఇబ్బందులున్నప్పటికీ ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖమంత్రిగారు రూ.1300కోట్లు కేటాయించారు. తప్పకుండా ఈ సంవత్సరం డాక్టర్లను, పారామెడికల్ స్టాఫ్‌ను నియమిస్తాం. సభ్యులు సుజయకృష్ణ రంగారావుగారు చెప్పినట్లు ప్రజారోగ్యం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఎబివిపి కింద 120 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులున్నాయి. జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు వైద్య విద్య డైరెక్టర్ కింద ఉన్నాయి. ఈ విధానం వలన వైద్య ఆరోగ్యశాఖలోనే సర్దుబాటుకు ట్రాన్స్‌ఫర్ చేయాలంటే లేటరల్ ఎంట్రీ కింద ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను ఒక దాని కిందకు తీసుకొచ్చి, ఏరియా ఆసుపత్రులను, జిల్లా ఆసుపత్రులను రీఆర్గనైజ్ చేయాలనే ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ఆ విధంగా వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు చేస్తున్నాం, తప్పకుండా చేస్తాం. ఎ.సి.లు ఏర్పాటుచేయడానికి డెవలప్‌మెంట్ ఫండ్ ఉంటుంది. ఆ ఫండ్‌ను ఏరకంగా ప్రొవైడ్ చేయాలో చూస్తాం.

డా.అప్పలనాయుడుగారు అడిగినట్లు రీఆర్గనైజేషన్ తప్పకుండా చేస్తాం. సోదరి శ్రీవాణి కోరినట్లు గిరిజన ప్రాంతంలో వైద్యసదుపాయం మెరుగుపరచాల్సిన అవసరముంది. దానికి కొత్త ప్రాజెక్టు మొన్ననే నాలుగుచోట్ల ప్రారంభించాం. గిరిజన ప్రాంతంలో ఉన్న ఆశా వర్కర్లకు ట్యాబ్లెట్స్ ఇచ్చి గర్భిణీ స్త్రీలను రోజూ ఫాలో అవుతూ ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యలను, యాంటీనాటల్ డయాగ్నసిస్ జరుగుతున్నాయా లేదా, ఏ ఆసుపత్రిలో ప్రసవం

చేయాలి, వారిని హాస్పిటల్‌కు తరలించడం ఎలా, ఏ వాహనాన్ని పంపాలి అని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. ఆ విధానాన్ని రాష్ట్రమంతా ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. కొన్ని ఆసుపత్రులలో ఎన్‌టిఆర్ వైద్యసేవలకోసం ఫండ్ ఏర్పాటుచేసి ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం, అందుకోసం రూ.59కోట్లు కేటాయించాం. నిజంగా ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యసేవలు మెరుగుపరచాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం అందుకోసం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

**MR.SPEAKER: Question Hour is over.**

**MR.SPEAKER: All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.**

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

1. **"A copy in each of 42nd and 43rd Annual Reports of Andhra Pradesh Trade Promotion Corporation Limited for the years 2011-2012 and 2012-13 as required under Section 619-A (3) of the Companies Act, 1956".**

2. **"A copy in each of Annual Statements of Accounts for the year 2005-2006 and 2006-07 and 9th, 10th, 11th, 12th, 13th, 14th, and 15th Annual Reports for the Financial years 2007-08 to 2013-14 of Andhra Pradesh Electricity Regulatory Commission as required under Sections 104 and 105 of the Electricity Act, 2003.**

3. **"A copy of the 40th Annual Report of Andhra Pradesh Industrial Infrastructure Development Corporation for the year 2012-13, as required under Section 619-A(3) of the Companies Act, 1956".**

4. **"A copy in each of the Annual Reports along with Memorandums of Andhra Pradesh Public Service Commission for the years from 2006-2007 to 2011-2012, as required under Article 323 (2) of the Constitution of India.**

5. **"A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) for the year**

**ended 31st March,2014, as required under Clause(2) of Article 151 of Constitution of India".**

6. **"A copy of the Report of Comptroller and Audit General of India (Economic Sector) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of Constitution of India".**

7. **"A copy of the Reports of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2014 as required under Clause (2) of Article 151 of Constitution of India".**

8. **"A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005".**

9. **"A copy in each of 36th and 37th Annual Accounts Reports of Andhra Pradesh Meat development Corporation Limited for the years 2012-2013 and 2013-2014 as required under Section 619-A (3) of the Companies Act, 1956.**

10. **"A copy of 18th Annual Report partly for the period from 1.4.2014 to 1.6.2014 of Andhra Pradesh Road Development Corporation as required under Section 39 (4) of the APRDC Act No.1 of 1998".**

**MR. SPEAKER: The Paper included in the Agenda is deemed to have been placed on the Table of the House.**

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE.

**"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 26th March, 2015".**

MR.SPEAKER: Now, the Presentation of Report of Committee on Public Accounts.

**PRESENTATION OF REPORT OF COMMITTEE ON PUBLIC ACCOUNTS:**

Sri Bhuma Nagi Reddy, Chairman (Public Accounts Committee): Sir, with your permission, I beg to present:

"That the First Report of Committee on Public Accounts (2014-2015) on the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2010-11 pertaining to Planning Department".

MR.SPEAKER: Report of Committee on Public Accounts presented to the House.

...

**జీరో అవర్**

MR.SPEAKER ః Now Zero hour. రామకృష్ణ బాబు గారూ.

శ్రీ వి.రామకృష్ణ బాబు(విశాఖపట్నం-ఈస్ట్)ః అధ్యక్షా, 2005వ సంవత్సరంలో 32 గ్రామాలను గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరిగింది. కానీ, ఆ గ్రామాలలో ఉన్నటువంటి ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ మొదలుగునవి ఇంకా జిల్లాపరిషత్తు అధీనంలోనే ఉన్నాయి. ఆ 32గ్రామాలలో ఉన్న ఆ స్కూల్స్ అన్నింటినీ వెంటనే GVMC లో విలీనం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(ప్యానల్ చైర్మన్ శ్రీ బి.కే. పార్థసారధి, అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ముఖ్యంగా ఆ స్కూల్స్ మంత్రిగారి నియోజకవర్గమైన భీమిలి, నా నియోజకవర్గమైన విశాఖ తూర్పు, గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గాలలో ఉన్నాయి. వెంటనే ఆ స్కూల్స్‌ని GVMC లో విలీనం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్ చైర్మన్ః మినిస్టర్ గారూ.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ నారాయణ స్వామి(గంగాధర నెల్లూరు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా, GD నెల్లూరులో నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు NTR జలాశయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి దానికి అనుసంధానంగా 30చెరువులకు ఛానల్స్ కూడా ఏర్పాటు చేయమని అడగడం జరిగింది. ప్రియతమ నాయకుడు వైఎస్ రాజశేఖర రెడ్డి గారు 2005లో డబ్బులు శాంక్షన్ చేయడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. టెండర్ కూడా పెట్టడం జరిగింది. పైడాల తిరుపతి రెడ్డిగారు టెండరు కూడా తీసుకున్నారు. రైతులకు 90శాతం నష్ట పరిహారం కూడా కట్టడం జరిగింది. కానీ, అప్పటి ఎమ్.ఎల్.ఏ. గారు ఎందుకో ఆ పనిని పూర్తిగా క్యాన్సిల్ చేయడం జరిగింది. నేను రెండు రోజుల క్రితం ఇరిగేషన్ మినిస్టర్ గారిని కలవడం జరిగింది. ఇరిగేషన్ మినిస్టర్ గారు, దీనిని ఈసారి నేను శాంక్షన్ చేస్తాను, ఎలాంటి ఇబ్బంది లేకుండా నేను చూస్తాను, అని ఇరిగేషన్ మినిస్టర్ గారు ప్రామిస్ కూడా చేయడం జరిగింది. జిడి నెల్లూరు ఎడారి మాదిరిగా ఉంది. జిడి నెల్లూరు నియోజకవర్గం పూర్తిగా ఎడారి అయిపోయింది. దాదాపు 6 మండలాలు ఉన్నాయి. పడమట మండలం మాదిరిగా జిడిమ్ నెల్లూరు కూడా ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా నీళ్ల సమస్య లేకుండా చేస్తామని చెప్పడం జరిగింది. ఇరిగేషన్ మినిస్టర్ గారు కూడా ఒక సంవత్సరం లోపల మీ చిత్తూరు జిల్లాకి నీళ్లు ఇస్తామని మొన్న హౌస్‌లో చెప్పడం జరిగింది. మీ ద్వారా మంత్రిగారిని విన్నవించుకునేది ఏమంటే తొందరగా దీనిని శాంక్షన్ చేసి పనులు పూర్తి చేయవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ చైర్మన్ ః మినిస్టర్ గారూ..

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఇరిగేషన్ శాఖామాత్యులకు తెలియచేస్తాము.

మిస్టర్ ప్యానల్ చైర్మన్ ః కదిరి బాబురావు గారూ

శ్రీ కదిరి బాబురావు(కనిగిరి) : అధ్యక్షా, వాల్మీకి బోయ అనే కమ్యూనిటీని మా ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలో, బి.సీ.గా పరిగణిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో విజయనగరం, వైజాగ్ ప్రాంతాలలో వారిని ఎస్.టి. క్రింద పరిగణిస్తున్నారు. ఇక్కడున్న బి.సీ.లను ఎస్.టి. క్రింద పరిగణించే అవకాశం ఉందా?

ప్రకాశం జిల్లాలోని సి.ఎస్.పురం మండలంలో, 'భైరవ కోన' అనే ప్రాంతం ఉంది. మంచి అటవీ ప్రాంతం. వాటర్ ఫాల్స్ బాగా ఉన్నాయి. దానిని టూరిజం క్రింద డెవలప్ చేస్తామని గత పది సంవత్సరాలుగా చెబుతున్నారు కానీ, దాని మీద ఇప్పటి వరకు సమాచారం లేదు. దానిని టూరిజం క్రింద డిక్లేర్ చేస్తున్నారా? లేదా? ఎందుకంటే, ఒకసారి concerned మినిస్టర్‌కి చెబితే, వాళ్లు నోట్ చేసుకొని, దీనిని ఒక రికార్డులో పెడితే ఏమైనా ఉపయోగం ఉంటుందాఅని మీ ద్వారా ఆ మంత్రులకు తెలియచేస్తున్నాను. ఒకసారి చూడండి అధ్యక్షా. వాళ్ళకు చెప్పండి. దీనిగురించి ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

మిస్టర్ ప్యానల్ చైర్మన్ : మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు కదిరి బాబురావు గారు చెప్పిన విషయాన్ని సమగ్రంగా నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామంత్రికి తెలియచేసి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటాము.

మిస్టర్ ప్యానల్ చైర్మన్ : మణిగాంధీ గారూ.

(శ్రీ మణిగాంధీ గారు అందుబాటులో లేనందున తరువాతి మెంబర్‌ని పిలిచారు)

మిస్టర్ ప్యానల్ చైర్మన్ : రామలింగేశ్వర రావు గారూ.

(శ్రీరామలింగేశ్వర రావు గారు అందుబాటులో లేనందున తరువాత మెంబర్‌ని పిలి చారు)

మిస్టర్ ప్యానల్ చైర్మన్ : వెంకట రమణ మూర్తి గారూ.

శ్రీ కె. వెంకట రమణమూర్తి(పాతపట్నం): అధ్యక్షా, క్రొత్తగా మిమ్మల్ని ఆ చైర్‌లో చూడడం చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 7జిల్లాలలో ఉన్న ఐ.టి.డి.ఎ.లలో దినసరి వేతనం, consolidated, ఔట్ సోర్సింగ్‌లలో సుమారు 153మంది పనిచేస్తున్నారు. 25సంవత్సరాలుగా వాళ్ళు ఈ ఐ.టి.డి.ఎలో పనిచేస్తున్నప్పటికీ, వాళ్లు వెట్టి చాకిరీ చేస్తున్నటుగా

ఉంది తప్ప, ఇప్పటి వరకు వాళ్లకి ఎటువంటి పర్మినెంట్ చేయడం గానీ, లేకపోతే మరే అవకాశం కల్పించడం గానీ లేదు. మరీ మీ ద్వారా ప్రభుత్వానికి కోరేది ఏమిటంటే, గత 25సంవత్సరాలు నుంచి ఐ.టి.డి.ఎలో పనిచేస్తున్న వాళ్లందరినీ పర్మినెంట్ చేయాలని, అలాగే వాళ్ల దినసరి వేతనం కూడా పెంచి పర్మినెంట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇది వేరే శాఖకు సంబంధించినది.

ఇరిగేషన్‌కి సంబంధించి, 2007లో వంశధార నదికి మాతల, పెనుగోటివాడ మధ్యన Flood bankకు breach పడింది. 2007నుంచి ఇప్పటివరకు బ్రీచ్‌ను కట్టిన నాథుడు లేడు. అది నా స్వంత గ్రామం. అయితే ఇక్కడ పరిస్థితి ఎలా మారిపోయిందంటే, ఈరోజు ఇప్పుడు హౌస్‌లో  చెప్పవచ్చో చెప్పకూడదో తెలియదు గానీ, ఆరోజు నేను తెలుగుదేశంలో ఉన్నాను, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఆరోజు నేను తెలుగుదేశంలో ఉన్నానని వాళ్లు చేయడం మానేశారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. నేను వైఎస్సార్ క్రాంగెస్ పార్టీలో ఉన్నాను. వీళ్లు కూడా చేయడం మానేశారు. మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని మరియు ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, నా మీద లేదా నేనున్న  పార్టీ మీద  దృష్టి పెట్టడం కాకుండా, ఆ గ్రామంలో ఉన్న, ఆ ప్రాంతంలో ఉన్న  ప్రజలను గుర్తించి, వాళ్లకు న్యాయం చేయాలనీ, బ్రీచ్ అయిన చోట గట్టు కట్టి, ఆ ప్రజల్ని కాపాడాలని మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్‌చైర్మన్ః మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన రెండు విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రికి తెలియచేసి, తగిన చర్యలు తీసుకుంటాం.

(వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు కూడా మైకు ఇవ్వండి అని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ ప్యానల్ చైర్మన్ ః రెండు సైడ్‌లు చూస్తున్నాము. చివరి రోజు కాబట్టి, చాలా మంది జీరో అవర్‌లో మాట్లాడాలనుకుంటున్నారు. సమయం కూడా తక్కువ ఉంది కాబట్టి సాధమైనంత వరకు అందరినీ కవర్ చేయడం జరుగుతుంది. కె. ఈరన్న గారూ......

శ్రీ కె. ఈరన్న(మడకశిర)ః అధ్యక్షా, అనంతపురం జిల్లాకు మడకశిర నియోజక వర్గం 150 కిలో మీటర్ల సుదూరంలో ఉంది. ఆ నియోజక వర్గంలో మొత్తం 40శాతం పైగా జనాభా 'వక్కలిగ' అనే కమ్యూనిటీ వారున్నారు. 'వక్కలిగ' అనే కమ్యూనిటీ  గతంలో OC గా ఉంది. గత ప్రభుత్వం 4సంవత్సరాల క్రితం BC-B గా మార్చడం జరిగింది. కాకపోతే మా ప్రాంతం

కర్ణాటకకి ఆనుకొని ఉంది. కాబట్టి అక్కడ ఉన్న విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కర్ణాటక రాష్ట్రానికి వెళ్లితే ఆ కర్ణాటకలో BC-B అనే కులాన్ని OC క్రింద పరిగణిస్తున్నారు. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో BC-B ని OBCగా మార్చేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈరన్న గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామంత్రికి తెలియచెప్పి తగిన చర్యలు తీసుకుంటాము.

...

శ్రీ ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి(పలమనేరు) : అధ్యక్షా, నేను వాస్తవంగా స్పెషల్ మెన్షన్ మీద అవకాశం కల్పించాల్సిందిగా గౌరవ సభాపతి గారిని కోరాను జీరో అవర్‌లో అవకాశం ఇచ్చారు చాలా సంతోషం. ముఖ్యంగా అందరి పేర్లను ఇచ్చాను. దయచేసి, మా సభ్యులు చాలా మంది ఇంకా మాట్లాడేవారు ఉన్నారు. ఒక్కసారి కూడా మాట్లాడని వారు కూడా ఉన్నారు. వాళ్లందరికీ దయచేసి అవకాశం కల్పించాల్సిందిగా వారి తరఫున స్పీకర్ గారిని కోరుతున్నాను.

ముఖ్యంగా పలమనేరు నియోజకవర్గానికి సంబంధించిన త్రాగునీటి సమస్య సార్ ఇది. నా నియోజకవర్గంలో దాదాపు 90 గ్రామ పంచాయితీలు, 700 హ్యామ్‌లెట్లు ఉన్నాయి. ఆ 700 హ్యామ్‌లెట్లలో ఈరోజు 500 హ్యామ్‌లెట్లు పూర్తిగా నీళ్లు లేని గ్రామాలు ఉన్నాయి. మునిసిపాలిటీ పరిధిలో 24 వార్డులు ఉంటే, పూర్తిగా మునిసిపాలిటీ పరిధిలో కూడా త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఏవైతే బోర్లు ఉన్నాయో, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల, రీబోర్లు చేసి, కనీసం డీపెన్ చేస్తే కొంత వరకు న్యాయం జరిగే అవకాశం ఉంది.

అదేకాకుండా పలమనేరు మునిసిపాలిటీకి సంబంధించి గతంలో కీర్తిశేషులు రాజశేఖరరెడ్డి గారు ఒక స్కీమును ఇవ్వడం జరిగింది. దానికి అనుసంధానంగా గంగన్న సరస్సు అనే స్కీము దాదాపు 2008 నుంచి ఈరోజు వరకు పెండింగ్‌లో ఉంది. దయచేసి దానిని వెంటనే టేకప్ చేసి, ఆ స్కీమును ఇప్పుడున్న కౌటిల్య ప్రాజెక్టుకు అనుసంధానం చేస్తే, తప్పకుండా పలమనేరు నియోజక వర్గంలో త్రాగునీటి సమస్య తీరే అవకాశం ఉంది. అదే విధంగా కైగల్ జలపాతం ఉంది. ఆ కైగల్ జలపాతంలో వృథాగా కర్నాటక నుంచి తమిళనాడుకు నీళ్లు వెళ్లిపోతున్నాయి. ఆ నీటికి అడ్డుకట్ట వేస్తే ఖచ్చితంగా బైరెడ్డిపల్లి, వి.కోట రెండు మండలాల్లో త్రాగునీటి సమస్య తీరే అవకాశం ఉంది. దయచేసి ప్రభుత్వం దానిని వెంటనే ఈ సంవత్సరంలోనే దానిని టేకప్ చేసి తప్పకుండా దానిని చేయగలిగితే ఆ ప్రాంతానికి త్రాగునీరు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే చిత్తూరు జిల్లాలో పడమట ప్రాంతాల్లో చాలా

ఇబ్బందులున్నాయి. పూర్తిగా కరువుతో సతమతమవుతున్న పరిస్థితి ఉంది. వెంటనే యుద్ధప్రాతిపదికన దానిని టేకప్ చేయమని తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా గౌరవ శాసనసభ్యులు శ్రీ ఎస్.అమర్‌నాథ్‌రెడ్డి గారు చెప్పిన త్రాగునీటి ఎద్దడి సమస్యను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేసి దీని మీద చర్యలు తీసుకుంటాం.

శ్రీమతి కె.లలితకుమారి(శృంగవరపుకోట): అధ్యక్షా, నా నియోజకవర్గంలో 2004వ సంవత్సరంలో ఆర్ అండ్ బీకి సంబంధించిన ఆర్‌ఓబీ ఒకటి ప్రారంభించడం జరిగింది. మరి ఈరోజు వరకు అది పూర్తి కాలేదు. దానిని ఆనుకొని ఒక రైల్వేట్రాక్ ఉండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతూ అనేక మంది చనిపోతున్నారు. మరి దానికి సంబంధించి ఆర్ అండ్ బీ రోడ్డును కూడా గత ప్రభుత్వంలోనే వైడెనింగ్ కోసం ప్రతిపాదనలను ఇవ్వడం జరిగింది. మరి ఈనాడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు మంజూరు చేయడం కూడా జరిగింది. తమరి ద్వారా గౌరవ ఆర్ అండ్ బి మినిష్టర్ గారిని కోరేదేమంటే, ఆ పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలను కాపాడాల్సిందిగా కోరుకుంటూ, టెండర్ల వరకు వచ్చిందని చెప్పడం జరుగుతుంది కాబట్టి ఆ టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి) : అధ్యక్షా గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి కె.లలితకుమారి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ప్యానెల్ ఛైర్మన్ : చాలా మంది మాట్లాడని సభ్యులు ఉన్నారు వారికి మొదటి ప్రాధాన్యతనిద్దాము.

శ్రీ పి.డేవిడ్ రాజు(ఎర్రగొండపాలెం) : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని మా ఎర్రగొండపాలెం నియోజకవర్గమే కాకుండా మార్కాపురం డివిజన్, నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కడప జల్లాకు చెందిన 4 లక్షల 43 వేల ఎకరాలకు సాగు నీరు, దాదాపు 25 లక్షల మంది ప్రజానీకానికి త్రాగునీరును అందించే ఉద్దేశంతో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖా మంత్రి గారు వెలిగొండ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తాం, బడ్జెట్లో నిధులు మంజూరు చేస్తాం, త్వరలోనే ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని అసెంబ్లీలోనే కాదు బయట కూడా అనేక సమావేశాల్లో మాట్లాడటం జరిగింది.

కనీసం ఒక వెయ్యి కోట్లు గానీ, రూ.1500 కోట్లు గానీ ఈ బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ప్రజలందరూ ఎంతో ఆశతో ఎదురు చూశారు. కానీ చాలా దురదృష్టం కేవలం రూ.153 కోట్లను మాత్రమే ఈ ప్రాజెక్టుకు నిధులను

ప్రతిపాదించడం జరిగింది. ఆ ప్రాజెక్టు మెయింటెనెన్స్‌కే ఈ డబ్బులు సరిపోనటువంటి పరిస్థితి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. వెలిగొండ ప్రాజెక్టును మేమే ప్రారంభించాం మేమే పూర్తి చేస్తామని మాట్లాడుతున్నారు. కానీ వారు శంకుస్థాపన చేసిన మాట వాస్తవమే గానీ శంకుస్థాపన చేసిన తర్వాత ఎలాంటి నిధులను కేటాయించకుండా కేవలం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలంలో రూ.13 కోట్లను మాత్రమే నిధులను కేటాయించి, పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత దాదాపు రూ.3600 కోట్ల నిధులను మంజూరు చేసి, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు గ్యాపులను ఫిలప్ చేయడమే కాకుండా రెండు సొరంగాలకు సంబంధించి కూడా దాదాపు 65 శాతం పనులను పూర్తి చేయడం జరిగింది. మరి గతంలో ఏ విధంగా ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నిర్లక్ష్యం చేశారో, ఇప్పుడు కూడా అదే విధమైన పద్ధతి కొనసాగుతోందని ఆ ప్రాంత రైతాంగమంతా ఎంతో భయపడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వారి యొక్క చిత్తశుద్ధిని తెలియజెప్పే విధంగా కనీసం వెయ్యి కోట్లైనా నిధులను వెంటనే ఈ ప్రాజెక్టుకు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరుతున్నాము. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు పరిధిలో అయిదు ముంపు గ్రామాలు ఉన్నాయి. నా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని సుంకేసుల, కలవనూతల, ముండ్లచెర్ల అలాగే మార్కాపురం డివిజన్‌లోని ఒట్టిబడిక గ్రామం, గిద్దలూరు నియోజక వర్గంలోని కాకర్ల ఈ అయిదు ముంపు గ్రామాలకు సంబంధించిన నష్టపరిహారాన్ని కూడా చెల్లించాలి. (మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ ప్యానెల్ ఛైర్మన్ : డేవిడ్ రాజు గారు ఇది జీరో అవర్.

శ్రీ పి.డేవిడ్‌రాజు(ఎర్రగొండపాలెం): ఈ వెలిగొండ ప్రాజెక్టు మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం) : నోట్ చేసుకున్నాం అధ్యక్షా తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ బి.సి.జనార్థన్ రెడ్డి(బనగానపల్లె): ధన్యవాదాలు అధ్యక్షా, పవర్ ప్లాంట్లలో జరుగుతున్న అవినీతికి సంబంధించిన అంశం ఇది. నా నియోజకవర్గం పరిధిలో దాదాపు అయిదు పవర్ ప్లాంట్లు ఉన్నాయి. అక్కడ కాంట్రాక్టర్లు సబ్ స్టేషన్లలో ఆపరేటర్లను ఫిలప్ చేసినప్పటికీ స్థానికంగా ఉండే డిఇలు, ఎస్ఇలు ఆ యొక్క కాంట్రాక్టర్లను బెదిరించి మీరు డబ్బులిస్తారా, పోస్టులిస్తారా అని అడుగుతున్నారు. ఎవరైతే హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ వాళ్లు ఏవైతే రూల్స్ ఉన్నాయో, ఆ రూల్స్ ప్రకారం ఆపరేటర్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ డిఇలు ఆపరేటర్లను లోపలికి రానివ్వడం లేదు. కొంత మంది ఆపరేటర్లను చేర్చుకున్నప్పటికీ వాళ్లకు

రెండు నెలల నుంచి జీతాలను ఇవ్వడం లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి మేము కంప్లైంట్ చేసినప్పటికీ వాళ్లను చర్యను తీసుకోమని చెప్పినప్పటికీ వాళ్లు చర్య తీసుకోవడం లేదు. ఎందుకంటే ఇప్పటికే చాలా రోజుల నుండి జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య నా ఒక్క నియోజకవర్గంలోనే కాదు, చాలా నియోజకవర్గాల్లో ఉంది. కర్నూలు జిల్లాలో కూడా చాలాచోట్ల ఈ ఎస్ఇలు, డిఇలు ఈ యొక్క పోస్టులను అమ్ముకుంటున్నారు. ఈ అంశం మీద ఎన్నోసార్లు న్యూస్ పేపర్లో వచ్చింది, వచ్చినప్పటికీ, డిపార్ట్‌మెంటు వారు చెప్పినప్పటికీ, మీ ఇష్టం వచ్చింది మీరు చేసుకోండి, ఏమి చేసుకుంటారని చెబుతున్నారు. ఈ ఆపరేటర్లు ఎవరైతే ఉన్నారో ఈ కాంట్రాక్టర్లు ఎవరినైతే నియమించారో వాళ్లందరి మీద రూల్స్ ప్రకారం కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వానికి కూడా చాలా చెడ్డ పేరు వస్తోంది. కాబట్టి సంబంధింత శాఖ వారికి మీరు ఆదేశాలను జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి) : అధ్యక్షా గౌరవ సభ్యులు శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాము.

...

శ్రీమతి వంతల రాజేశ్వరి(రంపచోడవరం): జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి మొట్టమొదట ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గం నందు గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన ట్రిప్‌కో ద్వారా రెండు హైడల్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఆ రెండు పవర్ ప్రాజెక్టులు కూడా నియోజకవర్గంలోని మెట్లపాలెం మరియు వేపమామిడి మండలాల్లో నాబార్డ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేయబడ్డాయి. కానీ, రెండు పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి స్థాయిలో చేపట్టలేదు. రెండు ప్రాజెక్టుల నిర్మాణాలను సత్వరమే పూర్తిచేసినట్లైతే ఒక్కో ప్రాజెక్టు నుండి 1.5 మెగావాట్ల ఔట్‌పుట్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. తద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ కొరతకు లోటురాకుండా ఉండటమే గాకుండా గిరిజన ప్రాంతాలన్ని అభివృద్ధిచెంది గిరిజన ప్రజానీకం ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంది. అంతేగాకుండా గిరిజన ప్రజానీకానికి వచ్చే రాబడి కూడా పెరుగుతుంది. కాబట్టి రెండు పవర్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టే విధంగా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మా గిరిజన నియోజకవర్గాలు చాలా వెనుకబడినాయి కాబట్టి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేయాల్సిన అవసరం ఉండటమే గాకుండా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది.

అధ్యక్షా, మా గిరిజన ప్రాంతాల్లో కుల ధృవీకరణ పత్రాలను (Caste Certificates) ఇవ్వడంలో కూడా అధికారులు జాప్యం చేస్తున్నారు. చాలా ఇబ్బందులను గిరిజన ప్రజానీకం పడుతోంది. తద్వారా గిరిజన ప్రజానీకం విద్య విషయంలో అర్హతను కోల్పోతున్నారు. సకాలంలో కుల ధృవీకరణ పత్రాలు అధికారుల నుండి అందకపోవడం వల్ల సుమారు మూడు వేల మంది గిరిజన విద్యార్థులు ఈనాడు విద్యనభ్యసించే పరిస్థితి లేనందున గృహాల్లోనే ఉంటున్న పరిస్థితి నెలకొని ఉంది. కులధృవీకరణ పత్రాల కోసం 1956వ సంవత్సరం నాటి పూర్వికులకు సంబంధించిన సమాచారాన్ని తీసుకురావల్సిందిగా అధికారులు గిరిజన ప్రజానీకాన్ని ఇబ్బందులు పెడుతున్నారు. ఆనాటి పూర్వికులకు సరైన విధంగా చదువుకునే అవకాశం లేనందువల్ల, ఆనాటి పూర్వికులు సరైన సమాచారాన్ని ఆనాటి అధికారులకు అందించకపోవడం వల్ల ఈనాడు ఆ సమాచారం పొందలేకపోవడం జరుగుతోంది. తద్వారా సరైన సమాచారం అందకపోవడం వల్ల కులధృవీకరణ పత్రాలను అధికారులు సకాలంలో అందించడం లేదు. అందువల్ల చాలా మంది గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కుల సర్టిఫికేట్లు అందనికారణంగా నా గిరిజన నియోజకవర్గంలోని సుమారు మూడు వేల మంది గిరిజన విద్యార్థులు చదువుకోలేక ఇండ్లల్లో కూర్చున్నారు. సత్వరమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. నా నియోజకవర్గంలోని మూడు వేల మంది గిరిజన విద్యార్థులు కుల ధృవీకరణ పత్రాలు లేనందున చదువుకునేందుకు వెళ్లకుండా ఇండ్లల్లోనే కూర్చున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా మరొకసారి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. అన్ని విషయాలను పరిశీలించి తగు నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లా శ్రీనివాసరావు(గాజువాక): అధ్యక్షా, మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాది విశాఖపట్టణం జిల్లాలోని గాజువాక నియోజకవర్గం. గత ఇరవై సంవత్సరాలుగా గాజువాక నియోజకవర్గ ప్రజానీకం భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందు నిమిత్తం ప్రజానీకం చాలా వినతిపత్రాల ద్వారా నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సమస్యతో ఒకవైపు ప్రజానీకం సతమతమవుతుండగా, మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వల్ల గానీ, ఏర్పడిన తరువాత కూడా ఆ స్టీల్ ప్లాంట్ వల్ల భూములు కోల్పోయిన వాళ్లు కొన్ని సమస్యల పరిష్కార విషయమై కొన్ని రెప్రజెంటేషన్స్‌ను నాకు అందించారు. అవే గాకుండా స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టే సమయంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని కూడా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అక్కడి నిర్వాసితులకు చెప్పడమే గాకుండా హామీ ఇవ్వడం కూడా జరిగింది.

ఉద్యోగాల కల్పన విషయంలో అక్కడ అవకతవకలు చోటుచేసుకున్నాయనే విషయమై కూడా అనేక రెప్రజెంటేషన్స్ నిర్వాసితుల నుంచి నాకు అందడం జరిగింది.

అదేవిధంగా గంగవరం పోర్ట్‌కు సంబంధించి కూడా ప్రభుత్వం ద్వారా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని నిర్వాసితులకు కల్పించాలని చాలా మంది రెప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. అన్ని అంశాలను, నిర్వాసితులిచ్చిన రెప్రజెంటేషన్స్‌ను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి, అన్ని అంశాలను శాసనసభ ద్వారా ఏర్పాటైన పిటీషన్ కమిటీకి సిఫార్సు చేయవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. నమస్కారాలు అధ్యక్షా.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామాత్యుల వారికి తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి(పీలేరు): అధ్యక్షా, ఒక అంశాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, జీరో అవర్‌లో సభలోని ఇరుపక్షాల సభ్యులు రకరకాలుగా వారి వారి నియోజకవర్గ సమస్యలను గానీ, ఇతర అంశాలను గానీ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ఆయా అంశాలపైన ఇరు పక్షాల సభ్యులు సభలో ప్రస్తావిస్తుంటారు. కానీ, ప్రతిరోజు ముగ్గురు, నలుగురు మంత్రులు మాత్రమే సభలో ఉంటూ, "అంశాలను నోట్ చేసుకోవడం జరిగిందని, సంబంధిత శాఖామాత్యుల దృష్టికి సదరు అంశాన్ని తీసుకువెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని" నిత్యం చెబుతుంటారు.

మిస్టర్ ప్యానల్ చైర్మన్: ఆ సంప్రదాయం జీరో అవర్‌లో ఆనవాయితీగా వస్తోంది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి(పీలేరు): అధ్యక్షా, సభ్యులు జీరో అవర్‌లో ప్రస్తావించే అంశాలపైన, ప్రజా సమస్యల పైన ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదనే విషయాన్ని ప్రభుత్వం లిఖితపూర్వకమైన సమాధానం ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగాకుండా జీరో అవర్‌ను నామమాత్రంగా పూర్తిచేయడమనే విధానం కాకుండా జీరో అవర్‌కు సభ ద్వారా ఒక పవిత్రత, గౌరవం కల్గించాలంటే, ప్రభుత్వం లిఖితపూర్వకమైన సమాధానాలను ఇరుపక్షాల సభ్యులు అడిగిన అంశాల్లో ఇవ్వాల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్ చైర్మన్: తప్పకుండా ప్రభుత్వం నుంచి జీరో అవర్‌కు సంబంధించిన అంశాల్లో సమాధానం గానీ, సమాచారం గానీ గౌరవ సభ్యులకు అందుతుంది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి(పీలేరు): అధ్యక్షా, ధన్యవాదాలు. చిత్తూరు జిల్లాకు సంబంధించిన వైద్య మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించదలిచాను. సభలో వైద్య మరియు ఆరోగ్య శాఖామాత్యులు ఉన్నారు కాబట్టి తప్పకుండా నేను ప్రస్తావించే అంశాల్లో సత్వర చర్యలు తీసుకుంటారని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు పీలేరు, వాల్మీకిపురం మరియు కలికిరి మండల కేంద్రాల్లో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను వంద పడకల స్థాయికి పెంచుతూ ఆనాటి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. అయితే, ఇప్పటివరకు ఆ ఉత్తర్వులు అమలుకాలేదు. వాల్మీకిపురం మండల కేంద్రంలో వంద పడకల స్థాయికి వైద్య విధాన పరిషత్ క్రింద నడిచే ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన పనుల విషయమై టెండర్ ప్రక్రియ కూడా ముగిసింది. కానీ, కలికిరి మరియు పీలేరు మండల కేంద్రాల్లో వంద పడకల స్థాయికి వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని ప్రభుత్వాసుపత్రులను పెంచే విషయంలో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. టెండర్ పిలవాల్సిన దశలో ఆ రెండు మండలాలున్నాయి. ఆ మూడు ప్రభుత్వాసుపత్రులకు సంబంధించిన టెండర్లను సకాలంలో పూర్తిచేసి వంద పడకల స్థాయికి పెంచేందుకుగాను గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు త్వరగా అమలుచేయవల్సిందిగా తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఆ విషయమై స్థానిక ప్రజానీకం నన్ను అభ్యర్థించింది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, మూడు ప్రభుత్వాసుపత్రులను వంద పడకల స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తూ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి గారు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా వాటిపైన చర్యలు తీసుకుని సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు లిఖితపూర్వకంగా తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జి.శంకర్(తంబళ్లపల్లి) : ధన్యవాదాలు అధ్యక్షా, చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం. గత నలభై సంవత్సరాలుగా ఆ నియోజకవర్గం ఒక పెత్తందారీ వ్యవస్థలో కూరుకుపోయి అన్ని రంగాల్లో బాగా వెనుకబడిపోయింది. నియోజకవర్గమంతా వెనుకబడిన ప్రాంతమే. నియోజకవర్గంలో ముఖ్యంగా పన్నెండు కుగ్రామాలున్నాయి. అక్కడి ప్రధాన సమస్యేమిటంటే, కనీస రవాణా సౌకర్యం లేని, బస్ సౌకర్యం లేని గ్రామాలు చాలానే ఉన్నాయి. ఈమధ్యే బి.కొత్తకోట మండలంలో ఆర్.టి.సి. బస్ సౌకర్యం లేనందున ఆటోల్లో ప్రయాణిస్తూ మండల కేంద్రం నుంచి తన గ్రామానికి వెళ్తున్న సమయంలో ప్రమాదం కారణంగా ఒక ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి మరణించడం జరిగింది. మీద్వారా గౌరవ రవాణా శాఖామాత్యులను అర్థిస్తున్నాను. బి.కొత్తకోట మండల కేంద్రం.

గతంలో అక్కడ ఒక ఆర్టీసి డిపో ఉండేది. కానీ, పెత్తందారుల ఆధిపత్యపోరువల్ల ఆ ఆర్టీసి డిపో మూతపడింది. తంబళ్లపల్లి నియోజకవర్గానికి ఆర్టీసి డిపో కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆరు మండలాల్లోని మండల కేంద్రాల్లో ఎక్కడ కూడా ఆర్టీసి డిపో లేనందున ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది. మొత్తం నియోజకవర్గంలోనే ఆర్టీసి డిపో లేదు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలు సరైన రవాణా సౌకర్యం లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం ముఖ్యంగా రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం. అనేక సమస్యలతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కూడా అనేక సమస్యలతో సతమతమౌతున్నారు. అనేక సమస్యలతో ప్రజలు సతమతమౌతుంటే, సరైన రవాణా సౌకర్యం లేని కారణంగా ప్రజలు ఇంకా ఇబ్బందులకు గురౌతున్నారు. కనీస బస్ సౌకర్యం కూడా లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి సత్వరమే ఒక ఆర్టీసి బస్ డిపోను బి.కొత్తకోట మండల కేంద్రం నందు ఏర్పాటుచేసి, బస్ సౌకర్యం లేని కుగ్రామాలకు సత్వరమే ఆర్టీసి బస్ సౌకర్యాన్ని కల్పించాలనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు(దర్శి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి ఎం.సుగుణమ్మ (తిరుపతి): అధ్యక్షా, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తిరుపతి పట్టణంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులైన రూయా ఆసుపత్రి గానీ, స్విమ్స్ గానీ, మెటర్నిటీ ఆసుపత్రి గానీ ఉన్నాయి. అన్నింటిని మెడికల్ హబ్‌గా తయారుచేసేందుకుగాను త్వరితగతిన పనులు ప్రారంభించాలని నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా తిరుపతి పట్టణంలో ఉన్నటువంటి జనరల్ ఆసుపత్రులైన రూయా ఆసుపత్రి గానీ, స్విమ్స్ ఆసుపత్రి గానీ రాయలసీమ ప్రాంతానికే తలమానికం. వైద్యం నిమిత్తం వచ్చే వివిధ ప్రాంతాల ప్రజానీకానికి సదరు ఆసుపత్రులు వైద్య సేవలనందిస్తున్నాయి. తిరుపతి పట్టణం నందలి ప్రభుత్వాసుపత్రుల్లో ముఖ్యంగా ఒక డయాలిసిస్ యూనిట్‌ను అతిత్వరలో ఏర్పాటుచేయవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా రూయా ఆసుపత్రికి కూడా on par with SVIMS Hospital తో పాటుగా ఎక్కువ నిధులను ప్రభుత్వం ఇచ్చి అభివృద్ధిచేయాల్సిన అవసరముందని గౌరవ మంత్రివర్యుల వారికి తమరిద్వారా విన్నవించుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. తిరుపతి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఇప్పటికే

డయాలిసిస్ యూనిట్ నిమిత్తం ఒక భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మిగతా అంశాలన్నింటిపైన తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**MR. PANEL CHAIRMAN: Tea break for Fifteen minutes.**

**(The House then adjourned at 11.30 a.m.)**

…

**The House re-assembled at 12.04 A.M. with Hon'ble Speaker in the Chair.**

## GOVERNMENT BILLS:

**(L.A.BILL NO. 10 OF 2015)**

MR. SPEAKER: Now, I request the Minister for Finance to introduce Andhra Pradesh Appropriation Bill, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2015".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 be introduced."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

**L.A. BILL NO. 11 OF 2015**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015".

MR. SPEAKER: Motion moved. Now, the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015".

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER: I request the Finance Minister to move the motion for taking into consideration of the Andhra Pradesh Appropriation Bill, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 be taken into consideration."

MR. SPEAKER: I request the Finance Minister to move the motion for taking into consideration of the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, discussion and consideration of the Bills.

మిస్టర్ స్పీకర్ ః సుజయ్‌కృష్ణ రంగారావు గారూ..

శ్రీ ఆర్.వెంకట సుజయ్‌కృష్ణ రంగారావు (బొబ్బిలి)ః అధ్యక్షా, ఏదైతే ఈరోజు అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేసుకునేందుకు చర్చ జరుగుతుందో దానిపై ముందుగా నేను చెప్పదలచుకున్నదేమంటే, ఏదైతే, లక్ష పదమూడు వేల కోట్లు అప్రాప్రియేట్ చేద్దామని మనం మాట్లాడుకుంటున్నామో మా సహచర డోన్ శాసనసభ్యులు గవర్నర్స్ అడ్రస్ మీద మాట్లాడుతూ, కొన్ని ముఖ్యమైన అంశాలు లేవనెత్తడం జరిగింది. దాని మీద ప్రభుత్వం వివరణ ఇవ్వలేదు. దానిపై గనుక వివరణ వచ్చి ఉంటే, ఈరోజు ఏం మాట్లాడినా సరే, అర్థం ఉండేది. కనీసం ఇప్పడన్నా ఆర్థికమంత్రిగారు పూర్తి వివరణ ఇవ్వాలని మరొక్కసారి కోరుతున్నాను.

ఏదైతే, 2014-15 బడ్జెట్ అంచనాలు ఉన్నాయో ఆ బడ్జెట్ అంచనాలకు సంబంధించి లక్షా11వేల కోట్లు.. అది గతసారే, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడినప్పుడు ఇంత ఖర్చయ్యే పరిస్థితి లేదు కాబట్టి ఇలాంటి సత్యదూరం అయిన అంకెలు ఎందుకు మీరు బడ్జెట్‌లో పెడుతున్నారని అడగడం జరిగింది. ఇప్పుడు సంవత్సరం పూర్తి కావస్తుంది. ప్రభుత్వ వివరాల ప్రకారం మార్చి 25వ తేదీ వరకు ఖర్చు పెట్టింది చూసుకుంటే రూ.60,680 కోట్లని తెలుస్తుంది. ఈ అయిదు ఆరు రోజులకు మరొక రూ.5000 కోట్లు తీసుకొని గత సంవత్సరం ఏదైతే ఉమ్మడి రాష్ట్రంగా రెండు నెలల పాటు ఉందో దానికి సంబంధించి రూ.20,000కోట్లు తీసుకున్నా సరే మొత్తం కలిపినా సుమారు రూ.85,000కోట్లు వస్తుంది. లక్షా 11వేలు కోట్లు మీరు చెప్పి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో దానిని తగ్గించుకుండా లక్షా12వేల కోట్లతో మరో వెయ్యి కోట్లు పెంచినా ఈరోజు ఖర్చయ్యే మొత్తం రూ.86,000కోట్లు వస్తుంది. సుమారు 20-25వేల కోట్లు రూపాయలు ఏదైతే గ్యాప్ వస్తుందో ఈగ్యాప్ మీద మాకు అనుమానాలున్నాయి. ఎందుకంటే ఇంతగ్యాప్ రాకూడదు. మీరు కావాలనే పెట్టారా, పెడితే అందుకు గల కారణాలేమిటి? ఖర్చుపెట్టలేదని తేలిన తరువాత 20-25వేల కోట్లంటే మీరు కేటాయించిన దాంట్లో ఏ డిపార్ట్‌మెంట్‌కు అన్యాయం జరిగిందనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది.

...

అకౌంట్స్ వచ్చినప్పుడు మరి నిజం కూడా వస్తుంది. మేము చెప్పిందే నిజం అయితే... మేము ట్యూషన్స్ తీసుకోవాలి, ట్యూషన్లు తీసుకుంటేనే ఇక్కడ మాట్లాడే అవకాశం ఉంటుందని ఆర్థికశాఖామంత్రిగారు అనేకసార్లు అన్నారు. నిజంగా నేర్చుకోవటానికి మాకందరికీ కూడా చాలా ఉత్సాహంగా ఉంది. కాబట్టి మేం ట్యూషన్స్ తీసుకుంటాం. అయితే, అకౌంట్స్ రిలీజ్ అయిన తర్వాత మేము అన్నది వాస్తవమే అయితే, రూ.20,000 కోట్లు గ్యాప్ ఉంటే,

ఖర్చు పెట్టకుండా ట్యూషన్లకు ఎవరు వెళ్లాలో అప్పుడు ఆర్థికమంత్రిగారే చెప్పవలసి ఉంటుందన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

అలాగే, Non Plan Expenditure. Non Plan Expenditure 2015&16 Budget Estimates రూ.78,000 కోట్లు. రివైజ్డ్ ఎస్టిమేట్స్ 2014-15 కి తీసుకుంటే రూ.89,000 కోట్లు అని మీరు చెప్పడం జరిగింది. అంటే రూ.11,000 కోట్లు Non Plan Expenditure తగ్గినట్లుగా కనిపిస్తుంది. మరి సాధారణంగా Non Plan Expenditure లో ఉండే అంశాలు జీతాలు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన తర్వాత కూడా ఎంత పెరిగిందో అది, అదేవిధంగా పింఛన్లు, మనం తీసుకున్న అప్పులపై వడ్డీ, మనకున్న ఆస్తుల మెయింటెనెన్స్, సబ్సిడీలు, ఇలాంటివన్నీ కూడా Non Plan Expenditure కిందే వస్తాయి. కాబట్టి మరి ఏవిధంగా రూ.11,000 కోట్లు Non Plan Expenditure లో తగ్గే అవకాశం ఉంది? మరి ఏవిధంగా మీరు తగ్గించారనేది కూడా స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది.

అలాగే రివైజ్డ్ ఎస్టిమేట్స్ మీరు ఏవైతే తీసుకున్నారో, ఆ రివైజ్డ్ ఎస్టిమేట్స్‌తో ఈ సంవత్సరం మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్ తీసుకుంటే total expenditure లో రూ.1000 కోట్లు ఎక్కువగా పెట్టడం జరిగింది. మరి కేవలం రూ.1,000 కోట్లు అయితే, సాధారణంగా కనీసం 10 శాతం పెంచే పరిస్థితి ఉంటుంది. మరి కేవలం రూ.1,000 కోట్లే అయితే, ఏవిధంగా మన రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందో మీరు చెప్పాల్సిన అవసరం ఉంది.

అలాగే బడ్జెట్ స్పీచ్‌లో Zero Based Budgeting అని మంత్రిగారు చెప్పడం జరిగింది. మనం ఏం ప్రవేశపెట్టినా, ఏ విధానం ప్రవేశపెట్టినా సరే, దానివల్ల రాష్ట్రానికి మేలు జరగాలి. కాబట్టి ఏది మంచి జరుగుతుందో అది ప్రవేశపెడితే తప్పకుండా అందరూ హర్షిస్తారు. కానీ గతంలో 2000-2001 సంవత్సరంలో వారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను అప్పట్లో ప్రవేశపెట్టడం జరిగింది. మరి ఆయన స్పీచ్‌లో ఇదో పెద్ద అచీవ్‌మెంట్‌గా ఆయన చెప్పిన మాటలను కోట్ చేస్తున్నాను. "The Zero based budgeting exercise has succeeded in breaking this Berlin Wall and this Budget has been prepared together by all." అంటే "బెర్లిన్ వాల్‌ను బ్రేక్ చేసేటంత అంశం ఇది" అని వారు చెప్పదలుచుకున్నారు. అయితే దానివల్ల మనకు మంచి జరిగిందా లేక నష్టం జరిగిందా అని ఒకసారి చూస్తే, 1999-2000 వ సంవత్సరంలో రెవెన్యూ డెఫిసిట్ రూ.1,233 కోట్లుగా ఉంటే, ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను అడాప్ట్ చేసుకున్న తర్వాత 2000-2001 సంవత్సరంలో రెవెన్యూ డెఫిసిట్ అన్నది రూ.3,595 కోట్లకు పెరిగింది. ఇది మనకు ఒక ఇండికేటర్. రెవెన్యూ డెఫిసిట్‌ను గానీ మనం తగ్గించుకోగలిగితే మనం ఫైనాన్స్‌ను సమర్థవంతంగా మేనేజ్ చేసుకోగలిగామన్నది ఒక ఇండికేషన్. మీరు జీరో బేస్డ్ బడ్జెటింగ్ పెట్టిన తర్వాత సుమారు మూడు రెట్లు మీ రెవెన్యూ డెఫిసిట్ పెరిగితే మళ్లీ అలాంటి పద్ధతే తీసుకురావడంలో అర్థమేంటి అని ఆర్థికమంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే మనం కేవలం గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏం చేశామో, అలానే చేద్దామనేదానికన్నా గతంలో చేసిన దాంట్లో తప్పులుంటే ఆ తప్పులు మళ్లీ చేయకుండా

ఈసారైనా మనం ప్రజలకు, రాష్ట్రానికి ఉపయోగపడేటట్టు ఉండాలి. అలా కాకుండా, మనం తప్పు చేసినా సరే మళ్లీ అదే తప్పు రిపీట్ చేసే పరిస్థితి ఉండకూడదు.

మీరు గతంలో చేసిన తప్పులు మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయి. ఈ 10 నెలల కాలంలో మళ్లీ తప్పులు చేస్తున్నారనడానికి ఉదాహరణలు కూడా ఉన్నాయి. మీరు పవర్ టారిఫ్‌ను గతంలో కూడా అనేకసార్లు పెంచారు. ఇప్పుడు కూడా పెంచారు. ఇది ప్రజల మీద భారం పడుతుంది. మనకు అనుకూలమైన పరిస్థితులు మరి బొగ్గు ధరలు ఇంటర్నేషనల్ మార్కెట్ ధరలు సుమారు 50 శాతం తగ్గినా కూడా లోకల్‌గా బొగ్గు ధరలు పెరగకపోయినా, గతంలో లాగ మీరు పవర్ టారిఫ్‌ను పెంచారు. అలాగే వ్యాట్ ట్యాక్స్ గురించి కూడా నిన్న మా సోదరీమణి (కుమారి భూమా అఖిలప్రియ) వివరంగా చెప్పడం జరిగింది. వ్యాట్ ట్యాక్స్‌ను దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకంగా మన రాష్ట్రంలోనే వేస్తున్నారు. పెట్రోలు, డీజిలు మీద లీటరుకు రూ.4 లు చొప్పున ట్యాక్స్ వేస్తున్నారు. ఇవన్నీ కూడా గతంలో మీరు భారం మోపే ప్రయత్నాలు ఏమైతే చేశారో, అవి మళ్లీ ఈ పది నెలల కాలంలో చేశారు.

అలాగే రైతులకు కూడా మద్ధతు ధర వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. మద్దతు ధర మీద చాలా పెద్ద ప్రమాదం ఉంది. దాని గురించి మాతోటి శాసనసభ్యుడు మాట్లాడినప్పుడు వివరంగా చెప్పటం జరుగుతుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత Economic Growth చాలా బాగుంది, అనేక పరిశ్రమలు వస్తున్నాయని మీ బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద నేను చూడలేని పరిస్థితి ఉన్నప్పటికీ, మా విజయనగరం జిల్లాలో వాస్తవానికి ఇది చాలా దూరంగా ఉంది. ఎందుకంటే ఈ 10 నెలల కాలంలో అనేక పరిశ్రమలు మూతపడిన పరిస్థితి, వేలాదిమంది కార్మికులు రోడ్డు మీద ఉండే పరిస్థితి ఉంది. అనేక జ్యూట్ ఫ్యాక్టరీలు, ఫెర్రా అలాయ్ పరిశ్రమలు మూతపడ్డాయి. చక్కెర కర్మాగారం గురించి కూడా అనేకసార్లు అసెంబ్లీలో ప్రస్తావించాను. రైతులకు పేమెంట్లు ఇవ్వడం లేదు. అనేక ఇబ్బందులున్నాయి. వచ్చే సంవత్సరానికి ఆ చక్కెర కర్మాగారం ఆడుతుందో ఆడదో తెలియని పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా ప్రైవేటు పరిశ్రమలు అయినా సరే, ప్రభుత్వం చొరవ తీసుకోనందువలనే ఈ పరిస్థితి వచ్చిందని నా అభిప్రాయం. ఎందుకంటే పరిశ్రమ మూతపడినప్పుడు కార్మికులను మనం కూర్చోబెట్టి, మాట్లాడి, యాజమాన్యం మీద ఒత్తిడి పెట్టి, ఆ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. ఫ్యాక్టరీ మూతపడినప్పుడు కనీసం వాళ్ల యాజమాన్యంతో మాట్లాడించే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనే విషయాన్ని ఈరోజు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదేవిధంగా రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికార సంస్థలను పెట్టడం జరిగింది. ఈ సంస్థలను పెట్టడం వలన అనేకమంది రైతులకు, మహిళలకు మేలు చేద్దామనే ఆలోచన ప్రభుత్వానికి ఉండి ఉండవచ్చు. తెలుగుదేశంపార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా

రుణమాఫీ కార్యక్రమం ఏదైతో ఉందో, వాటికి సంబంధించి ఈ రైతు సాధికార సంస్థ, మహిళా సాధికార సంస్థలను ఏర్పాటు చేశారు. కాబట్టి, ఈ సంస్థల ద్వారా రుణమాఫీ సక్రమంగా జరిపించడానికి చేశారేమోనని మేమందరం కూడా అనుకున్నాము. ఈ రైతు సాధికార సంస్థ ఏర్పాటైనప్పటికీ కూడా రైతులకు రుణమాఫీ ఏమేర జరిగిందో మనమందరం కూడా చూశాము. ...

రైతులు ఎంతో నమ్మకంతో పూర్తిస్థాయిలో నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తారని మిమ్మల్ని అధికారంలోకి తీసుకువచ్చారు. గత బడ్జెట్‌లో చేసిన అలాట్‌మెంట్‌కు, కనీసం ఇరవై, ముప్పై శాతం కూడా రుణమాఫీ జరిగిన పరిస్థితి లేదని మీకు తెలియపరుస్తున్నాను. ముఖ్యంగా, ఏదైతే, కొత్త లోన్స్ పొందవలసిన అవసరముందో, ఆ అడ్వాన్సెస్ బ్యాంకుల నుండి పొందే పరిస్థితి రైతులకు లేదు. మీరిచ్చిన మాట మీద రైతులు ఆధారపడి వారు ఆ రుణాలను చెల్లించలేదు, కాబట్టి, ఈరోజు వాళ్ళని డిఫాల్టర్స్‌గా బ్యాంకులు పరిగణనలోనికి తీసుకుంటున్నాయి. కాబట్టి, రుణాలను రీషెడ్యూల్ చేయడానికి గానీ, కొత్త అడ్వాన్సులు ఇప్పించేందుకు గానీ, ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ముందుకు రావలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, మహిళలకు సంబంధించి కూడా, ఈరోజు అత్యంత దురదృష్టకర పరిస్థితి. డ్వాక్రా మహిళలకి ఒక్కరూపాయి కూడా రుణమాఫీ చేయకపోవడం అనేది దారుణం. ఎందుకు మీరు చేయట్లేదు? మీరు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవలసిన అవసరముంది. అనేక మార్లు చేస్తాం, చేస్తాం, అని ఇదేమాట చెప్తారు. ముఖ్యంగా నేనడిగేదే మంటే, కొన్ని విషయాలను 5 సంవత్సరాల్లో ఎప్పుడు చేపట్టినా ఫరవాలేదు. కొన్ని విషయాల్లో మాత్రం ఆగే పరిస్థితి ఉండదు. ఈరోజు డ్వాక్రా మహిళలు చెల్లించాల్సిన వడ్డీని, వారు పొదుపు చేసుకున్న ఖాతాలలోనుండి బ్యాంకులు తీసుకుంటున్న పరిస్థితి ఉంది. మరి మేము తరువాత చేస్తాం, తరువాత చేస్తాం, అని అంటుంటే, మరి బ్యాంకులు వారి పొదుపు ఖాతాలనుండి వడ్డీలు తీసుకుంటుంటే ఎందుకు కలుగజేసుకోవడం లేదు. ఆవిధంగా వడ్డీలను బ్యాంకులు తీసుకోకుండా మీరు బ్యాంకులకు ఏదో ఒకరకంగా చెప్పి ఆ వడ్డీలను తీసుకోకుండా చూసే బాధ్యత మీకు ఉందా? లేదా?

ఒక్కసారి మీరు చూస్తే, గతంలో డ్వాక్రా మహిళలకి రుణాలివ్వాలంటే, బ్యాంకులు వాళ్ళ చుట్టూ తిరిగి, మీకు రుణాలిస్తామని ముందుకు వచ్చే పరిస్థితి ఉండేది. ఈరోజు పరిస్థితి చూస్తే, ఆ రుణాలన్నీ కూడా బ్యాంకుల దృష్టిలో ఎన్.పి.ఏ.లు గా మారిపోయి, వడ్డీ భారం భరించలేక, కొత్త రుణాలు రాలేక, సుమారు రూ.14,000కోట్లు రుణాలు కట్టవలసి ఉన్నదానికి సంబంధించి, మీరు ఏవిధమైన చర్యా తీసుకోలేదు.

అలాగే, 2014-15 సంవత్సరానికి చూసినట్లైతే, బ్యాంకులు టార్గెట్ పెట్టుకుంది సుమారు రూ.13,000కోట్లు అడ్వాన్సు. దానికి సంబంధించి, వారు achieve అయ్యింది,

కేవలం రూ.2000కోట్లు మాత్రమే. అంటే, రూ.13000కోట్లు టార్గెట్‌లో నుండి రూ.2000కోట్లు మాత్రమే achieve అయ్యారంటే, ఎందుకు బ్యాంకులు ముందుకు రాలేదు? పాత లోన్స్‌ను మీరు సకాలంలో చెల్లించలేక, ఎన్.పి.ఏ.లుగా మిగిలిపోవడం వల్ల, ఈరోజు రూ.10000కోట్లు పైగా పొదుపు సంఘాలకు రావలసిన లోన్స్ రాకుండా చేయడం జరిగింది. దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసి ఉంది. అలాగే వడ్డీకి సంబంధించి కూడా. ఏదైతే 7 శాతం వుందో దాన్ని జీరో శాతానికి కూడా పొందే పరిస్థితి గతంలో ఉంటే, ఈరోజున 12 శాతం నుండి 14 శాతం వడ్డీని బ్యాంకులు వాళ్ళ దగ్గరి నుండి వసూలు చేయడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. అనవసరంగా వాళ్లు చేయని తప్పుకి, ఈ పెనాల్టీ వడ్డీ రూపాన వాళ్ళ మీద పడడం చాలా బాధకలిగిస్తోంది. కనీసం, వాళ్ళకి నమ్మకం కలిగించేలా, కొంతైనా వాళ్ళ కోసం కేటాయిస్తారని మేము చాలా భావించాం. మీరు ఆ విధంగా రూపాయి కూడా కేటాయించకుండా, కనీసం వాళ్ళకి నమ్మకం కూడా కలిగించకుండా, ఈరోజున డ్వాక్రా మహిళలు ఎంతో వేదన చెందే పరిస్థితి కలిగిందని, ప్రభుత్వానికి మీద్వారా గుర్తుచేస్తున్నాను.

అలాగే, 'జన్మ భూమి–మా ఊరు' కార్యక్రమం. ఈ జన్మభూమి–మాఊరు కార్యక్రమం ద్వారా, ఆ గ్రామం కానివ్వండి, ఆ వార్డ్ కానివ్వండి, వాటి అవసరాలన్నీ తెలుసుకుని, మంచి ప్రణాళిక రచించడానికి పనికి వస్తుందన్న ఆలోచనతోటి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని ప్రభుత్వం చెప్పింది. కానీ, వాస్తవంగా, అక్కడ స్థానికంగా చూస్తే, ఈ ప్రభుత్వం చేసిన మొదటి తప్పు ఈ కార్యక్రమానికి కమిటీలను ఏర్పాటు చేయడం. (కొందరు అధికారపక్ష సభ్యులు 'గతంలో మీరూ కమిటీలు వేశారు' అంటూండడం ద్వారా సభకు అంతరాయం కలిగింది) ఈ కమిటీలను ఏర్పాటు చేయడం వలన ఈ జన్మభూమి కార్యక్రమంలో రాజకీయం ప్రవేశించింది.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడగా, సభకు అంతరాయం కలుగసాగింది)

చెప్తాను, చెప్తాను తప్పకుండా చెప్తాను. ఈ కమిటీల ద్వారా రాజకీయ అవసరాలకే వాళ్ళు ప్రాధాన్యత ఇస్తున్నారు గానీ, గ్రామ అభివృద్ధికి సంబంధించి గానీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో గానీ మేలు జరిగే విధంగా ఈ కమిటీలు ప్రవర్తించడం లేదు. అంతకన్నా ముఖ్యంగా, ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా చేసిన కమిటీలు అధ్యక్షా ఇవి. అవి చాలా ప్రమాదకరం. ఆ గ్రామానికి సంబంధించి, ఎంతో గౌరవంగా సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి.లు ఎన్నికైతే, వాళ్ళకి హక్కులు లేకుండా నిర్వీర్యం చేసి,(అధికారపక్ష సభ్యులు– సర్పంచులుంటారు అన్నారు. ) ఈ కమిటీల ద్వారా రాజకీయం చేయడం కరెక్టు కాదు. కొంతమంది ఇప్పుడు చెప్తున్నారు, 'గతంలోనే మీరూ కమిటీలు వేశారు' అని. 'మేమూ' అంటే క్లారిటీ ఇస్తున్నాను అధ్యక్షా, దివంగత నేత శ్రీ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకే మా బాధ్యత అని చెప్తున్నాను. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఏదైతే 'ఇందిరమ్మ కమిటీలు' అనే కమిటీలు వేశారో, (అధికారపక్ష సభ్యులచే... –'దోపిడీ కమిటీలు, దోపిడీ కమిటీలు' అన్న వ్యాఖ్యలు

వినిపించాయి. ) ఆ కమిటీలకీ, ఈ కమిటీలకీ (అధికారపక్ష సభ్యులచే... –'బాగా భోంచేశారు' అన్న వ్యాఖ్యలు ) నేను కేవలం వాస్తవాలే మాట్లాడుతున్నానండీ, దయచేసి నేను చెప్పేది వినండి, తరువాత మీరు మాట్లాడండి. ఆరోజు శ్రీ రాజశేఖరరెడ్డిగారు, ఏవైతే 'ఇందిరమ్మ కమిటీలు' వేశారో, ఆ కమిటీలకీ, ఈ జన్మభూమి కమిటీలకీ చాలా వ్యత్యాసం ఉంది. ఆ వ్యత్యాసమేమంటే, ఆరోజున ఇందిరమ్మ కమిటీలు, పెన్షన్, ఇల్లు, రేషన్ కార్డు కానివ్వండి, ఇవన్నీ కూడా ప్రతి ఒక్క అర్హుడికీ ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కమిటీలు. మరి, ఈ జన్మభూమి కమిటీలు, అందుతున్న సంక్షేమ పథకాలన్నీ, గృహ నిర్మాణ పథకాన్ని కూడా ఆపేసే కమిటీలు. లక్షలాది పెన్షన్‌లను తీసేసిన కమిటీగా ఈరోజు జన్మభూమి కమిటీ పేరు పొందింది. కాబట్టి, ఆ కమిటీతో, ఈ కమిటీకి పోలికే లేదు. మీరేదైతే ఇందిరమ్మ కమిటీలు తప్పులు చేశాయని అంటున్నారో, అలాంటి తప్పులు చేస్తే, మీరు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి, మీరు చర్య తీసుకోండి. కానీ ఇందిరమ్మ కమిటీ మంచి చేసింది. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి ఉపయోగపడింది. మరి, ఆరోజు దివంగత నేత శ్రీ రాజశేఖర రెడ్డిగారి ఆలోచన ప్రకారంగా, ఒక పెన్షన్ కానీయండీ, ఒక ఇల్లు కానీయండీ, ఒక రేషన్ కార్డు కానీయండీ.. వాటిని ఇచ్చేటప్పుడు, శాచురేషన్ పాయింట్ తీసుకుని ప్రతీ ఒక్కరికీ మంజూరు చేయాలనే ఆలోచనతో ఆరోజు శ్రీ రాజశేఖరరెడ్డి గారు ఇందిరమ్మ కమిటీలను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు ఇవ్వాలనే కార్యక్రమం ఈ పది నెలల కాలంలో కనీసం ఒక్కరికి కూడా ఇల్లు వచ్చిన పరిస్థితి లేదు. ఇది అందరి శాసనసభ్యులకు తెలుసు, అందులో సందేహంలేదు.

...

పెన్షన్లకు సంబంధించి 'ఎన్‌టీఆర్ భరోసా' అని పేరు మార్చడం జరిగింది. దీనికి సంబంధించి 43,13,000 పెన్షన్లు గత ప్రభుత్వం మంజూరు చేస్తే, ఈ ప్రభుత్వం ఫిబ్రవరి నాటికి సుమారు 37,00,000 ల పెన్షన్లు పంపిణీ చేశారు. సుమారు 6,00,000 పెన్షన్లు తగ్గించారు. అర్హత లేని వారికి తప్పనిసరిగా తగ్గించాల్సిన అవసరం ఉంది. సుమారు 6,00,000 పెన్షను కోత పెట్టారో లక్షలాది మంది అర్హత ఉన్నవారు ఈ కార్యక్రమానికి వచ్చి మీ కమిటి ఎంపిక చేసింది తప్పు అని ప్రభుత్వాధికారులు, సెక్రటరీలు, ఎంపీడీఓలు వారిపై కూడా ఒత్తిడి తెచ్చి, అర్హత ఉన్నప్పటికి కూడా రాజకీయ కారణాల వల్ల ఇవ్వలేదనే విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఇవి కాకుండా సుమారు 3,85,000 జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొందరికి అర్హత ఉండి గతంలో పెన్షన్లు వచ్చి ప్రస్తుతం అన్యాయంగా ఆగిపోయిన పరిస్థితి ఉంది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అటువంటి వారికి పెన్షన్లు మంజూరు చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు చాలా ఇబ్బందిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులకు నేను ఒక చాలెంజ్ చేయదలచుకున్నాను. దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మేము శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, ఆయన మాకు ఈ విధంగా చెప్పేవారు; గ్రామాలకు వెళ్ళి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేటప్పుడు, బహిరంగంగా మైక్ తీసుకొని అర్హత ఉన్నా వారికి పెన్షన్, ఇల్లు, రేషన్ కార్డు రాలేదా, రాలేని వారు చేతులెత్తండి అని చెబితే ఏ ఒక్కరూ కూడా చేతులు ఎత్తే పరిస్థితి ఉండేది కాదు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

రాజశేఖర్ రెడ్డి గారు చెప్పిన మాటల ప్రకారంగా ఏ గ్రామానికైనా వెళ్లి అర్హత ఉండి పెన్షన్, ఇల్లు, రేషన్ కార్డు ఎవరికైనా రాలేని వారు చేతులు ఎత్తండి అంటే వందలాది మంది చేతులు ఎత్తే పరిస్థితి ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా తన స్థానంలో కూర్చొని 'షేం, షేం' అన్నారు)

రాజశేఖర్ రెడ్డి గారు పెద్ద హృదయం ఉన్న ముఖ్యమంత్రి.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

వారి హయాంలో అర్హతలేని ఒకరిద్దరు మాత్రమే లబ్దిపొంది ఉండవచ్చు.

(ఈ సందర్భంగా 'వేల సంఖ్యలో ఉన్నాయి' అని అధికారపక్ష సభ్యులు చెప్పసాగారు)

కాని అర్హత ఉన్న వారికి నూటికి నూరు శాతం ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి గారు అన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు తన సీటులో నిలబడి మైక్ లేకుండా మాట్లాడుతూ 'రాజవంశంలో పుట్టి సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు' అని అన్నారు)

అదేవిధంగా సంక్షేమం, సబ్‌ప్లాన్, డిమాండ్స్ గురించి మా సభ్యులు మాట్లాడారు. ఆ సమయంలో అధికారపక్ష సభ్యులు బీసీ సబ్‌ప్లాన్‌ను కూడా ప్రవేశపెట్టామన్నారు. అది వాస్తవమైతే బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధమైన హోదాను కల్పించి, కేటాయింపులు ఏ విధంగా జరిగాయో చెపాల్సిన అవసరం ఉంది. అది వాస్తవం కాకపోతే దానిని సభ దృష్టికి తీసుకొని రావాలని కోరుతున్నాను.

నీటిపారుదలకు సంబంధించి, ప్రభుత్వం తీసుకున్న కొన్ని ప్రాధాన్యతల ప్రకారంగా పూర్తిచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి గారు చెప్పారు. చెప్పిన ప్రకారంగా కేటాయింపులు ఎందుకు జరగడం లేదని నేను అడుగుతున్నాను. ఉదాహరణకు గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులకు చేసిన కేటాయింపుల ద్వారా ప్రాజెక్టులు, ప్రాధాన్యతగా తీసుకున్న ప్రాజెక్టులు పూర్తి చేసేది ఉందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అవి నూటికి నూరు శాతం పూర్తి అయ్యే విధంగా మొదటి ఫేజ్ ఈ సంవత్సరం, రెండవ ఫేజ్ వచ్చే సంవత్సరానికి ఇచ్చేటట్లుగా రూ.1,000 కోట్లు గానీ లేదా రూ.1,500 కోట్లు గానీ ఆ ప్రాజెక్టులకు ఎందుకు కేటాయించలేదో నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. కేవలం రూ.160 కోట్లు, రూ.200 కోట్లు, రూ.300 కోట్లు కేటాయిస్తే ఎలా? ఎత్తిపోతల పథకానికి విద్యుత్తు బిల్లులకు కేటాయించకపోతే ఏ విధంగా ఆ ప్రాజెక్టులకు ప్రాధాన్యతలో తీసుకున్నట్లు, కరువు ఎక్కువగా ఉన్న రాయలసీమ జిల్లాలను ఏ విధంగా కాపాడినట్లు అని నేను ప్రశ్నిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు)

రాష్ట్ర విభజనలో నీటిపారుదల శాఖకు సంబంధించి సుమారు 175 మంది ఇంజినీర్లు, ఏఈలు, డీఈలు, ఈఈలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు. గత ఐదు నెలలుగా వారికి జీతాలు రాకుండా, వారిని తెలంగాణ ప్రభుత్వం తీసుకోకుండా వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన వారెవరూ కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా మన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వారిని absorb చేసినట్లైనా చూడాలి లేకపోతే మన ప్రభుత్వం వారిని తీసుకొని మన ప్రాంతంలో ఉద్యోగ రక్షణ అయినా కల్పించాలని కోరుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధించి ఇందాకే మాట్లాడుకున్నాం.

(ఈ సమయంలో అధికారపక్ష సభ్యులు ఈ విషయాన్ని ఎన్నిసార్లు చెబుతారు అని అన్నారు)

ఈ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. ఇది చాలా దురదృష్టకరం. గతంలో ఎన్నికల సమయాన 5,60,000 గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు అపరిష్కృతంగా ఉండి, ఇల్లు సగంలో ఆగిపోయాయి. ప్రభుత్వం నుంచి డబ్బు వస్తే అప్పు తీర్చుకొనే పరిస్థితి ఉండేది. ఈ ప్రభుత్వం పది నెలల కాలంలో ఆ బిల్లులు చెల్లించలేదు. దానికి సమాధానంగా గృహ నిర్మాణంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, వాటిని పూర్తిగా సర్వే చేశాక ఆ బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. జరిగిన అవకతవకలు, జియోట్యాగింగ్ చేయడానికి, పది నెలల కాలంలో అర్హులకు బిల్లులు చెల్లించకపోతే, ఎంత వడ్డీ భరించాలి, ఏ విధంగా ఇల్లు పూర్తిచేసుకుంటారో ఈ ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

...

అదేవిధంగా కొత్త ఇల్లు ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలి. ఈరోజు అనేకమంది ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారు. తెలుగుదేశం సభ్యులు అనేకమార్లు అన్నారు. గృహనిర్మాణంలోనే రాజశేఖర్‌రెడ్డిగారు గ్రామాలలో ఒక పూరిపాక కూడా లేకుండా చేస్తానని చెబితే, మరి ఈరోజు కొత్త ఇళ్లు ఎలా వస్తున్నాయి అని అంటున్నారు. వారికి విషయం పూర్తిగా బోధపడకో, పరిస్థితి అర్థంకాకో, ఏమిటో నాకు అయితే తెలియడం లేదు కానీ, అనేకమంది పిల్లలు పెళ్లి చేసుకుని, ఆ ఇంట్లోనే ఉండలేక, కొత్త ఇల్లు గురించి చూసే పరిస్థితి ఉంటుంది. దానిని మీరు మర్చిపోయి 10 సంవత్సరాల క్రిందట రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉంటే, వారు అందరికీ ఇచ్చి ఉండాల్సింది కదా అని అన్నారు. ఈ 10 సంవత్సరాలలో ఎవరికీ కొత్తగా ఇల్లు పొందే అర్హత ఉండదా? కాబట్టి కేవలం రాజశేఖర్‌రెడ్డిగారిని అనాలి అనే ఆలోచనతో అంటే, అది కరెక్ట్ కాదు. ఆయన పేద ప్రజల గుండెల్లో నాటుకుని పోయి ఉన్నారు. వారు మాట్లాడే ఇలాంటి మాటలను హర్షించే పరిస్థితి ఉండదని మీకు తెలియపరుస్తున్నాను.

అదేవిధంగా సివిల్ సప్లైస్‌కి సంబంధించి, ఏదైతే ఆధార్ సీడింగ్ పద్ధతి పెట్టారో, అది మంచిదే, తప్పనిసరిగా చెయ్యవలసిందే. కానీ దీని ద్వారా ఏ ఒక్క అర్హత ఉన్నవారికి కూడా ఇబ్బంది రాకూడదు. కొన్ని తప్పులున్న, అర్హతలేని రేషన్‌కార్డులను అరికట్టడానికి ఇది ఉపయోగపడినా సరే, చాలామంది అర్హత ఉన్నవారికి సరుకులు నెలవారీగా అందని పరిస్థితి ఈరోజు ఉంది. దయచేసి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుని, అర్హత ఉన్న వారికి ఈ ఆధార్ సీడింగ్ వల్ల ఏ ఇబ్బంది రాకుండా వారి సరుకులు వారికి అందించే ఏర్పాటు చెయ్యాలని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అదేవిధంగా వైద్య సేవలకు సంబంధించి, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగతనేత రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో 'ఆరోగ్యశ్రీ'ని ప్రవేశపెట్టి, లక్షలాది రూపాయలు ఖర్చయ్యే పెద్ద, పెద్ద జబ్బులు వచ్చినప్పుడు పేద ప్రజలని ఆదుకోవడాని ఏవిధంగా ఈ ఆరోగ్యశ్రీ ఉపయోగపడిందో మన అందరికీ తెలుసు. ఈరోజు 'ఆరోగ్యశ్రీ'కి, డా.ఎన్.టి.ఆర్. వైద్యసేవ అని నామకరణం చేసి, దానికి సంబంధించి వైద్యసేవలు అందించే హాస్పిటల్స్‌కి మీరు ఎప్పటికప్పుడు రేట్లు పెంచకపోవడం వల్ల, ఈరోజు పేషెంట్స్ హాస్పిటల్‌కి వెళితే, హాస్పిటల్స్ ఏదో ఒక కారణం చెప్పి వారిని నిరాకరించే పరిస్థితి కూడా చాలామంది ఎదుర్కొంటున్నారు. కాబట్టి దయచేసి వారికి ఏదో లాభాలు చేపట్టాలని కాదు కానీ, మనం తప్పనిసరిగా పేద ప్రజలకి వైద్యసేవలు అందుబాటులో తేవడానికి పథకం ఏవిధంగా ఉపయోగపడుతుందో, దానికి సంబంధించి మనం జాగ్రత్తలు తీసుకుని, హాస్పిటల్స్ ముందుకు వచ్చే విధంగా వారికి పేమెంట్స్ చెయ్యవలసిన అవసరం ఉంది. రేట్లు పెంచవలసిన అవసరం ఉంది. లేకపోతే కనీసం ఆ వైద్య సదుపాయాలు మన ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనైనా ఇచ్చే విధంగా, మన ప్రభుత్వ హాస్పిటల్‌ని అయినా అప్‌గ్రేడ్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు లక్షలాదిమంది పేషెంట్స్ ఈరోజు డయాలసిస్ పొందడానికి వెయిటింగ్‌లో ఉండవలసిన పరిస్థితి ఉంది. సంవత్సరకాలం

వెయిటింగ్‌లో పెట్టే పరిస్థితి ఉంటే, కిడ్నీలు చెడిపోయిన ఆ పేషెంట్ సంవత్సర కాలం, డయాల సిస్‌కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితిలో, అతని ఆరోగ్యం ఏవిధంగా ఉంటుంది? ఒక్కోసారి ప్రాణాలు కోల్పేయే పరిస్థితి కూడా వస్తుంది, అన్న విషయం మీకూ తెలుసు. కాబట్టి దీని గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా మరి విద్యకు సంబంధించి, ఏదైతే స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఇందాక ఒక ప్రశ్న కూడా వచ్చింది. ఈ క్లస్టర్ విధానం గురించి, దాని గురించి నేను వివరంగా మాట్లాడను కానీ, ఒకటే అంశం. మా నాయకుడు కూడా ఇందాక చెప్పారు. మనం గ్రామంలో పాఠశాల ఉన్నప్పటికీ కూడా, ఆ గ్రామంలో పిల్లల్ని నూటికి నూరు శాతం పాఠశాలకు పంపించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు 5 కి.మీలో 10 కి.మీలో దూరంలో ఉన్న పాఠశాలకు మీరు పిల్లల్ని తీసుకువెళ్లే ఏర్పాటు చేసినా కూడా, రవాణా సదుపాయం ఇచ్చినా కూడా, ఎంతవరకూ పిల్లలు వెళ్లే పరిస్థితి ఉంటుంది అనే అనుమానాలు నాకు ఉన్నాయి. ఇందాక మంత్రిగారు సమాధానం చెబుతూ, ఈ స్కూల్స్ పెట్టినప్పటికీ కూడా పాత స్కూల్స్‌ను తియ్యము, అని చెప్పారు. దాని గురించి కూడా క్లారిటీ లేదు. ఎందుకంటే ఇది పెట్టి, అవి నడిపితే, ఎక్కడనుంచి స్టాఫ్ వస్తారు? మరి అదనంగా స్టాఫ్‌ను నియమించుకుంటారా? ఈ సదుపాయాలు ఉన్న స్కూల్స్‌కే కల్పించకపోతే, కొత్త స్కూల్స్ స్థాపించి, పాత స్కూల్స్‌కి సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏవిధంగా కల్పిస్తారో అన్న అనుమానాలు ఉన్నాయి.

అదేవిధంగా మున్సిపాలిటీకి సంబంధించి మున్సిపల్ టీచర్స్ ఎవరైతే ఉన్నారో, వారికి ఈరోజు వరకూ సర్వీస్ రూల్స్ లేవు. ఈ సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు వారు గురవుతున్నారు. సిస్టమ్యాటిక్‌గా ఏవైతే జిల్లా పరిషత్తు టీచర్లకి ట్రాన్సఫర్లు అవుతున్నాయో, ఆ విధంగా వీరికి అయ్యే పరిస్థితి లేదు. వాళ్ల ప్రావిడెంట్ ఫండ్, వారు ఏదైతే దాచుకున్నారో అది కూడా సస్పెన్స్ అకౌంట్లో వెయ్యడం జరుగుతోంది. వారు దాచుకున్న డబ్బు ఏమౌతుందో తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ సర్వీస్ రూల్స్ మున్సిపల్ టీచర్స్‌కి చాలా అవసరం. దానిమీద త్వరితగతిన ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, మన ఆంధ్రప్రాంతానికి చెందిన టీచర్స్ 500 మంది పైగా తెలంగాణాలో ఇప్పుడు పనిచేస్తున్నారు. రాష్ట్ర విభజన వల్ల ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్స్ ఏవిధంగా ఇబ్బందిపడుతున్నారో, అలాగే వీళ్లందరూ కూడా తెలంగాణా రాష్ట్రంలో ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్లందరినీ కూడా మన రాష్ట్రానికి తెచ్చే చొరవ ప్రభుత్వం తీసుకోవాలి. ఇప్పుడు ఒక అవకాశం కూడా వచ్చింది, ఏవిధంగా అయితే మనవాళ్లు 500 పైగా తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్నారో, అదేవిధంగా తెలంగాణా వారు కూడా మన ఆంధ్ర ప్రాంతంలో పనిచేస్తున్నారు. కాబట్టి వారు వెళ్లే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఒక ఆలోచన చెయ్యవచ్చు. అలాకాకపోయినా, పోలవరానికి సంబంధించి 7 ముంపు మండలాలు తెలంగాణా నుంచి

ఆంధ్రరాష్ట్రానికి వచ్చాయి. ఆ 7 మండలాలకి సంబంధించిన టీచర్స్ స్థానికేతరులుగా ఉండగా వారందరినీ తెలంగాణా ప్రభుత్వం తీసుకుంది. మన రాష్ట్రానికి ఈ 7 మండలాలకు సంబంధించిన టీచర్లను తెచ్చుకోలేకపోయిననూ వాళ్లు 500మందికి ఎక్కువగానే ఉన్నారు కాబట్టి వాళ్లు వెళ్లిపోతున్నారు కాబట్టి కనీసం ఆ 7 మండలాల్లోని స్కూళ్ళకు తెలంగాణ ప్రాంతంలో పనిచేస్తూ, అక్కడ ఇబ్బందులకు గురౌతున్న మన 500 మందికి పైగా టీచర్లను తీసుకురావడానికి ఇది ఒక మంచి అవకాశంగా భావిస్తున్నాను. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించాలని కోరుకుంటున్నాను.

అలాగే రహదార్ల విషయం గురించి చూస్తే, ఈ 10 నెలల కాలంలోను ఆర్ అండ్ బి కి కానివ్వండి, పంచాయితీరాజ్‌కి కానివ్వండి ఒక్క కొత్తరోడ్డు కూడా మంజూరు కాలేదు. అనేక గ్రామాలలో ఈ రోజు 108 వాహనం వెళ్లలేని పరిస్థితి. రోడ్డు పరిస్థితి బాగోలేదని ఆర్.టి.సి బస్సు సర్వీసులను ఆపేసిన పరిస్థితి. దీనికి ప్రభుత్వం తప్పనిసరిగా ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంది. ఈ 10 నెలల కాలంలో రోడ్ల మరమ్మత్తులు, రోడ్లు వేసే చొరవ ప్రభుత్వం తీసుకోకపోవడం వల్ల గ్రామస్థులు ఎంత ఇబ్బందికి గురైయ్యారో ప్రభుత్వం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. కనీసం మరమ్మత్తులు చేద్దాం, 108 వాహనం, ఆర్.టి.సి బస్సులు వెళ్లే విధంగా చేద్దాం అంటే మరి మాకు (ఎం.ఎల్.ఏలకు) నిధులు కూడా ఇచ్చే పరిస్థితి ఈరోజు ప్రభుత్వం కల్పించలేదు. కాబట్టి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ప్రతి నియోజకవర్గానికి కూడా ప్రాధాన్యత ప్రకారంగా కొన్ని రోడ్లు అయినా సరే మంజూరు చెయ్యాలని నేను కోరుకుంటున్నాను.

...

కాబట్టి రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నివ్వవలసిన అవసరముంది. ఈ పది నెలల కాలంలో రోడ్ల మరమ్మతుల విషయంలో కాని కొత్త రోడ్ల నిర్మాణంలో కాని ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురయ్యారో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది.

గ్రామీణ ప్రాంతాలలో కనీసం 108 వాహనం, ఆర్టీసీ బస్సులైనా వెళ్లే విధంగా మరమ్మతులను చేపట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే కనీసం ఆ విషయంలో ప్రభుత్వం ఎమ్మెల్యేలకు నిధులిచ్చే అవకాశమైనా కల్పించవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

కాబట్టి ప్రతి నియోకవర్గంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకొని ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. త్రాగు నీటికి సంబంధించి ఎన్టీఆర్ సుజల పథకం పేరుతో రెండు రూపాయలకే 20 లీటర్ల నీటిని ఇస్తామని ఏదైతే ప్రభుత్వం ఘనంగా చెప్పిందో ఆ మహానుభావుని పేరుతో పెట్టిన ఈ పథకాన్ని కేవలం ఒకటి రెండు శాతం గ్రామాలకే పరిమితం చేయడం చాలా బాధాకరం. ఒక చక్కటి ప్రణాళికతో మీరు ముందుకెళ్లి వుంటే కనీసం 50 శాతం గ్రామాలకైనా ఈ పథకాన్ని అమలు చేయగలిగి వుండేవారు. కాని అలాంటి

పరిస్థితి కనపడడం లేదు కాబట్టి మీరు ఇప్పటికైనా సరే ఆ మహానుభావుని పేరు నిలబడే విధంగా ఎన్టీఆర్ సుజల పథకం అన్ని గ్రామాల్లో అమలయ్యే విధంగా చూడాలని కోరుతున్నాను.

సిపిడబ్ల్యుఎస్ స్కీమ్స్ మెయింటెనెన్స్‌కు సంబంధించిన కాంట్రాక్ట్ విషయంలో టెండర్లు పిలిచి ఇవ్వాల్సి వుండగా జిల్లాలలో చూస్తే ఒక్కరికే ఫేవర్ చేసేలాగా మేనేజ్ చేసి మెయింటెనెన్స్ పనులను అప్పజెప్పడం జరుగుతున్నది. ఆవిధంగా జరిగితే వచ్చేది ఎండాకాలం కాబట్టి అలాంటి పనులలో వాళ్లకు ఎక్స్‌పర్టైజ్ లేకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీరందక అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదముంది. కాబట్టి ఇలాంటి విషయాలలో మీరు టెండర్ల ద్వారా ట్రాన్స్‌పరెన్సీతో వెళ్లాలి కాని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంప్రమైజ్ కావద్దని కోరుతున్నాను. అలాగే ఈ ప్రాజెక్టులలో పెద్ద ప్రాజెక్టులు అనగా సమారు 50/60 గ్రామాలకు నీటిసరఫరా చేసే ప్రాజెక్టులలో కొన్ని ఇప్పటికే 20/30 గ్రామాలకు సంబంధించినవి పూర్తయి వుంటాయి, ఇంకా పూర్తి కావలసినవి 20/30 గ్రామాలకు సంబంధించినవి వుంటాయి. అయితే పూర్తయిన వాటికి సంబంధించి 20/30 గ్రామాలకు మాత్రమే నీరందే పరిస్థితి వుంటుంది. వాటికి సంబంధించిన మెయింటెనెన్స్ చేయాలంటే ప్రభుత్వం అన్ని గ్రామాలకు సంబంధించి నీటి సరఫరా అందితేనే కాని మెయింటెనెన్స్ ఛార్జీలను ఆ కాంట్రాక్టర్లకు చెల్లించడానికి ముందుకు రానందువల్ల సదరు కాంట్రాక్టర్లు ఆయా గ్రామాలలో మెయింటెనెన్స్‌చెయ్యలేమని చెబుతుండడం వల్ల ఆయా గ్రామాలలో త్రాగు నీరందక ప్రజలు అనేక ఇబ్బందులనెదుర్కొంటున్న పరిస్థితి వుంది. ఇది ఎండా కాలం కాబట్టి ప్రభుత్వం అలాంటి గ్రామాల పట్ల ప్రత్యే శ్రద్ధ పెట్టి పూర్తయిన గ్రామాలకు సంబంధించిన మెయింటెనెన్స్ చార్జీలను చెల్లించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

మునిసిపాలిటీలకు సంబంధించి త్రాగునీరు, శానిటేషన్, రోడ్ల గురించి చెప్పటం జరిగింది. అలాగే మునిసిపాలిటీలలో పెరుగుతున్న జనాభా అవసరాలను కాని విస్తీర్ణాన్ని కాని దృష్టిలో పెట్టుకొని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టవలసిన అవసరముంది. మునిసిపల్ పరిధిలో రోడ్ల నిర్మాణం విషయంలో కాని, విస్తీర్ణం విషయంలో కాని ప్రాక్టికల్‌గా ఒక ఇబ్బంది వస్తున్నది. మునిసిపల్ పరిధిలోని రోడ్లు అది ఆర్ అండ్ బివి కాని, మునిసిపాలిటీవి కాని రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ఖర్చులు మాత్రమే మంజూరు చేస్తున్నారు కాని రోడ్డు వైడెనింగ్‌కు సంబంధించిన నష్టపరిహారాన్ని ఆర్ అండ్ బి వాళ్లిచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ఆ భారం తప్పనిసరిగా మునిసిపాలిటీల మీద పడుతున్నందువల్ల, అసలే నిధుల లేమితే బాధపడుతున్న మునిసిపాలిటీలు ఆ భారాన్ని భరించలేని పరిస్థితుల్లో వున్నాయి. కాబట్టి ఈ విషయంలో నేను మనవి చేయదలచుకున్నదేమంటే ప్రభుత్వం ఏ విధంగానైతే రోడ్డు వైడెనింగ్‌కు నిధులు మంజూరు చేస్తున్నదో నష్ట పరిహారం చెల్లింపుకు కూడా అవసరమైన నిధులు మంజూరు చేయాలని తెలియజేస్తున్నాను.

అలాగే మైన్స్‌కు సంబంధించి రెండు ముఖ్యమైన విషయాలు ప్రస్తావించదలచుకున్నాను. అందులో మొదటిది ఇసుక. ఈ రోజున పేద ప్రజల మీద మోయలేని భారం పడుతున్నది ఏమంటే అది ఇసుక అని చెప్పటానికి ఏ మాత్రం సందేహం లేదు. గతంలో ఇసుకకు సంబంధించి సీనరేజ్ ఫీ కింద క్యుబిక్ మీటర్‌కు రూ.50 వుండగా అది ఇప్పుడు రూ.500కు చేరిన సంగతి మనందరికీ తెలిసిందే. అది కూడా మన రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రేటు వున్న పరిస్థితి మనం చూస్తున్నాం. దీనికి సంబంధించి నేను మనవి చేసేదేమంటే దీనిని మనం డ్వాక్రా మహిళలకు అప్పజెప్పాం, వాళ్లే చూస్తున్నారని ఏదైతే మీరు చెప్పారో అది వాస్తవంగా జరగడం లేదు. ఎందుకంటే పొరపాటు అన్నది డ్వాక్రా మహిళలు ఏదైతే మాక్స్ ఏర్పాటు చేసినప్పుడు ఆ ఎంపికలోనే జరుగుతున్నది. అధికారంలో ఎవరైతే వున్నారో వాళ్లకు సంబంధించిన సభ్యులనే ఆ మాక్స్‌లో నియమించడం వలన ఈ రోజు ఎన్నో అవకతవకలు అందులో జరగడానికి మీరు అవకాశం కల్పించినవారయ్యారు. నేను పూర్తి వివరాల్లోకి వెళ్లను. కాని ఎంత పెద్దయెత్తున ఇసుక అక్రమ మళ్లింపు జరుగుతుందో ఉదాహరణకు ఒక కేస్ స్టడీ గురించి చెప్పదలచుకున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెండ్యాల ఇసుక ర్యాంపు, తేపరు ఇసుక ర్యాంపు మరియు నిడదవోలు నియోజకవర్గంలో ఇసుక ర్యాంపుల్లో సుమారు ఏడు కోట్ల రూపాయల విలువైన ఇసుక అక్రమ రవాణా జరిగిందని విజిలెన్స్ వారు చెప్పారా లేదా? ఇంత పెద్దయెత్తున కేవలం మూడు ర్యాంపుల నుంచి అక్రమ రవాణా జరిగితే మంత్రి గారు మొన్న సమాధానంలో రాష్ట్రంలో మొత్తం 300 చిల్లరో నాలుగువందల చిల్లరో ర్యాంపులున్నాయన్నారు. మూడింటిలోనే ఇంత అక్రమాలు జరిగితే మరి రాష్ట్రం మొత్తం ర్యాంపుల్లో కలిపితే ఎన్ని అక్రమాలు ఏవిధంగా జరుగుతున్నాయో ఒక్కసారి ఆలోచించుకోవాల్సిన అవసరముంది.

...

ఈ మూడు ర్యాంపులలో ఇంతటి దురదృష్టకర పరిస్థితి ఉన్నదంటే, ఇసుక అక్రమ తరలింపు జరుగుతుంటే పోలీసులు గానీ, రెవెన్యూ అధికారులు గానీ తీసుకోవలసిన చర్యలు తీసుకోవడం లేదని అక్కడి మహిళలు కొంత మంది బాధ్యతతో అక్రమ తరలింపును అడ్డుకొంటే, వారిని పోలీసులు తీసుకెళ్లి నిర్బంధించే పరిస్థితి ఉంది. ఈ విధంగా అక్రమంగా ఇసుక తరలిపోతోంది. వేమగిరి ర్యాంపులో సుమారు రూ.80లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఇసుక అక్రమ తరలింపు జరిగిందని విజిలెన్స్ రిపోర్టు ఉంది. కాబట్టి రాష్ట్రంలోని 290 రీచ్‌లలో ఎంత పెద్దఎత్తున ఈ విధంగా అక్రమ తరలింపు జరుగుతుంది, దీనివలన ఎంత నష్టం ప్రభుత్వానికి వస్తుందో ఒకసారి ఆలోచించాలి. (బెల్) ఇసుక తవ్వకాలలో జియో మ్యాపింగ్, జియో ఫెన్సింగ్ చేస్తామని, సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని చెప్పినందున వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అలాగే మా ప్రాంతంలో అత్యంత దురదృష్టకర పరిస్థితి ఏమిటంటే ఇటీవల సంభవించిన హుద్‌హుద్ తుపాను. ఆ తుపాను వచ్చిన తర్వాత పెద్దఎత్తున ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించింది, భారీ ఆస్తి నష్టం కూడా కలిగింది. ఆ విషయాన్ని మనందరం చూశాం. అయితే ఈ రోజు బడ్జెట్ కేటాయింపులలో కేంద్ర ప్రభుత్వాన్ని రూ.4860కోట్లు

సహాయం కోరామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దానిలో యునైటెడ్ నేషన్స్ ఇచ్చిన రిపోర్టు కూడా పెట్టారు. దాని ప్రకారం రూ.66వేల కోట్లు నష్టం జరిగిందని ఆ రిపోర్టు ప్రకారం తెలిపారు. కానీ కేంద్రం నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం కోరినది కేవలం రూ.4860కోట్లు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 11 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.66వేల కోట్లు. గత డిసెంబర్ 19న ఈ సభలో ఉపముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు వారు చెప్పినది రూ.21908కోట్లు. కేంద్రాన్ని కోరినది రూ.4860కోట్లు, ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం రూ.66వేల కోట్లు, గత సమావేశంలో ప్రభుత్వం ప్రకటించినది రూ.21,908కోట్లు. బహుశా ఇలాంటి అంకెలతో ఇంత వ్యత్యాసం ఉంటే కేంద్ర ప్రభుత్వం కూడా కన్ఫ్యూజన్‌లో పడి వారు ఇవ్వవలసిన వెయ్యి కోట్ల రూపాయలు కూడా మంజూరు చేయలేని పరిస్థితి ఉంది. ఇంత తప్పులతో అంచనాలు ఎందుకు తయారుచేశారు? గత సమావేశంలో చెప్పిన దానికి, ప్రస్తుత బడ్జెట్ డాక్యుమెంట్‌కు విరుద్ధంగా ఎందుకు చెబుతున్నారు? నిజంగా డిసెంబరు 19వ తేదీన ఉపముఖ్యమంత్రిగారు రూ.21,908కోట్లు చెప్పినపుడు ఇపుడు మీరు బడ్జెట్‌లో రూ.4860కోట్లు కేంద్ర సహాయం కింద ఎందుకు అడిగారు?

అదే విధంగా వ్యాట్ మీద కూడా స్పష్టత ఇవ్వాల్సిన అవసరముంది. రెవెన్యూ ఖర్చు, రెవెన్యూ రాబడిలో ఎంత తేడా ఉంది? తేడా ఉంటే రెవెన్యూ రాబడికన్నా రెవెన్యూ ఖర్చు ఎక్కువగా ఉంటే ఆ తేడాను ఏ విధంగా భర్తీ చేస్తారు? మా భయం ఒకటే. ప్రస్తుతం పెట్రోల్‌పై 31శాతం, డీజిల్‌పై 22శాతం వ్యాట్ ఉంది. దానికి అదనంగా లీటరుకు నాలుగు రూపాయలు పెంచారు. ఈ విధంగా మీరు అదనపు పన్నులు విధించడానికి ముందుకు వచ్చి దేశంలోనే అత్యధికంగా పెట్రోలు, డీజిల్‌పై అధికంగా పన్ను విధిస్తున్నందున దేశంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలు, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయి. ఈ విధంగా రెవెన్యూ గ్యాప్‌ను నింపేందుకు దయచేసి పెట్రోలు, డీజిల్‌పై పన్నులు వేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదొక అంశం.

రాష్ట్ర విభజన తర్వాత ఏవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయో మనందరికీ తెలిసిన విషయాలే కానీ కేంద్ర ప్రభుత్వం హామీలు ఇచ్చినందున ముఖ్యంగా రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి గానీ, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటు గానీ, రాష్ట్రానికి రైల్వే జోన్ మంజూరు గానీ, పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు గానీ, రాజధాని నిర్మాణానికి, అభివృద్ధికి నిధులు గానీ అవసరమని ముఖ్యమంత్రిగారు ఇవన్నీ చెప్పారు. కేంద్రం నుంచి రావలసిన నిధులు రాలేదని, రాబట్టుకోలేకపోయామని చెప్పారు. ఈ విషయంలో మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు చాలాసార్లు చెప్పారు. మీకు పూర్తిస్థాయిలో సహకరించేందుకు మా పార్టీ సిద్ధంగా ఉందని, అఖిలపక్ష బృందంతో కేంద్రం వద్దకు వెళ్లి చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అందరం కలసికట్టుగా మనం మన రాష్ట్రాభివృద్ధి గురించి పోరాడడానికి కృషి చేయాలి. కానీ

కేంద్రప్రభుత్వంలో భాగస్వామి అయినా మీరు న్యాయం చేసుకోలేకపోయారు. ఒకపక్కన పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకోసం అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా మనమందరం భావిస్తున్నాం. కానీ దానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.100కోట్లు మాత్రమే కేటాయించింది. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే రూ.100కోట్లకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉన్నా చేయలేదని, అక్కడ పూర్తిగా ఖర్చు చేసి వస్తే గానీ తరవాత నిధులు ఇచ్చే పరిస్థితి లేదు కాబట్టి రూ.100కోట్లు ఇచ్చాం, కానీ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఆ పనులు చేస్తే గానీ ఇవ్వలేమని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.100కోట్లు మాత్రమే ఇచ్చింది, ఆ మొత్తం ఇనీషియల్ వర్క్‌కు ఇచ్చారో, మరోదానికి ఇచ్చారో తెలియదని రాష్ట్ర ప్రభుత్వం వారు చెబుతున్నారు. ఇవ్వాల్సినంత ఇవ్వలేదని చెబుతున్నారు కాబట్టి దానిని సరిదిద్దాల్సిన అవసరముంది. అందుకు మా పార్టీ తరఫున పూర్తిగా సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

ఎన్నికల హామీలలో మీరు చెప్పిన విధంగా ఒక్క హామీ కూడా నూరు శాతం అమలు కాలేదు. ప్రత్యేకంగా కాపులకు సంబంధించి రూ.5000కోట్లు సంవత్సరానికి వెయ్యి కోట్ల చొప్పున ఇస్తామని చెప్పారు. చేనేతకారులకు మీరు రూ.5000కోట్లు ఇస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ చేనేత కార్మికులకు కనీసం రుణమాఫీ కూడా జరగలేదు. వారికి కేటాయించినది కేవలం రూ.46కోట్లు మాత్రమే. మీరు ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా, ఏవైతే మీరు ప్రాధాన్యతాంశాలుగా చెప్పారో, అదేవిధంగా ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లుగా తగిన కేటాయింపులు బడ్జెట్‌లో జరగలేదని మాత్రం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కాబట్టి వాటికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో ప్రస్తుతం విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురై విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి ఆర్థికశాఖ మంత్రిగారు ప్రత్యేకంగా చెప్పాలి. అదే విధంగా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌కు రెవెన్యూ రాబడికి గ్యాప్ ఎక్కువగా ఉంది కాబట్టి దానిని ఎలా పూరిస్తారు?

...

అదేవిధంగా total expenditure సుమారు రూ.20కోట్లు నుండి రూ.25,000కోట్లు అదనంగా మీరు చెప్పారు. Revised estimates లో accurate గా మీరు చేయలేదని ఏదైనా స్పష్టంగా తెలుస్తుందో, దాని మీద సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని తెలియపరుస్తూ, అన్ని విధాలా రాష్ట్ర అభివృద్ధికి మా నాయకుడు జగన్మోహనరెడ్డిగారు ఏదైతే సహకరిస్తామని మాట ఇచ్చారో ఆ మాట ప్రకారం నిలబడే వ్యక్తి కాబట్టి ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి ప్రతిపక్షాన్ని కూడా రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా..., ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటానికి అందరూ ఏకమై వెళ్ళేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను. (ప్రతిపక్షం పార్టీ సభ్యులచే హర్షం వ్యక్తం చేయబడింది)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం–నార్త్): అధ్యక్షా, ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో చోటు చేసుకున్న పరిణామాలు తమరికి మనస్థాపాన్ని కలిగించాయని భావిస్తున్నాను. ప్రతిపక్షం పార్టీ వైఎస్ఆర్‌సీపీ, స్పీకర్ గారిపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇదివరకు జరిగింది. భవిష్యత్తులో సభ సజావుగా సాగాటానికి ఇది ఏ రకంగా మంచిది కాదని భావించి, నేను తమరితో కూడా సంప్రదించాను. ప్రతిపక్షం ఆవేదననూ అర్థం చేసుకొని, దీనిని నివారించగలిగితే బాగుంటుందని తమరిని కూడా కోరడం జరిగింది. దానికి తమరు, సభలో అధికార పక్షానికి, ప్రతిపక్షానికి, ఎవరికి ఇవ్వవలసిన గౌరవం వారికి తప్పకుండా ఇస్తామని చెప్పారు. నేను ప్రతిపక్ష నేత అయిన జగన్మోహన రెడ్డిగారితో మాట్లాడటం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్‌సీపీని స్పీకర్ గారిపై అవిశ్వాస తీర్మానం ఉపసంహరించుకోవాలసిందిగా కోరుతున్నాను. జగన్మోహన రెడ్డి గారిని సభాముఖంగా నేను కోరుతున్నాను. వారి స్పందనను కూడా వినిపించవలసిందిగా నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన రెడ్డి గారూ.

శ్రీ వైఎస్.జగన్మోహన రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, స్పీకర్ గారి మీద అంటే మీ మీద అవిశ్వాస తీర్మానం పెట్టే విషయంలో..., అధ్యక్షా, మా దగ్గర ఉన్న శాసనసభ్యులు 67 మంది. ఈ 67 మంది శాసన సభ్యులతో మేము అవిశ్వాసం పెట్టి, ఆ అవిశ్వాసం వల్ల మీమల్ని కుర్చీ నుంచి బయటకు పంపుగలుగుతామన్న నమ్మకంతో కాదు మేం అవిశ్వాసం ప్రవేశ పెట్టింది. అవిశ్వాస తీర్మానం మేము ఎందుకు ప్రవేశపెట్టామంటే దానికి కారణం... మాలో ఎంత బాధ ఉంది, మాకు ఏ రకంగా అన్యాయం జరుగుతుంది అని మాకు అనిపించిన సన్నివేశంలోనే, మనస్సుకి కష్టమై, మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. కానీ దాని తర్వాత విష్ణు కుమార్ రాజు గారు మావద్దకు వచ్చారు. మీరు కూడా రాబోయే రోజులలో మేము ఇలా ఫీల్ అవుతామనే దానిని మీరు పరిగణనలోకి తీసుకుంటారనీ, ఇటువంటి ఫీల్ అయ్యే అవకాశం, పరిస్థితి రాకుండా చూసుకుంటారనే నమ్మకం, విశ్వాసం విష్ణుకుమార్ రాజుగారు కూడా వారి మాటల ద్వారా మాతో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఒక విషయాన్ని మేము మళ్లీ ఒకసారి చెబుతున్నాము. ఆరోజు స్పీకర్‌గా మీ పేరు వచ్చినప్పుడు, అదేపనిగా, యునానిమస్‌గా, అడిగిన వెంటనే మేము అంగీకరంచడమే కాకుండా, గతంలో చంద్రబాబు నాయుడుగారు చేశారో లేదో నాకైతే తెలియదు.., ఎందుకంటే ఆయన చేయలేదు అని చెప్పారు. కానీ, మేము మాత్రం సంప్రదాయానికి అనుగుణంగా, యూనానిమస్‌గా మద్దతు ఇవ్వడమే కాకుండా, సీట్ దాకా వచ్చి మిమల్ని సీట్‌లో కూర్చోబెట్టి, ఆ తరువాత తిరిగి వచ్చాము. అంత నమ్మకం, అంత విశ్వాసం ఆరోజు మేము మీ మీద పెట్టాము. కానీ, జరుగుతున్న పరిణామాలు, పరిస్థితులు బాధ కలిగించే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా

కూడా అవిశ్వాస తీర్మానం పెట్టాలి అని కాదు..., అవిశ్వాస తీర్మానం అన్నది మా లాస్ట్ రిసార్ట్. ఆ లాస్ట్ రిసార్ట్ ఇప్పుడే మేము పెట్టాలి, పెడితే ఏదో జరుగుతుందని కాదు. మా బాధ మీరు అర్థం చేసుకొని, రాబోయే రోజులలో మాకు అన్యాయం జరగకుండా, కనీసం న్యాయం చేస్తారన్న భరోసా మీరు ఇస్తానంటే విష్ణుకుమార్ రాజుగారు చెప్పిన పద్ధతి ప్రకారం ఖచ్చితంగా మేము ఉపసంహరించుకొనే దానికి మాకు ఏమాత్రం కూడా అభ్యంతరం లేదు. (ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు ) ఖచ్చితంగా చేస్తాము, మీ మీద నమ్మకం, ఆ విశ్వాసం మేము రి-ఇంపోజ్ చేస్తున్నాము. ఖచ్చితంగా మీరు చేస్తారనే నమ్మకం ఉంటే, తప్పకుండా చేస్తాము.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖా మంత్రి) : అధ్యక్షా, నోటిస్ ఇచ్చింది వారు (ప్రతిపక్ష పార్టీ సభ్యులను ఉద్దేశించి), వారు ఉపసంహరించుకుంటానంటే మాకు ఏమి అభ్యంతరం లేదు.

**MR. SPEAKER: In view of the withdrawal of the notice as stated by the Leader of the opposition, there is no need for the Assembly to meet on 04th April 2015 as decided by the BAC yesterday.**

కాలవ శ్రీనివాసులు గారూ.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం ) : అధ్యక్షా, 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ద్రవ్య వినియోగ బిల్లును ఆమోదించేందుకు, గౌరవనీయులు విశేషమైన అనుభవమున్న నాయకులు, మా ఆర్థిక శాఖామాత్యులు యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, గడిచిన 9నెలల కాలంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాలతో ముందుకు వెళ్లడం ద్వారా, అనేక సమస్యల మధ్య ఆర్థిక లోటుతో, ఇబ్బందుల నడుమ ఏర్పడ్డ కొత్త రాష్ట్రానికి ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మించే దిశగా, ఒక బలమైన పునాది పడింది అనే దాంట్లో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఈ రాష్ట్రం సురక్షితమైన చేతులలో ఉంది. పరిపాలన అనుభవం ఉన్న నాయకుడు, జాతీయ స్థాయిలో తనకంటూ ఒక ప్రత్యేకతను, గుర్తింపును సంపాదించుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్ర ప్రజలు, ఆవిధంగా బలంగా కోరుకోవడం, రాష్ట్రానికి మంచి జరగడానికి నాంది పలికింది. అట్లాగే ఒక బలహీనవర్గాలకు చెందిన నాయకుడు, సువిశాలమైన తెలుగు రాష్ట్రానికి, అవిభక్త రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్‌కు 5సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి, చిన్న రాష్ట్రమైన ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవసారి అంటే, మొత్తం 7సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత యనమల రామకృష్ణుడుగారికే దక్కుతుంది. ఆయన అనుభవం, ఆర్థిక

రంగంలో ఆయన పరిణతి మనకు అడుగడుగునా ఈ బడ్జెట్ రూపకల్పనలోగానీ, వివిధ శాఖలకు కేటాయించిన కేటాయింపులలో గానీ, స్పష్టంగా అర్థమవుతుంది. ఇది ప్రజారంజకమైన బడ్జెట్, ప్రాధాన్యతా రంగాలను విస్మరించకుండా, ఆ రంగాలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ, సంక్షేమాన్ని ఎక్కడ కూడా తగ్గించకుండా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఈ రాష్ట్రంలో ఒక సంక్షేమ శ్రేయోరాజ్యాన్ని స్థాపించాలనే కలలు కనీ తెలుగు దేశం పార్టీని ఆవిర్భవింపచేశారు.

...

ఆ మూలల్లో నుంచి ఎక్కడా బయటకు పోకుండా ఈరోజు సంక్షేమానికి పెద్దపీటను వేస్తూ అభివృద్ధికి బాటలు పరుస్తూ వివిధ శాఖలకు జరిపిన కేటాయింపులను ఒక్కసారి మనం చూస్తే గ్రామీణాభివృద్ధికి రూ.8,212 కోట్లను కేటాయించడం, విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల విద్యకు రూ.14,962 కోట్లను కేటాయించడం, ఉన్నత విద్యకు రూ.3,049 కోట్లను కేటాయించడం, ఇంటర్ విద్యకు రూ.585 కోట్లను కేటాయించడం, అట్లాగే వైద్య ఆరోగ్య రంగానికి రూ.5,728 కోట్లను కేటాయించడం, పేదలకు ఈ రాష్ట్రంలో పటిష్టమైన ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సరుకులుగానీ ఇతరత్రా అవసరాలను తీర్చడానికి పౌర సరఫరాలకు రూ.2,459 కోట్లను కేటాయించడం, అట్లాగే స్త్రీ శిశు సంక్షేమానికి రూ.1,080 కోట్లను, బీసీ సంక్షేమానికి రూ.3,231 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.379 కోట్లు, గిరిజన సంక్షేమానికి రూ.993 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ.2,123 కోట్లు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.5,878 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.1,904 కోట్లు, కాపుల సంక్షేమానికి రూ.100 కోట్లు, బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.35 కోట్లు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమానికి రూ.45 కోట్లు. ఇట్లా సంక్షేమ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి అడుగడుగునా బడుగులను బాధితులను ఆదుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పక్షపాతిగా ఉంటూ వస్తోంది.

తెలుగుదేశం పార్టీకి పార్టీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన తరగతులు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా తీవ్రమైన అణచివేతకు గురైన బీసీల పట్ల ప్రత్యేక శ్రద్ధను, ప్రేమను కనపరుస్తూ ఒక బీసీ ఆర్థిక మంత్రిగా ఉన్న యనుమల రామకృష్ణుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చరిత్రలో మొట్టమొదటి సారిగా బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావడమనేది నిజంగా బీసీలందరూ గర్వపడే పథకం. ఎన్నికల మేనిఫెస్టోలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఏదైతే ప్రకటించారో దానిని తూచా తప్పకుండా ఈరోజు అమలు చేస్తూ బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రకటించడం దేశ చరిత్రలో ఒక ప్రాధాన్యం, రాష్ట్రంలో బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రకటించడంతోనే మా కర్తవ్యం అయిపోయిందని మేము అనుకోవడం లేదు. ఈ దేశంలో బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలని కోరుకుంటోంది తెలుగుదేశం పార్టీ. అట్లాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ కావాలని కోరుకుంటోంది. బీసీ కమీషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కావాలని కోరుకుంటోంది. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం

చేసింది చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోని అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వమేనన్న విషయాన్ని తమరి ద్వారా ప్రజలకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి బీసీలంటే ఒక రకమైన కసి కక్ష, అడుగడుగునా వారిని అణచివేతకు గురి చేస్తూ వచ్చారు. దశాబ్దకాలం పాటు ఈ రాష్ట్రంలో ఎంత దుర్మార్గం అంటే బీసీ కార్పోరేషన్‌కు నిధులు లేవు, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు పేరుతో దారుణంగా మోసం జరిగింది. 2004వ సంవత్సరంలో ఈ రాష్ట్రానికి రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఉద్దేశంతో వాళ్ల మీద కక్షగట్టి మరీ రాజకీయంగా వారిని వేధించి బాధించి నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన ఉదంతాలు, సందర్భాలు అనేకం ఈ రాష్ట్రంలో ఉన్నాయనే విషయాన్ని తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. కాబట్టి ఈరోజు బీసీల పట్ల ప్రత్యేకమైన ప్రేమాభిమానాలను తెలుగుదేశం ప్రభుత్వం కనబరుస్తుంది. కనబరచడంతోబాటు తదనుగుణంగా చర్యలు చేపడుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను.

ఎందుకంటే బీసీ సబ్‌ప్లాన్ కింద  సుమారు 30 శాఖలకు సంబంధించి మొత్తం రూ.6500 కోట్లను బీసీల సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్రంలో ఖర్చు పెట్టబోతున్నాము. ఇది పెద్ద ఎత్తున సమాజంలో సగం కంటే ఎక్కువగా ఉన్న వారి సంక్షేమానికి ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయా వర్గాలకు తమరి ద్వారా భరోసానిస్తున్నాము.  రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ఈ రాష్ట్రంలో విస్పష్టమైన విధానాల ద్వారా పనిచేస్తున్నది. ఎందుకంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక దూరదృష్టి ఉన్న నాయకుడు సారధ్యం వహిస్తున్నాడు. వేల కోట్ల బడ్జెట్ లోటు, రాజధాని లేని రాష్ట్రం, చుక్కాని లేని నావ లాగా ఈ రాష్ట్ర భవిష్యత్తు అంధకార బంధురమైన ప్రజలందరూ కూడా తీవ్రమైన ఆవేదనా భరితమైన హృదయాలతో విభజన నేపథ్యంలో ఉంటే, ఈ రాష్ట్రానికి నేనున్నాను ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక అగ్రగామి రాష్ట్రంగా ఆదర్శ రాష్ట్రంగా విజ్ఞానవంతమైన సమాజం ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని కంకణం కట్టుకొని పని చేసే నాయకుడు ముఖ్యమంత్రి కావడం వల్లనే ఈరోజు ప్రజల్లో ఒక నమ్మకం ఒక భరోసా వచ్చింది. అందుకనే ప్రభుత్వ కార్యక్రమాలకు అడుగడుగునా ప్రజలు సహకరిస్తున్నారు, సలహాలిస్తున్నారు, భాగస్వాములవుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే ముందుకు నడిపిస్తున్నారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా తమరి ద్వారా నేను ప్రజలకు తెలుపుతున్నాను.

అట్లాగే ఈ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో గడిచిన దశాబ్ద కాలంలో జరిగిన అన్యాయాలు గానీ ఆయా ప్రాంతాలకు ముందు చూపు లేని కారణంగా లేదా అలనాటి నాయకుల స్వార్థ ప్రయోజనాల కారణంగా ఎన్ని రకాలుగా అన్యాయాలు జరిగాయో చెప్పనలవి కాని పరిస్థితి.

ఎందుకంటే, నేను అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లా నుండి వస్తున్నాను. మా జిల్లాలో గడిచిన 139 సంవత్సరాల కాలంలో 69 సంవత్సరాలు కరువొచ్చింది. గడిచిన 17 ఏళ్ల కాలంలో 13 ఏళ్లు కరువొచ్చింది. అయినా ప్రజలు బ్రతుకుతున్నారంటే ఏదో ఒక నమ్మకం. ఎప్పుడైనా మా బ్రతుకులు బాగుకాకపోతాయా, ఎవరో ఒకరు వచ్చి మమ్మల్ని ఆదుకోకపోతారా, ఈ జిల్లాను బాగు చేయకపోతారా అనే మ్మకంతోనే ఈరోజుకు కూడా అక్కడి ప్రజలు భవిష్యత్తు మీద ఒక భరోసాతో బ్రతుకుతున్నారు. అట్లాంటి అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాజెక్టుల పట్ల గడచిన దశాబ్ద కాలంగా తీవ్రమైన నిర్లక్ష్యం వహించారు అలనాటి పాలకులు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈరోజు ఇరిగేషన్ పథకాల పట్ల సరైన దృక్పథం ఉండి ఉంటే, సరైన ఆలోచన ఉండి ఉంటే, ఒక ప్రాధాన్య క్రమంలో ఈ రోజు ఈ ప్రభుత్వం ఆరు ప్రాజెక్టులను ఎంపిక చేసుకొని పట్టిసీమ ఎత్తిపోతల గానీ, వంశధార ఫేజ్-2 గానీ, తోటపల్లి ప్రాజెక్టు గానీ, అట్లాగే హంద్రీ-నీవా ప్రాజెక్టు గానీ, గాలేరు-నగరి తొలి దశ నిర్మాణం పూర్తి చేయడం గానీ, వెలిగొండ ప్రాజెక్టు గానీ, ప్రాధాన్య క్రమంలో ఆరు ప్రాజెక్టులను ఎంపిక చేసుకొని అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు నీరు ఇవ్వాలని, త్రాగునీరు సాగునీటిని కల్పించాలని ఏదైతే ఒక నిర్దిష్టమైన కార్యక్రమాల ద్వారా పనులు చేసుకుంటూ పోతూ ఉందో ఇట్లాంటి అలోచనలే గతంలో ఉన్న పాలకులు చేసి ఉంటే ఈరోజు ఈ రాష్ట్రానికి ఈ దుర్గతి దుర్థశ ఉండేది కాదనే విషయాన్ని తమరి ద్వారా నేను రాష్ట్ర ప్రజానీకానికి చెప్పదల్చుకున్నాను. ఎందుకంటే 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు మొదట 26 ప్రాజెక్టులు అన్నారు.

...

2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రిగారైన స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు మొదట్లో 23 సాగునీటి ప్రాజెక్టులను జలయజ్ఞం పేరుతో ప్రభుత్వం చేపడుతుందనే మాటలు చెప్పడం జరిగింది. ఆ తరువాత 26 ప్రాజెక్టులకు పెంచారు. అందులో 8 ప్రాజెక్టుల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తిచేయాలని, మిగిలిన 18 ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఐదేళ్ల కాలంలో పూర్తి చేయాలనే విధంగా ఒక కార్యాచరణకు రూపకల్పన చేసుకున్నారు ఆనాటి పాలకులు. అయితే, జలయజ్ఞం పేరుతో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోపిడి చేయడానికి ఒక మార్గంగా ఆరోజున ఈ ప్రాజెక్టు నిర్మాణాలన్నీ ఉపయోగపడ్డాయి తప్ప ఎక్కడ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల ప్రయోజనాలు పరిరక్షించడానికి గానీ, ఈ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం పునాదులు వేయడానికి గానీ, ఆనాటి పాలకుల ఆలోచనలుగానీ, వాళ్లు సాగించిన నిర్వాకం గానీ, ఉపయోగపడలేదనే విషయాన్ని నేనే కాదు "కాగ్" 2013వ సంవత్సరంలో ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో చాలా స్పష్టంగా తెలియజేసింది.

అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జలయజ్ఞం పేరుతో జరిగిన ధనయజ్ఞం గురించి గానీ, అప్పట్లో పాలకులు వాళ్ల స్వార్థ

ప్రయోజనాల కోసం, వాళ్ల అనుయాయులకు, అనుచరులకు ప్రాజెక్టు నిర్మాణ పనులను కట్టబెట్టడానికి సాగించిన నిర్వాకం వల్ల పెరిగిన అంచనా వ్యయం వల్ల గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి తీరని లోటు ఏర్పడింది. ఆనాటి కార్యాచరణ ప్రకారంగా కేవలం సకాలంలో ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికాని కారణంగా, ఒక ప్రణాళికా బద్ధంగా ఆనాటి పాలకులు సరైన రీతిలో పనులు సాగించని కారణంగా 71 ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణ పనులపైన కాగ్ అధికారులు పరిశీలన చేస్తే, రూ.91,574.00కోట్ల వ్యయంతో పూర్తి కావల్సిన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం రూ.1,43,690.00 కోట్లకు పెరిగిందనే విషయాన్ని "కాగ్ నివేదిక" లో చాలా స్పష్టంగా ఆనాడు చెప్పబడింది. అంటే తద్వారా రూ.52,116.00 కోట్ల వ్యయం అధికమైన భారం ఈ రాష్ట్ర ప్రజానీకం మీద పడిందనే సత్యాన్ని మీద్వారా రాష్ట్ర ప్రజలకు మేం చెప్పదలచుకున్నాం. అంటే, 56.91% వ్యయం ఆ కారణంగా, ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా, ఒక ప్రణాళిక ప్రకారం నిర్ణీత గడువు నిర్ణయించుకోకుండా ఇష్టారాజ్యంగా ప్రాజెక్టు పనులను చేసిన కారణంగా, ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టకుండా కేవలం కాలువ పనులను త్రవ్విన కారణంగా ప్రాజెక్టు పనులు ఏవి ముందుగా చేయాలో, ఏ పనులను తరువాత చేపట్టాలనే విచక్షణ లేకుండా ప్రాజెక్టు పనులను చేపట్టిన కారణంగా తుదకు ఆనాటి పాలకుల స్వార్థ ప్రయోజనాల కారణంగా ఈ రాష్ట్ర ఖజానాకు రూ.56 వేల కోట్ల అదనపు భారం పడిందనే విషయాన్ని మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మేం చెప్పదలచుకున్నాం.

అధ్యక్షా, మా రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ఒక రూపాయి కూడా పన్నుల ద్వారా ప్రజల మీద భారం వేయబడలేదనే విషయాన్ని పదే పదే గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులు చెబుతుంటారు. నేను ఒకటే అడుగుతున్నాను. లక్ష కోట్ల రూపాయల పన్నుల భారం గడిచిన పది సంవత్సరాల కాలంలో ప్రజల మీద పడిందనే విషయం వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. అట్లాగే పదే పదే "పావలా వడ్డీ పథకం" గురించి ప్రతిపక్షపార్టీ సభ్యులు చెబుతుంటారు. ఆ పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 17% ప్రజానీకానికి మాత్రమే ప్రయోజనం చేకూరిందనే విషయాన్ని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. ఇట్లా అనేక రంగాల్లో అడుగడుగునా ఆనాటి పాలకుల వైఫల్యాలు చాలా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తాయి. ఈరోజున మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఒక ప్రణాళికా బద్దంగా వ్యవసాయం, సాగునీటి రంగాలను ముందుకు తీసుకుపోతున్న కారణంగానే రాష్ట్రంలో ప్రజాధనం ఎక్కడ కూడా దుర్వినియోగం కాకుండా, ఎక్కడ కూడా వృథా కాకుండా ప్రతి రూపాయకూ ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటూ, ప్రజల సొమ్ముకు కాపలాదారుగా ఈ ప్రభుత్వం ఉంటూ, ఈరోజున ప్రజా ధనాన్ని సంరక్షిస్తూ, సద్వినియోగపరుస్తూ ముందుకు పోతున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గడచిన పది సంవత్సరాల కాలంలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లాంటి అన్నపూర్ణగా పేరొందిన ప్రాంతంలోనే పంట విరామాలను ప్రకటించిన సందర్భాలను మనం చూశాం. కానీ, ఈరోజున మేం ఒకటే చెబుతున్నాం. గోదావరి జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రి గారి ముందుచూపు ఫలితంగా ఒక అద్భుతం జరిగింది. ఆ విషయం నిన్నటి దినపత్రికల్లో ప్రచురించబడింది.

(ఆ సందర్భంగా పేపర్ క్లిప్పింగ్‌ను గౌరవ సభాపతి స్థానం వైపు గౌరవ సభ్యులు చూపించారు)

అధ్యక్షా, మన సాగునీటిపారుదల శాఖామాత్యులైన శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారి నిర్విరామ కృషి ఫలితంగా గోదావరి జిల్లాలో తొమ్మిది లక్షల ఎకరాల్లో వరి పంట బ్రహ్మాండంగా పండిందని, ఎకరాకు ముప్ఫై బస్తాల వరి ధాన్యం రావల్సి ఉండగా, నలభై నుంచి యాభై బస్తాల వరి ధాన్యం రైతు చేతికి వచ్చిందనే, వస్తోందనే విషయాన్ని నిన్నటి దినపత్రికల్లో ప్రచురించబడింది. అది తెలుగు దేశం పార్టీ ముందుచూపు, కార్యదక్షత, కార్యాచరణ ప్రణాళిక, అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధించిన ఫలితాలకు ఇదొక మచ్చుతునకగా భావించాలి. ఎందుకంటే, గత పాలకులు వ్యవసాయ, సాగునీటి రంగాలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినదే కాకుండా ఈరోజుకు కూడా నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మేమే గొప్ప అని చెప్పుకోవడం నిజంగానే మాకు బాధేస్తోంది.

అధ్యక్షా, వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడి చేసిన వాళ్లు, ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేసిన వాళ్లు, ఈరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిన వాళ్లు, వ్యవస్థలను పాడుచేసి పరిపాలనను గాలికి వదిలేసిన వాళ్లు, పాలనలో అడుగడుగునా అవినీతి, బంధుప్రీతితో నింపిన వాళ్లు మళ్లీ ఈరోజున తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ నీతివంతమైన పాలన గురించి మాట్లాడుతున్నారంటే, "దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా" ఉంది. అది కాక మరేమిటని నేను ప్రతిపక్షపార్టీ సభ్యులను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఈ ప్రభుత్వానికి ప్రజల పట్ల బాధ్యత ఉంది. ఈ ప్రభుత్వం ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం. ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం.

అధ్యక్షా, నేను ఒకటే మాట చెబుతున్నాను. అనేక రంగాల్లో అసాధారణమైన ఫలితాలు సాధించే నాయకుడు ఈరోజున ముఖ్యమంత్రిగా ఉన్నారు. రైతుల గురించి కూడా ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారు. రైతు ఋణమాఫీ పథకం గురించి కూడా వీళ్లు

మాట్లాడుతున్నారు. కానీ, మేం గొప్పగా ఆ రైతు ఋణమాఫీ పథకాన్ని చెప్పుకుంటున్నాం. ఈ భారతదేశంలో చాలెంజ్ వేసి మరి చెబుతున్నాం. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఇన్ని లక్షల మంది రైతులకు ఋణ ఉపశమనం కల్గించిన ప్రభుత్వం ఈ భారతదేశంలో మరెక్కడైనా ఉందా, ఉంటే చూపించమని మేం ప్రతిపక్షపార్టీని అడుగుతున్నాం. రైతు ఋణమాఫీ ద్వారా బ్యాంకు ఖాతాల సంఖ్య 22,66,000 ఉండగా తొలి దశ రైతు ఋణమాఫీ పథకం వల్ల ఆ సంఖ్య 40,43,000 ఖాతాలకు చేరి ఆ ఖాతాలోని ఋణాన్ని క్లియర్ చేయడం కూడా జరిగింది. అదే విధంగా రెండవ దశలో ప్రాసెసింగ్ జరిగే ఋణాలకు సంబంధించిన ఖాతాల సంఖ్య 42,23,000. తద్వారా ప్రభుత్వం పైన భారం పడే మొత్తం సుమారుగా రూ.23 వేల కోట్లు. ఇంత పెద్దయెత్తున రైతులకు ఋణ ఉపశమనం మా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం కల్గిస్తుంటే ప్రతిపక్షం ఒక మాట కూడా సభలో ప్రస్తావించదు. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో "పేరు గొప్ప ఊరు దిబ్బ"గా సాగిన ఆ కాలంలో 90% మంది రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకున్నారనే విషయాన్ని మేం చెప్పడం కాదు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అసలు రైతు ఋణ ఉపశమనమనే పథకాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరమెందుకు వచ్చిందంటే, గత పాలకుల నిర్వాకం వల్లే. రాజశేఖరరెడ్డి గారి హయాంలోనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14 వేల మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు. గడచిన పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది రైతులు అర్ధాంతరంగా అసువులు బాసారు. ఇంతకంటే వ్యవసాయ సంక్షోభానికి పరాకాష్ట ఇంకేమి కావాలని మేం అడుగుతున్నాం. వ్యవసాయరంగాన్ని పరాకాష్టకు తీసుకుపోయిన రాజశేఖరరెడ్డి ఘనమైన పరిపాలకుడా? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన మీకు బాగుందా? రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు జరిగాయంటే దానికి కారణం గత పది సంవత్సరాల కాలంలో మీరు సాగించిన నిర్వాకం వల్ల కాదా? ఈ రాష్ట్రంలోని రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయిన కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విషయం వాస్తవం కాదా? ఆనాడు మీరు చేసిన పాపాలు ఈ రాష్ట్రానికి శాపాలుగా మారి అన్నదాతలను అప్పుల ఉరికొయ్యల మీద ఎక్కిస్తే, చంద్రబాబు నాయుడు గారొచ్చి ఆ రైతులకు ఋణ ఉపశమనం కల్గించి మళ్లీ ఈరోజున రూ.23 వేల కోట్ల భారాన్ని భరిస్తున్నారే, ఆ విషయం గురించి ఒక మాట అయినా సభలో ప్రస్తావించడానికి మీకు హృదయం రాలేదే? మళ్లీ ఆ అంశాన్ని కూడా తప్పుపడుతున్నారే? అది ఎంతవరకు సబబు అని నేను ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రతిపక్షమంటే ప్రతి అంశాన్ని విమర్శించడమనేది కాదు.

....

ప్రభుత్వం మీద భారం పడేది సుమారు 23వేల కోట్ల రూపాయలు. ఇంతపెద్ద ఎత్తున రైతులకు రుణ ఉపసమనం కలిగిస్తుంటే ఒక్కమాటైనా మీరు మంచిగా మాట్లాడారా? పేరుగొప్ప కాంగ్రెస్‌పాలనలో పది సంవత్సరాలుగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారనీ మేము చెప్పడం కాదు కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. రుణ ఉపశమనం అనే పథకాన్ని ప్రవేశపెట్ట వలసి వచ్చిందంటే వీరి నిర్వాహకం వల్లనే. రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలోనే

వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గడచిన 10సంవత్సరాల కాలంలో 26వేల మంది రైతులు అర్థాంతరంగా అసువులు బాశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంతకంటే వ్యవసాయ సంక్షోభ పరాకాష్ట మరేం కావాలని మేము అడుగుతున్నాం.

వ్యవసాయ సంక్షోభాన్ని పరాకాష్టకు తీసుకుపోయిన రాజశేఖరరెడ్డి ఘనమైన పరిపాలకుడా కాంగ్రెస్‌పార్టీ పరిపాలన మీకు బాగుందా, పదిసంవత్సరాలు మీ నిర్వాహకం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల పాలు కావడం వాస్తవం కాదా, మీరు చేసిన పాపాలు ఈ రాష్టానికి శాపాలుగామారి అన్నదాతలను అప్పుల ఉరికొయ్యలమీద ఎక్కిస్తే, చంద్రబాబునాయుడు గారు వచ్చి రుణ ఉపశమనం కలిగించి ఈరోజు 23వేల కోట్ల రూపాయల భారాన్ని భరిస్తున్నారు. ఒక్కమాటంటే ఒక్క మాట మాట్లాడటానికి మీకు హృ దయం రాలేదు. తిరిగి దానిని తప్పు పడుతున్నారు. ఏంటి అధ్యక్షా, ఇది. ప్రతిపక్షమంటే, ప్రతిదానిని విమర్శించేది ప్రతిపక్షం కాదు. నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషించే విజ్ఞానం రావాలి. ఆ బాధ్యత గుర్తెరగాలి. అప్పుడే నిజమైన ప్రతిపక్షంగా అర్థం ఉంటుంది కానీ, ఇంత పెద్ద ఎత్తున రైతులకు సహాయం చేస్తుంటే, లక్షలాదిమంది రైతులు మారుణాలు మాఫీ అవుతున్నాయి ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కూడా మేము సహాయం పొందలేదు, ఇది భారతదేశంలోనే ఒక చరిత్ర రికార్డు అని గొప్పలు చెబుతుంటే, కనీసం ఇది మంచి కార్యక్రమం చేయండి, మేము చెయ్యలేమని చెప్పిన కార్యక్రమాన్ని మీరు చేస్తున్నారు మేము కూడా సహకరిస్తామని ఒక్కమాట చెబితే, చెప్పేందుకు మనసు ప్రతిపక్ష నాయకుడుకి కానీ, ప్రతిపక్ష పార్టీకి కానీ రాలేదంటే..

(ఈదశలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు తమ స్థానంలో కూర్చొని అధ్యక్షా క్లారిఫికేషన్ ఇస్తాను. గత కార్యక్రమాలు చెబుతున్నారు... ఒక్కనిమిషం మాట్లాడేందుకు నాకు అవకాశం ఇవ్వండి అని సభాపతిగారిని కోరారు. )

వీరు ఎంతటి నిర్ధయులో నాకు అర్థం కావడం లేదు. ప్రతిపక్షం సహకరించినా సహకరించకపోయినా, ప్రశంసించినా విమర్శించినా, ఇదేమి కూడా పట్టించుకోకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈరాష్ట్ర ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగిపోతున్న ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం అనే విషయాన్ని మీ ద్వారా నేను ప్రజానీకానికి చెప్పదలచుకున్నాను. ఈరోజు పట్టిసీమ గురించి విమర్శలు చేసేవారికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. పోలవరం నిర్మాణం పూర్తి కావడానికి నాలుగు సంవత్సరాలు పడుతుంది కాబట్టి పట్టిసీమ ఈరోజు అవసరం అయింది. ఏడాది కాలంలో పూర్తిచేసి రాయలసీమకు నీరు ఇవ్వాలనేదే ఈరాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం. రాయలసీమకు నీరు ఇస్తే, తమ

ఉనికి ఎక్కడ ప్రమాదంలో పడుతుందోననే దురుద్దేశం  తప్ప, మరో ఉద్దేశం ఆలోచన ప్రతిపక్షానికి లేదు. కాబట్టే ఈరోజు పట్టుసీమను విమర్శించే సాహసం చేస్తున్నారు.

నేను ఒకటే అడుగుతున్నాను, నిజంగా ఆరోజు రాజశేఖరరెడ్డి గారికి ఇటువంటి ఆలోచన వచ్చి ఉండి ఉంటే, పోలవరం కుడికాలువ సుమారుగా పూర్తి దశలో ఉన్నప్పుడు ఈపట్టిసీమ ప్రాజెక్టును చేపట్టి ఉండి ఉంటే, ఎప్పుడో రాయలసీమ సస్యశ్యామలం అయ్యి ఉండేది. ఈరోజు దుర్భర దారిద్ర్యంలో మ్రగ్గిపోతున్న సీమ ప్రజల జీవితాల్లో కొత్తకాంతులు చూసేవాళ్లం మనం. కానీ ఆరోజున వారు  ఆ ఆలోచన చేయలేదు. రాయలసీమకు నీళ్లు తేవడం కంటే, ఆ ప్రాజెక్టుల కంటే ఇతరత్రా ప్రయోజనాల్ని ఆశించారు. కాబట్టే ప్రాజెక్టులు కట్టకుండా కాలువలు త్రవ్వారు. కాంక్రీట్ పనులు చేయకుండా మట్టి పనులకే ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజాధనాన్ని యధేచ్ఛగా దోపిడీ చేశారనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఒక మిషన్ మోడ్‌తో, వ్యవసాయరంగం మిషన్‌ను అత్యంత కరువు పీడిత అనంతపురం జిల్లాలో ప్రారంభం చేసుకొన్నది. అనేక మిషన్‌లను ఈరోజు ప్రారంభం చేసుకోవడం ద్వారా ఆయా రంగాల్లో ఒక నిర్దిష్టమైన కార్యాచరణ పథకాలను రూపకల్పన చేసుకోవడం ద్వారా  వ్యవసాయంలో ఉత్పాదకత పెంచి ఉత్పత్తులు పెంచడం ద్వారా వ్యవసాయ రంగానికే ఒక కొత్తకళ తీసుకురావాలని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ఈప్రభుత్వం పూనుకుంది. గడచిన 10సంవత్సరాల కాలంలో 13లక్షల మంది రైతులు ఈరాష్ట్రంలో వ్యవసాయం మానేశారు.  లక్షలాదిమంది రైతులు వ్యవసాయ కూలీలుగా మారారు. అట్లాంటి సంక్షోభంలో ఉన్న వ్యవసాయానికి కొత్త జీవకళ తేవాలని ఈప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానిదేనని మీద్వారా మనవి చేస్తున్నాను.

ఒకవైపు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మారుస్తూ, సాగునీటి పారుదల రంగంలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు పూర్తిచేస్తూ వెనుకబడిన ప్రాంతాలలోని  ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ, మరోవైపు సంక్షేమ రంగాన్ని ఏమాత్రం విస్మరించకుండా కేటాయింపుల్లో తగ్గుదల లేకుండా చూసుకుంటూనే అభివృద్ధికి పెద్దపీటవేస్తూ, 2029 నాటికి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని 2050నాటికి ప్రపంచం గర్వించదగ్గ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మార్చాలని కలలు కంటున్న నాయకుడు చంద్రబాబునాయుడు గారు. కాబట్టే ఈరోజు ఈరాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతికార్యక్రమానికి అన్నీ వర్గాల ప్రజలు సహకరిస్తున్నారు. అన్నీ వర్గాల నుండి సహకారం ఉంది కాబట్టే ఈరోజు రైతులు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 33వేల ఎకరాలు భూమిని స్వచ్ఛందంగా రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారంటే ఇది ఒక చరిత్ర. ఇలాంటి అనేక రికార్డులు భవిష్యత్‌లో నిలుపుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ఒక పరిణతి చెందిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. పరిపాలనా దక్షుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మంచి టీం మంత్రిమండలి ఈరాష్ట్రానికి దశా,దిశా నిర్దేశిస్తుంది. కాబట్టి నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించేందుకు ఇప్పటికైనా ఆలోచించండని ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తూ, ఈరాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోవడానికీ, అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడానికి అవసరమైన నిధులు కేటాయించడానికి ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని నమ్ముతూ, ఈబడ్జెట్‌లో కేటాయించబడే అన్ని కేటాయింపులు కూడా సంతృప్తికరంగా, ప్రజారంజకంగా, ప్రజామోదంగా ఉన్నాయనీ, తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్..

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, అబద్దాలు గురించి ఇంత గొప్పగా చెప్పారు. అబద్దాలు కూడా ఇంత గొప్పగా చెబుతారని నేను అనుకోలేదు. ఇది సోషియో ఎకనామిక్ సర్వే అధ్యక్షా, మీ ప్రభుత్వమే సార్ ఇచ్చింది.

(ఈసందర్భంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు తమ చేతిలోని బుక్స్‌ను చూపించారు.)

మనస్పూర్తిగా ఇవ్వలేకపోయినా మేన్‌డేటరీగా ఇవ్వాలి కాబట్టి ఇచ్చారు.

అధ్యక్షా మీ ప్రభుత్వమే సార్ ఇచ్చింది. అగ్రికల్చర్ అలైడ్ యాక్టివిటీస్‌లో గత సంవత్సరం 2013-14లో 9.60శాతం గ్రోత్ నమోదు చేస్తే ఈసంవత్సరం 2014-15కు 0.56శాతానికి పడిపోయింది. చూసుకోండి. సార్ మళ్లా రైస్ ప్రొక్యూర్‌మెంట్ గురించి మాట్లాడారు. మన రాష్ట్రంలో దాదాపుగా కోటి పదిలక్షల టన్నుల ధాన్యం పండిస్తే, మీరు ఇంతవరకు దాదాపుగా 20లక్షల టన్నుల ప్యాడీని ప్రొక్యూర్ చేయడం చాలా గొప్పగా చేశామని చెప్పుకుంటూ వచ్చారు. మామూలుగా లేవీ ప్రకారం 25శాతం ప్రొక్యూర్ చెయ్యాలి. అలా వేసుకున్నా కూడా 30లక్షల టన్నులు మీరు ప్రొక్యూర్ చేయాలి. ఆ 30 లక్షల టన్నులు కూడా ప్రొక్యూర్ చేయడం చేతకాక 20లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయడమే చాలా గొప్పగా ప్రొక్యూర్ చేయడంగా చెప్పుకుంటున్నారు.

అధ్యక్షా, ఎస్ఎల్‌బీసీ మీటింగ్‌లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరు నెలల ఆయన పాలనా కాలంల గురించి బ్యాంకులు చంద్రబాబునాయుడు గారికి చెప్పిన గాథ..... చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి 87,612కోట్ల రూపాయలున్న వ్యవసాయ రుణాలు ఈరోజు తడిసి మోపెడై 99,955కోట్లు అయ్యాయని చెబుతున్న గాథ..... మొత్తం వ్యవసాయ రుణాలకు సంబంధించిన టార్గెట్ గత సంవత్సరాల నుండి ఎప్పుడు టార్గెట్ పెట్టినా కూడా ఎప్పుడూ టార్గెట్లకన్నా ఎక్కువుగానే బ్యాంకులు ఇచ్చేవని చెప్పుకొచ్చాయి. చంద్రబాబు నాయుడు గారికి ఆయన ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల తరువాత బ్యాంకర్స్ చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చిన నివేదిక.....

…

(బ్యాంకర్సు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికిచ్చిన నివేదిక ప్రతులను చేబూని, అందులోని వివరాలను సభకు తెలుపసాగారు) 2011-2012 లో 31 వేలు ఇవ్వాలనుకుంటే 35 వేలు ఇచ్చామని, 2012-2013 లో 35 వేలు ఇవ్వాలనుకుంటే 50 వేలు ఇచ్చామని, 2013-2014 లో 47 వేలు ఇవ్వాలనుకుంటే 49 వేలు ఇచ్చామని చెప్పి, మళ్లీ అదే బ్యాంకర్లు చంద్రబాబునాయుడుగారి నుద్దేశించి, చంద్రబాబునాయుడుగారి హయాంకు వచ్చేసరికే 2014-2015 లో 56 వేలు టార్గెట్ ఇవ్వాలని డిసైడ్ చేశారు సార్. సెప్టెంబరు 30వ తేదీ నాటికి కేవలం రూ. 13,789 కోట్లు మాత్రమే ఇచ్చామని చెబుతున్న గాథ సార్. రైతుల పరిస్థితి ఇది. ఇవాళ అదే బ్యాంకులు రైతుల పరిస్థితి గురించి చంద్రబాబుకి నివేదిక ఇస్తూ చెప్పారు. రాష్ట్రంలో 1 కోటి 17 లక్షల అకౌంట్లు రైతులకు ఉంటే, తడిసి మోపెడు అయి రూ. 99,555 కోట్లు అయ్యాయని చెబుతున్న సంగతి. మీరేమో రైతు రుణమాఫీకి సంబంధించి గతంలో రూ.4,600 కోట్లు ఇచ్చారు. అది వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితిలో రైతులు ఇవాళ బతుకుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తూ ఉంది. ఈ సంవత్సరానికి రూ.4,300 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేశామని చెప్పారు. చంద్రబాబునాయుడిగారు మొన్న మాట్లాడుతూ అది రూ.2,100 కోట్లు మాత్రమే అని చెప్పారు. అంటే మాకేం అర్థం కావడం లేదు. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో చేసిన ఈ రూ.4,300 కోట్లు రైతుల రుణాలపై వడ్డీలకు కూడా సరిపోదు అన్న విషయాన్ని దయచేసి గుర్తించుకోవాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అదేవిధంగా రైతుల పరిస్థితి గురించి మీరు చెప్పారు. బంగారం వేలం వేస్తూ రైతులకు ఇచ్చిన నోటీసులను (చూపిస్తూ) ఒకసారి చూడండి. ఏ జిల్లా ఎడిషన్ పేపర్‌లో చూసినా ఈ వేలం నోటీసులే కనిపిస్తాయి ఒకసారి చూడండి. మీరు చేసిన పనికి రైతులు ఏరకంగా ఉన్నారో ఒకసారి ఆలోచించండి. (అధికారపార్టీ సభ్యులను ఉద్దేశించి) చూడండి సార్ చూడండి. (అధికార పార్టీ సభ్యులు సత్యదూరమైన మాటలు అని మైకు లేకుండా అన్నారు) (బెల్) (బెల్) అయిపోయింది అధ్యక్షా, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల దుస్థితి గురించి ఒకసారి గమనించండి. (చీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు వైపు చూస్తూ) మీ అనంతపురం జిల్లాకు వెళ్లాను. అనంతపురం జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితిని ఒకసారి చూడండి. అనంతపురం జిల్లాలో శివారెడ్డి అనే రైతు పరిస్థితిని చూడండి. ఆయనకు రూ.2,42,000 అప్పు. ఈ అప్పుమీద 14 శాతం వడ్డీ అంటే ఇప్పుడు రూ.33,000లు అవుతుంది. మీరు ఇచ్చినది రూ.30,000 లు. వడ్డీకి కూడా సరిపోని పరిస్థితి. (బెల్) (బెల్) ఎక్కువ సమయం తీసుకోను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఇది రిపిటీషన్ జగన్మోహన్‌రెడ్డిగారూ. No. After the Minister reply you can ask for clarification. మీరు మాట్లాడుతున్నదంతా రిపిటీషన్ ఇది. మీరు ఇంతకుముందు మాట్లాడుతున్నదే మళ్లీ మాట్లాడుతున్నారు. ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): డ్వాక్రా గురించి 2013-2014 లో మీ Socio Economic Survey లో చెప్పారు. Non performing assets in Dwakra. జనవరి 2015వ తేదీ నాటికి డ్వాక్రా రుణాలు రూ.3,542 కోట్లు.

(అధికార పార్టీ సభ్యులు చెప్పిందే చెబుతున్నారు అని మైకు లేకుండా అన్నారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): SLBC లో డ్వాక్రా అక్క చెల్లెమ్మల గురించి బ్యాంకులు ఇచ్చిన నివేదికను (ప్రతిని) చూపిస్తూ, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన 6 నెలల తర్వాత ఇచ్చిన నివేదిక. రూ.13,791 కోట్లు ఇవ్వాలనుకున్నాం. కేవలం రూ.2,028 కోట్లు మాత్రమే ఇవ్వగలిగాం అని చెబుతున్న వాస్తవం. అంటే ఇవాళ రైతుల పరిస్థితి గాని, డ్వాక్రా అక్క చెల్లెమ్మల పరిస్థితి గాని ఎలా ఉందంటే, వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితి. ఇవాళ వాళ్లు ఏం చేయాలో అర్థంగాని పరిస్థితిలో బతుకుతున్నారు. ఇదే డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సంబంధించి, ఆ అక్క చెల్లెమ్మలకు వడ్డీ లేని రుణం, గతం వరకు ఉండేది. ఇవాళ, అదే డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలీ అంటే, ప్రభుత్వం రూ.1820 కోట్లు కేటాయింపులు చేయాలి. ఇప్పుడు రెన్యువల్ అయిన రూ. 2,000 కోట్లకు 7 శాతం చొప్పున రూ.140 కోట్లు, రూ.14,000 కోట్లలో కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే రెన్యువల్ అయ్యాయి కాబట్టి, మిగిలి ఉన్న ఆ రూ.12,000 కోట్ల మీద ఇవాళ ఆ బ్యాంకులు 14 శాతం నుంచి 18 శాతం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కాబట్టి, దానికి రూ.1680 కోట్లు కావాలి. రెండూ కలిపితే రూ.1820 కోట్లు కావాలి. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాల పథకం వర్తింపజేయాలంటే రూ.1820 కోట్లు కావాలి. బడ్జెట్‌లో మీరు ఎంత కేటాయించారో తెలుసా "సున్నా".

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): వడ్డీ లేని రుణాలకు మీరు బడ్జెట్‌లో కేటాయించినది "సున్నా" సార్. చూడండి. అన్నీ బ్లాంకులే కనిపిస్తాయి. (అధికార పార్టీ సభ్యులు కొంతమంది దోచుకున్నారని మైకు లేకుండా అన్నారు) ఎక్కడా కూడా అమౌంట్ ఎంత అనేది కనిపించటం లేదు. అన్నీ బ్లాంక్‌లే..

MR. SPEAKER: Please. Please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఆయన అన్న మాటలే.

MR. SPEAKER: No. the thing is మీరు మాట్లాడవచ్చు, మీవంటి ప్రైమ్ స్పీకర్ ఇలా మాట్లాడకూడదు.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): సరే అధ్యక్షా. మీ ఇష్టం.

(బీజేపీ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: విష్ణు కుమార్ రాజుగారు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, అందరూ కూడా పెంచిన ట్యాక్స్‌లను తగ్గించండీ తగ్గించండీ అని అడుగుతారు. మేము మాత్రం పెంచకుండా ఉన్న ట్యాక్స్‌లను పెంచమని అడుగుతున్నాం. అది ఏంటంటే, July, 2014 లోనే Central Health Minister garu ప్రతీ రాష్ట్రంలో కూడా సిగరెట్లు, టోబాకో ప్రోడక్ట్స్ మీద మినిమమ్ 50 శాతం వ్యాట్ ఉండాలని సూచించడం జరిగింది. ఎందుచేతంటే టోబాకో, సిగరెట్టు వలన ఆరోగ్యం పాడైపోయి, చాలా కుటుంబాలు కూడా నాశనమైపోయిన విషయాలు అందరికీ తెలిసినవే. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం ఇచ్చిన సూచనలను కొన్ని ప్రభుత్వాలే పాటిస్తున్నాయి. రాజస్థాన్‌లో సిగరెట్ల మీద 65 శాతం, అలాగే జమ్మూ అండ్ కాశ్మీర్‌లో 40 శాతం వ్యాట్‌ను విధిస్తున్నారు. ఈ సిగరెట్లు, బీడీల మూలాన లెక్కల ప్రకారం చూస్తే, సంవత్సరానికి 10 లక్షల మంది చనిపోతున్నారు. సభ్యులు మా వెలగపూడి రామకృష్ణబాబుగారికి కూడా కొంచెం ఇబ్బందిగా ఉన్నట్లు ఉంది.

2011-2012 ఎనాలిసిస్ ప్రకారం రూ.1 లక్షా 4 కోట్ల రూపాయలు ఒక సంవత్సరానికి హెల్త్ మీద Indirect charges పడుతుంది. 13 రాష్ట్రాలలో కాస్ట్‌ను అధ్యయనం చేస్తే మొదటిగా ఉత్తరప్రదేశ్‌లో 28 శాతం, పశ్చిమబెంగాల్ 13 శాతం, మన ఆంధ్రప్రదేశ్ కూడా 12 శాతంలో ఉంది.

తర్వాత ఇంత ఇబ్బందిగా ఉన్న ఈ సందర్భంలో, రాష్ట్రానికి కూడా నిధులు రావలసి ఉన్న ఈ సందర్భంలో మన ప్రభుత్వం, ఆర్థిక మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. అలాగే, ట్యాక్సెస్ కూడా ఆర్థిక శాఖామంత్రిగారే చూస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం సిగరెట్లు, టోబాకో మీద

వేసిన వ్యాట్ 20 శాతం మాత్రమే. మీరు ఒక్కసారి ముందుకు చూస్తే, రాజస్థాన్‌లో 2010–2011కు ముందు 12.5 శాతం ఉండేది, 2010–2011 లో 20 శాతం చేశారు. అలాగే 2011–12 లో 40 శాతం చేశారు. కనీసం మనం 2010–2011 కు కూడా రాజస్థాన్ రాష్ట్రంతో ముందుకు వెళ్లటం లేదు. ఎంత వెనుకబడిపోయి ఉన్నామో అనేది మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాం. అలాగే 2013–14 లో 65 శాతం చేశారు. మన రాష్ట్రంలో దీనిని 20 శాతం ఇలాగే ఉంచితే, ఇది ధర్మం కాదు. ఇంతమంది ప్రజల ఆరోగ్యానికి సంబంధించి, సిగరెట్లు, టోబాకో మూలాన అందరూ ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలిసినా కూడా.. దయచేసి మన రాష్ట్ర ప్రభుత్వం సిగరెట్లు, టుబాకో మీద వ్యాట్‌ను పెంచవలసిందిగా కోరుతున్నాను. టోబాకో మీద వ్యాట్ ఎక్కువ వేసినందుకు World Health Organization వాళ్లు రాజస్థాన్ ప్రభుత్వానికి best performance Award ఇచ్చారు. మనం కూడా ఆ అవార్డులను తీసుకోవడానికి ఎప్పుడు ప్రయత్నం చేస్తామనేది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. దయచేసి ఇది చాలా ముఖ్యమైన ఇష్యూగా భావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రివర్యులను, ఈ ట్యాక్స్‌ను అవసరమైతే amendment తీసుకొచ్చి బిల్లులో పెంచవలసిందిగా కోరుతున్నాము. అలాగే పక్క రాష్ట్రంలో చూస్తే వాళ్లు ముందుకు దూసుకెళ్లిపోతున్నారు. శాలరీస్ పెంపు విషయంలో. అది తమరికి అర్థమయ్యే ఉంటుంది.

...

అట్లాగే, మనం కూడా వాళ్ళకంటే ఇంకా ఫాస్ట్‌గా కంప్లీట్ చేసి ముందుకు వెళ్తే బాగుంటుందని నా యొక్క సూచన. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖ మంత్రివర్యులు కూడా సానుకూలంగా స్పందిస్తారని భావిస్తూ, మీరు నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రఘుపతి గారూ...

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం–నార్త్)ః అధ్యక్షా, ఇంకొక్క విషయం చెప్తాను. ఇంతకు మునుపు మాట్లాడుతూ శ్రీ సుజయ్ వెంకట కృష్ణ రంగారావు గారు పోలవరం ప్రాజెక్టుకు కేవలం రూ.100 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. కానీ, అది అవాస్తవం. ప్రజల్లోకి ఈమాటే ప్రతీ చోటా పోయింది. గౌరవ శాసనసభ్యులు కూడా ఇదేమాట అనడం చాలా విచిత్రంగా ఉంది. ఈ రూ.100 కోట్లు కేటాయింపు పోలవరం ప్రాజెక్టు అథారిటీకి జరిగింది. కానీ, పోలవరం ప్రాజెక్టుకు కాదు. పోలవరం ప్రాజెక్టుకు ఎంత నిధులు కావాలంటే, అంత నిధులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తామని కూడా వారు(కేంద్రం) మనకు హామీ ఇవ్వడం కూడా జరిగింది. అలాగే, మన రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన నిధులు, మన విభజన బిల్లులో ఏవైతే కేంద్ర ప్రభుత్వం నుండి రావాలో, ఆ నిధుల్లో ప్రతీ ఒక్క రూపాయి కూడా వస్తుందని చెప్పి, మీద్వారా ప్రజలకీ, గౌరవ శాసనసభ్యులకీ, అందరికీ కూడా నేను తెలుపుకుంటున్నాను. నమస్కారం అధ్యక్షా.

MR. SPEAKER: Few minutes Raghupati garu .......

శ్రీ కోన రఘుపతి(బాపట్ల): ధన్యవాదాలు అధ్యక్షా, నేనైతే చాలా సేపు మాట్లాడడానికి ప్రిపేర్ అయ్యి వచ్చాను. కానీ, సమయాభావం వల్ల ఒక ముఖ్యమైనటువంటి విషయాన్ని, సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రత్యేకంగా, ఈరోజు వ్యవసాయ రంగం, వ్యవసాయ అనుబంధిత రంగం National level లో 14% GDPలో contribute చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వంలో దాదాపు 27% ఉందన్న సంగతి మనందరికీ తెలిసినా, కేటాయింపులు చూస్తే, వ్యవసాయ రంగం చాలా అధ్వాన్న పరిస్థితుల్లో ఉంది. దీనిలో ప్రత్యేకంగా మనం మాట్లాడుకోవాల్సి వస్తే, minimum supporting price, చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా Swaminadhan Committee Report గురించి ఎక్కువగా మాట్లాడుతూ ఉండేవారు. దాని ప్రకారం దాదాపు రూ.1800/-, రూ.1900/- రావలసియున్నటువంటి MSP, ఈ సంవత్సరంలో రూ.50/- పెంచితే, మనం కనీసం ఏవిధమైన objection కూడా raise చేయలేనటువంటి పరిస్థితిలో మనం ఉన్నామని చెప్పక తప్పట్లేదు.

అధ్యక్షా, ఈ క్రమంలో చాలా విషయాలున్నాయి. సభ జరుగుతున్న సమయంలోనే FCI restructuring కోసం కేంద్ర ప్రభుత్వం Santa Kumari Committee ని ఒకదానిని వేసింది. మరి ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందో, లేదో! మరి ఇంత ముఖ్యమైనటువంటి విషయాన్ని ఎందుకు సభ దృష్టిలో పెట్టలేదో తెలియదు గానీ, ఈ FCI restructuring అంటే, రాబోయే రోజుల్లో, రాష్ట్ర ప్రభుత్వమే support prices చూసుకోవాలనీ, అలాగే ఇటువంటి recommendations చాలా ఉన్నాయి. దీనిలో ముఖ్యమైనటువంటి అంశం.. HLC recommends that FCI had handed over all procurement operations of wheat, paddy and rice to States that have gained sufficient experience in this regard and have created reasonable infrastructure for procurement. These States are Andhra Pradesh, Chattisgarh, Haryana, Madhya Pradesh, Orissa and Punjab. అంటే దీనిద్వారా కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సీ.ఐ. వ్యవస్థనీ, అలాగే ప్రొక్యూర్‌మెంట్ నుండి కూడా తప్పుకుంటుందనే భయాన్ని బట్టి స్పష్టంగా తెలుస్తోంది. దీనికి సంబంధించి ఒకవేళ ఎఫ్.సీ.ఐ. తప్పుకునేటటువంటి పరిస్థితి వస్తే మొన్న చూశాం.., crop holiday గురించి, FCI procurement late అవడం వలన, unrest వచ్చేటటువంటి పరిస్థితిని చూశాం. ప్రత్యేకించి ప్యాడీ మీద ఆధారపడినటువంటి మా జిల్లాలు గానీ, కొన్ని జిల్లాలలో ఈరోజు రైతులు కల్లాల్లోనే అమ్ముకుని వెళ్ళే పరిస్థితి ఉంది. ఆ సమయంలో ప్రొక్యూర్‌మెంట్ జరగకపోతే, రైతు పడేటువంటి బాధ అంతో, ఇంతో కాదు.

అధ్యక్షా, అటువంటి పరిస్థితుల్లో ఎఫ్.సీ.ఐ. పూర్తిగా వెనక్కిపోయి, ప్రొక్యూర్‌మెంట్ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం మీదకు వస్తే, దానిమీద మనమేమి చేయబోతున్నాం? ఇటు

వంటి ప్రతిపాదన మనం వ్యతిరేకించామా? లేకపోతే స్వాగతిస్తున్నామా? ఒకవేళ స్వాగతిస్తే, దానికి కావలసినటువంటి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మన దగ్గర ఉన్నాయా? ప్రొక్యూర్‌మెంట్ చేసే కెపాసిటీ మనకు ఉందా? ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో ఆర్థిక భారం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం మీద, ప్రొక్యూర్‌మెంట్ కొరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తే, చేస్తున్నటువంటి కేటాయింపులు, అరకొరగా ఉన్నటువంటి క్రమంలో, furtherగా ఇదొక burden కాబోతుందనీ, రైతు నడ్డి విరిగేటువంటి ప్రమాదం, ఈ committee report వల్ల రాబోతున్నదనే ఈ విషయాన్ని, తమరి ద్వారా గౌరవ వ్యవసాయ శాఖామాత్యుల వారికి, అదేవిధంగా ఆర్థిక శాఖామాత్యుల వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంకొక్క విషయం అధ్యక్షా, last minute లో ఒక విషయం చెప్పక తప్పదు నాకు, కాలువ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ... ఆయనైతే ఒక ప్రతిపక్ష నాయకుడిలాగా మాట్లాడుతుంటారు. అధికారంలో ఉన్నామన్న సంగతి (చిన్నగా నవ్వుతూ) వాళ్ళకు గుర్తులేదో, గుర్తు రాదోగానీ, ప్రతిపక్షంలో బాగా ట్రైనింగ్ అయి ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడే దానికన్నా, బాగా మాట్లాడుతూ, సభను అనవసరంగా divert చేసుకుంటూ పోతుంటారు. ఈరోజు మాకు Bible లో ఒక చిన్న saying ఒకటి ఉంటుంది, 'ఎవడైతే, తనకు తాను తగ్గించుకుంటాడో, వాడు హెచ్చింపబడతాడు' అనే వాక్యం ఒకటి ఉంది. ఆ వాక్యాన్ని పాటించి, దయచేసి మనం చేసేటువంటి పనులను బట్టే (సభకు స్వల్ప అంతరాయం) తప్పకుండా మనం చరిత్రలో మిగులుతాం. ఎంతకాలం బ్రతికామనేది కాదు, ఈ సమాజానికి ఏం చేశాం, ఏం సాధించామనేదే లక్ష్యంగా, స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారి ఆలోచనతో ముందుకు వెళ్ళాలనేది ఆఖరి మాటాగా చెప్తూ, నాకీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు అధ్యక్షా.

MR. SPEAKER: Yes, Minister for Agriculture, do you have any clarifications?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రెండు మూడు విషయాలు మరలా రిపీట్ చేశారు. ఒకటి, ధాన్యం కొనుగోలు. కేంద్ర ప్రభుత్వం సిస్టాన్ని మార్చింది. 75% ఉన్నటువంటి 'లెవీ'ని 25%కి యు.పి.ఏ. ప్రభుత్వమే మార్చింది. ఈరోజు వచ్చిన తరువాత కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం గానీ, ఇక్కడున్నటువంటి ప్రభుత్వం గానీ మార్చలేదు. కనుక, ఈ సంవత్సరం వరకైనా కంటిన్యూ చేయమని మన ప్రభుత్వం నుండి కోరడం జరిగింది. వారు దేశవ్యాప్తంగా మేమొక నిర్ణయం తీసుకున్నామని, గతంలో తీసుకున్నటువంటి ఒక పాలసీని ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. మన గౌరవ సభ్యులు రఘుపతి గారు కూడా అడిగారు, ఆ 25% కూడా వాళ్ళు next yearలో తీసేస్తున్నారని చెప్పడం జరిగింది. అయినప్పటికీ, ఈరోజు వరకూ, 23 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. రూ.3080 కోట్లు దాని విలువ అయితే, రూ.3030 కోట్లు రైతుల ఖాతాల్లోకి కూడా జమ చేయడం జరిగింది. ఇది దేశ చరిత్రలో, 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమవేసినటువంటి ఘనత, తెలుగుదేశం ప్రభుత్వానిదీ, చంద్రబాబునాయుడు గారిదీ. (అధికారపక్ష సభ్యులచే హర్షధ్వానాలు) ఇది ఖరీఫ్ వరకే. ఇంకా రబీలో కూడా కొనుగోళ్ళు

కొనసాగుతున్నాయి. 23 లక్షల టన్నుల ధాన్యం అనేది నిన్నటి వరకు కొనుగోలు జరిపిన ధాన్యం. ఇంకా, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరుగుతూ ఉంది.

అదేవిధంగా, గౌరవ సభ్యులు రైతు ఋణాల గురించి రెండవసారి మాట్లాడారు. మొన్నొకసారి మాట్లాడారు, గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం కూడా చెప్పారు. మరలా, ఈరోజు కూడా రిపీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరం 2007-08 లోనే దేశ వ్యాప్తంగా రూ.60,000కోట్లు రుణమాఫీ చేస్తే, మన రాష్ట్రంలో రూ.9636 కోట్లు రుణమాఫీ జరిగింది. అదే సంఖ్యను, రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఉన్న ఆంధ్ర రాష్ట్రం వరకు జరిగిన రుణమాఫీ చూసుకుంటే రూ.6317 కోట్లు మాత్రమే. ఈరోజు ఈ తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రూ.23,000 కోట్లు రుణ ఉపశమనాన్ని చేసి, ఈ దేశ చరిత్రలో, ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయనటువంటి సాహసాన్ని చంద్రబాబునాయుడు గారు చేశారు. (వార్తా పత్రికల్లో ప్రచురించబడిన, వార్తా క్లిప్పింగులను సభకూ, గౌరవ సభాపతికీ చూపిస్తూ) ఆరోజు రాజశేఖర రెడ్డిగారు రుణాలు వద్దే, వద్దు అన్న స్టేట్‌మెంట్ కూడా ఉంది. జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ కూడా ఇక్కడే ఉంది, ఆదాయమే లేదు రుణమాఫీ ఎలా చేస్తారు అని జగన్మోహన్ రెడ్డి గారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. తండ్రి గారేమో రుణాల మాఫీ వద్దే, వద్దు అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారేమో ఆదాయమే లేదు, రుణాలు ఎలా మాఫీ చేస్తారంటూ జగన్మోహన్ రెడ్డిగారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్‌లు కూడా ఉన్నాయి. అటువంటిది, ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకోవడం, ప్రభుత్వంలోకి రాగానే తొలి సంతకం కూడా చేసి, రూ.23,000కోట్లు రుణమాఫీ చేయడం ద్వారా, దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ గానీ, తెలుగుదేశం ప్రభుత్వం గానీ, ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. **(బెల్)**

...

ఆత్మహత్యల గురించి మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అనంతపురం జిల్లాలో, రాష్ట్రంలో గాని ఆత్మహత్యలు తగ్గాయి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు గతంలో రూ.1,50,000 పరిహారం ఉండేది. రూ.1,50,000 రుణ ఉపశమనానికి, రూ.3,50,000 ఆ కుటుంబం జీవించడానికి మొత్తం కలిపితే రూ.5,00,000 ఆర్థిక సహాయం అందించే ఘనత చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది. రైతులు ఆత్మహత్యకు పాల్పడకుండా ఉండేందుకు అనేక రకాలైన మార్గాలను అన్వేషించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు వెళుతుంది.

MR.SPEAKER: Reply by the Minister for Finance.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తను మాట్లాడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, మంత్రి గారు సత్యదూరమైన మాటలు మాట్లాడుతుంటే వాస్తవాలు తెలపాల్సిన బాధ్యత ఉంది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు)

దివంగతనేత, మా ప్రియతమ నాయకుడు శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు. . .

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు)

నేను మాట్లాడేది కూడా కొద్దిగా వినండి సార్ (అధికారపక్ష సభ్యులనుద్దేశించి). Non performing assets క్రింద పూర్తిగా చేతులు ఎత్తేసిన రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఆనాడు దేశవ్యాప్తంగా రూ.62,000 కోట్లు రుణమాఫీ చేస్తే, అందులో మన రాష్ట్రానికి రూ.12,000 కోట్లు వచ్చాయి.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) పూర్తిగా వినాలి. Non performing assets అయిపోయిన పరిస్థితిలో ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం ఇచ్చింది. కాని చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు మార్చి 2014లో రెండు మేనిఫెస్టోలు విడుదల చేశారు.

(ఈ సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు తెలుగుదేశం మేనిఫెస్టో కాపీలను సభకు చూపిస్తూ అందులోని కొన్ని విషయాలను చదవసాగారు)

- ❖ వ్యవసాయ రుణాలన్నీ పూర్తిగా మాఫీ
- ❖ డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ

తరువాత ఎలెక్షన్ కమీషన్‌కు కూడా లేఖలు (లేఖా ప్రతులను సభకు చూపిస్తూ) రాశారు.

(ఈ సందర్భంలో జగన్మోహన్ రెడ్డి గారు లేఖలోని కొన్ని అంశాలను సభలో చదవసాగారు)

- ❖ నాకు రాష్ట్రంలోనున్న వనరులపై పూర్తి అవగాహన ఉంది. పూర్తి అవగాహనతో నేను ఈ హామీలు ఇచ్చాను. ఇచ్చిన హామీలన్నింటినీ నేను నెరవేరుస్తాను.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు)

ఈ విధంగా ఎలెక్షన్ కమీషన్‌కు లేఖ రాశారు. దాని తరువాత చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఇంటికి, ప్రతి గోడపై, టీవీలలో, ప్రతి మీటింగ్‌లలో ఎన్నికల ప్రకటనలు ఇచ్చారు. అవి ఏమంటే;

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ప్రచార ప్రకటనలోని కొన్ని అంశాలను సభలో చదవసాగారు)

- ❖ బ్యాంకులలో పెట్టిన బంగారు ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి
- ❖ రైతుల రుణాలు పూర్తిగా మాఫీ కావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి
- ❖ 'జాబు రావాలంటే బాబు రావాలి' లేదా ప్రతి ఇంటికి రూ.2,000 నిరుద్యోగ భృతి

ఇలా చంద్రబాబు నాయుడు గారు స్వయాన సంతకం పెట్టిన కరపత్రాలను, లేఖలను ప్రతి తెలుగుదేశం కార్యకర్తలు ఇంటింటికి పంచారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి 'అమ్మ చంద్రబాబు నాయుడు గారు స్వయాన లేఖ రాశాడమ్మ' లేఖలోని ముఖ్యాంశాలు ఇవి అంటూ ఇంటింటికి చెప్పారు. (బెల్)

అధ్యక్షా, ఇవి చాలా ముఖ్యమైన విషయాలు. దయచేసి వినాలి. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలప్పుడు ఏమి చెప్పారో వినాలి.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రమాణ స్వీకారం రోజు వారి అధికార గెజిట్ 'ఈనాడు' దినపత్రికలో కూడా ప్రకటన ఇచ్చారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు 'ఈనాడు' దినపత్రికలో వచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్ కాపీని సభకు చూపిస్తూ ఆ ప్రకటనలోని కొన్ని అంశాలను చదవసాగారు)

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

- ❖ వ్యవసాయ రుణాలు మొత్తం రద్దు
- ❖ డ్వాక్రా రుణాలు రద్దు
- ❖ ఇంటికో ఉద్యోగం

(బెల్)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, ఇలా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఒక మాట చెప్పి, ఎన్నికలు అయిన తరువాత మాట మార్చారు. రైతులు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితులలో. . . ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 'అనంతపురం జిల్లాలో 'నలుగురు రైతుల ఆత్మహత్య' 'ఈనాడు' కథనం, వినండి.

(ఈ సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు 'ఈనాడు' దినపత్రికలో వచ్చిన కథనాన్ని సభకు చూపిస్తూ దానిని చదవసాగారు)

అనంతపురం జిల్లా వేరు వేరు ఘటనల్లో నలుగురి రైతుల ఆత్మహత్యలు.

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్ రెడ్డి గారు, నిన్న చెప్పారు కదా?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) ః గార్లదిన్నెకు చెందిన రామజోగి పంట పెట్టుబడుల కోసం రుణం తీసుకున్నారు. అప్పు చెల్లించాలని బ్యాంకు వారు నోటీసులు పంపడంతో 40 రోజుల క్రిందట ఊరు వదలిపెట్టి వెళ్ళారు.

(బెల్)

గురువారం ఒక రైతు పొలంలో శవమై తేలాడు. ఇంత దారుణం జరుగుతుంటే, బియ్యం సేకరణలో రాజకీయం చేస్తూ సభ్యులు మాట్లాడారు. పంజాబ్‌లో మూడు, నాలుగు కార్పోరేషన్లు ఏర్పాటుచేశారు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు.)

75 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేస్తున్నారు. పంజాబ్‌కు ఒకసారి మీరు (అధికారపక్షాన్ని ఉద్దేశించి) వెళ్లి చూసిరండి. 20 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేయడం మనం గొప్పగా చెప్పుకుంటున్నాం.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తపరిచారు)

పంజాబ్‌కు వెళ్ళి ఒకసారి కనుక్కోండి సార్.

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. Minister for Finance reply to the debate.

(ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి తను మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతి గారిని పదే పదే అడగసాగారు)

దయచేసి కూర్చోండి. Please be seated. Yes, Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడు( ఆర్థిక శాఖా మంత్రి) : అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను బాగానే కంఠస్థం పట్టారు.

(ఈ సమయంలో శ్రీమతి ఆర్.కె. రోజా(నగరి) గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మీరు గజినీలు అవుతున్నారు' అని అధికారపక్షంనుద్దేశించి అన్నారు)

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

జగన్మోహన్ రెడ్డి గారిని చూస్తుంటే ఒక కథ గుర్తుకొస్తుంది. స్కూల్‌లో ఒక మొద్దబ్బాయి, టీచర్ ఉంటారు. మొద్దబ్బాయి ఎంతసేపు two plus two is equal to zero అంటాడు కాని టీచరు two plus two is equal to four అంటారు. జగన్మోహన్ రెడ్డి గారి వాదన అలా ఉంది. మేము ఎన్నిసార్లు సమాధానం చెప్పినా  కూడా తృప్తి చెందడం లేదు. ఎందుకంటే రైతులు, మహిళలు మా పాలన గురించి తృప్తి చెందుతున్నారు. కాని జగన్మోహన్ రెడ్డి గారు మాత్రం two plus two is equal to zero మాదిరిగానే ఉంటున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

It is not correct, why because we have started all policies and promises. మా ప్రభుత్వం త్వరలోనే అందరికీ న్యాయం చేయబోతున్నదని చెబుతుంటే, దినపత్రికలు, మేనిఫెస్టో పట్టుకొని అది ఎలా చేస్తారు, ఇది ఎలా చేస్తారు అని జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ కోసం దాదాపు రూ.5,000 కోట్లు ప్రభుత్వం తరపున మంజూరు చేశాం. ఇంకో రూ.4,000 కోట్లు బడ్జెట్‌లో పెట్టాం. మా మార్గదర్శకాల ప్రకారం అర్హులైన రైతులందరికీ వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు ఇచ్చారా, ఇవ్వలేదా, ఎస్ఎల్‌బీసీలో రూ.99,000 కోట్లు ఉన్నాయని జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ప్రతి దానికి నేను సమాధానం చెబుతాను. అయితే ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఒకటి ఉంది. మొదటి నుంచి సుజయ్  కృష్ణ రంగారావు, కాల్వ శ్రీనివాసులు, జగన్మోహన్ రెడ్డి, కోనా రఘుపతి గార్లు మాట్లాడారు. బడ్జెట్ స్పీచ్‌లో సమాధానం కూడా చెప్పడం జరిగింది. వాటి జోలికి పోదలచుకోలేదు. అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం

చెప్పినా చాల సమయం పడుతుంది. మూడు గంటలకు శాసన పరిషత్తులో సమాధానం చెప్పాల్సి ఉంది. జగన్మోహన్ రెడ్డి గారు భోజనం చేసి వచ్చారో, చేసి రాలేదో తెలియదు, భోజనం చేసి వచ్చి ఉంటారు.

(ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు మరియు ప్రతిపక్ష సభ్యులు మైక్ లేకుండా మాట్లాడుతూ 'భోజనం మీరు పెడితే కదా!' అని అన్నారు)

ప్రభుత్వానికి లోటు బడ్జెట్ ఉందని ఇప్పుడే కదా మీ సభ్యుడు చెప్పారు. లోటులో ఎవరికీ భోజనాలు పెట్టలేం. అందుకోసం ఈ సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించలేదు. ఫోన్లు కూడా ఇవ్వలేదు ఆర్థిక శాఖ నుంచి ఏమీ ఇవ్వలేదు. లోటులో ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగా పైకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాం. మేము అప్రాప్రియేషన్ చేస్తున్నాం మీరు మిస్ అప్రాప్రియేషన్ చేసిన బరువు మాపై ఉంది, దానిని ఏదోవిధంగా అప్రాప్రియేషన్ చేయాలనే ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నాం.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా తన సీటులోనుంచి మైక్ లేకుండా మాట్లాడుతూ 'అంతా దొంగలెక్కలు వేస్తున్నారు' అన్నారు)

మీరు (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) అలా రన్నింగ్ కామెంటరీ చేస్తూ ఉంటే నేను కూడా రన్నింగ్ కామెంటరీ చేస్తాను. ప్రశ్నలకు సమాధానాలు రావు.

బడ్జెట్‌లో ఎందుకు ఇంత నిధులు పెట్టారని గౌరవసభ్యులు సుజయ్ కృష్ణ రంగారావు గారు మాట్లాడారు. మీకు రెవెన్యూస్ ఎలా వస్తాయి అనేది ఎవరూ అడగలేదు. ఎందుకంటే ప్రభుత్వంలో ఉండే సిస్టంలో మాకు రెవెన్యూస్ అంతా ఒక టేబుల్ ప్రకారం వేసుకొని, రెవెన్యూస్‌కి, ఎక్స్‌పెండిచర్‌కి గ్యాప్ ఏదైనా ఉన్నట్లయితే, అప్పు తెచ్చుకుని ఆ అప్పును ఫైనాన్స్ చేస్తాం. ఇది ఒక సింపుల్ రీజన్. దీనికి మీరు రూ.1,13,000 కోట్లు బడ్జెట్ క్రింద ఎలా చూపారు, రెవెన్యూస్ ఎక్కడివని, అదే విధంగా ఏవిధంగా వస్తాయని మీరు అడుగుతున్నారు. రూ. 20,000 నుంచి రూ. 25,000 కోట్ల వరకు గ్యాప్ ఉంది. అది ఎట్లా వస్తుందని కూడా మీరు అడుగుతున్నారు. నేను ఇప్పుడే చెప్పాను. మేము రెవెన్యూ రిసీట్స్ అన్నీ కూడా tally చేసుకుంటాం. ఎక్స్‌పెండిచర్ అంతా tally చేసుకుంటాం. ఒకవేళ రెండింటి మధ్య గ్యాప్ ఉంటే, debt financing చేస్తాం. టోటల్‌గా ఈ సంవత్సరం ఇంత డబ్బు ఖర్చు అవుతుంది అని అంటాం. ఇది కాకుండా ఏదైనా అదనంగా ఈ సంవత్సరం ఒకవేళ రూ.100 కోట్లు ఖర్చు అయ్యే చోట రూ.5 కోట్లే ఖర్చు పెట్టవచ్చు. దానిని only token grant క్రిందే చూపించడం జరుగుతుంది. రేపు revenues expect చేస్తాం. ఏదైనా రెవెన్యూస్ రావచ్చు, లేకపోతే కేంద్రప్రభుత్వం నుంచి గ్రాంట్స్ రావచ్చు, లేకపోతే మాకు రెవెన్యూస్ అనుకోకుండా

పెరగవచ్చు లేకపోతే ఇంకొకవిధంగా మనకు రిసీట్స్ రావడానికి అవకాశం ఉంటే, వాటిని కూడా రాబోయే ఖర్చులు, మిగతా స్కీమ్‌లకే కేటాయించి ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ఇంకా ఆ మొత్తాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. బాకీలు తీర్చుకోడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా అంచనా వేయడం జరుగుతుంది. ఇక్కడ మీరు చూస్తే రూ.1,13,000 కోట్లు ఏ విధంగా చూపించారని అడుగుతున్నారు. కానీ, అలా అడిగిన సందర్భాలు ఎక్కడా ఉండవు. ఇంకోటి నేను మిమ్మల్ని అడుగుతున్నాను. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎందుకు తగ్గించారు, ఎట్లా తగ్గించారు, ఇది ఏమిటి, ఎవరైనప్పటికీ కూడా మీరు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచండి, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచండి, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించండి, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తగ్గించండి అని సర్వసాధారణంగా అందరూ అంటారు కానీ, మీరు ఎలా నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించారు అని అంటున్నారు. నేను మొదట్లోనే చెప్పా, ఇంతకు ముందు కూడా చెప్పాను. వీరి ఉద్దేశ్యం అంతా ఎట్లా ఉంది అంటే నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గడానికి వీలులేదు, అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గడానికి వీలు లేదు, అవన్నీ కూడా పెరుగుతూ ఉండాలి. ఎప్పుడైతే నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పెరిగిందో ప్లాన్‌కి డబ్బులు ఉండవు. అదేవిధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కి డబ్బులు ఉండవు. అందుచేత క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కి, ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కి డబ్బులు లేకపోతే ఈ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుంది. అదే వాళ్లకి కావలసింది. అందుచేత మేము ఒక ప్లాన్‌గా చేశాం. ఈనాడు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచుకోవడం జరిగింది. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుంటేనే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచుకోగలం. అదేవిధంగా ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌తోపాటు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచుకోగలం. అందుచేత క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే రూ. 7,000 కోట్లు ఉంటే దానిని సుమారుగా రూ.10,000 కోట్లు వరకూ పెంచాం. ఇది ఇంతకుముందు కూడా చెప్పాం. ఉన్నటువంటి దాంట్లో గత ప్రభుత్వాలు ఏవైతే financial burden పేరుతో అప్పులు తీసుకువచ్చారో వాటిని సర్దుకోవడానికి సరిపోతుంది. అవన్నీ సర్దుకోవడానికి వీలైనంతవరకు మేం ప్రయత్నిస్తూనే ఉన్నాము. పైగా మనకు రాష్ట్ర విభజన భారం అదనంగా వచ్చి పడింది.

అధ్యక్షా, ఈ విభజన వల్ల కొన్ని కష్టాలు వచ్చాయి. కొన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఇవన్నీ చూసుకున్న తరువాత మేము ఇంతవరకూ కూడా రూ.1,13,000 కోట్ల వరకే బడ్జెట్ పెట్టగలము అని, దానిమీదే realistic గా, clear cut గా మనం పెట్టడం జరిగింది. ప్రాక్టికల్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో పెట్టాం తప్ప మరొకటి కాదు. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ బాగా తగ్గించుకున్నాం. దేంట్లో తగ్గించుకున్నామంటే ఏదైతే అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ ఉందో, కొన్ని డిపార్టుమెంట్లు దీనిని భరించాల్సిన అవసరం ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గించినపుడు భరించాలి. అదేవిధంగా collection of taxes percentage తగ్గించినపుడు భరించాల్సిన అవసరం ఉంది. ఈనాడు financial crunchలో ఉన్నాం కాబట్టి తగ్గించుకోవలసిన అవసరం ఉంది అనే ఉద్దేశ్యంతోటే తగ్గించుకోమని చెప్పాం. ఆ విధంగానే

తగ్గించి non plan expenditure, revenue expenditure తగ్గించి plan expenditure and capital expenditure పెంచుకోవడం జరిగింది. దానివల్ల రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది. రంగారావు గారు మళ్లీ రూ.1,13,000 కోట్లు ఎలా పెట్టారని అడిగారు. అదేవిధంగా మళ్లీ రెండవ ప్రశ్న self contradiction మళ్లీ అభివృద్ధి ఎందుకు త్వరగా సాగడంలేదు, ఎందుకు సాగదు అని అంటారు. అభివృద్ధి త్వరగా సాగాలంటే మనకి ఉన్న unproductive expenditure ను తగ్గించుకోవాలి. అందుకనే అది తగ్గించుకుని plan expenditure, capital expenditure పెంచితే అభివృద్ధి త్వరితగతిన జరుగుతుంది. మీరు చెప్పే ప్రశ్నలోనే సమాధానం కూడా ఉంది. ఆ విధంగా అందుకనే చేశాం. Zero based budget గురించి మీరు మాట్లాడారు.

(ప్రతిపక్షసభ్యులచే సభకు అభ్యంతరం)

Let me complete, మీరు కావాలంటే తరువాత ఎన్ని ప్రశ్నలు వేసినా పర్వాలేదు. Zero based budget గురించి చెప్పారు. Zero based budget ఈనాడు కాదు, ఆనాడు 1999-2000 సంవత్సరంలో మేం Zero based budget తో ప్రారంభించడం జరిగింది. కరెక్టే మీరు చెప్పింది. 2004 సంవత్సరం వరకూ ప్రభుత్వం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ఆనాడు మేము ఉన్నప్పుడే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. మేము 1995 సంవత్సరంలో ఎప్పుడైతే అధికారంలోకి వచ్చామో అక్కడ నుంచి కూడా ఉన్న పాత అప్పులు కానీ, ఉన్నటువంటి పాత విధానాన్ని సరిదిద్దాలనే ఉద్దేశంతో ఆరోజున Zero based budget ప్రవేశపెట్టాం. ఈరోజున కూడా Zero based budget వల్లే మేము non plan expenditure తగ్గించుకోవడం జరిగింది. ఆరోజున కూడా Zero based budget వల్లే దాదాపు 20శాతం non plan expenditure తగ్గించాం. తరువాత open budget పెట్టాం. ప్రజల యొక్క సలహాలు తీసుకోవాలి అనే ఉద్దేశ్యంతో open budget పెట్టాం. పెట్టిన తరువాత కొంత streamline అయిన తరువాత, ఇంచు మించు 2002-03 సంవత్సరానికి వచ్చేసరికి ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లే పరిస్థితులు తగ్గిపోయాయి. లేకపోతే అంతకుముందు పాత పరిస్థితిని చూస్తే ఆ పాత బడ్జెట్ ప్రకారంగా చూసినట్లయితే every alternative day కు ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లవలసిన అవసరం ఉంది. ఈనాడు మాకు కూడా అదే పరిస్థితి రాబోతోంది. దీంట్లో ఎటువంటి సీక్రెట్ లేదు, అనుమానం ఏమి లేదు. ఎందుచేత అంటే ఈనాడు expenditure ఒకవైపు, Pay Revision Commission మరోవైపు. ఆరోజున కూడా 1999-2000 సంవత్సరంలో PRC వల్ల రూ.1800 కోట్ల భారం ప్రభుత్వం పైన పడింది. ఈరోజున చూస్తే సుమారుగా రూ. 5,000 కోట్లు భారం ప్రభుత్వం పైన పడుతోంది. ఎప్పుడు PRC వచ్చినప్పటికీ కూడా ప్రభుత్వోద్యోగస్తులకు న్యాయం చెయ్యాలి అనే ఉద్దేశ్యంతో భరించడానికి మేము చేస్తున్నటువంటి ప్రయత్నం వాళ్లకి సులువుగా ఉండాలి. ప్రభుత్వానికి భారమైనప్పటికీ కూడా PRC పెట్టాలి అనే ఉద్దేశ్యంతో దాదాపు రూ.5,000 కోట్లు పైచిలుకు PRC భారం పడింది. అన్నీ భారాలు పడడం వల్ల, ఖర్చు పెరగడం వల్ల భారం పడింది. ఇవన్నీ చూస్తే ways and meansకి వెడుతున్నాం. అదేవిధంగా

ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది. దీంట్లో అనుమానం ఏమి లేదు. ఉన్నటువంటి పరిస్థితిని చక్కదిద్దుకోవడానికి కొన్ని Budgetary reforms ఉన్నాయి. ఆ Budgetary reforms లో భాగంగానే ఈ Zero based budget అనేది ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా మేము ఎట్లా ఫైనాన్స్ కంట్రోల్ చేశాము అనేది కూడా మీకు చెప్పాలి. మీరు ఆరోజు పెట్టారు కానీ సఫలీకృతులవ్వలేదని మీరంటున్నారు. కానీ, ఆరోజు రెండుమూడు సంఘటనలు మేము చూశాం. ఆరోజున కేంద్ర ప్రభుత్వంతో Memorandum of Understanding చేసుకోవాల్సి వచ్చింది, ఎందుకంటే ఆనాడు Fiscal parameters అన్నీ కూడా కంట్రోల్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం మేము MOU enter అయ్యాం. కేంద్ర ప్రభుత్వంతోటి MOU enter అయినతరువాత Fixed Deposit ఎంత ఉండాలి, fiscal deficit ఎంత ఉండాలి, revenue deficit ఎంత ఉండాలి, non plan expenditure ఎలా ఉండాలి, plan expenditure ఎట్లా ఉండాలి, ఈ లోటు ఎలా ఉండాలి, debt ఎంత control లో ఉండాలి అనే విషయాలపై, వాళ్లు సలహా ఇచ్చిన మేరకు వాళ్లతోటి మేము dialogue open చేసి ఆ dialogue మేరకు మేము అంతా కూడా MOU enter అయ్యాం. MOU enter అయిన తరువాత మేము ఊరుకోలేదు. వాళ్లు Government of India కానీ, all State Governments కానీ, FRBM Act తీసుకువచ్చాయి ఆరోజున. మేము కూడా వాళ్లతోపాటు simultaneously FRBM Act తీసుకువచ్చాం. FRBM Act లో చాలా clear cut గా FD ఎంత ఉండాలి, RD ఎంత ఉండాలి, debt ఎంత ఉండాలి, guarantees percentage ఎంత ఉండాలి ఇవన్నీ కూడా దాంట్లో పొందు పరిచాం. అంచేత ఒకటి MOU enter అవడం, అదేవిధంగా FRBM Act తీసుకురావడం. అదేవిధంగా medium term fiscal policy లో చాలా categorical గా చెప్పాం. అన్ని విషయాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. అదేవిధంగా మీకు కూడా బహుశా ఈరోజు పెట్టే ఉంటారు. Fiscal policy every six months కి ఒకసారి అసెంబ్లీలో పెట్టాలి అనేది అది part of our FRBM Act లో ఉన్నటువంటి provision. దానికి అనుగుణంగానే members కి కూడా తెలియాలనే ఉద్దేశ్యంతో అది పెడుతున్నాం. అందుచేత ఇది ఈరోజు వచ్చింది కాదు, ఆరోజు నుంచి చేసిన reforms ను follow అవుతున్నాం. ఆ తరువాత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఫాలో అయ్యాయి. అదేవిధంగా ఆతరువాత మేము కూడా ఫాలో అవ్వవలసిన అవసరం ఉంది. ఈరోజు మళ్లీ కూడా FRBM Act కూడా amend చేసుకోవలసిన అవసరం ఉంది. 14th Finance Commission, FRBM Act amend చేసుకోడానికి అభ్యంతరం లేదని చెప్పారు. ఆ విషయంపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నాం. అదేవిధంగా Power tariff గురించి ఇంతకు ముందే discussions వచ్చాయి. ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు కూడా power tariff గురించి చాలా categorical గా చెప్పారు. దాంట్లో మళ్లీ నేను చెప్పవలసిన అవసరం లేదు. అదేవిధంగా VAT గురించి చెప్పారు. రూ.4 పెంచామని. పెట్రోలు మీద గానీ, డీజిల్ మీద గానీ రూ.4 పెంచాం. అధ్యక్షా, ఎప్పుడైతే International prices లో crude oil prices తగ్గిపోయాయో, ఆ తగ్గిపోయిన తరువాత మనకి చాలా నష్టం, దాదాపుగా రూ.150 కోట్ల వరకూ నష్టం కనిపిస్తోంది. అసలే నడవలేని

బండికి మళ్లీ నష్టం వస్తే ఇది heavy burden అవుతుందనే ఉద్దేశ్యంతోటి రూ.4 చెయ్యడం జరిగింది. మన పక్క రాష్ట్రం తెలంగాణా చూస్తే వాళ్లు పెట్రోలుపైన, డీజిల్ పైన రూ.2 చేశారు, మేము రూ.4 చేశాం. రూ.4 పెంచడం వల్ల, బ్యాలెన్స్ చేయడానికి ఉపయోగపడింది తప్ప, దీనిమీద వేల కోట్లు సంపాదిస్తామని కాదు. మనకి సింక్ అవుతున్న రెవెన్యూస్‌ని బ్యాలెన్స్ చేసుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడింది. కరెక్టు రూ.4 పెంచాం. అసెంబ్లీ బిల్లు కూడా పాస్ చేసింది. అందుచేత రూ.4 డీజిలు మీద, పెట్రోలు మీద పెరగడం జరిగింది. దీనితోపాటుగా ఈ వ్యాట్ రిఫామ్స్ కూడా నేషనల్ లెవిల్‌లోనే కాకుండా, జాతీయస్థాయిలో ఆరోజున 2000 సంవత్సరంలో మొట్టమొదటగా ట్యాక్స్ టాక్స్ రిఫార్మ్స్ రావాలి అనుకున్నప్పుడు ఆరోజున చంద్రబాబునాయుడుగారు 1995లో ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు మూవ్ చేశారు. ఎందుచేత అంటే యూరప్‌లో ఉన్న పద్ధతి కానీ, అమెరికాలో ఉన్న పద్ధతి కానీ ఈ వ్యాట్ ప్రవేశపెడితే మనకు రెవెన్యూస్ పెరుగుతాయనేదే ప్రధాన ఉద్దేశ్యం. రెవెన్యూస్ పెరిగితేనే అభివృద్ధి జరుగుతుంది, అభివృద్ధి జరిగితేనే సంక్షేమం కూడా ఉంటుందనే ఉద్దేశ్యంతోటి మూవ్ చేస్తే, నేషనల్ లెవెల్‌లో ఇది ఒక పెద్ద ఇష్యూ అయ్యి, ఆ నేషనల్ లెవెల్‌లో అప్పటికీ నేను కూడా ఆర్థికమంత్రిని అయిన తరువాత 2000 సంవత్సరంలో, తరువాత దీనిని మూవ్ చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

...

వ్యాట్ వల్ల మనకు రెవిన్యూస్ అబ్నార్మల్‌గా పెరిగాయి. అబ్నార్మల్‌గా పెరగడం తోటే గవర్నమెంటుకు రిలీఫ్ వచ్చింది. అందువల్ల రెవిన్యూ డెఫిసిట్ లేకుండా పోయింది. ఆ తరువాత మళ్లీ ఇప్పుడు ఇంటర్నేషనల్ లెవెల్‌లో చూస్తే ఇబ్బందులొచ్చినప్పుడు, మళ్లీ జిఎస్‌టి ఇంట్రడ్యూస్ చేయాలి. 2016 ఏప్రిల్ నుంచి జిఎస్‌టిని అమలు చేయాలని స్టేట్ ఫినాన్స్ మినిస్టర్లంతా కూర్చొని డిస్కస్ చేసి కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్‌కు కూడా చెప్పడం జరిగింది. ఆయన బిల్లు తీసుకొస్తున్నారు. అందుచేత మనకు ఎక్కడైతే రెవిన్యూ లాసెస్ వస్తుంటాయో వాటిని కాంపెన్సేట్ చేయాలని అన్ని స్టేట్స్ వాళ్లం అడిగాము. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. అందుచేత 2016 ఏప్రిల్ నుంచి జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పుడు మనకు కొంత మేలు జరిగే అవకాశముంది. రెవిన్యూస్ కూడా పెరిగే అవకాశముంది. అందుచేత మనకు రెవిన్యూ లాసెస్ గనుక వస్తే వాటిని కేంద్రం భరించడానికి కాన్‌స్టిట్యూషనల్ గ్యారంటీ కూడా ఇస్తున్నారన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా కొంతమంది గౌరవ సభ్యులు మరియు మన ప్రతిపక్షనాయకులు ఎకనమిక్ గ్రోత్ గురించి చెప్పారు. ఆయన కన్వీనియంట్‌గా 2013, 2014, 2015 సంవత్సరాలను తీసుకున్నారు. ఎస్...... 2014 -15 సంవత్సరంలో 5.9శాతం వుంది. అదేవిధంగా 2013 -14 సంవత్సరంలో 7.54 శాతం వుంది. అదేవిధంగా 2011 -12 సంవత్సరంలో 3.4 శాతం వుంది. కన్వీనియంట్‌గా తీసుకోవడం కాదు. ఫ్లక్చుయేషన్స్ కారణంగా ఒక్కో సంవత్సరంలో ఒకోరకంగా వుండొచ్చు. ఇప్పుడు అగ్రికల్చర్ బాగుంది కాబట్టి, అగ్రికల్చర్ గ్రోత్ రేటు బాగుంది. ఆ రోజున 2011-12 సంవత్సరంలో అగ్రికల్చర్ గ్రోత్ రేటు బాగోలేదు. బాగోలేదు కాబట్టి మీరు కారణమని అనడం లేదు. ఆ

రోజున క్లైమేట్ కూడా బాగోలేదు. అగ్రికల్చర్‌కు సంబంధించినంతవరకు క్లైమేట్ కూడా కారణమవుతుంది. అయితే రాను రాను ఇండస్ట్రీ అంతా సిక్ అయిపోతూ వుంటుంది. ఇండస్ట్రీ సెక్టార్ కూడా మనమనుకున్నంతగా అభివృద్ధి చెందడం లేదు. అందుచేత దీనిని అభివృద్ధి చేయాలన్న దృక్పథం వుంది. ఎందుచేతనంటే అగ్రికల్చర్ అనేది మన రాష్ట్రానికి కాని మన దేశానికి కాని ఒక ప్రధానమైనటువంటి సెక్టార్. అందువలన గౌరవ ప్రతిపక్షనాయకులకు ఆ రోజున 2011-12 సంవత్సరంలో 3.5 శాతం వుందని మనవి చేస్తున్నాను. ఆయన ఎకనమిక్ సర్వేలోని విషయాల గురించి ప్రస్తావించారు. ఎకనమిక్ సర్వేలు ఎప్పుడూ పాత సంవత్సరాలకు సంబంధించినవే ఉంటాయి. మొన్నటి వరకు ఏప్రభుత్వముందండీ? మొన్నటి వరకు మీ ప్రభుత్వమే వుంది. మీ ప్రభుత్వమంటే తల్లి కాంగ్రెస్ వుంది. ఎవరో ఒకరున్నారు కదా? అందుచేత ఎకనమిక్ సర్వేలు ప్రింటవడమంటే అసెంబ్లీ మొదలవడానికి చాలా ముందే ప్రింటవుతాయి. అందులో గత సంవత్సరం నుంచి తీసుకున్న అకౌంట్స్ ఉంటాయి. ఇప్పుడన్నీ ప్రొజెక్షన్స్ ఉంటాయి. అకౌంట్స్ అన్నీ ఫైనల్‌గా చూడాలి. ఇదంతా కూడా రికన్సిలేషన్ అయిన తరువాత చూడాలి. అంటే కాగ్ వారికి అకౌంట్స్ అన్నీ చూపించాలి. వాళ్లు అవన్నీ చూసి రికన్సిలేషన్ చేస్తారు. చాలా తప్పులున్నట్లు ఇవాళ మేం పేపర్లో చూశాం. వీటన్నింటికీ మీ తల్లి కాంగ్రెసే కారణం కాదా? అది కరెక్టే. ఎందుచేతంటే ఇవి కాగ్ ఎకౌంట్స్ ఇందులో డిస్ప్యూట్ లేదు. అందుచేత వచ్చే సంవత్సరం మా అకౌంట్స్ వస్తాయి. అప్పుడు మీరు చూడండి. మా అకౌంట్స్ ఎట్లా ఉంటాయనేది చూసి మీరు ఆలోచించవలసిన అవసరముంటుంది.

అదేవిధంగా మహిళా ఎంపవర్‌మెంట్, ఇందాకా అగ్రికల్చర్ ఎంపవర్‌మెంట్ గురించి అగ్రికల్చర్ మినిస్టర్‌గారు చెప్పారు. ఈ రెండూ కూడా మేజర్ సెక్టార్స్. మన సొసైటీలో మేజర్ సెక్షన్స్‌గా మహిళలు కాని రైతులు కాని ఉన్నారు కాబట్టి ఇందాక ప్రతిపక్ష నాయకులు చూపించినట్లుగా మేం మా మేనిఫెస్టోలో హామీ ఇచ్చాం. మా హామీని మేం ఆల్‌రెడీ అమలు చేయడం స్టార్ట్ చేశాం. కొద్ది రోజుల్లో వాటిని పూర్తిగా అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. మహిళలకు సంబంధించి ఇందాక ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. మేం త్వరలో మహిళలకు సంబంధించి ఏదైతే డెట్ రిడంప్షన్ స్కీమ్ అప్లై చేస్తున్నామో వాళ్లకు తగిన న్యాయం చేస్తామని కూడా నేను పదే పదే ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతులకు ఎలాగూ మొదలు పెట్టడం జరిగింది. డ్వాక్రా మహిళలకు కూడా చేస్తాం. ఎందుచేతంటే డ్వాక్రా గ్రూపులను పెట్టిందే మేం కదా? డ్వాక్రా గ్రూపులను వాళ్లు పెట్టలేదు. డ్వాక్రా గ్రూపులను మేం పెట్టి వాళ్లకు ఎకనమిక్ కెపాసిటీ, ఎకనమిక్ సపోర్ట్ మేం పెడితే వాళ్లందరినీ రాజకీయపరంగా తయారు చేసి వాళ్ల ఆదాయాన్ని కూడా దెబ్బతీసే విధంగా చేసింది ఈ కాంగ్రెస్ పార్టీనే అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తన పది సంవత్సరాల పాలనలో డ్వాక్రా గ్రూపులను నిర్వీర్యం చేసిన బాధ్యతను మీరు తీసుకోవాలి. అందుచేతనే ఈ

రోజు వాటిని రీవ్యాంప్ చేయవలసిన అవసరముందనే ఉద్దేశంతోనే మహిళా ఎంపవర్‌మెంట్ కార్పోరేషన్‌ను పెట్టామనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జన్మభూమి, మా ఊరు గురించి ప్రస్తావించారు. వాటికి సంబంధించి కమిటీలు వేశామన్నారు. వేశాం. దానిలో సెకండ్ థాట్ లేదు. వెనక్కు పోయేది కూడా లేదు. కాని ఈ కమిటీలో ఎమ్‌పీటీసీ ఉన్నారు, జడ్పీటీసీ ఉన్నారు, లోకల్ సర్పంచ్ ఉన్నారు. జడ్పీటీసీ,ఎమ్‌పీటీసీ,సర్పంచ్ వీళ్లకు సంబంధించిన పార్టీలను మేం చూడలేదు. ఏ పార్టీవారున్నా వేయమన్నాం. తరువాత సోషల్ వర్కర్స్‌ని వేశాం. మీరు వేసిన దానికి మేం వేసిన దానికి తేడా చూస్తే ఏ విధమైన పోలిక లేదు. మీరు వేసింది స్వార్థంతో తినేయటానికి వేసిన కమిటీలు. మేం వేసింది సేవ చేయడానికి వేసిన కమిటీలు. ఇందాక పెన్షన్ల గురించి చెప్పారు. 37లక్షల పైచిలుకు ఉన్నాయని చెప్పారు. దేరీజ్ నో ఎండ్ టు ఇట్. 43 లక్షలున్నారా, 50 లక్షలున్నారా అన్నది కాదు. ఇక్కడ గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే మేం పెన్షన్స్ ఇంతమందితోనే సరిపెడుతున్నామని, ఎండ్ అయిందని ఏనాడూ చెప్పలేదు. ఎప్పటికప్పుడు మేం స్క్రూటినీ చేస్తున్నాం, ఎప్పటికప్పుడు ఎలిజిబుల్ అప్లికేషన్స్ వస్తున్నాయి. ఎలిజిబిలిటీ అప్లికేషన్స్ అనీ కూడా మేం చూస్తున్నాం. అలా వచ్చిన తరువాత ఎప్పుడు ఎలిజిబిలిటి వస్తే అప్పుడు అందరికీ ఇస్తున్నాం. 37 లక్షల మందికే మేం పెన్షన్లిచ్చామని ఇందాక మీరు చెప్పారు. మొన్ననే ముఖ్యమంత్రి గారు ఇంకో లక్షన్నర మందికి పెన్షన్లివ్వబోతున్నామని అనౌన్స్ చేశారు. ఆయన అనౌన్స్ చేసిన విధంగా త్వరలో వాటిని ఇవ్వబోతున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అప్పుడు కూడా అది ఎండ్ కాదు. ఇంకా ఎలిజిబుల్ క్యాండిడేట్స్ వస్తే వారికి కూడా ఇస్తాం. మీరు రెండు వందల రూపాయలు పెన్షన్ కింద ఇచ్చారు. (మీరు రూ.75/ - లు పెన్షన్ కింద ఇచ్చారు కదా అని ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు.)

అవును. మేం రూ.75/- ఇచ్చాం. అందులో ఎలాంటి అనుమానం లేదు. మీరు రూ.200/- ఇచ్చారంటే దానిని మీరు ఓన్ చేసుకుంటున్నారా? గత పది సంవత్సరాల కాలంలో రూ.200/- ఇచ్చామని మీరే డప్పేసి చాటారు. మీరు ఆ ప్రభుత్వాన్ని ఓన్ చేసుకుంటున్నారన్నమాట. ఆ రోజున్న పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి గారు ఓన్ చేసుకుంటున్నారా? నేను చాలెంజ్ చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రూ.400/- చొప్పున ఇస్తే అందులో రెండు వందలు ఒకరికి, మరో రెండు వందలు ఇంకొకరికి ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఇది వాస్తవం అధ్యక్షా. తెలుగుదేశం పార్టీ సిద్ధా ంతం, ప్రభుత్వ సిద్ధా ంతం ఒక్కటే. రెవిన్యూస్ పెరిగినప్పుడు అవి పేద వారికెళ్లాలి, రైతాంగానికెళ్లాలనేది తెలుగుదేశం యొక్క కాంక్రీట్ పాలసీ. అందుచేత పెరిగిన ఆదాయం ఏదైతే ఉందో అది వాళ్లకెళ్లాలి. దానితో వాళ్ల ఎకనమిక్ కండిషన్స్ ఇంప్రూవ్ కావాలన్న ఉద్దేశంతో వ్యాట్ వల్ల రాష్ట్ర రెవిన్యూస్ పెరగడం

వల్ల గతంలో ఉన్న రూ.200/-లపెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానిదన్న విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా వికలాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.1500/-లకు పెంచిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనన్న విషయం కూడా మనవి చేస్తున్నాను. దీనిని ప్రస్తుతం పది వేల మందితో ప్రారంభించవచ్చు. వెయ్యి రూపాయల పెన్షన్లను 37 లక్షల మంది వరకు ఇవ్వవచ్చు. కాని ఇది ఒక కంటిన్యూస్ ప్రాసెస్. ఎవరైతే ఎలిజిబుల్ ఉంటారో వాళ్లందరికీ కంటిన్యూస్‌గా రూ.1000/-ల, రూ.1,500/-ల పెన్షన్స్ ఇవ్వడం జరుగుతుందని మీకు మనవి చేస్తున్నాను. మేం వేసిన కమిటి రాజకీయ కమిటీ కాదు. దానిలో విలేజ్‌కు సంబంధించిన అన్ని పార్టీల నాయకులు ఉండొచ్చు. ఆ కమిటీ వాళ్లు రియల్ ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లకిస్తారు. మీరు ఎవరికిచ్చారు? పెళ్లికాని వారికి విడో పెన్షన్లిచ్చారు. 35 ఏళ్ల వారికి వృద్ధాప్య పించన్లిచ్చారు. మీరు ఇనెలిజిబుల్ వాళ్లకు ఎలిజిబుల్ అని రాజకీయం చేసి మీరు నియమించిన కమిటీలిచ్చాయి. ఎవరైతే తిండి లేని పేదలున్నారో, అసలైన ఎలిజిబిలిటి కలిగి ఉన్నారో అలాంటి వాళ్లను మేం నియమించిన కమిటీలు సెలెక్ట్ చేసి ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. (మగవాళ్లకు కూడా విడో పెన్షన్లిచ్చారన్న వ్యాఖ్యానాలు అధికార పక్ష సభ్యుల వైపు నుంచి వినిపించాయి....)

విడో పెన్షన్లను మగవారికి కూడా ఇచ్చారట........ కాగ్ రిపోర్టు ఒకసారి చూడండి. దానిలో మెన్షన్ చేశారట.....

అధ్యక్షా, బీసీ సబ్ ప్లాన్ విషయానికొస్తే దానికి స్టాట్యుటరీ సపోర్ట్ ఉంటే బాగుంటుందని మంచి సలహా చెప్పారు. ఎందుచేతంటే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కు స్టాట్యుటరీ సపోర్ట్ ఉన్నట్లే బీసీ సబ్ ప్లాన్‌కు కూడా స్టాట్యుటరీ సపోర్ట్ ఉంటే బాగుంటుందని కొందరు సభ్యులు మంచి సలహా ఇచ్చారు. దానిని తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాం. లీగల్‌గా పర్మిట్ అయినట్లయితే దానిని తీసుకొస్తాం. భారతదేశంలో ఇప్పటి వరకూ బీసీలకు అలాంటి వెసులుబాటు ఏ గవర్నమెంటూ చేయలేదు. అందుకే మా మేనిఫెస్టోలో మీరు చూసినట్లయితే సెంట్రల్‌లో బీసీ మినిస్టర్ కావాలని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్స్ కావాలని పెట్టడమే కాకుండా బీసీ సబ్ ప్లాన్ కూడా పెట్టాం. కేంద్రంలో కూడా బీసీ సబ్ ప్లాన్ పెట్టడానికి కూడా మేం టేకప్ చేస్తాం. ఇక్కడ మొట్టమొదటగా మేం అన్ని డిపార్ట్‌మెంట్లను పూలప్ చేశాం. అలా చేసినప్పుడు ప్రత్యేకంగా బీసీల కోసం రూ.6,440 కోట్లను బీసీ సబ్ ప్లాన్ కింద కేటాయించడం జరిగిందని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

...

దీనితోనే మేం ఊరుకోలేదు. ఆర్థిక మద్దతు కూడా ఉంటుంది. దానితోబాటు జగన్మోహన్‌రెడ్డిగారు, ఇతర సభ్యులు చెప్పినట్లు బీసీలకు, చేనేతకారులకు సహాయం చేయాలని

చెప్పారు. రైతులలో బీసీలున్నారు. రైతులకు రుణమాఫీ చేశాం కాబట్టి వారిలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఉన్నారు. ఆ విధంగా బీసీలకు సంబంధించి చూస్తే రూ.4800కోట్లు వారికి రుణమాఫీ జరిగింది.

గృహనిర్మాణం గురించి  చెప్పనక్కరలేదు. గత ప్రభుత్వాల కాలంలో ఎంత దారుణం జరిగిందనే విషయాలలోకి నేను వెళ్లదలచుకోలేదు. వెళ్లితే చాలా ఇబ్బందులు వారు పడతారు. గృహనిర్మాణంలో అవకతవకలపై కేబినెట్ సబ్‌కమిటీ కూడా వర్కవుట్ చేస్తున్నది. దానిలో హౌసింగ్ ఎవరెవరికి ఇచ్చారో చాలా విస్తృతంగా పరిశీలిస్తారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు తప్పకుండా ఆ పథకం కింద ప్రభుత్వం చెల్లిస్తుంది. అనర్హులకు మంజూరు చేసిన ఇంటికి ఒక్క పైసా కూడా ఇవ్వమని చెబుతున్నాను. అదంతా పాత పథకానికి సంబంధించినది.  ఇక కొత్త పథకంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయల చొప్పున కొన్ని ఇళ్లు, లక్షన్నర రూపాయల చొప్పున కొన్ని ఇళ్లు సాధారణ కేటగిరీ కింది ఇస్తున్నాం. ఈ పథకాన్ని నాన్‌ప్లాన్‌లో చేస్తున్నాం.

హుద్‌హుద్  తుపానులో  నష్టపోయిన వారందరికీ దాదాపు పదివేల ఇళ్లు ఒక్కొక్క ఇంటిని రూ.4లక్షల చొప్పున నిర్మించడానికి కూడా నిన్ననే ముఖ్యమంత్రిగారు సమీక్షించి కేబినెట్ సబ్‌కమిటీని కూడా ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో ఇళ్లు కోల్పోయినవారికి పది వేల ఇళ్లు నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అలాగే వైద్యరంగంలో వైద్యసేవలు అందించడంకోసం అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. అంతకు ముందు కేటాయిస్తున్న శాతానికి ఒక శాతం పెంచి లక్షా 13వేల కోట్ల రూపాయలలో అయిదు శాతం ఆ రంగానికి కేటాయించడం జరిగింది. పట్టణ ప్రాంతాలలో కొంతమేరకు కార్పోరేట్ ఆసుపత్రులు ఉన్నందున వైద్యసేవలు అందుతున్నాయి. కానీ గ్రామీణ ప్రాంతాలలో సరైన వైద్యసౌకర్యం అందడంలేదు. అందుకోసం ఒకవైపు గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలను పటిష్టం చేయాలనే ఉద్దేశంతో అత్యధిక మొత్తంలో గ్రాంటు వైద్య రంగానికి కేటాయించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కేటాయింపులు ఎక్కువగా చేశాం. మొత్తం వైద్య ఆరోగ్యశాఖను స్ట్రీమ్‌లైన్ చేసి ఆ శాఖాధికారులకు స్పష్టంగా ఆదేశించడం జరిగింది.

అదే విధంగా పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. క్లస్టర్ స్కూల్స్ కరెక్ట్ కాదని ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. ప్రస్తుతం కాన్వెంట్లు ఎక్కడున్నాయి? విద్యార్థులను బస్సులలో పాఠశాలలకు తీసుకొచ్చి మరలా బస్సులలో ఇంటివద్ద వదులుతారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆంగ్లభాషను నేర్చుకోవటంతో పాటు  కల్చర్ కూడా నేర్చుకుంటున్నారు.  ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలు, క్లస్టర్ స్కూల్స్ వస్తున్నాయి, వారికి బస్సు సౌకర్యం కూడా ఉంటుంది. ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలు, పంచాయతీరాజ్, జిల్లాపరిషత్

పాఠశాలలు సరిగా పనిచేయడం లేదు. అందుచేత ఒక కాన్సెప్ట్‌తో ప్రయోగాత్మకంగా క్లస్టర్ స్కూల్స్ ప్రారంభిస్తున్నాం. ఆ పాఠశాలలు ప్రారంభించాలని బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. ఈ సంవత్సరం క్లస్టర్ పాఠశాలలు పెట్టి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి వారిని ఇంటినుంచి పాఠశాలకు తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుంది. క్లస్టర్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. వారికి రిట్రెంచ్‌మెంట్ రాదు. వారు తప్పకుండా ఉద్యోగం చేసుకొనేలా ఎటువంటి ఇబ్బంది రాకుండా వారికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఆ విధంగా పాఠశాల విద్యను, ఆరోగ్య రంగాన్ని మెరుగుపరచకపోతే మానవాభివృద్ధి సూచికలో పెరుగుదల ఉండదు. ఒకప్పుడు మానవాభివృద్ధి సూచికలో మన రాష్ట్రం 9వ స్థానంలో ఉండగా తరవాత 10వ స్థానానికి, ఆ తరవాత 15వ స్థానానికి పడిపోయాం. మనం కేరళ లాంటి రాష్ట్రంతో సమానంగా ఉండాలంటే రాష్ట్రంలో వైద్యసౌకర్యాలు మెరుగుపడాలి, పాఠశాల విద్యను మెరుగుపరచి నూరు శాతం అక్షరాస్యత సాధించాలి. వాటిపై దృష్టి కేంద్రీకరిస్తూ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

ఇక మా పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కూడా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యా లేదు. ఈ విషయంలో హోంమంత్రిగారు మాట్లాడారు. ఆ మండలాలకు ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని నిర్ణయించాం. వారికి ఆర్థికపరంగా గానీ ఇతర సమస్యలు వస్తే తప్పకుండా జిల్లా యంత్రాంగం ఆదుకుంటుంది, ప్రభుత్వం కూడా ఆదుకొంటుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌లో ఏడు మండలాలను విలీనం చేయడం జరిగింది. We take every responsibility to develop that Mandals.

ఇంతకు ముందు ఒక శాసనసభ్యుడు మాట్లాడుతూ రోడ్ల గురించి చెప్పారు. గత పది సంవత్సరాలలో ఎవరి వలన రోడ్లు పాడయ్యాయి? గత పది సంవత్సరాలుగా రోడ్లు వేయక గుంటలుపడి కార్లు తదితర వాహనాలు పాడయ్యాయి, నడుములు, చేతులు, కాళ్లు విరిగిపోయిన పరిస్థితికి తీసుకొచ్చినది తల్లి కాంగ్రెస్ ప్రభుత్వం. రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో రోడ్లు భవనాల శాఖకు, పంచాయతీరాజ్ శాఖకు ఎక్కువ నిధులు కేటాయించాం. ప్రస్తుతం పనులన్నీ ప్రారంభమయ్యాయి.

ఈ సంవత్సరం గోదావరి పుష్కరాలకు రూ.1400కోట్లు కేటాయించాం. రోజా గారూ, గత పుష్కరాల కాలంలో అప్పటి ప్రభుత్వం కేవలం రూ.60కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఇపుడు మేం గోదావరి పుష్కరాలకు రూ.1400కోట్లు కేటాయించాం. శాసనసభ్యులు సుమారు రూ.70కోట్లు ఇప్పటివరకు ఇచ్చారు. గోదావరి పుష్కరాల సందర్భంగా మన రాష్ట్రంలో గోదావరి నది ప్రవహించే ప్రాంతంలో నదికి రెండు వైపులా ఉన్న దేవాలయాల మరమ్మతులకు కూడా నిధులు కేటాయించడం జరిగింది.

ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం గురించి కూడా గౌరవసభ్యులు చెప్పారు. ఇదొక ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం. అన్ని గ్రామాలు, పట్టణాలలో ఈ పథకం పనిచేయాలనే ఉద్దేశంతో అవసరమైతే సిఎస్ఆర్ నుంచి ఖర్చు పెట్టి ఈ పథకాన్ని ప్రారంభించాం. అన్ని చోట్ల ఈ పథకం విజయవంతం అయినది. రాష్ట్రంలోని 13 జిల్లాలలోని గ్రామాలన్నింటికీ ఈ పథకం వర్తిస్తుంది కాబట్టి పూర్తిచేస్తున్నాం. గతంలో నిర్మించిన తాగునీటి పథకాలకు అవసరమైతే మరమ్మతులు నిర్వహిస్తున్నాం, కొత్త పథకాలను ఇవ్వడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం.

మున్సిపాలిటీలలో రోడ్ల విస్తరణకు నష్టపరిహారం ఇవ్వమన్నారు. కానీ కొన్ని చోట్ల మాత్రమే నష్టపరిహారం కోరతారు. ఇతర సౌకర్యాలు వారికి కల్పించగలిగితే వారు నష్టపరిహారం కోరే పరిస్థితి ఉండదు. కానీ మా ప్రభుత్వ హయాంలో వారికి ఎఫ్ఎస్ఐ ఇస్తే వారు తప్పకుండా ముందుకు వచ్చి సహకరిస్తారు. సహకరించనివారితో నెగోషియేట్ చేసి నష్టపరిహారం ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం.

గనుల గురించి, ఇసుక తవ్వకాల గురించి చెప్పారు. గత పది సంవత్సరాల చరిత్ర చూస్తే ఇసుక పూర్తిగా దళారుల చేతుల్లో ఉంది. గత పది సంవత్సరాలలో సమైక్య రాష్ట్రంలో 23 జిల్లాలలో ఏ సంవత్సరంలో చూసినా రూ.70కోట్ల నుంచి రూ.80కోట్లకు మించి రెవెన్యూ పెరగలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లో నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో ఇప్పటివరకు రూ.322కోట్ల రెవెన్యూ వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.80కోట్లు అనుకొన్నా మా ప్రభుత్వం వచ్చిన తరవాత గత అయిదు నెలల కాలంలో రూ.322కోట్ల ఆదాయం వచ్చింది. ఈవిధంగా మధ్యలో ఉన్న దళారులు ఎంత ఆదాయం తిన్నారో తెలుస్తుంది. గత ప్రభుత్వాల హయాంలో దళారులే ఈ ఆదాయం అంతా తిన్నారు. అప్పటి ఇసుకపై ఆదాయాన్ని నేతలు బొక్కారు. కాబట్టి దీనిపై ఒక విధానం పెట్టుకొన్నాం. కొత్త పాలసీ కావున కొన్ని ఇబ్బందులు ఉండి ఉండవచ్చు. కానీ చిన్న చిన్న ఇబ్బందులు, రికరింగ్స్ ఉన్నాయి. కొత్త పాలసీ అయినపుడు అవన్నీ ఉంటాయి. వాటిని సెట్‌రైట్ చేసినచో ఇసుకపై ఇంకా ఆదాయం పెరుగుతుందని మాకు ఆశ ఉంది. ఆ విధంగా ఆదాయం పెరిగితే లక్షా 13వేల కోట్ల రూపాయలే కాదు, ఇంకా పెరుగుతుంది.

ఎర్ర చందనం విషయం లోతుల్లోకి నేను వెళ్లదలచుకోలేదు. గతంలో ఎర్రచందనం నుంచి ఒక్క రూపాయి కూడా ఆదాయం వచ్చేది కాదు. ఈ సంవత్సరం ఇప్పటికే రూ.820కోట్లు ఆదాయం వచ్చింది. రేపు ఎన్ని వేల కోట్ల రూపాయలు వస్తుందో తెలియదు. అవన్నీ పరిగణనలోకి తీసుకుంటాం. ఇసుకపై గతంలో సంవత్సరానికి రూ.80కోట్లు వస్తుండగా ప్రస్తుతం 5 నెలల్లోనే రూ.400కోట్లు వచ్చింది కాబట్టి సంవత్సరానికి రూ.800కోట్లు ఆదాయం వచ్చే అవకాశముంది. ఆ విధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్రంలో మౌలిక

వసతుల కల్పనకు, సంక్షేమానికి ఉపయోగిస్తాం తప్ప గత ప్రభుత్వంలో జరిగినట్లుగా తినేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేయదు. కేంద్రం నుంచి అందాల్సిన సహాయం గురించి మేం కేంద్రంతో పోరాడుతున్నాం. కేంద్ర ప్రభుత్వంలో మేం మిత్రపక్షంగా ఉన్నాం. ఈరోజు ముఖ్యమంత్రిగారు దిల్లీ వెళుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఏ కార్యక్రమం కోసం దిల్లీకి వెళ్లినా మనకు న్యాయపరంగా రావలసిన కార్యక్రమాల గురించి అడుగుతున్నాం. తప్పకుండా వస్తాయనే నమ్మకం మాకుంది.

...

అందుచేత We are continuously and persistently pursuing the matter with the Government of India. అదేవిధంగా రెవిన్యూ రిసీట్స్ గురించి చెప్పారు. రెవిన్యూ ఖర్చు ఎక్కువయితే, రెవిన్యూ రిసీట్స్ తక్కువయితే, రెవిన్యూ డెఫిసిట్ వస్తుంది. దీని గురించి మెంబర్ చెప్పారు. కాబట్టి, చెప్పవలసిన అవసరం లేదు. పెట్రోల్....రూ.4 గురించి చెప్పడం జరిగింది.

అధ్యక్షా, అన్ని ప్రామిసెస్ కూడా మేము take up చేశాము. మీరు ఒకసారి బడ్జెట్, డిమాండ్స్, Various demands చూడండి. మీ దగ్గర లేకపోతే నా దగ్గర ఉంది. మా flag strips స్కీమ్స్ అన్నీ కూడా ఎంత పెట్టామనేది. ఒకటి రెండు మిస్ అయితే, మిస్ అవ్వవచ్చు. కానీ, పాలసీ ప్రకారంగా అన్ని కూడా ఈ సంవత్సరం ఇంచుమించు 99శాతం మొదలుపెట్టాం. అదేవిధంగా ఇవన్నీ కూడా రెండు, మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తాం. ఉదా. రైతులకు మేము రుణమాఫీ చేశాం. గత సంవత్సరం రూ.5,000కోట్లు ఇచ్చాం. ఈ సంవత్సరం రూ.4000కోట్లు పెట్టాం. అదేవిధంగా రెవిన్యూస్ పెరిగినట్లయితే, ఆ స్కీమ్ అంతా కూడా ఈ సంవత్సరానికే పూర్తి చేస్తాం. రెవిన్యూస్ రాకపోతే, రాబోయే సంవత్సరానికి వెళ్లితే వెళ్ళొచ్చు. అంచేత, మాకు ఇంత రెవిన్యూ డెఫిసిట్ రావడానికి కారణం గత ప్రభుత్వంలో చేసిన అవినీతి, అక్రమాలు అనేది కూడా గుర్తుంచుకోవలిసిన అవసరం ఉంది. సం.2011-12లో ఉన్న agricultural growth 3.21, కాగా సం.2014-15కి 5.9% ఉంది. అంటే పెరిగిందా లేదా? మీరు 2013-14 తో పోల్చారు, నేను సం.2011-12తో పోల్చాను. There is no difference. Because, these are on the books. మీ లెక్కలలో ఉంటాయి. అంచేత దీంట్లో ఏమి difference లేదు. అంచేత మీకు convenient గా మీరు చెప్పుకున్నారు. కానీ, అగ్రికల్చర్ గ్రోత్ బాగుంటేనే మన రాష్ట్రం బాగుంటుంది. మన దేశం బాగుంటుంది. అందుకనీ, అగ్రికల్చర్ డిమాండ్‌కి ప్రత్యేక బడ్జెట్ పెట్టి, అధికంగా పెంచడం జరిగింది. దాంట్లో మెకనైజేషన్ take up చేయమని చెప్పడం జరిగింది. దానికి కూడా స్పెషల్‌గా అగ్రికల్చర్ గ్రోత్ రేటు ఎప్పుడూ fluctuations ఉంటుంది. ఈ fluctuation లేకుండా stable గా ఉండాలి. Stable గా ఉండాలంటే Horticulture కూడా substitute గా పని చేయాలి. అంచేత అగ్రికల్చర్ గానీ, ప్రైమరీ సెక్టార్ గానీ,సెకండరీ సెక్టార్ గానీ, ట్రెజరీ సెక్టారు గానీ ఇవ్వనీ ఒక 40 సబ్ సెక్టార్స్ కూడా ఒక గ్రోత్ ఇంజన్స్‌గా చేపట్టడం జరిగింది. ఆ గ్రోత్ ఇంజన్ మీద శ్రద్ధ పెడతాం. ఆగ్రోత్ ఇంజన్స్‌ని మనం కాపాడుకుంటే, ఈ రోజు, సం.2014-15 కు ఉన్న గ్రోత్ రేటు ఏదైతే ఉందో,

ఇది డబల్ డిజిట్‌కి వెళుతుంది. డబల్ డిజిట్‌కి రావడానికి మా ప్రభుత్వం పూర్తిగా పనిచేస్తోందని మీకందరికి ఈ సందర్భంగా తెలియచేస్తూ, ఒకసారి సభ్యులందరికి డౌట్స్ క్లియర్ అయినట్టుగా భావిస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారు సిగరెట్స్ గురించి చెప్పారు. ఆయన నా చాంబర్‌లో కూడా మాట్లాడారు. సిగరెట్ల మీద ధర పెంచమని చెప్పారు. ఢిల్లీ నుంచి ఒక సోషల్ ఆర్గనైజేషన్ నా దగ్గరకు వచ్చి, మీరు ధరలు పెంచితే, మీకు వినియోగం తగ్గుతుంది, రెవిన్యూ పెరుగుతుందని ఆవిడ చెప్పారు. ఒక ఛార్ట్ కూడా ఇచ్చారు. కానీ, నేను పరీక్షించి చూశాను. రాజస్థాన్ 65శాతం ఉంది. 40 శాతం, 50 శాతం, 60 శాతం ఉన్న రాష్ట్రాలున్నాయి. మన రాష్ట్రంలో 20 శాతం ఉంది. అంటే కొన్ని రాష్ట్రాలలో ఈ రేటు పెంచగానే రెవిన్యూ తగ్గింది. రెవిన్యూకూ, ధరకూ లింక్ పెట్టం గానీ, ఇందులో examine చేయవలసిన అవసరం ఉంది. విష్ణుకుమార్ రాజు గారు చెప్పారంటే, దానిలో importance ఉంది. మరి దీంట్లో ఉన్న వాళ్లు ఎంతమంది సిగరేట్ త్రాగుతారో నాకు తెలియదు గానీ, ఎంతమంది మీద భారం పడుతుందో తెలియదు గానీ, but examine చేస్తున్నాము. ఆవిడ ఇచ్చిన రిపోర్టు ప్రకారం చూస్తే, ఈ యొక్క tax గానీ పెంచితే, రెవిన్యూ పడిపోతుందని స్పష్టంగా రాజస్థాన్‌లో కనిపించింది, అదేవిధంగా జమ్మూకాశ్మీర్‌లో కనిపించింది. దానిని కూడా గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి దానిని తప్పకుండా పరిశీలిస్తాము.

అధ్యక్షా, అదేవిధంగా ఎం.ఎస్.పి. గురించి. నేను మంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు కోన రఘుపతి గారు కూడా ఎం.ఎస్.పి. గురించి raise చేశారు. వ్యవసాయ రంగం allocations గురించి ఆయన చెప్పారు. నేను ప్రోక్యూర్‌మెంట్ గురించి కూడా చెప్పడం జరిగింది. రానున్న సంవత్సరంలో కూడా స్టేట్ గవర్నమెంట్ చేసుకొనే పరిస్థితి ఉంది. ఎందుచేతంటే, ప్రొక్యూర్‌మెంట్ పాలసీని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తీసివేశారు. ఈ సంవత్సరం 75 %, 35%. రానున్న సంవత్సరం నుండి 100 శాతం స్టేట్ గవర్నమెంట్‌కి వదిలివేస్తారు. దానికి ప్రత్యామ్నాయంగా చత్తీస్‌గడ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఉన్న సిస్టమ్స్‌ను work out చేశాము. ఆ ప్రకారంగానే ఈ సంవత్సరం చేయగలిగాము. అంచేత ఏవిధంగా రైతులకు ఇబ్బంది లేకుండా పాలసీ తీసుకుంటాము. MSP కూడా Mark-fed కి రూ.60కోట్లుగానీ, రూ.70కోట్లు గానీ allotment ఇచ్చాము. ఎప్పుడూ రైతుకి కష్టం వచ్చినా Mark-fedనే market intervention క్రింద ఉపయోగించి 60కోట్లు వరకు తాత్కాలికంగా పెట్టడం జరిగింది. రేపు ఎంత ఖర్చున అయినా కూడా ఏ పంట పండించే రైతుకి రేటు దగ్గర ఇబ్బంది వచ్చినప్పుడు ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. FCI కొన్నా, కొనకపోయినా సివిల్ సప్లైయిస్ ద్వారా కొంటామని మరొక్కసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ( అధికారపక్ష సభ్యులు చప్పట్లు చరిచారు.)

గౌరవ సభ్యులు ఇచ్చిన ప్రశ్నలకి బహుశా సంతృప్తికరంగా సమాధానం చెప్పాను అని అనుకుంటాను. జగన్మోహన రెడ్డిగారు నవ్వుతున్నారంటే, ఆయన సంతృప్తి చెందినట్లు. (సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్ : ఫైనాన్స్ మినిస్టర్ గారూ, ఎం.ఎస్.పి. విషయంలో Mark-fed ఫండ్ కన్నా, market intervention ఫండ్ అయితే బాగుంటుందేమో ఆలోచించండి.

MR.SPEAKER: Sir, I want to clarify. Market Intervention ఎప్పుడు చేయాలన్నా, మార్క్‌ఫెడ్‌కి డైరక్షన్స్ ఇస్తున్నాం. లేకపోతే పౌర సరఫరాల శాఖకి ఆదేశాలు ఇస్తున్నాం. అంచేత ఇప్పుడు తాత్కాలికంగా పౌర సరఫరాల శాఖ వాళ్లు చేశారు. FCI పాలసీ దగ్గర సమస్య వచ్చింది కాబట్టి. రేపు భవిష్యత్తులో కూడా కూరగాయల విషయంలోగానీ, ప్యాడీ విషయంలో గానీ Mark-fed ను చేయమని చెప్తాను. ఏదైనా ఒక ఆర్గనైజేషన్ ఉండాలి. అది FCI గానీ, ఇంకొక ఆర్గనైజేషన్ గానీ, ఏదైనప్పటికి రైతుకు నష్టం కలిగించకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ః రంగారావు గారూ.

(వైఎస్ జగన్మోహనరెడ్డి గారుమైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, ఇంతకు ముందు మంత్రిగారు సుజయ్ కృష్ణా రంగారావు గారికి సమాధానం చెబుతూ అన్నారు. సుజయ రంగారావు గారు అడిగింది ప్లాన్, నాన్ ప్లాన్, బడ్జెట్ ఎందుకు మీరు ఎక్కువ చేసి చూపిస్తున్నారు. అసలు బడ్జెట్ అంటే ఏంటి? It is noting but, total expenditure. ప్లాన్, నాన్ ప్లాన్. ఈ రెండు expenditure కలిపితే, దానిని audit చేస్తే వచ్చే దానిని బడ్జెట్. అటువంటి బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ ఏదైతే, మనం మాట్లాడుతూ ఉన్నామో, మీ Core Dash Board లో ఉన్న, మీ అంకెల ప్రకారం, చంద్రబాబునాయుడు గారి C.M. Office Real Time Expenditure Dash Board... మీ దగ్గరి నుండి వస్తున్న కోర్ డాష్ బోర్డు వివరాల ప్రకారం, మీకు 11 నెలల, 27 రోజులకు సంబంధించిన బడ్జెట్ పూర్తిగా ఉంది. అంటే పదకొండు నెలలా, ఇరవై ఏడు రోజులకు సంబంధించిన టోటల్ ఎక్స్‌పెండిచర్.. అంటే ప్లాన్ గానీ, నాన్ ప్లాన్ గానీ, అంతా ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించిన డాటా, పూర్తిగా మనకు అందుబాటులో ఉంది. మనకు పూర్తిగా ఇంత అందుబాటులో ఉన్నప్పుడు, మనకు, ఎట్లా తిరిగినా కూడా... మీ టోటల్ ఎక్స్‌పెండిచర్... 2014-15కు సంబంధించి, ఎట్టిపరిస్థితుల్లోనూ 85, 90 వేల కోట్లరూపాయలకు మించి ఉండే అవకాశమే కనపడని పరిస్థితి కనిపిస్తుంటే, మీరు రివైజ్డ్ ఎస్టిమేట్స్.. .. బడ్జెట్ ఎస్టిమేట్స్ కాదు అధ్యక్షా, నేను చెప్పేది... రివైజ్డ్ ఎస్టిమేట్స్... అది కూడా పదకొండు నెలలా ఇరవై ఏడు రోజులు

అయిపోయిన తరువాత, రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇక్కడ చూపిస్తున్నారు. కాకపోతే, టోటల్ ఎక్స్‌పెండిచర్ ఫర్ ది ఇయర్ 2014-15, One Lakh Twelve Thousand Crores .. ఎక్కడ? 85, 90 వేల కోట్లు, ఎక్కడ? లక్షా పన్నెండు వేల కోట్ల రూపాయలు. అంటే, ఈమాదిరిగా మనం టోటల్ బడ్జెట్‌ను బూస్ట్‌అప్ చేస్తున్నాం. టోటల్‌గా బడ్జెట్‌ను ఫర్జింగ్ చేస్తున్నాం, టోటల్‌గా మనసులో ఏదో పెట్టుకొని, ఏదో చేసే కార్యక్రమాలు ఎక్కువగా చేస్తున్నాం. అదేవిధంగా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ అన్నారు, జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టాం కాబట్టి, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను ఈ సంవత్సరం మేము తగ్గించాం, జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టాం, కాబట్టే ఇది జరిగింది అని చెప్పుకొచ్చారు. అధ్యక్షా, ఎక్కడైనా కూడా నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అనేది, డీల్స్ విత్... శాలరీస్, ఉద్యోగస్తుల జీతాలు, ఉద్యోగస్తుల పెన్షన్లు, మనం కట్టవలసిన వడ్డీలు, మనం తప్పనిసరిగా ప్రొవైడ్ చేయవలసిన గ్రాంట్స్... ఇటువంటివి నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ డీల్ చేస్తుంది. ఇటువంటి నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అనేది, గత చరిత్రలో ఎక్కడైనా, మీరు చూసుకోండి, ఇంక్లూడింగ్, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన జీరో బేస్డ్ బడ్జెట్ గురించి కూడా నేను చెప్తాను, ఏరోజు చూసుకున్నా కూడా, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎట్టిపరిస్థితుల్లోనూ తగ్గే అవకాశమే లేదు. ఒక్క ఈ సంవత్సరం తప్ప.

...

ఒక్క ఈ సంవత్సరం తప్ప, గతంలో జీరో బేస్డ్ బడ్జెట్‌ను యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టక ముందు అశోక్ గజపతి రాజు గారు ఫైనాన్స్ మినిష్టర్‌గా ఉన్నప్పుడు during the financial year 1999-2000 అప్పట్లో we have programmed an expenditure of Rs.19,189 crore under non plan. అదే రకంగా ఆ తర్వాత 2000-2001లో యనమల రామకృష్ణుడు గారు ఫైనాన్స్ మినిష్టర్ అయిన తర్వాత జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అప్పుడు యనమల రామకృష్ణుడు గారు జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు అప్పుడు 2000-01 ఆ సంవత్సరానికి సంబంధించి we have programmed for an expenditure of Rs.24,438 crore under non plan. అంటే ఆ సంవత్సరం కూడా గత సంవత్సరం కన్నా రూ.5 వేల కోట్లు నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరిగిన డాక్యుమెంట్స్ ఇవి. (గౌరవ సభాపతి గారికి ఆ సంబంధిత డాక్యుమెంట్లను చూపిస్తూ) ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఎందుకు ఈ మాదిరిగాబూస్టప్ చేసి చూస్తున్నారు, ఎందుకు ఈ మాదిరిగా చేస్తున్నారంటే దానికి కారణాలను ఇంతకు ముందే చెప్పాను. 13th Finance Commissionలో ఒక చిన్న నోటు ఉంది. ఎందుకు ఇలా చేస్తున్నారని మేము ఆ నోట్‌ను పరిశీలించినప్పుడు, దాని ప్రకారం a sum of total State's resources, i.e. tax and non tax plus Central devolution of direct taxes i.e. 32% ఇంతకు ముందు 13th Finance Commission ప్రకారం 32 percent మనకు వచ్చేది ఆ రెండు, దాంట్లో మన స్టేట్ బాగానికి రావాల్సిన ఆ 32 పర్సెంట్ మనకు రావాల్సింది మనకు వస్తుంది. ఆ రెండు కలిపితే అంటే direct devolution from Central Government to our own State's resources, i.e. tax and non tax put together, ఈ రెండింటినీ కలిపితే కూడా నాన్‌ప్లాన్ రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌తో దానిని కంపేర్ చేసినప్పుడు వాటికి వీటికి

మధ్య గ్యాప్ ఏమైనా ఉంటే అది సెంట్రల్ గవర్నమెంట్ నుండి గ్రాంటు రూపంలో తీసుకువచ్చే అవకాశం మనకు ఉందని దాంట్లో ఉందని, దానిని పొందడం కోసం ఈ మాదిరిగా forging చేసి పెంచుకుంటూ పోయే కార్యక్రమం జరుగుతోంది.

ఇక్కడ ఒకటే ఒక్కటి చెబుతున్నాను. ఇవాళ మనం కంప్యూటర్ యుగంలో ఉన్నాము. ఏమి జరుగుతుందనేది అందరికీ తెలుసు. సిఎం గారి కార్యాలయంలోనే కోర్ డాష్ కోడ్ అని కొట్టినట్లయితే ఎక్స్‌పెండిచర్ ఎంత అవుతుందనేది బయటకు వచ్చే కార్యక్రమం ఉంది. మనకన్నా చదువుకున్న వాళ్లు, మనకన్నా ఎక్స్‌పీరియన్స్ ఉన్న వాళ్లు ఢిల్లీలో చాలా మంది ఉన్నారు. అటువంటప్పుడు వాళ్ల దగ్గరకు మన డాక్యుమెంట్లు పోతే వాళ్లు మన రాష్ట్రం గురించి ఏమనుకుంటారు? మన రాష్ట్ర ప్రజల గురించి ఏమనుకుంటారు. Ends do not justify means. ఎప్పుడైనా మనం చేసేది righteous గా చేయాలి, కరెక్ట్‌గా చేయాలి. ఎందుకంటే భావితరాలు మనల్ని చూస్తున్నాయి. భావితరాలు మనల్ని చూస్తున్నప్పుడు మనం కరెక్ట్ మెసేజ్‌ని పంపించాలి. We should never give an impression to the next generation that మోసం చేయొచ్చు, అబద్ధాలు చెప్పొచ్చు, వెన్నుపోట్లు పొడవొచ్చు, it is acceptable అని చేప్పే కార్యక్రమాలను లీడర్లుగా ఉండి మనం ఎప్పుడూ చేయకూడదు. మనం గట్టిగా కొట్లాడదాం, గట్టిగా పోరాడదాం, మీతోబాటు కావాలంటే మేము కూడా వస్తాము, గట్టిగా మనకు కావాల్సినది అడుగుదాం. అంతేగానీ ఇలా రాష్ట్ర పరువును తీసుకొచ్చి బజార్లో పెట్టడం సరైన పద్ధతి కాదని నేను చెబుతున్నాను.

అదేవిధంగా గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, డ్వాక్రా గురించి, డ్వాక్రాకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే విపరీతమైన గ్రోత్ కనిపించిందని చెబుతున్నారు. ఇది రూరల్ ఏరియాస్‌కి సంబంధించిన డేటా (సంబంధిత ప్రతులను గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) సెర్ప్‌లో ఉన్న డేటా ఇది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఆ రోజుల్లో 1,26,717 రూరల్ గ్రూప్స్ ఉంటే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖరరెడ్డి గారి హయాంలో, గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 14 పర్సెంటు, 12 పర్సెంటు వడ్డీని బ్యాంకులు వసూలు చేసేవి, దానిని ఆ దివంగత నేత వచ్చిన తర్వాత దానిని పావలా వడ్డీకి తీసుకొచ్చిన కారణం వల్ల 2,86,780 గ్రూపులకు పెరిగింది. మళ్లీ ఇవాళ మన కర్మ ఏమంటే మళ్లీ ఇవాళ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చారు మళ్లీ ఇవాళ డ్వాక్రా అక్కచెల్లెమ్మలు 14 పర్సెంటు, 18 పర్సెంటు వడ్డీలను కడుతున్నారు. గతం మళ్లీ పునరావృతమవుతోంది.

అదే విధంగా గౌరవ మంత్రులు మాట్లాడుతూ, హౌసింగ్ గురించి మాట్లాడారు. ఇవాళ నేను ఒకటే చెబుతున్నాను. 5,60,000 ఇళ్లు ఇవాళ రాష్ట్రంలో వివిధ దశల్లో కన్‌స్ట్రక్షన్ చేస్తూ ఆగిపోయి ఉన్నాయి. కొన్ని బేస్‌మెంట్ లెవల్‌కి వచ్చాయి, కొన్ని లింటల్ లెవల్‌కి వచ్చాయి, కొన్ని

రూఫ్ లెవల్‌కి వచ్చి ఆగిపోయాయి. ఇటువంటివి మన రాష్ట్రంలో 5,60,000 ఇళ్లు ఉన్నాయి. ఆ ఇళ్లకు సంబంధించిన బిల్లులను పూర్తిగా ఆపేయండని ఒక జీఓ కూడా పాస్ అయ్యింది. ఇవాళ నేను ఎందుకు ఈ మాటను చెబుతున్నానంటే, గతంలో ఇదే సభలో మీరు కూడా ఉన్నారు, మంత్రి గారు మాట్లాడుతూ, మేము ఒక శాంప్లింగ్ చేశాము, ఆ శాంపుల్ సైజ్ చిన్నది గానీ ఆ శాంప్లింగ్ చేశాము. ఆ శాంపుల్ చేసినప్పుడు మాకు 96 పర్సెంటు కరెక్ట్‌గా ఉన్నాయని తేలింది, కేవలం 4 పర్సెంట్ మాత్రమే అవకతవకలు ఉన్నాయని తేలిందని, మీ సమక్షంలోనే హౌసింగ్ మంత్రి గారు ఇదే సభలో ఇక్కడే ఒప్పుకోవడం జరిగింది. శాంపుల్ సైజ్ చిన్నది కావొచ్చు నేను దాని గురించి మాట్లాడటం లేదు. నేను ఇవాళ చెప్పేది ఒక్కటే 5,60,000 ఇళ్లు వివిధ దశల్లో ఆగిపోయి ఉన్న పరిస్థితిని ఒక్కసారి ఆలోచన చేయండి. వాళ్లకు కనీసం రూ.50 వేల చొప్పున ప్రతి ఇంటికీ ఇచ్చినా రూ.2,800 కోట్లను ఇవ్వవలసిన అవసరం ఉంది. కానీ బడ్జెట్లో మనం కేటాయించిది ఎంత? హౌసింగ్‌లో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద కేవలం రూ.650 కోట్లను మాత్రమే కేటాయించారు. 2014-15వ సంవత్సరంలో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ.550 కోట్లను కేటాయించినప్పటికీ ఒక్క కొత్త ఇంటిని కూడా కట్టించలేదు. మరి అటువంటిది ఇవాళ్ల ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద కేవలం రూ.650 కోట్లను మాత్రమే మీకు కేటాయింపులు చేస్తే దాని అర్థం ఒక్క కొత్త ఇల్లు కూడా రాబోదు అని చెప్పకనే చెప్పినట్లు కాదా అని అడుగుతున్నాను.

అదే విధంగా గౌరవ మంత్రి గారు పెన్షన్ల గురించి మాట్లాడుతూ, గతంలో రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం రూ.400 పెన్షన్ ఇచ్చేది, రాజశేఖరరెడ్డి గారు దానిని రూ.200 చేశారని అన్నారు. ఇక్కడ నేను ఒక్కటే చెప్పదల్చుకున్నాను కేంద్ర ప్రభుత్వం below poverty line అన్న దానికి ఎలాంటి డెఫినిషన్‌ని ఇస్తుంది? ఒక పేదవాడికి రోజుకు రూ.27 మించి ఆదాయం వచ్చినట్లయితే ఆ పేదవాడు పేదవాడు కాదట, అది కేంద్ర ప్రభుత్వం యొక్క గైడ్‌లైన్స్. అదే రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గైడ్‌లైన్స్‌ను పూర్తిగా మార్చివేసి ఏమి చేశాడంటే, గ్రామాల్లో నెలకు రూ.5000/- అంటే సంవత్సరానికి రూ.60 వేలు ఆదాయం వచ్చినా కూడా, ఆ పేదవాడు పేదవాడే అని ఆ దివంగతనేత ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలి, ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలి, ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డ్ ఇవ్వాలని గైడ్‌లైన్స్‌ను మార్చిన ఘనత దివంగతనేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారిది. ఇలా కేంద్ర ప్రభుత్వం చాలీచాలని విధంగా ఆ రూ.400 ఇచ్చినా ఎంత మందికి ఇచ్చారు? 10 శాతం మందికి కూడా సరిపోని పరిస్థితి. కానీ ఆ దివంగతనేత అధికారంలోకి వచ్చిన తర్వాత, అంతకుముందు చంద్రబాబు నాయుడు గారు తొమ్మిదేళ్లు పరిపాలన తర్వాత 2003-04లో అంతవరకు 17 లక్షల పెన్షన్లు ఉంటే ఆ దివంగతనేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెన్షన్లను 78 లక్షలకు తీసుకుపోయాడు. అదే విధంగా గౌరవ మంత్రి గారు పుష్కరాల మీద మాట్లాడుతూ, రూ.1400 కోట్లను బడ్జెట్లో కేటాయింపులు చేశామని చెబుతున్నారు. నిజంగా నాకు అర్థం కాలేదు. ఎందుకంటే ఇదే సభలోనే చంద్రబాబు నాయుడు గారు మొన్ననే పుష్కరాలకు మేము రూ.200 కోట్లను కేటాయించామని ఆయన

మీ సమక్షంలోనే చెప్పారు. ఇవాళ్లేమో మంత్రి గారు రూ.1400 కోట్లను మేము కేటాయింపులు చేశామని చెబుతున్నారు. ఇది నిజంగా మాకేమి అర్థం కావడం లేదు. ఇది కుడా హుదూద్ లెక్కల మాదిరిగా ఉందా, బడ్జెట్ లెక్కల మాదిరిగా ఉందో మాకైతే అర్థం కావడం లేదు.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా పుష్కరాలకు రూ.1400 కోట్లను బడ్జెట్లో అలకేట్ చేశామని నేను చెప్పలేదు. అనవసరంగా మళ్లీ సత్యదూరమైన మాట అది.

(అంతరాయం)

Let me repeat. రూ.1400 కోట్లను బడ్జెట్లో కేటాయించామని నేను చెప్పలేదు. ఇప్పటికీ రూ.1400 కోట్లకు శాంక్షన్స్ ఇచ్చాము, ఆ వర్కులన్నీ టేకప్ చేస్తున్నాము, అన్ని పనులను మొదలు పెడుతున్నామని చెబుతున్నాము. అందుచేత వేరియస్ డిపార్ట్‌మెంట్స్‌కి మేము శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. దానిని వక్రీకరించి రూ.1400 కోట్లు బడ్జెట్లో ఎక్కడ ఉంది అంటే బడ్జెట్లో పెట్టింది రూ.200 కోట్లు మాత్రమే. మరి మేము శాంక్షన్ ఇచ్చింది రూ.1400 కోట్లు. రూ.1400 కోట్లకు వర్కులు జరుగుతున్నాయి. వర్కులను మొదలు పెట్టాము.

అట్లాగే కేంద్ర ప్రభుత్వం రూ.400 పెన్షన్ ఇచ్చిందని వారు ఒప్పుకున్నారు. వీళ్ల నాన్న గారు రూ.200 చేసి పెన్షన్ ఇచ్చినట్లు కూడా ఒప్పుకున్నారు. కాకపోతే పావర్టీ రేటును కొంచెం, ఆ గ్యాప్‌ని పెంచామంటున్నారు. పెంచారు బాగానే ఉంది, మరి మీ నాన్న గారికి పేదరికం మీద అంత చిత్తశుద్ధి ఉంటే ఆ రోజు అదనంగా రూ.400 పెన్షన్‌ను ఎందుకు ఇవ్వలేదు? ఆ రోజున అంత మందికి కూడా రూ.400 ఇచ్చి ఉంటే బాగుండేది కదా! రెండోది, మొట్టమొదట పెన్షన్ స్కీమ్‌ను మొదలు పెట్టింది ఎన్‌టి రామారావు గారు. అది కూడా కడప జిల్లాలోనే మొదలు పెట్టారు. 1987వ సంవత్సరంలో ఆ రోజున పెన్షన్ రూ.35 ఉంది. అప్పటి వరకు మన రాష్ట్రంలో పేదవాళ్లకు పెన్షన్ అనేది లేదు. వేరే పథకాలు ఉండేవి కానీ పేదవాళ్లకు పెన్షన్లు అనేది అప్పటి వరకు లేవు. ఆ రోజున వ్యాన్ మీద ఎన్‌టి రామారావు గారు వెళుతూ, చెప్పులు లేకుండా నడుచుకుంటూ వెళుతున్న పేదవాళ్లను చూసి చలించిపోయి, ఆ తర్వాత మీటింగుకు వెళ్లేటప్పటికీ రూ.35 పెన్షన్ పేదవాళ్లకు ఇస్తామని ప్రకటించిన భారతదేశంలో మొట్టమొదటి నాయకుడు ఎన్‌టి రామారావు గారు. అవునా కాదా మీరు చెప్పండి. తర్వాత చంద్రబాబు నాయుడు గారి టైమ్‌లో 1990 ప్రాంతంలో రూ.70 అయ్యింది. అదే విధంగా 2004లో మీ నాన్నగారు వచ్చిన తర్వాత దానిని రూ.200 చేశారు. రూ.200 చేసింది కూడా రూ.400 కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానిని తీసుకొచ్చి అదేదో చాలా తక్కువ ఇచ్చారు అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు.

...

మీ నాన్న గారు అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరంలో పెన్షన్ మొత్తాన్ని రూ.200/- లకు పెంచడం జరిగింది. ఆ రెండు వందల రూపాయల పెన్షన్ మొత్తాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి నాలుగు వందల రూపాయలు తీసుకునివచ్చి, అది కూడా చాలా తక్కువగా పెన్షన్ మొత్తాన్ని ఇస్తున్నారనట్టుగా ప్రచారం చేస్తున్నారు. అందుచేత పెన్షన్ మొత్తం ఎంత ఇచ్చినప్పటికి కూడా మీ నాన్న గారు మిగతా బ్యాలెన్స్ మొత్తాన్ని పేద వర్గాల కిచ్చే పెన్షన్ క్రింద ఎందుకు ఆనాడు ఇవ్వలేకపోయారు? ఆనాడు ఇవ్వడానికి ఇష్టపడలేదు. అందుచేత కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మొత్తాన్ని పెన్షన్స్ క్రింద పేదవర్గాలకు పంపిణీ చేయడానికి మాత్రమే మీ నాన్న గారు ఇష్టపడ్డారు.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి మినిస్టర్ గారు......

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురపల్లి): అధ్యక్షా, నేను రెండు క్లారిఫికేషన్స్ చేయాల్సి ఉంది. అందులో మొదటిది గౌరవ ప్రతిపక్షనాయకులు నిన్న సభలో ఒక అంశాన్ని ప్రస్తావించారు. 35,85,832 మందికి మాత్రమే పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ జరిగిందనే విషయాన్ని గౌరవ ప్రతిపక్షనాయకులు నిన్న సభలో చెప్పడం జరిగింది. అది సి.ఎం. కోర్ డాష్ బోర్డ్ అని చెప్పారు. కానీ, అది వాస్తవం కాదు.

అధ్యక్షా, ఈ సి.ఎం.కోర్ డాష్ బోర్డ్‌లో చాలా క్లియర్‌గా ఉంది. 40,88,580 మందికిగాను రూ.481.00 కోట్లు పెన్షన్ రిలీజెస్ క్రింద ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగింది. అయితే, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ మాత్రం గౌరవ ప్రతిపక్షనాయకుడు చెప్పిన ఫిగరే. ప్రతి నెల పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతోంది. ఆ సమయంలో ఎవరైనా కొంత మంది స్థానికంగా ఉండకపోయినట్లైతే, లబ్ధిదారుడు ఎక్కడికైనా చుట్టాల ఇళ్లకో, పిల్లల దగ్గరకో వెళ్లి ఉంటే, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ చేసే సమయంలో అందుబాటులో లబ్ధిదారుడు ఉండకపోవడం వల్ల ఆ పెన్షన్ సొమ్ము డిస్ట్రిబ్యూషన్ జరగకపోవడం వల్లే ఆ విధమైన గ్యాప్ వచ్చింది. ఆ సొమ్మును మళ్లీ ఏమి ప్రభుత్వం వెనక్కు తీసుకోదు. అక్కడే ఆ సొమ్ము మూలధనం క్రింద ఉండి, ఎప్పుడైనా రెండు, మూడు నెలల అనంతరం మళ్లీ లబ్ధిదారుడు వచ్చి మేం తిరిగి స్వస్థలానికి చేరుకున్నాం, మాకు పెన్షన్ మొత్తం కావాలని కోరినప్పుడు, అధికారులను కలిసిన వెంటనే రోల్ బ్యాక్ చేసి, బకాయిపడ్డ రెండు, మూడు నెలల పెన్షన్ సొమ్మును లబ్ధిదారుడికి అందించడం జరుగుతోంది. ఈ విషయాన్ని గమనించివల్సిందిగా గౌరవ ప్రతిపక్షనాయకుడిని తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా హౌసింగ్‌కు సంబంధించిన అంశం కూడా గౌరవ ప్రతిపక్షనాయకుడు ప్రస్తావించారు. ఏదో 4% వ్యత్యాసం వచ్చినట్టుగా గౌరవ ప్రతిపక్షనాయకుడు ప్రస్తావించారు. రాష్ట్రంలో జియో ట్యాకింగ్ మొదలుపెట్టి ఐదు మాసాలైంది.

28 లక్షల 20 వేల గృహాలకు జియో ట్యాకింగ్ పూర్తి చేశాం. అందునిమిత్తం రెండు, మూడు రోజుల క్రితమే ఒక సర్వే నిర్వహించాం. ఆ 28 లక్షల 20 వేల గృహాల్లో 12 లక్షల ఇండ్లు కనిపించడం లేదు. లబ్ధిదారులెవరో తెలియడం లేదు. గృహాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు, అసలు బిల్లు పేమెంట్ ఎవరికి చేశారో కూడా తెలియడం లేదు. ఈ విధంగా 41% doubtful irregularities irregular cases అనే సమాచారం ప్రభుత్వానికి అందింది. కేవలం ఒక జియో ట్యాకింగ్ పైనే ఆధారపడకుండా ఈరోజున ప్రభుత్వం మీ ద్వారా ఒక హౌస్ కమిటీని హౌసింగ్‌కు సంబంధించిన అవకతవకలపైన విచారణ నిమిత్తం ఏర్పాటు చేయడం జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వం కూడా ప్రతి గ్రామంలో ఏవైతే జన్మభూమి కమిటీ, మా ఊరు కమిటీ అనే గ్రామ కమిటీలేవైతే ఉన్నాయో ఆ కమిటీ ఆధ్వర్యంలో మండలాధికారుల సమక్షంలో ఇంటింటికి వెళ్లి ఎన్ని గృహాలు ప్రభుత్వపరంగా మంజూరైనాయని గానీ, ఎన్ని గృహాల నిర్మాణ పనులు పూర్తయినాయని గానీ, ఎన్ని గృహాలు కనిపించకుండాపోయాయని గానీ, ఎన్ని గృహాలు బినామీ పేరున ఉన్నాయని గానీ, మొత్తం ఎంత మంది బినామీలున్నారనే విషయమ్మై ఈనాడు ప్రభుత్వ పరంగా వేసే హౌస్ కమిటీ సర్వే చేయడం జరుగుతుంది.

గౌరవ ప్రతిపక్షనాయకుడు ప్రస్తావించిన రెండవ అంశానికి సంబంధించిన వివరణ నేను ఇవ్వదలిచాను. 4,23,000 houses are in progress. బిల్ పేమెంట్ జరగడంలేదనే విషయాన్ని వారు ప్రస్తావించారు. కానీ, బిల్లు పేమెంట్ ఆపడమనేది ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన కాలంలో జరగలేదు. గత ప్రభుత్వ హయాంలోనే, మార్చి మాసంలోనే ఎన్నికలకు ముందే గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్లుల పైన పేమెంట్ జరగలేదు. బిల్ పేమెంట్‌కు సంబంధించిన కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను నిలిపివేయడం జరిగింది. ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారులందరిని ఆదేశించడం జరిగింది. ఏవైతే 4,23,000 గృహాలున్నాయో, అన్నింటిని కూడా గ్రామ స్థాయిలో ఉన్న జన్మభూమి మా ఊరు కమిటీ మరియు మండలాధికారుల సమక్షంలో విచారణ జరిపించి ఎవరైతే అర్హులున్నారో, ఎవరైతే నిజమైన లబ్ధిదారులున్నారో అలాంటివారందరి గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్ పేమెంట్ జరగాలనే ఉద్దేశంతో ఏప్రియల్ మాసం 10వ తారీఖు కంతా సర్వే రిపోర్ట్ ప్రభుత్వానికి ఇవ్వవల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ విధంగా మేం అధికారులతో సర్వే జరిపించి నివేదికను ప్రభుత్వానికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తద్వారా నిజమైన అర్హులుంటే, పేద లబ్ధిదారులకు బిల్ పేమెంట్ సత్వరమే జరిగే విధంగా సత్వర ప్రభుత్వ చర్యలు ఉంటాయనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ ప్రతిపక్షనాయకుడికి తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ సార్.

MR SPEAKER: That the Question is..........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల): అధ్యక్షా.............

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే సఫిషియంట్ డిస్కషన్ జరిగింది కదండి జగన్మోహన్ రెడ్డి గారు.. enough discussion and enough clarifications..

Please, Jagan Mohan Reddy garu, this is the last clarification.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల):అధ్యక్షా,"core.com". చంద్రబాబునాయుడు గారి వెబ్‌సైట్. దయచేసి చూసుకోండి.

(ఆ సందర్భంగా గౌరవ ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న కాగితాన్ని గౌరవ సభాపతి స్థానం వైపు చూపించారు)

అధ్యక్షా, 37,85,376 మంది లబ్ధిదారులకు రూ. 402.00 కోట్లు మార్చి మాసంలో ఇచ్చారు. ఇదే డేటాను ఫిబ్రవరి మాసానికి కూడా మీరు తీసుకుంటే, ఫిబ్రవరి మాసంలో మీరిచ్చింది 38,48,770 మంది లబ్ధిదారులకే. అంటే, ఏ నెల తీసుకున్నా మీరు ఇచ్చేది 37,85,376 మంది, లేదా 38,48,770 మందే. అంటే 38 లక్షల మందికి మించి మీరు ఏ నెల పెన్షన్స్ ఇవ్వడం లేదు. నేను అడిగేదొక్కటే తల్లి. ఆ విధంగా 37,85 వేల మంది లబ్ధిదారులకు మీ ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వడం వల్ల రూ.402.00 కోట్లు ఖర్చు అయింది. ఆ విధంగా 402 కోట్లు X 12 మాసాలకు కలిపితే ఆ మొత్తం రూ.4,800.00 కోట్లు అవునా, కాదా? ఆ విధంగా రూ.4,800.00 కోట్లు పెన్షన్స్ క్రింద ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.3,600.00 కోట్ల పైచిలుకు కేటాయింపులు చేస్తే, మరో రూ.1,100.00 కోట్లు పెన్షన్స్ క్రింద కత్తిరింపులు చేస్తున్నట్టా, కాదా? ఆ విషయాన్నే నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, అదేరకంగా గౌరవ మంత్రివర్యులు హౌసింగ్ విషయాన్ని కూడా ప్రస్తావించారు. పెన్షన్లకు సంబంధించి 43 లక్షల 12 వేల చిల్లర పెన్షన్లను చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించకముందు ఉంటే, ఇప్పుడు 37 లక్షల 85 వేలకు పెన్షన్లు తగ్గిపోయినట్టుగా కనిపిస్తుంటే, మరి జన్మభూమిలో ఎంత మందికి పెన్షన్లను మంజూరు చేస్తారు? ఈ సమాచారం కూడా చంద్రబాబు నాయుడు గారి వెబ్‌సెట్‌లో నుంచే వచ్చింది.

(ఆ సందర్భంగా గౌరవ ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న కాగితాన్ని గౌరవ సభాపతి స్థానం వైపు చూపించారు)

జన్మభూమి కార్యక్రమంలో ఇదే చంద్రబాబు నాయుడు గారికి పెన్షన్ల మంజూరుకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య 3,85,892. ఈ డేటా చంద్రబాబు నాయుడు గారి వెబ్‌సైట్‌లో నుంచి తీసినదే. అంటే దాదాపుగా ఇంకా పది లక్షల మంది రాష్ట్ర పేద ప్రజానీకం పెన్షన్ మంజూరు కోసం ప్రభుత్వం వైపు చూస్తుంటే, మీరు బడ్జెట్‌లో 37,85,376 మందికి

కూడా సరిపోని విధంగా బడ్జెట్ కేటాయింపులు పెన్షన్ల కొరకు జరిపితే, అది ఏ రకంగా justification? మీరే చెప్పండని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, హౌసింగ్ గురించి గౌరవ మంత్రివర్యులు ప్రస్తావించారు. చాలా ముఖ్యమైన అంశం. క్లారిఫికేషన్ క్రింద ఆవిడ గారు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందే గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్ పేమెంట్లు నిలిచిపోయాయని గౌరవ మంత్రివర్యులు ఇందాక చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఇది యు.ఓ. కాపి.

(ఆ సందర్భంగా గౌరవ ప్రతిపక్షనాయకుడు తన చేతిలో ఉన్న కాగితాన్ని గౌరవ సభాపతి స్థానం వైపు చూపించారు)

గవర్నమెంట్ ఇచ్చిన యు.ఓ.కాపి. ఇది గవర్నమెంట్ యు.ఓ. కాపి తల్లీ. "U.O. copy Dated 12.08.2014". ఇందులో రెండు అంశాలున్నాయి. అందులో మొదటిదేమిటంటే,

"payments pertaining to housing shall be stopped".

రెండవదేమిటంటే,

"works sanctioned prior to 2nd June, 2014, but, not yet grounded shall be cancelled". ఈ క్యాటగిరి క్రింద 7,95,000 మంజూరైన గృహాలను మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుపరిచారు. అదేవిధంగా "payment pertaining to housing shall be stopped" అనే మీ నినాదంతో 5,60,466 గృహాల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైపోయింది. ఆ విధంగా 5,60,466 గృహాలు కూడా మీ లెక్కల ప్రకారం లేవు, ఈ గృహాలు కూడా పూర్తిగా మాయమైపోయినాయి, కనబడటం లేదు కాబట్టి మీరు బిల్ పేమెంట్ చేయకుండా ఎగరగొట్టడానికి సిద్ధమయ్యే ప్రయత్నం చేస్తే, ఇంక ఎవరం ఏమి చేయలేం. మాకింకొక విషయం అర్థం కావడం లేదు. జియో ట్యాకింగ్ విషయాన్ని గౌరవ మంత్రివర్యులు ప్రస్తావించారు.

అధ్యక్షా, sample study చేసినప్పుడు 96% ఉంటుందని అంటారు. తరువాత మళ్లీ 96% కరెక్టుగా ఉండి, 4% మాత్రమే తప్పులున్నాయనేది sample survey results అనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులే చెబుతున్నారు. మళ్లీ ఆవిడే ఇంకా ఏమి చెబుతుందంటే, మేం జియోట్యాగింగ్ చేశాం, 28 లక్షల గృహాలకు గాను 12 లక్షల గృహాలు కనిపించడం లేదనే విషయాన్ని ఆవిడే చెబుతోంది. ఎక్కడ న్యాయం అధ్యక్షా? ఎక్కడైనా ఒక శాతం తప్పులు దొర్లవచ్చు, రెండు, లేక నాలుగు శాతం తప్పులు దొర్లవచ్చు. కానీ, ఏకంగా 41% ఇండ్లే లేవు,

50% ఇండే వాస్తవానికి లేవనే విధంగా ఇంత దారుణంగా అబద్దాలు చెబుతూ పోతే, ఇదెక్కడ న్యాయం?

శ్రీ యనమల రామకృష్ణుడు( ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకుడు మాటకు ముందు "అబద్ధం, అబద్ధం" అనే పదాన్ని సంబోధిస్తున్నారు. కానీ, ''అబద్ధం'' అనే మాట "un parliamentary". కాబట్టి "సత్యదూరం" అనే మాటను మాట్లాడండి.

అధ్యక్షా, "గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు" గా గౌరవ ప్రతిపక్షనాయకుడి వాదన ఉంది. అయినా గౌరవ ప్రతిపక్షనాయకుడు ఎందుకు కంగారు పడుతున్నాడో నాకైతే అర్థం కావడం లేదు. హౌసింగ్ విషయానికొచ్చేసరికి గౌరవ ప్రతిపక్షనాయకుడు కంగారు పడుతున్నాడు. ఎందుకంటే, ఎవరూ చెప్పలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే సభలో హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయనే విషయాన్ని ఎవరు ప్రస్తావించారు? మీ తల్లి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాడు హౌసింగ్ మినిస్టర్ గారే ఇదే సభలో చెప్పడం జరిగింది. ఎవరో కాదు. ఆనాడెవరైతే హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నారో వారే ఈ సభలో చెప్పారు. ఆయన గారు హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయని సభలో చెప్పడమే గాకుండా ఆనాడు విధులు నిర్వహించిన చాలా మంది అధికారులను సస్పెండ్ చేసినట్టుగా కూడా సభలో చెప్పారు. కానీ, ఆయన మీద మాత్రం విచారణ జరుగుతోంది. అందువల్ల ఆరోజున జరిగిన సంఘటన గురించి మాట్లాడకుండా అందరికి ఇచ్చేయండి అంటే ఎట్లా? ఇందాక చాలా స్పష్టంగా గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. ఐదు వేలో, ఆరు వేలో అని గౌరవ మంత్రి గారు మామూలుగా ఉజ్జాయింపుగా చెప్పడం జరిగింది. వాస్తవానికి ఎన్ని లక్షల గృహాలను మంజూరు లేకుండా ఇచ్చారనే విషయం ఎవరికి తెలియదు. అందువల్ల క్లియర్ కట్‌గా వాస్తవానికి గృహం ఉంటేనే నిర్మాణానికి సంబంధించిన బిల్ పేమెంట్ చేయమని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. Eligibility ఉంటేనే డబ్బులు పే చేయాల్సిన అవసరముంటుంది తప్ప మీ పార్టీ కార్యకర్తలందరూ ఇండ్లను తీసుకుని ఒక్కొక్కరు నాలుగైదేసి ఇండ్లను నిర్మించుకుని పేదవాళ్లకిచ్చే ఇండ్లను కూడా మీ వాళ్లు శుభ్రంగా తీసుకుని మా కందరికి బిల్ పేమెంట్ ఇచ్చేయండి, మేం హ్యాపీగా ఇళ్లల్లో ఉంటామంటే, nothing will be done by this Government. Eligibility ఉంటేనే ఈ ప్రభుత్వంలో గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్ పేమెంట్ జరుగుతుంది. పేదవాళ్లైతేనే బిల్ పేమెంట్ చేయడం జరుగుతుంది. లేనట్లైతే విచారణలో నిజానిజాలు తేలితేనే ప్రభుత్వం బిల్ పేమెంట్ చేస్తుంది. లేకుంటే పేమెంట్ ఇచ్చే క్వశ్చనే లేదు. మీరు చేసినటువంటి fraud ను మేం uphold చేయం. మీరు చేసినటువంటి దొంగతనాలను మేం uphold చేయం. అందువల్ల క్లియర్ కట్‌గా హౌసింగ్‌కు సంబంధించిన విచారణ జరుగుతోంది. హౌస్ కమిటీని కూడా అందు నిమిత్తం ఏర్పాటైంది. అన్ని కోణాల్లో హౌస్ కమిటీ కూడా విచారణ చేస్తుంది. అదే

విధంగా క్యాబినెట్ సబ్ కమిటీ కూడా ప్రభుత్వపరంగా ఉంది. ఆ కమిటీ కూడా విచారణ చేస్తుంది. పాత హౌసెస్ మీద విచారణ జరిపిన తరువాత బిల్ పేమెంట్స్ జరుగుతుంది. తరువాత హుద్‌హుద్ తుఫాన్ కారణంగా నష్టపోయిన వాళ్లకు కొత్త గృహాల మంజూరు ప్రక్రియను టేకప్ చేయడం జరుగుతుంది. ఒక పాలసీ ప్రకారంగా ఈ ప్రభుత్వం పేదవాళ్లకు కొత్తగా నిర్మించే గృహాలను మంజూరు చేయడం జరుగుతుంది.

MR SPEAKER: The Question is that...........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా.......

MR SPEAKER: O.K. you had enough. హౌసింగ్‌కు సంబంధించి హౌస్ కమిటీని వేశారు. ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటై ఉంది. ముందు విచారణలో తేలనీయండి. Because, House Committee అన్న తరువాత అన్ని పార్టీల వాళ్ల సభ్యులుగా ఉంటారు. కాబట్టి ఇంతటితో వదిలేయండి.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 may be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**CLAUSES 2 AND 3, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I request the Minister for Finance & Legislative Affairs to move the motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 may be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 may be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Now the question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 may be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**CLAUSES 2 AND 3, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

MR.SPEAKER: I request the Minister for Finance & Legislative Affairs to move the motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill (No.2), 2015 may be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 may be passed.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I have announcements to make.

**ANNOUNCEMENT**

1) I am to announce to the House, that the answers pertaining to 37 Starred Questions, 6 Short Notice Questions which were not included in the business, on any day till 27.03.2015, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

2) I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, for the remaining Starred, Un-Starred, Short Notice Questions, Notices under Rule 74 and Rule 344 which were admitted and communicated to the Departments, for which answers have not been furnished.

**Now, statistics for the Fourth Session.**

| | | |
|---|---|---|
| 1 | Days for which the Assembly sat | 15 days |
| 2 | Hours for which the Assembly worked | 61 Hrs.45 Minutes |
| 3 | Starred Questions answered orally | 92+10=102 |
| 4 | Answers to Starred Questions placed on the Table of the House | 37 |

| | | |
|---|---|---|
| 5 | Short Notice Questions Answered | 1 |
| 6 | Answers to Short Notice Questions placed on the Table of the House | 6 |
| 7 | Calling Attention Notices (Rule 74) | 1 |
| 8 | Notices under Rule 344 | 2 |
| 9 | Statements made by the Ministers | 2 |
| 10 | Bills Introduced | 11 |
| 11 | Bills Passed | 11 |
| 12 | No. of Reports Presented | 1 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 27.03.2015**

| | | |
|---|---|---|
| 1 | Telugu Desam Party | 102 |
| 2 | YSR Congress Party | 67 |
| 3 | Bharatiya Janata Party | 4 |
| 4 | Navodayam Party | 1 |
| 5 | Independent | 1 |
| | **TOTAL** | **175** |

**MR.SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.**

**(Then the House adjourned at 3.24 p.m. *sine die*.)**